UNIVERSAL
LIBRARY
OU_204208
UNIVERSAL
LIBRARY

OUP—552—7-7-66—10,000

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T83/VR46C Accession No. T195

Author వెంకటరమణశాస్త్రులు

Title చందనసువర్ణ 1970

This book should be returned on or before the date last marked below.

శ్రీరామవిలాసగ్రంథమాల 10.

# చాందసుప్రాసం

ఇది

మానుగుంట వెంకటరమణయ్యగారిచే

రచియింపఁబడి

చెలికాని లచ్చారావుగారిచే

సంపాదింపఁబడి

ప్రకటింపఁబడియె.



శ్రీరామవిలాస ముద్రాక్షరశాల

చిత్రాడ.

1920.

చందాదారులకు వెల రు 0-8-0.] [ఇతరులకు రు 0-10-0 లు.

# సంపాదకీయ భూమిక.

:o;

ఇయ్యది మొగలాయిచక్రవర్తియగు అక్బరు హిందూదేశమును పరిపాలించుకాలమునకు సంబంధించిన చరిత్రాత్మకమైనకథ. ఈమె (చాందబీబీ లేక చాందసుల్తానా) అహమ్మదునగరరాజైన హుసేన్ నిజాముషాహకుమార్తె. ఈమెను బీజపూరునబాదైన అలీ ఆదిల్ షాహ కిచ్చి ఉద్వాహమొనర్చెను. ఆమెభర్తయైన ఆచిరకాలంబుననే యొకసేవకునిచే జంపంబడెను. చిన్నతనమందే యామె భర్తృహీనయయ్యెను. ఆమరణాంతము పవిత్రా ధర్మాచరణమునందే దృష్టినిలిపి ధన్యురాలయ్యెను. అల్లీతమ్మునికొడుకగు రెండవ ఇబ్రహీం ఆదిల్ శాహా పసివాడగుటచే నీమెయే ఆతనిపేరున రాజ్యంబు సంరక్షించెను. ఈమె తమ్ముని మనుమడగు బహదూరుషా పసివాడగుటచే నాతని అహమ్మదునగర రాజ్యంబును ప్రజానురంజకంబుగాం బరిపాలించి యాతని బట్టాభిషిక్తుం జేసి కీర్తిశేషురాలయ్యెను. ఈమె రాజకీయపరిపాలనాకుశలత్వంబున్ను మొగలాయిలతోం బోరునపుడు చూపిన యసమానశౌర్యోత్సాహంబులును వర్ణనాతీతములు. రణరంగంబునందు సార్వభౌముడగు అక్బరుచక్రవర్తిసైన్యంబుతో అసమానధైర్యోత్సాహంబులతోం బోరాడి చెల్లాచెదరుజేసి వెనుకకు మరలించినవీరవనిత. నేటివరకును దక్షిణమున స్త్రీశౌర్యమును గురించి ప్రస్తావనవచ్చినప్పుడు ముందు నీమెపేరును జెప్పుకొందురు. ఈమెను గురించి యొకచరిత్రకారుం డిట్లు వ్రాసియున్నాడు. "దక్షిణహిం[illegible]లో జన్మించిన పరాక్రమవంతులలో నీమెయొ[illegible]వింపద యరిది. [illegible]ంచినను

మరణమువఱకును పతివ్రతాచరణమునందే దృష్టిగలిగియుండెను. ఆమె యప్రతిమశౌర్య మనేకపర్యాయంబులు ప్రదర్శించెను. నేటికిని నామెను సన్మానపురస్సరముగా స్మరించెదరు. ఇట్టి ధర్మపత్నికాసిని యా పవిత్రచారిత్రురాలగు సుప్తేమెయొక్క కథను లోకంబునకు వెల్లడించువారు ధన్యులుగదా? ఈ పుస్తకమున దక్షిణాపథమును ఖ్యులచే సొంతరిగా తెలుపబడక గదియందున్న విషయము సకారణముగా వర్ణింపబడెను. ఆమెస్వాతంత్ర్య మరంబువిడిచినను నామెస్వదేశజనులు మాత్రము నేటివరకు లోకంబునం బ్రకాశింపచుండుటనుగదా! ఆమెమరణాంతమువరకు అహమ్మదునగరు రాజ్యంబుమొగలాయిలకు చిక్కదయ్యె. ఈచరిత్రమునందు యుప్పటియు ద్ధము, రాజ్యపరిపాలనా వ్యవహారంబులు చక్కగాఁదెలియనగును.

ఇది గ్రంథకర్తయొక్క ప్రథమగ్రంథమైనను, చరిత్రసమైనకథయైనను చేతను కొన్నిలోపములుండినను వానిని అంతగాఁ పాటింపనవసరంబులేదు. ఇంకలిభాగంబులు గ్రంథమున్నెను తెలిసులభముగానుండుటచే జనులుపఠియింపగలరని సంతోషముగా నమ్మఁగలము. చరిత్రాత్మకమునైన నవలలు తక్కువగానున్న యీకాలంబున యీముద్రణమే మాయుద్యమాభిలాషఁగనిపెట్టి మాయుత్సాహము ద్విగుణీకృతము చేయునుద్దేశముచే కష్టపడి మానవల వ్రాసియిచ్చిన ... గుంట వెంకటరమణయ్య,, గారికి మాకృతజ్ఞతా వందనంబు లర్పించుచున్నవారము.

16- 5- 20, ఇట్లు

చిత్రాడ. (సంపాదకుఁడు) చెలికాని లచ్చారావు.

# పీఠిక.

గ్రంథరచనకిదియె నాప్రథమయత్నము. నాకు బాల్యమునుండియు సహితము మన హిందూదేశమున నాదికాలమునుండియుఁ బ్రఖ్యాతివహించియున్న యాంధ్రభాషయందెక్కువ యభిమానముండుటచే నాంగ్లేయభాష నభ్యసించుచున్నను తెలుగుభాష నభివృద్ధిజేయు పాఠములయందును నితరగ్రంథములయందును నెక్కుడు శ్రద్ధవహించి వానిఁ జదువుచుంటిని.

సాధారణముగఁ బాఠశాలలోఁ జదువు బాలురును, దేశములోని సామాన్యులగు ప్రజలును నాంధ్రభాషను వృద్ధిఁజేసుకొనగోరిన బ్రస్తుత మనేకపండితులచేత వ్రాయఁబడి యనేకగ్రంథమాలలనుండి వెలువడుచున్న తెలుగు నవలలను జదువుటచే నాంధ్రభాషను గొంత యభివృద్ధిచేసుకొనెదరనుటకు సందియము లేదు. అయినను భారత, భాగవత, రామాయణాది యితరగ్రంథములవల్ల వారు భాషను వృద్ధిచేసుకొనలేరా? కేవలము నవలలను జదువుటచేతనే వారికి భాష వృద్ధియగునా? యని మీరు నన్ను బ్రశ్నింపవచ్చును. కాని పాఠశాలలలోనుండు బాలురు కేవలము బాల్యావస్థలోనుండుటచేతను భారత, భాగవత, రామాయణాది గ్రంథములను జదివి సంగతులను గ్రహించుటకు వారికి సమయోచితకాలముగాని జ్ఞానముగాని లేకపోవుటచేతను, నొకవేళ వారాగ్రంథములను జదువదలచుకొని ప్రయత్నపడి యొకటి రెండు పుటలను జదువగనే వారు వానిలోని రసవంతమగు పదార్థమును గ్రహింపలేక వెంటనే పుస్తకములను మూసివేసి చదువుటను మానివేయుచుండుటచేతను వారు భాషను వృద్ధిజేసికొనలేరు. ఇఁక దేశములోని సామాన్యజనులందఱు ధనము వ్యయపఱచి గొప్పగ్రంథములుకొని చదువుట యట్లుండగా నిక్కాలమున భారత, భాగవతములను గంటతోనయిన జూచువారరుదుగనున్నారు. అందువలన దేశములో నాంధ్రభాష యడుగంటిపోవుచున్నది. కాని నవరసభరితములయినవిగాను, పద్యగద్యాదులు లేక కేవలము వచనరూపముగ రచింపఁబడియుండుటచేతను, చదువుటకింపైయుండుటవల్లను, బాలురును, సామాన్యజనులును నవలలను విశేషముగ జదివి తద్వారా భాష

నభివృద్ధిజేసుకొనగలరు. ఇట్టి భాషోపయోగములగు పెక్కుగ్రంథములను ప్రచురించు చు గ్రంథమాలను స్థాపించిన మహారాజరాజశ్రీ చెలికాని లచ్చారావుగారిని మనమెల్లరమును వేనోళ్ళ గొనియాడవలసియున్నది.

నేను పసితనమునుండియు గొన్నినవలలను నితరగ్రంథములను జదువుచుండి యంతమాత్రమునకు దృప్తిజెందక నీతిబోధ, రాజభక్తి, దేశాభిమానములను దెలియజేయు నొక నవలను రచింప యత్నించితిని. మఱియు నేను పాఠశాలలో నాంగ్లేయ విద్య నభ్యసించుసమయమున దేశచరిత్రలను జదువుటలో నెక్కుడు మనస్సు పోవుచుండినందువలనను, బ్రస్తుతము శ్రీ కాశీహ స్త్రీలో రాజా పానుగంటి బంగారమ్మ గారి మిడెల్ స్కూలులో హిందూదేశ చరిత్రోపధ్యాయునిగ నన్ను నియమించినందువలనను చరిత్రాత్మకమగు నవలనే రచింపవలయునని ప్రయత్నపడితిని. కాని చరిత్రలోని ముఖ్యకథాసందర్భములన్నియు ననేకమంది పండితులచే గ్రహింపబడినందువలన నాకు సరియైన కథ దొరకకపోయినది. అయినను శ్రీ శారదాంబాకటాక్షముచేత గాబోలు నాకు 'చాందబీబీ, యను నామె చరిత్రయొక్కటి దొరికినది.

ఈమెకథ మొగలాయిచక్రవర్తియగు అక్బరు హిందూదేశమున పరిపాలనజేయు కాలమునకు సంబంధించియున్నది. ఈకథను చరిత్రమునను సరించి నవలగా వ్రాసితి. షాజిబీబి, ముస్తఫావిషయము చరిత్రాత్మకమయినది కాకపోయినను కథాసరణి సొంపుగనుండుటకై యావిషయమును నేను కల్పించి వ్రాసితిని. అహమ్మదునగరరాజ్యమునుగుఱించిన విషయములను మ. రా. శ్రీ. కె. వి. లక్ష్మణరావుగారి మహమ్మదీయమహాయుగమనెడి గ్రంథమునుండి గ్రహించితిని.

ఇది నాప్రథమప్రయత్నమని యిదివఱకే చెప్పుకొనియుంటిని గాన దీనియందనేకతప్పులుండవచ్చును. వానిని చాటింపక యొప్పులను గ్రహించెదరని పండితవర్యులను బ్రార్థించుచున్నాడను. కాగితములకు కరువైన నికాలమునసహితము బండితవరులను బ్రోత్సాహపెట్టి శ్రద్ధమెయి గ్రంథములను స్వీకరించి, ముద్రింపించి, ప్రచురించు మహారాజరాజశ్రీ చెలికాని లచ్చారావుగారికి భగవంతుండాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి గలుగునట్లుజేసి సదా కాపాడుచుండుగాత.

సీ. ముద్రితంబులుగాని పూర్వగ్రంథంబుల జెలువార నెవ్వాఁడు సేకరించె
రామవిలాసాఖ్య గ్రంథమాలకు నెవ్వఁ డతులసంపాదకుం డగుచు నెగడె
అతులకళానిధియై సత్కవిచకోరములకు నెవ్వాఁడు ప్రమోదము నొసఁగె
మాతృభాషాసుసేవాతత్పరత నెవ్వఁ డఖిలోపకారకుం డగుచు నెసఁగె
గీ. అమల చెలికాని వంశ దుగ్ధాబ్ధిసోముఁ, డనఘుఁ డల్లలచ్చారా వనల్పకరుణ
దనత నీగ్రంథమును ముద్రితంబు జేసి, నందునకివె కృతజ్ఞతావందనములు.

ఇట్లు, బుధజనవిధేయుఁడు,

శ్రీకాళహస్తి, దూ॥ వెం॥



# అంకితము.

సీ. అతులిత దూబగుంటాన్వయదీపకుం
డమలచారిత్రుండు నలఘుయశుఁడు
సదసద్వివేకుండు మృదులవచస్కుండు
సత్యశీలుండు సౌజన్యమూర్తి
అత్యంతప్రీతిమై నాత్మజులగుమాకు
విద్యఁజెప్పించిన విమలగుణుఁడు
అన్నిరీతులమమ్ము నభివృద్ధిఁజేయుచు
మామేలుగోరిన మానితుండు

తే. గీ. అలఘువేంకట నారాయణాఖ్యనెసఁగి
అతులపరలోకగతుఁడౌచు నలరునాడు
జనకునకు దీని నంకితంబొనరనొసఁగి
ఉర్వినేటికిగాదె ధన్యుండనైతి.

శుభమస్తు.

# చాందసుల్తాన.

పదునాఱవ శతాబ్దాంతమున నొకనాటి సాయంకాలమున అహమ్మదునగర ప్రాంతముననున్న యరణ్యమంతయుఁ బక్షుల కిలకిలారావముల చేతను, అతిభయంకరములైన హర్యక్షముల గర్జితములతోడను, మువ్వన్నెమెకముల భీకరనిస్వనంబులతోను నిండియుండెను. భూదేవి తనముఖపద్మంబున ధరించిన కుంకుమపాడి చందమున నలరారు సంజకెంజాయ దేదీప్యమానమయి తనయరుణకాంతులను వెదఁజల్లుచుండెను. మఱికొంతసేపటికి రాత్రినిఁబోడనూపు సందెచీకటులు నలువెసలఁ గ్రమ్మఁ జొచ్చెను. పిమ్మట గాఢాంధకారము నిరాటంకముగ జగమంతయు నాక్రమించుకొని కన్నుబొడుచుకొన్నను గానవచ్చుటలేదు. చెట్టులు, పుట్టలు, గట్టులు నేకముగ నంధకారావృతములై నిర్దేశింపవలనుపడక యుండెను. ఉన్నట్టుండి యాకసమంతయు మబ్బుపట్టెను. దివినున్న నక్షత్రబృందము నిక మీద జరుగఁబోవు ఘోరయాపదను జూడలేమోయనునట్లు మేఘరాజమున దాగియుండుట కరుదెంచుచుండెను.

ఇట్లుండ పెనుగాలి వీవనారంభించెను. ఆవిపినమునకుఁ బరిసరములనున్న పర్వతములపైనుండి యెండుటాకులును, నెఱ్ఱనిధూళియును నెగసి భూనభోంతరాళముల ముంచివైచుచుండెను ఆభయంకర ఝంఝామారుతముతోఁ బోరి యోడిపోయినవో యను చందమున శైలముపై విరాజిల్లు వృక్షావళి వ్రేళ్ళతోఁ గూడఁ బెల్లగిల పెళపెళారావములతోఁ బడిపోవుచుండెను. ఆభీకరధ్వనులకు వన్యమృగములన్నియుఁ బెల్లు భయముచే నలుదిక్కులకుఁ బలాయనము లగుచుండెను.

అట్టిసమయమున నొకబాటసారి దీర్ఘాలోచనపరుండై యావనమధ్యమునఁ బోవఁజొచ్చెను. ఈతఁడాజానుబాహుఁడై విశాలమయిన వక్షమునుగలిగియుండెను. ఈ

తఁడు పకీరులుధరించెడు టోపీ నొకదానిని శిరమున ధరించియుండుటంబట్టియుఁ గంఠమున నల్లనిపూసలహారము నొకదానిని ధరించియుండుటవల్లను, మెడమొదలుకొని పాదములవఱకును వ్యాపించియున్న నిమాజామాయను నంగరఖాను ధరించియుండుట చేతను యీతఁడొక పకీరని చెప్పవలసియున్నది. కాని యీతనిచేతనుండు ఖడ్గమును బట్టియు శౌర్యచిహ్నములు ముఖమునఁ దాండవమాడుటంబట్టియు నాతఁడు నిజమయి నపకీరేయని దృఢముగఁ జెప్పలేము. ఏవోకొన్నికారణములవల్ల నీతఁడావేషమును ధరించియుండవచ్చును. తానట్లరగి యాదారుణ మారుతమున కోర్వజాలక తిన్నగనొక మహావృక్షము చెంతకేగి నిలుచుండెను. తనబుద్ధికినూటిగాఁ బోడము యూహలచేఁ దానెంతయు సంతసించుచుండెను గాని గాఢాంధకారమును, వన్యమృగముల భయంకరధ్వానములును వానిమనస్సును కలతఁ జెందించుచుండెను. అహఃపతిఁ దూర్పుదిక్కునను దయింపగనే మంచువిరిసిపోవురీతి ప్రకంపనుఁడుగ్రుఁడై దారుణకర్మముజేయఁ బ్రయత్నించిన క్షణముననే యాకసమున మేఘరాజము భిన్నాభిన్నమయిపోయెను. తారకావళులు కాంతిచే బింకముఁజూపినవై భూదేవికి నాకసమను పాలవల్లికిఁ గట్టిన పాదరసపు బుడ్లవలెఁ బ్రకాశించుచుండెను. మన బాటసారికిప్పుడు గొంతవెల్తురు గాన్పించెను. ఇందుచేఁదాను బిరబిరనడచుచుఁ జాతనున్న ఖడ్గమునుద్రిప్పుచుఁ గ్రూరమృగములగుపడినప్పుడెల్ల గత్తి ఝుళిపించుచు నెద్దియో నాలోచించుచు పోవుచుండెను. చాలదూరమునుండి తనకొకదీపపుకాంతి గోచరమాయెను. ఆదీపమునుసమీపించుకొలది యదిఁ బెద్దదగుచున్నట్లు గాన్పించుచుండెను. ఆదీప మేమయియుండునో యని పకీరు యచ్చటికిఁబోగా నాతనికొక గుడారము గాన్పించెను. ఆగుడారమునందేముండునోయని పకీరుదానింజొచ్చెను. అందుతానొక పాత్రిపెట్టెనుఁ జూచెను. మఱియుఁ దళతళలాడు రెండుఖడ్గము లాగుడారమునకు మధ్యభాగమునఁ గట్టఁబడియుండెను. పిమ్మట పకీరు గుడారములోనున్న పెట్టెను దెఱచెను. దానిలోరెండు చిన్నబాకులును, యొకయమపాశమువంటి త్రాడునుదప్ప నతనికి వేఱేదియు గాన్పించలేదు. అంత నతడాచోద్యమునుఁ బరిశీలింపఁ జేరువనున్న యొక పొదచాటునఁ డాగియుండుటకరుదెంచెను. పకీరు పొదచాటునడాగిన క్షణముననె దీర్ఘకాయుఁడును మహాబలసంపన్నుఁడునగు నొకనల్లనిమనుష్యుఁడు భుజమున నొకగండ్రగొడ్డలినిధరించి వడివడిగ నాకుటీరమునుఁ జొచ్చెను. ఆతని భుజముననున్న గండ్రగొడ్డలియు, నాతఁడు ధరించియుండు మొరటుబట్టలును నతఁడొక పర్వతప్రాంతముల వసించునాటవికుఁడని తెలియఁజేయుచుండెను. కుటీరమును జొచ్చిన క్షణముననె యాతఁడు మఱలబ

యుటకువచ్చి యెవరికొఱకో యెదురు చూచుచుండువానివలె కుటీరమువద్దఁ బచారు చేయుచుండెను.

అంత గొంతసేపటికి వికృతాకారులగు నలువురు మానవులొక బాలుని వెంటఁ బెట్టుకొనివచ్చి యాతని యెదుట నిలచిరి. ఆబాలుఁ డతిసౌందర్యవంతుఁడై రాజచిహ్నములను వెదఁజల్లుచుండెను. గాని వ్యాఘ్రముల మధ్యనున్న లేడిచందమున నతఁ డతిదుఃఖాక్రాంతుఁ డగుటచే నాతని ముఖపద్మము వాడియుండెను. నీలపరిభావిగా జితంబులగు వానిముంగురులు చెదరి రమణీయఫాలభాగమున ముసురుకొని యుండెను. వానివిశాలనయనములు వికసితంబులును, ముకిళితంబులును గాక యరమోడ్పువడియుండెను. ఇట్లుండ నాబాలుఁడు వారితో "అయ్యా! నన్ను విడువుఁడు. మాయమ్మకు నే నొకఁడే బిడ్డఁడను. నన్ను మీరు విడుతురేని మీకుఁ గావలసినంత ధనమిప్పింతు" నని జెప్పి తన్ను విడుదలఁ జేయుటకై వారి నెన్నివిధములనో వేడుకొనెను. పాపమాబాలుని మాటలుఁ బెడచెవిని బెట్టఁబడియెను. ఆశూరులనాయకుఁడు "ఆలస్యముఁ జేయక వీని నాచెట్టునకుఁ గట్టి తలనఱుకుఁడు. పొండు" అని తనశిష్యులకుత్తరవిచ్చెను. ఇట్లాజ్ఞాపింపఁబడిన శిష్యులలో నొకఁడు దటాలున గుడారమునకేగి యొకత్రాడును దెచ్చి చేరువనున్న మహావృక్షమున కాబాలుని దలక్రిందుగఁ గట్టిరి. ఇదంతయుఁ బొదచాటుననుండి చూచుచున్న బాటసారి వారిని దెగటార్పఁ దనకృపాణమును దడవి చూచుకొనెను. ఖడ్గ మగుపడలేదు. పొరబాటున నాఖడ్గమును గుడారమున విడిచివచ్చినందుకై చింతిలుచు నాపకీరు చేయునది లేక దుఃఖాక్రాంతుఁడై పొదచాటుననే డాగియుండి గుడారమును జొచ్చుటకు తరుణమునకై వేచియుండెను. ఇట్లుండ శిష్యాగ్రేసరుఁడగు నొక నల్లని మనుజుఁ డాబాలుని శిరము దెగవ్రేయుటకుఁ గత్తి మెడపైఁ బెట్టి వాటముఁ జూచి మరల గత్తి నెత్తి "నీకు శిరచ్ఛేదము గావింపఁబడును. నీయిష్టదైవమును దలచికొమ్ము" అని పలికెను. ఈమాటలు విన్నతోడనే యాబాలుఁడు మిగుల వెఱగొందెను. నేత్రయుగ్మమునుండి యశ్రుకణంబులు రాలఁదొడగెను. బాలుఁడును చేయునది లేక ముకుళితనేత్రుఁడై యీశ్వరధ్యానము చేయుచుండెను. అందఱును బాలునిఁ జూచుచుండిరి. ఆవేటున కాబాలుని శిరము దెగి నేలఁబడవలసినదే కాని యాబాలుఁడు మెడను గొంచెము దిప్పినందున నావేటు దప్పెను. మఱల నాకృపాణపాణుఁడయిన క్రూరుఁడు జకరా గరిపెట్టి చేయి పైకెత్తెను. చేరువనున్న వారందఱు నాబాలునితట్టే జూచుచుండ, యింతలోఁ బకీరెట్లో గుడారముఁ జొచ్చి తనఖడ్గమును దీసికొని ధైర్యమవలంబించి, తలనఱుక నుద్యుక్తుఁడై యున్న వాని శిరమును దెగవ్రేసెను. అంత మొదలు నఱికిన తరువు

తెర నేలఁగూలిన యామనుజానిజూచి మిగతవారందరు బలాయనమయిరి. అంతట చాంద్‌బీబీ యా బాలునికడకేగి చెట్టునుండి వానినివిప్పి వానిదురవస్థలకుఁ గారణంబులడుగుచు వానిని వెంటఁబెట్టుకొని యెక్కడికో వెళ్ళిపోయెను.

---:o;---

## రెండవప్రకరణము,

"అహహా! ఏమియావీరుల బలపరాక్రమము. నాకంటె శూరుఁడితరుఁడు లేఁడని యిన్నిదినములనుండియుఁ దలచుచుంటిని. వారొక స్త్రీచే బోధింపఁబడి సరియైన యుద్ధశిక్ష లేకున్నను యెంతవీరులైరి. ఆయువతి ధైర్యమేమని జెప్పుదు. నాతోఁ బోరాడుటట్లుండగా యొక్కమ్మడి వేల్వురు సేనలతోఁబోట్లాడి తనసైన్యంబులను బురికొల్పుచుఁ దనశౌర్యమునంతటిని యొక్కసారిగ వెదఁజల్లెను. ఏదియెట్లున్నను అహమ్మదునగర రాజ్యమునకామెయు, నాపిల్లవాఁడును యెట్లు యర్హులగుదురు. మఱియుఁ బరితాపకరంగు తానొక యధమాధముఁడై యుండినను యాస్త్రీకి సహాయమైన శ్రీనాకొంపతిసినాఁడు మఱియు నహమ్మదు నగరములోనున్న జనులందఱు యొక స్త్రీ రాజ్యమేలుచుండిన దమకూరిరకృత్యములను సందులేక జరిగింపవచ్చునని యెంచి యారాజ్యసంతతి వారిలోకెల్ల నామెకును తదనంతర మామెతమ్మునిమనుమఁడగు బహుదరుకును హక్కుగలదని యొకశాసనమును వ్రాసినారు, వీరిదొంగశాసనములు నాకడజెల్లవు. నాతండ్రియు రాజ్యవ్యవహారవిషయమై నైజాంషాహావారితో ననేకమారులు వాదించి, అహమ్మదుకే హక్కుగలదని శాసనము వ్రాయించి యున్నాఁడు. అయినను యాస్త్రీ బహదరుకు సహాయమైనచ్చుటకు బీజపురమునుండి పరువడివచ్చి, బహదరుకే హక్కుగలదని వాదించి, తానే పరిధమమున రాజ్యము నేలసెంచి, తనకున్న ప్రజ్ఞలం బ్రకటించి నాతోఁబోరాడ గడంగియున్నది. ఎట్లయిన నాయువతితోఁబోరి అహమ్మదునగర సింహాసనము నధిష్ఠింపఁగలను. ఇప్పుడే నాశిష్యవర్గమునంతయు, నాయువతినెల్లైన జలపట్టి యారడిపట్టింపఁ బంపియున్నాను. సాధ్యమయినంతవఱకు నాశిష్యాగ్రేసరుఁడగు ఖాదరు తనకుఁగలయుక్తులచేఁ దనస్నేహితులం గలసికొని అహమ్మదునగర రాజ్యమునునాశనము జేయఁగలఁడు మఱియు నీప్రపంచమున మగజన్మ దొరకుట దుర్లభము అట్లు దొరికియునిట్టి బలపరాక్రముండొక నీచ

షాత్రి స్త్రీకి లోఁబడి యామె చెప్పినట్లు నడుచుకొనుట మిక్కిలి యనుచితము. నాపాడియుఁ బాటయు, సిరియు, నహమ్మదునగరపు యేలుఁబడి హక్కును గూలఁద్రోచిన యాయనమాధమయిన రాణిని దైవంబు సెరుపకుండునే! ప్రాణంబు కంఠమందుండుకాలము నే నామెతోఁ బగసాధించి నాయావచ్ఛక్తిని వినియోగించి పరరాజులను యామెపై దండువిడియఁబంపి యామెను రాజ్యభ్రష్టగాఁజేసి, అహమ్మదునగరమును పాడుచేసి, ఆలుబిడ్డలనెడబాపి, ఆమె నేనమ్ముకొని యామెకు త్రికాలములయందు సహాయులుగనున్న వారిని యిడుములఁ గుడిపి వేధింపక పోయితినేని నేనొక మహమ్మదీయుఁడను గాను. ఇదియే నాశపథము. ఇప్పుడు డిల్లీకెట్లైనఁ బోవుచున్నానుగదా? అగ్బరు నాకించుకైన సహాయమొనర్చునా? ఆతఁడు మహాగొప్పచక్రవర్తి, బలపరాక్రమశాలి, దీనసంరక్షకుఁడు. సహాయము వేడిన క్షణమాత్రముననే యభయమిచ్చి రక్షించువాఁడు. అచ్చటికివెళ్ళి నాగోడంతయు నాతనికి విన్నవించి నాచమత్కారముచే నాతని నెట్టులయిన సైన్యమును సహాయమునకై పంపునట్లుఁ జేసెద. ఎదుటనొక చిన్నపట్టణము గానవచ్చుచున్నది. చీకటిపడకమున్నే పట్టణము జేరవలయును. ప్రభాకరుఁడును నావలెనే తేజమువీడి యపరసముద్రమున దలదాచ వెళ్ళుచున్నాడని తనలోదాను వితర్కించుకొనుచు నొక యౌవనవంతుఁడొకనాటి సాయంకాలమున డిల్లీకి దక్షిణమునున్న యొక యడవిలోనుండి బిరబిర నడచుచు బాగుగ చీకటిపడునప్పటికి దన యెదుటనున్న యొకపట్టణమును జేరెను.

అతఁడా చిన్నపట్టణమును జేరినవెనుక నాతఁడొక సత్రమున దిగెను. ఈసత్రము చాలవిశాలమయినది అందనేకగదులున్నవి. ఆగదులన్నియు బాటసారులచే నిండి నిబిడీకృతములైయుండెను. ఆగదులకు ముందుభాగమున నొక విశాలమయిన యరుగుగలదు. ఆయరుగుమీద నొకరిద్దఱు బైరాగులును, మఱియొక ఫకీరును బవ్వళించియుండిరి. చదువరులారా! సత్రములోని యరుగుపైఁ బవ్వళించియుండు ఫకీరు మీకిదివఱలో పరిచయుఁడే. పాపమీతనికి మనస్సు కలతఁజెందియున్నందువల్లనో లేక మఱియేకారణమునుబట్టియో నిద్రపట్టలేదు హృదయవారధినుండి యోచనాతరంగము లుద్భవిల్లినపుడెల్ల నాతఁడు పైకప్పు తట్టుచూడ్కి నిగిడించుచుండెను. ఈతఁడా వచ్చిన యౌవనపురుషుని జూచినంతనే తన చోటినుండి లేచి కూర్చుని యెద్దియో నాలోచించుచుఁ గోపారుణత వదనుండై యాపురుషుని యారక జూచుచుండెను. ఇంతలో నావచ్చినపురుషుఁడును యాయరుగుపై నొకచోట పైగుడ్డను బరచుకొని నిద్రించుట కారంభించెను. ఇదంతయుఁ జూచుచుండిన ఫకీరు వెంటనే

యీపురుషునివద్ద కరదెంచి వానిని బాగుగఁ బరిశీలించి యేమికేయుటకును దోపళ నడుమునకు గట్టుకొనియున్న ఖడ్గమును బయటదీసెను. ఇంతలో నాపకీరునకు యీపురుషుని యంగరకా వానిచెంత నుండిన ట్లగపడెను. పిమ్మట నాతఁడు దాని నావలకుఁ గొనిపోయి దాని జేబుల నన్నిటినిఁ బరీక్షించెను. వానికేమియు నగుపడలేదు గాని యొక కాగితముమాత్రము పైజేబునందుఁ గాన్పించెను. అతఁడా కాగితమును సత్రపుదీపమువద్దకుఁ దీసుకొనిపోయి చదివి ముగించి దానిని తనజేబునందుఁ బదిలపఱచుకొనెను. అంత పకీరు కోపావేశుఁడై యొడలు తెలియక నొక్కపెట్టునకే యీపురుషుని జంప దన గత్తి నెత్తెను. ఇంతలో సత్రములో నుండువారందరు ,,దొంగ,, దొంగ యని కేకలు వేయుచు నలుదిక్కులకు బర్వెత్తుట కారంభించిరి. వారికేకలును విన్న పకీరు యెత్తినహస్తమును యట్లే దించి యాపురుషుఁడు ప్రాణములను దక్కించుకొన్నందులకు జింతించుచు దన తావున కరిగి మరల బరుండెను. సత్రములోని జనులకు దొంగ యెచ్చట నగపడనందున వారు తమగదులకు బోయి పరుండిరి. అంత నాయౌవనపురుషుడు మేల్కాంచి చాలప్రొద్దుపోయినదని తెలిసికొని, తెల్లవారుటకు కొంచెము ముందుగనే లేచి ఢిల్లీకి బ్రయాణము పోయెను. సత్రములోని జనులు దొంగలభయముచే నిద్రించక మేల్కాంచియుండి తెల్లవాఱుజామునమాత్రము గన్నుమూసిరి. ఇదివఱకు సత్రపువారు మేల్కొనుటచేఁ బరుగెత్తిపోయిన దొంగలు మరల నాసత్రము బ్రవేసించి యందొక గదిఁ జొచ్చిరి. ఆగదిలో నిద్దఱు పురుషులును యొక స్త్రీయును బరుండియుండిరి. వారియొద్దకు దొంగలలో నొకఁడేగి యాస్త్రీధరించియుండిన విలువగల యాభరణముల నన్నిటిని దీసికొని చేరువగనే బరుండియున్న పురుషులకడకేగెను. ఆపురుషులవద్ద నేమియు లేదు గాని యిరువదిరూపాయల రొక్కముండెను. ఈయిరువదిరూపాయలను తీసుకొని వారి యుడుపులనుసహితము దస్కరింప దొంగ మొదలుపెట్టెను. వారియుడుపులను దీయుటకుఁ బ్రయత్నించిన క్షణమునకే వారిలో నొకఁడు మేల్కాంచెను. ఇంతలో నాదొంగ తప్పించుకొని పోవుటకుఁ బ్రయత్నించెనుగాని నడవలో యరుగుమీదఁ బండుకొనియున్న పకీరు తస్కరింపఁబడిన మనుష్యుని కేకలకు మేల్కాంచి యాదొంగను బట్టుకొనెను. వానికి సహాయభూతులుగ నున్న నలుగురు దొంగలును పకీరుపైఁబడి వానిచెంత నున్న ఖడ్గమును దీసుకొని యాతని తలఁ దెగవేయుఁ బ్రయత్నించిరి. ఈరసాభాసమునకు సత్రపుగదులలోనివారందఱు మేల్కాంచి యాతని ప్రాణములను గాపాడుటకుఁ బరుగెత్తివచ్చిరి. అంతట నాదొంగలు పకీరుయొక్క కృపాణము నందే

దారవైచి తమదారింబట్టి పోయిరి. ఇంతలో జార, చోర, కిరాతులు తమతమ సంచారములను ముగింపవలసినదని చాలవజాముకోడి 'కొక్కొరొకో,' యని కూసెను. మఱికొంతసేపటికి పొడుపుగొండన రతనంపుబంతిఛాయల ప్రభాకరబింబంబు నేత్రానందకరంబై పొడసూపి యజ్ఞానమును బాపు సద్గురూపదేశవాక్యములవలె నంధకారమును బాపు తన కిరణసహస్రములచే జగమున కమితోపకార మొనర్చెను. అంతఁ బకీరు సత్రమును వదలి తన కిదివఱకెన్నఁడును గలుగనట్టి దురవస్థను దలచుకొనుచు నహమ్మదునగరమునకుఁ బోవు మార్గమునఁ బ్రయాణమై పోవుచుండెను.

---

## మూడవ ప్రకరణము.

చదువరులారా! మన చరిత్రకు సంబంధించిన రాజ్యము అహమ్మదు నగరరాజ్యము. ఈరాజ్యము దక్షిణ హిందూదేశమున నెట్లేర్పడినదియు, నెట్లు పరిపాలింపఁ బడినదియు మొదట గనుగొని పిమ్మటఁ గథాసందర్భమునకు మఱలెదము.

ఢిల్లీపట్టణములో మహమ్మదు టోగ్లకు రాజ్యముచేయుచుండగా హసన్‌గంగూ యను సేనానాయకుఁడు దక్షిణహిందూస్థానములోఁ దిరుగఁబడి స్వతంత్రుఁడాయెను. ఈతఁడు మొట్టమొదట గంగూయను బ్రాహ్మణునియొద్ద దాసీయుఁడుగానుండి యాతఁడు చెప్పినచొప్పున నడచుకొనుచుండెను. ఒకనాఁడు పొలము దున్నుచుండగా హసనుకు ధనము దొరకెను. అతఁడాధనమును దీసికొనిపోయి తనయజమానుని కొసంగగా వానిసత్యసంధత్వమునకు మెచ్చి యతనియజమానుఁడు వానినినవాబుదగ్గరకుఁ బిల్చికొనిపోయి పదివేలగుఱ్ఱములకు నాధిపత్యమిప్పించెను. పిమ్మట గంగూబ్రాహ్మణుఁడు హసనుతో "నీకు ముందు రాజ్యప్రాప్తి గలదు. అప్పుడు నన్ను మఱవవలదు" ని జోతిషము చెప్పి వానినిపంపివేసెను. పిమ్మట హసను యనేకయుద్ధములలో గెల్చి ఢిల్లీశ్వరునివలన జాఫరుఖాన్ యనుబిరుదును వహించెను. అతఁడు 1347 వసంవత్సరమున అల్లాయుద్దీన్ షాహా యని పేరుపెట్టికొని దక్షిణదేశమున స్వతంత్రుఁడై పిమ్మట రాజాయెను. ఈతఁడు రాజైనవెనుక గంగూబ్రాహ్మణుని జ్ఞాపకార్థమై తనకు హసన్ గంగూయనియు, నతనివంశమునకు బహమనులేక బ్రాహ్మినీ వంశమనియు, తానుసంపాదించిన రాజ్యమునకు బ్రాహ్మినిరాజ్యమనియుఁ బేళ్ళుపెట్టెను ఈతఁడు 1347–58 వఱ

ను రాజ్యమునిరంకుశాధికారముగ బరిపాలన మొనర్చెను. ఈతని వెనుక నెనుమండ్రు గురు రాజ్యపరిపాలన మొనరించిరి. వారిలోఁ గడపటివాఁడైన మహమ్మదుషాహ 1482-1518 వఱకు రాజ్యపరిపాలనము జేసెను. ఈతని ప్రభుత్వకాలములోనే బహమినీరాజ్యములోనుండి యైదు రాజ్యము లేర్పడెను. అవేవన 1 బీదారు, 2 బీరారు, 3 అహమ్మదునగరము, 4 బీజపూరు, 5 గోలుకొండ. బీరారునందు రాజ్యము చేయువారిని “బరీక్ షాహ” లనియు, బీదారునందు రాజ్యము చేయువారిని “ఇమ్మద్ షాహీల” నియు, అహమ్మదునగర ప్రభుత్వమువారిని “నిజామ్ షాహీల” నియు, గోలుకొండయందు రాజ్యము చేయువారిని “కుతుబ్ షాహీల” నియు, బీజపూరునందు రాజ్యముచేయు వారికి “అదిల్ షాహీల” నియు వాడుచుండిరి.

పాఠకులారా! మనము ప్రస్తుతపు చరిత్రకు సంబంధించిన అహమ్మదునగరమునకు మరలెదము. ఈ అహమ్మదునగర రాజ్యము 1489 వ సంవత్సరమున అహమ్మద్ షాహచే స్థాపింపఁబడెను. ఈతఁడు 1508 వఱకు రాజ్యము చేసెను. ఈతని తదనంతరము బురహాన్ నిజాంషాహయును, అతని వెనుక హుసేన్ నిజాంషాహయును రాజ్యము చేసిరి. మనకథానాయకయగు చాందబీబి (చాందసుల్తానా) యీతని పుత్రికయె. అహమ్మదునగరు, బీజపూరు, గోలుకొండ నవాబులు విజయనగరముపై దండెత్తుటకు నిశ్చయించుకొన్న కాలములో నహమ్మదునగర రాజైన హుసేన్ నిజాంషాహ తనకు మార్తైన చాందబీబీని బీజపూరు నవాబైన అల్లీ ఆదిల్ షాహకిచ్చి వివాహము చేసెను. వివాహము జరిగిన పిమ్మట చాందబీబి తనభర్తతో నివసించుచుండెను. పిమ్మట 1581 వ సంవత్సరమున నీమె పెనిమిటియగు అల్లీ ఆదిల్ షాహను నొకఁడకస్మాత్తుగాఁ జంపెను. అల్లీ తమ్ముని కొడుకగు రెండవ యిబ్రాహిం ఆదిల్ శాహ చాలపసివాఁడగుటచే చాందబీబి కమాల్ ఖానను మంత్రి సహాయమువలన రాజ్యము నేలుచుండెను. బీజాపురమునందు మంత్రులు చాందబీబీని కష్టములపాలుఁజేసి దేశమునంతయు సంక్షోభము గలుగఁజేసిరి. మంత్రిపదవులకొఱకై వీరు తగవులాడి రెండుపక్షములవారైరి. పిమ్మట అబ్దుల్ హసనను వానికి ప్రధానత్వ మిప్పింపఁబడెను. దిలావర్ ఖానను సిద్దీ మిక్కిలి గర్వించి అబుల్ హసనునుజంపి తానే ప్రధానుఁడయ్యెను

ఈదిలావర్ ఖానుఁడు మిక్కిలి రాజ్యకాంక్షగలవాఁడగుటచే చాందబీబి బీజపురమునందుండిన తనయాటలేమియు సాగవని దలచి యామెను దిన్నగ నహమ్మదునగరమునకుఁ బంపివేయ నొకపన్నుగడను బన్నెను. అదెట్టిదనిన ఇబ్రాహీం ఆదిల్ శాహ

చెల్లెలగు ఖుదీజాసుల్తానా యను రాజపుత్రిని అహమ్మదు నగరరాజైన మీరాన్‌హుసేనున కిప్పించి ఖుదీజాసుల్తానాకుఁ దోడుగ చాందబీబిని అహమ్మదునగరమునకుఁ బంపెను. చాందబీబి చేయునదిలేక అహమ్మదునగరమునకు రావలసివచ్చెను. ఖుదీజాసుల్తానాను పెండ్లియాడినపిమ్మట మీరానుహుసేను అయిదు సంవత్సరములు మాత్రము రాజ్యము చేసెను. ఈతని వెనుక యాతని పినతండ్రియగు బురాణాశాహా యనువాతఁడు నాల్గుసంవత్సరములు రాజ్యము జేసెను. పిమ్మట ఇస్మయిల్‌శాహాయును, ఇబ్రహింనిజాంషాహాయును రాజ్యముచేసిరి. ఈతని మరణానంతరమునందతని పుత్రుఁడగు బహదుర్ చాలపసివాఁడగుటచే చాందబీబి మిక్కిలి శ్రద్ధవహించి యాబాలుని పేరిట అహమ్మదునగరరాజ్యము తానే యేలుటకు మొదలుపెట్టెను. చాందబీబియు బహదర్ యెప్పుడెప్పుడు రాజ్యార్హుఁడవునా యని వేచియుండెను. బహదర్‌కు షాజిబీబి యను సహోదరి యుండెను. షాజిబీబి వయస్సున బహదర్ కన్నమిగులఁబెద్దది. అమె పదునెనిమిది సంవత్సరముల ప్రాయముగలదై నిండుజవ్వనమున విరాజిల్లుచుండెను. చాందబీబి బహదర్ షాజిబీబీలయెడల సమమయిన ప్రేమనుగలిగి రాచకార్యముల నన్నిటిని తానేవహించి తనప్రజలను కన్నబిడ్డలవలెఁ బోషించుచుండెను. ఆమె మంత్రులలోకెల్ల మాలికాంబరు ప్రధానమంత్రియు, సహచరుఁడునైయుండెను. ఈతఁడసమాన బలపరాక్రమవంతుఁడై సైన్యాధిపత్యమును వహించి రాచకార్యములందుగూడ తనబుద్ధికుశలతనుఁ జూపుచుండెను. ఆమెరెండవమంత్రియగు హుసేనుమీర్జాయును మూడవమంత్రియగు అబ్దుల్‌రహిమానుడును బలపరాక్రములందు మాలికాంబరుతోఁ దులఁదూగుచు నాతనికిఁ బలుకార్యములందు సహాయపడుచుండిరి. చాందబీబి నాలవమంత్రియగు హమీరుఖానుఁడు మాత్రము రాణిగారి మన్ననఁబడయఁగోరి పైఁజెప్పఁబడిన మంత్రిత్రయముతోఁ గలయక ప్రత్యేకముగనుండి రాణిగారిచిత్తమే తనభాగ్యమని దలచుచుండెను.

షాజిబీబి పసితనమునుండియుఁ జాందబీబితోఁగూడ బీజపూరునందే కాలముఁ గడుపుచుండినందున యిబ్రహింఆదిల్‌శాహా పినతండ్రికొమరుఁడగు మహమ్మదు ముస్తఫాయం దత్యంతనురాగముగలదై యతనినిదప్ప వేఱొకనిని పెండ్లాడ నిచ్ఛలేకయుండెను. ముస్తఫాయును శైశవమునుండి స్నేహముగనున్న షాజిబీబియం దనురాగముగలిగి వేఱొకయువతిని పెండ్లాడనిష్టములేక షాజిబీబి నెప్పుడెప్పుఁడు వివాహమాడుదునాయని వేచియుండెను. చాందబీబియు భర్తృవియోగదుఃఖానల సంతప్త

యగుచున్నను ధైర్యమువీడక పైకిమాత్రము రాజ్యసంతతివారమని చెప్పుకొని యామెను రాజ్యభ్రష్టగావింపఁదలంచిన పెక్కుశూరుల యుక్కడంచుచు రాజ్యమేలుచుండెను.

:o;

## నాల్గవ ప్రకరణము.

అహమ్మదునగరమునకు దక్షిణభాగమున నొక సన్నపాటి రస్తాగలదు. ఈరస్తా దక్షిణమున పోనుపోను యొక గొప్పయరణ్యములోనికిఁ జొచ్చియున్నది. అయరణ్యమును దాటితిమేని యారస్తామూలముననే యనేకపట్టణములకుఁ బోఁగలుగుదుము. ఈరస్తా కిరుపార్శ్వములను బాటసారుల కనుకూలముగఁ జెట్లు నాటబడియున్నవి. మఱియు నాచెట్ల కిరువంకల నిలివిడెత్తున నెత్తుగఁ బెరిగియున్న పొదలును, మొక్కలును, తీవలును దూరముగనున్న గుట్టలవఱకును వ్యాపించియున్నవి. అక్కడక్కడఁ బాక్షిప్రశ్రమంబుల నొకరిద్దఱు మనుష్యులుమాత్రము పోవుటకు సరిపడిన యిఱుకు త్రోవలామార్గంబునఁ గలయుచున్నవి. ప్రభాకరుఁడు తూర్పుదిక్కున నుదయించెను. బాలభాస్కరుని లేతకిరణములు మహీరుహములమీదను జేరువనున్న పర్వతములమీదను వ్యాపించి బంగారు పోఁతఁబోసినచందమున నొక వింతలావణ్యమును గలుగఁజేసెను. అట్టిసమయమున నొకమనుజుఁ డొకానొకచోటినుండి తురగారూఢుఁడై బయలుదేరెను.

ఈతఁడు రమారమి ముప్పదియేండ్లప్రాయముగలవాఁడు. బాహువులు దృఢములై మోకాళులవఱకును వ్రేలాడుచుండెను. అతనిముఖపద్మము సుందరమై గంభీరభావమును స్పష్టపఱచుచుండెను. ఈతనిదేహకాంతినిఁబట్టియు, నీతఁడు ధరించియుండు యుడుపులనుఁబట్టియు నీతఁడొక మరాటిసర్దారుఁడని తెలియవచ్చుచుండెను. ఈతనికిఁగొంతదూరమువచ్చువఱకునుఁ బ్రయాణము సుఖముగనుండెను. అప్పటికైదాఱుఘడియల ప్రొద్దెక్కెను. అప్పుడు వేసగికాలమగుటచే నప్పటినుండియు నెండవేడిమి హెచ్చసాగెను. స్వారిచేయుటంబట్టియు, మధ్యాహ్నకాలము సమీపించుటంబట్టియు మన బాటసారి దేహమంతయు స్వేదబిందువులచే నిండి, బడలికయు, నాకలియు, దప్పియు గలుగఁజేసెను. అతని హయమును పైకారణములం బట్టి డస్సినదై మందగమ

నెమునఁ బోవుచుండెను. అతఁడు చనుచున్న మార్గమునకుఁ దూర్పుదెసను సుమారు రెండుక్రోసుల దూరమున నతివిశాలంబులును, నానావిధకుసుమఫలభరితంబులును నైన వృక్షంబులు చాలదూరము వరుసగ వ్యాపించియున్న ట్లాతఁడు కనుఁగొనెను. అందుండి గంధవాతూల మప్పుడప్పుడు మనోహరముగ వీతెంచుచు మన పాంథుని బడలికను గొంత యుపశమింపఁజేయుచుండెను. దానింబట్టి యతఁ డదియొక విపినప్రదేశంబనియు నందేదేని యొకనది యుండుననియు నూహించి మార్గమును దప్పించి యరణ్యమార్గమునఁ బోయి దానిఁ బ్రవేశించెను. అప్పటికి మధ్యాహ్నమాయెను. మన బాటసారి దలచిన ట్లది వనముగాదు. అదియు నరణ్యప్రదేశమే. అయిన నచట గొప్పగొప్ప మహీరుహములు లేక పండ్లదినుసుల చెట్లు విశేషముగ నుండెను. ఆవృక్షములకు సమీపముననే యొక మహానది ప్రవహించుచుండెను. బాటసారి దానిం జూచి యానందభరితుఁడై యశ్వమునుండిదిగి దానివీపుఁ జఱిమి యందుండెడు పచ్చికబయలున మేతకు విడిపించి తానా నిర్మలోదకమును గడుపార ద్రావి యొక విశాలసాలమహీజముక్రింద విశ్రమించెను. అంత దానేదియో నాలోచించుచుఁ దనకు దగ్గరగనే చెట్లు దట్టముగఁ బెరిగియుండుటను జూచుచు నాశ్చర్యపడుచుండెను. అంత నాతఁడు దానిం బరిశీలింపఁ దనచోటినుండి లేచి యచ్చోటికరిగెను. పిమ్మట గొన్ని పురుషవాక్యములు వానికి వినవచ్చెను.

ఆశబ్దముచే నాతఁ డదరిపడి నిర్జనారణ్యమునఁ దట్టి మనుష్యవాక్యములు వినఁబడుటకు గారణ మేమని యోచించుచు నాపొదనంతయుఁ జక్కఁగ బరిశీలించెను. అతఁ డచ్చట నేమియుఁ గనుగొనలేదు గాని యిరువది కిన్నడో కొంతమందిమనుష్యు లాపొదవద్ద దిరిగినట్లు యచ్చటనుండు యడుగులజాడనుబట్టి కనుగొనెను. అంత నావింతఁ బరిశీలింప నాతఁడు బ్రక్కనున్న యొకబండపైఁ గూర్చుండెను. అతని కంటికినూటిగ నాపొదలోఁ గొన్ని తీవలు దురువఁబడియుండెను. బాటసారి దనహస్తంబున నాతీగెల నావలకారవైచెను. వెంటనే గుండియ ఝల్లుమనునట్లు తనకొక గొప్పరంధ్రము గాన్పించెను. అంత నతఁడు దీర్ఘాలోచన జేయవొడగి తుద కాసారంగము మనుష్యనిర్మితమనియు, గ్రూరమృగము లందేవియు వసింపవనియు తెలిసికొని ధైర్యమవలంభించి దానింజొచ్చెను. అదియొక చీకటికోనగనున్న ట్లాతఁడు కనుగొనెను. లోపల మెట్లు నిర్మింపఁబడియుండుటచే నాతఁడు సులభముగ నొకఘడియకాలములో యాసారంగమును దాటి యావల మైదానమునఁ జేరెను. అచ్చటమాత్ర మంతచీకటి లేక వెల్తురుగనుండుటచే నాతఁడు చిన్నగృహ మొకటి కట్టఁబడియుం

డుటను జూచెను. పిమ్మట నాతఁ డాగృహమువద్దకు మెల్లగఁ జేరబోయి, దీర్ఘకాయుండును, కృపాణపాణియు నగు నొకపురుషుండు తనకత్తిని ఝుళిపించుచు నాయింటివాకిట నటునిటు తిరుగుచుండుటను గనిపెట్టెను. వానికంటఁబడకుండ బాటసారి మెల్లగా నాయింటివెనుక కేగి లోపల నొకకుర్చీపై గోరమీసములుగలిగినట్టియు నెత్తిని యంగరకా దొడిగినట్టియు నొక శూరాగ్రేసరుని గాంచెను. ఆతని కిరువైపుల నిద్దరుమనుజులు వింజామరులఁ బట్టుకొని నిల్చియుండిరి.

పిమ్మట వికృతాకారులగు నలుగురు నల్లనిపురుషులువచ్చి చేతులుకట్టుకొని యాతనియెదుట నిల్చుండిరి. అంత ఖావరు "ఓరీ మీరు పర్వతప్రాంతములనివసించు దృఢశరీరులనియు, నసమానప్రజ్ఞావంతులనియుఁ దలచి మిమ్ముల నేనమ్ముకొని యాపనికి వినియోగించినందులకు నాదేతప్పయినది. లేనియెడల నొక బక్క-చిక్కిన మానవునికివెఱచి యాబాలు నూఱకవిడుతురా? ఆపిల్లవానిప్రాణముల నప్పుడే తీయక వానితలను నాయెదుటికి తీసుకొనిరాక రిత్తహస్తములతో నామొగముఁజూడ మీకెట్లు చెల్లెను. గుండఁడుసహితము మృతిజెందెను. ఇఁకనాస్త్రీ మనపించ మార్పఁగలదు. మీరందఱిలో నాబాలుని విడచినవాఁ డెవ్వఁడు ?

మొదటివాఁడు—స్వామీ ! మేమాపిల్లవానిని చెట్టునఁగట్టి చంపుటకుసిద్దపడి యందఱ మాబాలునివంకఁ జూచుచుంటిమి. వెంటనే గుండడితలదెగి క్రిందఁబడెను. మేమందఱము భయపడి వెళ్ళితిమి. ఆవలేమిజరిగెనో మాకుఁ దెలియదు.

రెండవవాఁడు—మహాప్రభో ! మమ్ముల నేటికి మన్నింపుఁడు. ఇఁకమీద నిటువంటి పొరపాటులను జరుగనీయము. మనమిఁకమీదఁ జేయఁబోవు కార్యములలో నతిజాగరూకత గలిగియుందుము.

ఖావరు— "ఆస్త్రీ నెట్లయిన చంపవలయును. మననవాబుగారిని సంతోషపెట్టవలయును. రాజ్యమాతనికేవచ్చునట్లు మనమాతనికి సహాయపడవలయును. అహమ్మదునగరములో నాస్నేహితులు నాకొఱకై వేచియుందురు. నేనచ్చటికి వెళ్ళవలయును.,, అని చెప్పుచు వారినందఱిని తనవద్దకుఁబిల్చి మఱికొన్నిరహస్యములను వారిచెవిలోనూది వారిసావలనంపి బిఱబిఱ నొకకాగితమునుదీసి దానిలోఁగొన్ని విషయములనువ్రాసి, మేజామీద బెట్టి యాగృహమువదలి బయటికిరాఁబోవుచుండెను. ఇంతలో బాటసారి ఖావరువచ్చుట నెఱింగి తక్షణమే యాసారంగపు మెట్లనెక్కి బయట కురదొంచి తనయథాస్థానమున జేరెను. అంతనాతఁడు తన గుఱ్ఱముపై జీనివైచి దానినధిరోహించి యతిత్వరితగతిని దానింబోనిచ్చుచు నిట్లాలోచింపగడగెను. "ఆహా !

యీదుర్మార్గులెంతపనిఁ జేయఁబూనుకొనిరి. ఇన్నిదినములనుండియు రాణిగారికి సంకటములను గలుగఁజేయుచుండిన దుర్మార్గులువీరేయని నాకిప్పుడు దృఢముగ దెలియవచ్చినది. రాణిగారికేదో ద్రోహము చేయుదలచిన క్రూరాత్ములిక జనులనూరక విడుతురా? ఆకోరమీసములవాఁడు వారియజమానుఁడు గాఁబోలు. వానిమాటలన్నియు వినఁబడెనుగాని, మరల నేవోకొన్ని రహస్యములను వారిచెవినూదెను. అందేమిసంగతులున్నవో యెవరెఱుఁగుదురు. వీరిదుండగముల నడంప రాణిగారితో నీవార్త జెప్పవలయు,, నంచుఁ దనగుఱ్ఱమును వడివడిగ నహమ్మదు నగరమునకుఁ బోవుమార్గమున బోనిచ్చుచుండెను.

——(§)——

# అయిదవ ప్రకరణము.

మనచరిత్రకాలమున హిందూదేశమున డిల్లీనగరముకంటె బ్రసిద్ధికెక్కినపట్టణము వేరొకటిలేదు. ఈకాలమున నక్బరుచక్రవర్తి దానింబాలించుచుండెను. మనదేశమందు రాజ్యమేలిన మహమ్మదీయ రాజులలో నీబాదుషాహో యప్రతిమరాజని చెప్పుటకేసందేహము లేదు. ఏరాజు మతభేదములులేక యన్నిమతములవారిని దయతోఁ బ్రోచుచుండెనో; ఏరాజు రాజపుత్రస్త్రీలఁ బెండ్లాడి వారిబంధువులకు గొప్ప యుద్యోగము లిచ్చుచుండెనో; ఎవనికాలమున క్రూరమగు దురాచారములన్నియుఁ గొట్టివేయఁబడెనో; ఏరాజు సద్గుణపుంజములు జనులెల్లరచే నుతింపఁబడుచుండెనో; ఎవనిబాణసంధానము జూచులకు భయసంభ్రమముల గలుగజేయుచుండెనో అట్టి యక్బరుచక్రవర్తి ఢిల్లీని బరిపాలించుచుండ జనులెల్లరు సుఖముగ జీవించుచు శత్రువులవలన నేబాధలులేక హాయిగ కాలము గడుపుచుండిరి. ఈతఁడు రాజ్యమునకువచ్చిన కొద్దికాలములోనే జానుపురము, బంగాళము, కాశ్మీరము, సింధుదేశము, గుజరాతము కాబూలు మొదలగు దేశములను జయించి యసమాన బలపరాక్రమవంతుఁడై యుండెను.

ఇట్లుండ నక్బరుచక్రవర్తి యొకనాఁడు తనయాస్థాన మంటపమునకేగి తనప్రధాన మంత్రులను సేనానాయకుల నవలోకించి యిట్లనియె. "మంత్రులారా! మొన్నటిదినమున కాందహార్ రాజ్యము మన కతిసులభముగనే లోఁబడెను మనసైన్యమునకేమియునష్టము గలుగ లేదని తలంతును. మఱియు నాముఖ్యోద్దేశమేమో మీకు

తెలుసునుగదా ! నాతాత తండ్రుల యభిప్రాయ మేమిగా నుండెనో యదియే నాత
లంపు. వారికోరికెద్దియన—అనేకరాజ్యముల జయించి లోఁబఱచుకొనుట. ఆరాష్ట్ర
ములోని ప్రజలను జక్కఁగఁ బరిపాలించుట. నాతలంపునకును వారితలంపునకును కొంచె
మైనభేదము లేదు. సాధ్యమైనంతవఱకు హిందూదేశములోని ముఖ్యరాష్ట్రముల జ
యింప నాకిపుడు బుద్ధిపొడముచున్నది ,, ఇందువమీరేమందురు. అంత బ్రధానమం
త్రిలేకగ్రీవమున "మహాప్రభూ ! మీయభిప్రాయ మెంతయు శ్లాఘనీయము అది
యుండుగాక మనమొగలాయి రాజ్యమును స్థాపింపమాకుఁ జాలకాలమునుండియుఁ ద
లంపు గలిగియున్నది. అందుకై మనమనేక రాష్ట్రములను జయింపవలసియున్నది. మ
ఱియుఁ బ్రస్తుతమారాష్ట్రముల నేలు రాజులందఱు మీపాదాక్రాంతులు గావలయు
ను. అంతగాని హిందూదేశమంతయు మనస్వాధీనము గానేరదు. ఇంతవఱకును మ
న మేరాజ్యమును జయింపవెళ్లినను మనకది సులభముగనే లోఁబడుచున్నది. ఇదంత
యు నేలినవారి యదృష్టమేగాని వేఱుగాద ,, ని చెప్పునంతలో నొకపరిచారికుఁ డరు
దెంచి "ప్రభూ ! ద్వారమున నెవరో తమదగ్గ వార్థమై వచ్చియున్నారు. ఏలినవా
రి శెలవైన రానెంచుచున్నాఁడ ,, న నక్బ రావచ్చినవానిని రానాజ్ఞయిచ్చెను. అందీ
నుఁడైన యొకయౌవనవంతుఁ డక్బరు నెదుటనిల్చెను. రెండవ ప్రకరణమునం జెప్పఁ
బడిన పురుషుఁ డీతడేయని చదువరు లెఱుఁగగలరు. అట్లువచ్చిన పురుషుని అక్బరుచి
తాసనాసీనుం జేసెను. పిమ్మట నానూతన పురుషుఁ డిట్లనియె. "మహాప్రభూ ! నేన
హమ్మదు నగరమున కయిదామడల దూరమందున్న శివనేరిదుర్గము నిటీవలజయించి
దానికి నాయకుఁడుగా నున్నాను. నాపేరు మియర్ మంజూ నాసమీప బంధువులలో
నొకఁడును నైజాంశాహీవంశమునకు సంబంధించినవాఁడును నగు నొకబాలుఁ డిప్పుడు
అహమ్మదునగరరాజ్య మేలుఁబడి హక్కునుగలిగి యున్నాఁడు. ఆపిల్లవానికి రాజ్య
మును జెందనీయక యనేకమంది తమకుసహితము హక్కుగలదని వాదించుచున్నారు.
మాలో మాకే దినదిన జగడములు గలుగుచున్నవి. మరల వారిలోఁ గొంతమందితోనే
గలసి ప్రస్తుతమా రాజ్యపురాణియని పేరుబెట్టుకొని, బహదరనుపిల్లవానికే హక్కు
గలదని గట్టిపట్టుపట్టి వాదించుచున్న చాందబీబీతో యుద్ధమాడితిమి. సంపూర్ణముగ
యోటమిబొందితిమి. అందుచేనేను మీసహాయము వేడనిటవచ్చితి. అందుచేనాయందు
మీరుసంపూర్ణ కటాక్షమునుంచి మీసేననుబంపితిరేని అహమ్మదునగర రాజ్యములో న
ర్థభాగమును నేను భక్తితో మీకు సమర్పింప సిద్ధముగనున్నాను. మఱియు చాందబీబినె
ట్లైనఁ జెఱబట్టి హింసింప నాశిష్యులలో ననేకమందిని పంపియున్నాను. వారాకా

ర్యమును నెరవేర్చినమనమతి సులభముగనే యహమ్మదునగరమును స్వాధీనము చేసుకొనగలము,, అని చెప్పెను ఇదివఱకే రాష్ట్రముల జయింపవలయుననిమంత్రులతో నాలోచనజేసిన యక్బరావార్త విన్నతోడనే సంతోషాక్రాంత స్వాంతుడయ్యెను. అంతనక్బరు చక్రవర్తి మియర్ మంజూవంకఁజూచి "అయ్యా! కొద్దికాలములో నేనాపుత్రుఁడగు మురాదువెంట గొప్పసైన్యమును బంపుచున్నాను. నీవుదానికై వఱవవలదు. నీవు నీసేనను సిద్ధముజేసిపెట్టుమని చెప్పెను. అంతమియర్ మంజూమిక్కిలిసంతసముతో నతనికనేక సలాము లొనర్చి తనపరగణాను జేరఁబ్రయాణమైపోయెను.

—0—

## ఆరవ ప్రకరణము.

చదువరులారా! అహమ్మదునగరము తటమరలఁజూడక్కనిగిడింతము. ఆహా! ఆ ధాతశిఖరులోయనఁ భ్రమఁ బుట్టింపఁజాలిన యాహర్మ్యములను, ఆప్రాసాదములును, ఆరమణీయ భవనములు, ఆవిద్యాశాలలను, ఆనాటకశాలలను, జూడుడు. కన్నులు మిరుమిట్లుగొల్పుచు చిత్రవిచిత్రములుగ నిర్మింపఁబడి దేదీప్యమానమై వెలుంగుచున్న గొప్పసౌధములును,గను పండువై గనుపించుమనోహరమైన కుసుమతతుల నలంకరించుకొని ప్రభాకరుని యఖండతేజో రూపమును మింటఁగలపి చల్లని మందమారుతముచే నప్పురజనుల మనములుల్లసిల్లంజేయుచు నల్లిబిల్లిగనల్లుకొని బ్రకాశింపుచున్న తరులతాయుద్యాన వాటికలను, సాయంసమయమున సౌధోపరిభాగమున విశ్రాంతికై విహారము సల్పుచున్న యాసుందరాంగనల దిలకింపుడు. ఆహా! వారియందమేమి! అల్లదిగో ఆవర్తక బజారు సొంపుదిలకింపుడు. ఎచ్చటజూచినను ధాన్యరాసులు, ఎచ్చటనువస్త్రపుగుట్టలే! అత్యద్భుత శిల్పకళా సౌభాగ్యభాసురమై ఆపురంబున వసించుజనులు సత్ప్రవర్తకులేకాని కుత్సితప్రవర్తనగలవారంను లేకపోలేదు. మఱియు బుద్ధికుశలతగలిగినపండితపామరులతోడను యుద్ధక్రియను జక్కగనెఱిగిన వీరులతోడను యాపట్టణము నిండియున్నది.

చాందబీబి నివసించు నగరు మిక్కిలి పెద్దది. ఈనగరునకు పంచహజారములు గలవు. ప్రతిహజారమునందును గావలిగాచువారు తుపాకులను భుజములపైఁ బెట్టుకొని సదా నగరునుగాపాడుచుందురు. నగరులోనికి రాణీవద్దనుండు మంత్రులును,నౌకరులును

దప్ప మిగతవారి నెవరినిగాని రాణిగారి యనుజ్ఞను వడసినపిమ్మట నీకావలివారు వారిని నగరులోనికిఁ బోనిచ్చుచుందురు. పంచహజారములను దాటితిమేని మనమొక పెద్ద బంగాళాలోనికిఁ బోయెదము. ఇందనేకమంది నౌకరులు రాజ్యాంగవ్యవహార విషయములను నెరవేర్చుచు వచ్చుంబోవుళ్ళ విషయములగు లెక్కలను జక్కఁగఁ బరిశీలించుచుందురు. ఈసౌధమునకుఁ బ్రక్కనే మఱియొక హర్మ్యము గలదు. దీనికిఁ బైయంతస్థునందు విశాలమయిన యొకగదిగలదు. ఇది చిత్రవిచిత్రములుగ నలంకరింపఁబడి యుండెను. ఈగదియందే చాందబీబి సాధారణముగ దనమంత్రులతో రహస్యాలోచనలు సల్పుచుండును.

ఒకదినమున మధ్యాహ్నము మూఁడుగంటలకు పిమ్మట చాందబీబి యీగది యందుగూర్చునియుండెను. ఆమెకిరుపార్శ్వముల షాజిబీబియును, బహదరును గూర్చునియుండిరి. చాందబీబి దాపున మంత్రులెవ్వరును లేరు. అత్తరుణమున చాందబీబియు, షాజిబీబియుఁ దమయంతరంగములయందే నింతదనుక నిమిడియున్న విషయములను గూర్చి సంభాషింపఁ దొడగిరి.

చాంద—షాజిబీబీ! మొన్న బహదరుకుఁ దటస్థించిన ఘోరయాపదను గుఱించిన విషయమును దలచినప్పుడెల్ల నామనస్సు మండుకొని పోవుచున్నది. ఇంతఁ జేసిన దుర్మార్గులిక నెంతపనిఁ జేయ నెంచియున్నారో! మియుర్ మంజూ మనతోఁ బగ సాధించినదిమొద లిప్పటివఱకును బ్రజలకు నేదోయొకకీడును గలుగ జేయుచునే యున్నాఁడు.

షాజి—అమ్మా! యింతకుముందొకప్పుడు మీరునాతో నేమిచెప్పియుంటిరో జ్ఞప్తికిఁ దెచ్చుకొనుడు. "నాకంఠమున బ్రాణము లుండువఱకుఁ బగవారితోఁ బోరి అహమ్మదునగరమును శత్రువులచేత బడనీయను,, అని నుడివియుండలేదా? మఱియునాదుర్మార్గుఁడు అక్బరు చక్రవర్తిని సహాయము వేడఁగోరి డిల్లీకరగినట్లు నిన్ననేగదా మనకు వర్తమానము వచ్చినది.

చాంద—డిల్లీకిఁబోయిన నక్బరుపాదుషా యిట్టిదుర్మార్గునికి సహాయము జేసుననితలంచితివా? సహాయ మొనర్చుననియే దలతుముపో మనకుమాత్రము సాయపడువారు లేరా? ఇబ్రహీంఆదిల్ శాహా మనకుఁ బ్రాణమునైన దానము చేయుటకు సిద్ధముగ నున్నాఁడు.

చాందబీబి యిట్లు చెప్పినప్పటికి హాజీబీబి తలవంచెను. కారణమేమి? ఇబ్రిహింఆదిల్ శాహా యనుమాట తానువినినతోడనే యామెకు బీజపూరు జ్ఞాపకమునకు వచ్చెను. వెంటనే యామె తనప్రియుడగు ముస్తుఫాను జ్ఞప్తికి దెచ్చుకొనెను. అందుచే హాజీ కొంతసేపు సిగ్గుచేదలవంచుకొనెను.

చాంద—"అమ్మా! ఏల తలవంచుకొంటివి? ఆదిల్ శాహా సహాయమొనర్పఁడనియా?,, యని యడిగెను.

హాజీ—(తనమనస్సులోని సంగతిని వెలిబుచ్చక) "తప్పక సహాయమొనర్చియే తీరును. ముస్తుఫాసహితము ఇబ్రిహింతోఁగూడ సైన్యాధిపతియై వచ్చునేమో,, యని చెప్పుచుఁ దనప్రియుని నామాక్షరముల నించుకసేపు స్మరించుటచేఁ దనకుఁగలిగిన యానందమును వెల్లడిజేయుచు భాష్పములనుఁ గన్నులనుండి బొటబొట కార్చుచుండెను.

చాందబీబి హాజీబీబియొక్క హృదయమును గనుగొన్నదై "అమ్మాయీ! నీ సంకల్పమెట్టిదో నాకుఁ దెలియవచ్చెను. భగవంతుఁ డచిరకాలములోనే దానినినెరవేర్పఁగలఁడు. నేనుదానికై కావలసినంత యత్నమును జేసెదను.,, అని చెప్పునంతలో గడియారమైదుగంటలు గొట్టెను. అందుచే వారచ్చటనుండిలేచి పరిశ్రమాగారమునకుఁబోవు మార్గమునఁ బోవుచుండిరి.

హాజీబీబియుఁ జాందబీబీవలెనే యుద్ధశ్రమమును జక్కఁగ నెఱిగియుండుటచే నప్పుడప్పుడు యుద్ధములలో చాందబీబికిఁ దోడుపడుచుండెను. వారిద్దఱు పురుషులవలెనే మంచిశరీరపుష్టిని గలిగినవారు. దేశపరిశ్రమమునకై వీరిరువురికి నంతఃపురమునందే యొకగొప్పగదిగలదు. దానిలోజిత్రవిచిత్రములైన ఆయుధములు లోడీలు మున్నగు దేహపరిశ్రమమున కుపయోగపడు పలువిధములైన పనిముట్లు నిండియుండెను. ఆగదియందచ్చటచ్చట యుద్ధవీరుల పటములు గట్టఁబడియుండెను. దేహపరిశ్రమ జేయుకాలమున వీరిబింబములు ప్రతిఫలించుటకు రెండుగొప్పయద్దము లాగదిలోఁ గట్టఁబడియుండెను. ప్రాతఃకాలమునను సాయంకాలమునను వీరిద్దఱు దేహపరిశ్రమ జేయుటకాగదికిఁ బోవుచుందురు.

అట్లే నేటిసాయంకాలమునగూడ హాజీబీబియు చాందబీబియును దేహపరిశ్రమ గదికేగి యొకఘంటకాలము శరీరసాధకమొనర్చి వెంటనేస్నానమాడుగదికేగి హా

యిరి. అప్పటికి నలువురు పరిచారికలరుదెంచి వారినిజలక మాడించి భోజనశాలకుం గొంపోయిరి. ఇంతలో బహుదరప్పటి కరుదెంచెను. వారుముగ్గురును వేర్వేరు పీటలపైం గూర్చునియుండ బంగారుపళ్ళెరములు భోజనపదార్థములచే నింపంబడి తీసుకొనిరాంబడెను. అంతటం ముగ్గురును సరససల్లాపములాడుచు భుజించుటకారంభించిరి. వారుభుజించు కాలమున నల్వురు పరిచారికలు వారికివింజామరలు వేయుచు వారిప్రక్కననిలువంబడి యుండిరి. షాజిబీబి భోజనముచేయునపుడు యోచనాతరంగములెన్నియో హృదయవారధినుండి వెల్వడి యామె ముఖపద్మంబున గప్పుకొనుచుండెను. దీనినంతయుం జేరువనున్నం బరిచారిక గనుగొనుచుండెను. ఇంతలో వారిముగ్గురికి భోజనమాయెను. అప్పుడు దాదాపుగ నెనిమిదిఘంటలు కావచ్చుచుండెను. చాందబీబియును, బహుదరును వారిశయ్యాగృహములకుం జేరంబోయిరి. షాజిబీబియుం దాను పరుండుగదికి వెళ్ళిపోయెను. అట్లుషాజి శయ్యాగృహమునకేగి తలుపు దగ్గరగవేసుకొని పట్టుపాన్పుపైంజేరి తానిన్నిఘంటలకు రానియమించిన యొకమనుజుని కొఱకై వేచియుండెను. ఇంతలో నాగదియొక్క తలుపుం దెరువంబడెను. ఇప్పుడు షాజిబీబికొక పకీరు కాన్పించెను. తటాలునషాజి మంచమునుండి లేచి సాష్టాంగ నమస్కార మొనర్చెను. అంతంబకీరు “అమ్మా! నీసంకల్పము కొద్దికాలములోనే నెరవేర్పంగలను దానికైమీరుచింతింప నవసరములేదు. నా మేనిలోం బ్రాణములుండ నెవరెన్ని యాటంకములు గలుగంజేసినను నేనాపనిని సఫలముగావించి మిమ్ములను సంతోషవార్ధినోలలాడించెద,, నని చెప్పెను. అంతషాజిబీబి “కరుణాసముద్రా! నిన్నునే నేమని పొగడగలను. నాకుమీరుచేయంబోవు మహోపకారమున మీకెన్నికష్టములు గలిగినను కలతంజెందక నాకార్యమును యవిఘ్నముగ జరుగునట్లు జేయుము. మీశక్తికొలది బ్రయత్నించుండు ఆదుష్టులొకవేళ సాహసించి కార్యభంగము గలిగింతురేమో మీరుబహుజాగ్రత్తగ మెలంగవలయు,, నని చెప్పుచుం దనపాన్పుక్రిందనున్న యొక కాగితమునుదీసి పకీరుచేతికందిచ్చెను. అంతం బకీరు దానిని తన యంగరకాలో బదిలపరచుకొని యామెవద్ద శెలవుంబుచ్చుకొని యెచ్చటికో వెళ్ళిపోయెను. షాజిబీబియుం దాందలచిన కార్యమెట్లుకాగలదోయని యూరక దానిందలంచుచు నిద్రించెను.

——— :0; ———

# ఏడవ ప్రకరణము.

అహా! రాత్రి సృష్టి, స్థితి, లయములకు హేతుభూతుఁడైన భగవంతునిచే సృష్టింపఁబడిన సకలజంతు సంతతికి నపారనిద్రాసుఖమొసంగు మహోపకారిగదా! మఱియుఁ బాపకర్ములకును, జారచోరులకును గంటికిఁ గూర్కు రానీయక వారిచ్చవచ్చినట్లు జరుపుటలో సహాయభూతమయి యుండునుగదా! అట్టిసమయమున నహమ్మదునగరములోని జనులందఱు తమ్ముఁదా మెఱుఁగక నిద్రించుచుండిరి. పక్షులన్నియుఁ గూజితములుమాని తమ ఱెక్కలలో ముక్కులఁ జొప్పించి గూండ్లయందు గూర్కుచుండెను. ధరణీరమణికిఁ గాలపురుషుండు వట్టిన ధవళఛత్రమువలె చంద్రుడు గగనభాగము నలంకరించి యానగరములోని సౌధములకు వెండినీరు బోయుచుండెను. ఉన్నత సౌధములయొక్కయు, మసీదులయొక్కయు నీడలు వీధిలోనికి వ్యాపించి యసమానసౌందర్యము నొలికించుచుండెను. రాత్రిచాల ప్రొద్దుపోయెను. రెండుయామముల రాత్రికిఁ దక్కువకాలేదు. ఊరంతయు నిశ్శబ్దముగా నుండెను. కేవలము మధ్యమధ్య నొకటి రెండు కుక్కలు దూరమందున్న చెట్లకొమ్మలు కదలుటనో మఱేదైన మెదలుటనో చూచి మొరగుచు దిఙ్మండలమంతయు బ్రద్దలగు నట్లుజేయుచుండెను.

అట్టిసమయమున నొకపురుషుడొక వేషధారియై అహమ్మదు నగరపువీథులలో బడి పోవుచుండెను. గస్తిదిరిగెడు వారడ్డము వచ్చెనేని యాతఁడేదైన స్థంభముచాటున డాగి పోవుచుండెను. ఆగొందెకు దక్షిణపుశ్రేణిలో బదియవ గృహముకడ మన వేషధారి నిల్చిపోయెను. అంత నాతఁడా యింటివాకిట నిల్చి మెల్లగఁ దలుపుఁదట్టెను. పిమ్మట నిద్దరు మనుష్యులు లోపలనుండి బరుగెత్తి వచ్చి యాతలుపును దీసిరి. అంత వేషధారి లోపలఁ బ్రవేసించెను. మరల కవాటము బంధింపఁ బడెను. వెంటనే వేషధారి యొకపెద్దహాలులోఁ బోవుచుండెను. అంత నిద్దఱు మనుష్యులు లీతనికెదురుగ వచ్చి సలాములొనర్చి గూఢమయిన మార్గముల నాతని దీసికొని పోవుచు నొకగదిఁ జొచ్చిరి. ఇతరులకెవరికైన నాగదిని బ్రవేసించుట కతికష్టముగ నుండును. ఇట్లుండుటచేనది యొకయాలోచనా మందిరమని తెలియ వచ్చుచుండెను.

పైఁజెప్పఁబడిన గదిచాల విశాలమయినది. దక్షిణపు దిక్కు గవాక్షముగాకఁదక్కినవన్నియు మూసివేయఁబడి యుండెను. ఇతరవస్తువులేమియు నాగదియందు విశేష

టుగ లేవు. ఒకబల్లపైఁ బింగాళిపాత్రములందు గొన్ని ద్రావకములును, లేపనములును జేర్పబడి యుండెను. దానికెదురుగ నొకకుర్చీపై నొకస్థూలకాయుఁడు గూర్చుని యుండెను. అతనిముఖమండలము క్రోధఘూర్ణిత మగుచుండెను. బొమలు ముడివడి యెను. కోపానలముచేఁగలిగిన హృదయతాపము వలన నాతఁడూరక రొజుచు నేదియో నాలోచించుచుండెను. లోపలఁ బ్రవేశించిన వేషధారి నీతఁడు చూడగనే యాతని కోపము కొంచెము తగ్గెను. వేషధారియు నాతని ప్రక్కననే యొకకుర్చీపైఁగూర్చుండెను. మఱికొంత సేపటికి నల్వురు మనుజులు వానిచెంత వేసియున్న కుర్చీలపై వచ్చి కూర్చుండిరి. అంత నాస్థూలకాయుఁడైన దస్తగిరి వేషధారి యైయున్న ఖాదరును జూచి " ఖాదరూ! ఆదుర్మార్గురాలు మనకుట్రల నన్నిటిం గనిపెట్టి మనలనందఱిని జెఱబట్టి వధింపనున్నదట. వీలయిన నిప్పుడే నేఁబోయి ప్రాణమునకు వెరువక నాస్త్రీని దెగటార్చి వత్తునని యెంచితినిగాని అయిననిది తరుణముగాదని తలఁచుచున్నాను. ఇప్పట్టున నామెను దెగటార్చుట కష్టతరముగానున్నది. సర్వకాలసర్వావస్థలయందును యామెకుఁ దనమంత్రులు సహచరులైయున్నారట. అదినిక్కమో కల్లయో నేనెఱుంగ. మఱియు గుండఁడు మృతిబొందినందుకు నాకుచాల చింతగనున్నది. వాఁడుమనకార్యముల నతిజాగరూకతతో నొనర్చుచుండెను. మనస్నేహితులలో నట్టివాఁడెచ్చటను నగపడఁడు. మఱియు మనరాజాగారి కగ్బరు చక్రవర్తి సహాయముచేయునోచేయఁడో ? ఇవన్నియు నాలోచించిచూడ నాకుభయమగుచున్నది.,, అనెను. అంత ఖాదరు " దస్తగిరీ! నీకేమింత భయము. ఎంతమంది యామెకు సహాయమొనర్చిననేమి? నేనామెను డొక్కలో బల్లెమువలె మెలగగలను. నాయుక్తులచే నేనామెను లోబఱచుకొని యామె నెట్లయిన వధింపక పోదునా! మఱియు నింకొక నూతన వార్తఁ జెప్పెద. మనరాజుగారు షాజీబీబినిఁ బెండ్లాడ నెంచియున్నాఁడు. షాజీబీబి ముస్తఫాను దప్ప వేఱెవ్వరిని బెండ్లాడదట. అందువలన షాజీపై సహితము మన రాజుగారికి కోపము హెచ్చైయున్నది. ముస్తఫాకును షాజీకిని వేఱుబంధము గలిగింప నెంచియున్నాఁడు. అట్లొనరించిన షాజీబీబి దుఃఖముచేఁ దనప్రాణములను వదలును. షాజీ మృతిబొందగనే, చాంద్‌బీబియును కాలము నొందును. అంత మనమా పిల్లవానిని సంహరించి సులభముగ నహమ్మదు నగరమును స్వాధీనము జేసుకొనఁగలమూ. పోనిండు. షాజీ మనరాజుగారినే వివాహమాడునని తలతుము. అంతట నతిసులభముగ చాందబీబి మనరాజుగారిని సన్మానించి పట్టముగట్టును. అట్లుకానిచో నెట్టులైన ముస్తఫాను మనవలలోఁ జిక్కించుకొని ప్రాణములఁ దీయవలయును. అంత

షాజీ తనప్రాణములనైన వదలును లేదా బలత్కారమున మన రాజుగారినైనా వివాహ మాడును. ఎట్లయినను మనకేలాభము,, అనెను.

అంత వాకిటనెవరో తలుపు దట్టినట్లువారికి వినఁబడెను. లోనివారు బరుగెత్తుకొనిపోయి తలుపు తీసిరి.

ఆవచ్చిన మనుజుఁడు లోపలఁబ్రవేసింపగనే ఖాదరు వానినిజూచి హైదరూ నీకొఱకే మేమువేచియున్నాము. నేడేమయిన గ్రొత్తసంగతులున్నవా ?,, యనిప్రశ్నించెను.

హైదరు—క్రొత్తసంగతులేమియు లేవుగాని నీతోగొన్నిమాటలు మాట్లాడ నిటవచ్చితిని. నీవు పాతాళగృహమునుండి యెప్పుడువచ్చితివి. వారినిబాగుగ దండించితివిగదా ? ,, యనియడిగెను.

ఖాదరు—“ దండించిన యేమిప్రయోజనము. ‘గతజలసేతుబంధన, మనినట్లు వారినిప్పుడేమి చేసిననేమిప్రయోజనము. మేము పొరబడితిమి మాదేతప్పని వారు మనః పూర్వకముగ నన్ను వేడుకొనిరి. అందువల్ల నేను వారి నిదియె మొదటితూరి యని క్షమించితి ,, ననెను.

హైదరు— “ అది యట్లుండనిమ్ము. మనతోనింతవఱకు కలహించి మనపైఁ గత్తిగట్టియున్న నాగసింగు తనయన్నయగుఁ బ్రతాపసింగుతో నిటీవల కలహించి మనపక్షముజేరి వానియన్నయొక్కయు, రాణియొక్కయు గర్వమణప నెంచియున్నాఁడు. నిన్నటి రోజున నన్నాఁతడు గలసుకొని తన్నెట్లయిన రక్షింప వేడినాఁడు. నేనుదానికి సమ్మతించితి వానికిఁగొద్దిపాటి సైన్యము గలదు. మనరాజు గారి సైన్యముతో దానిఁ గలపవచ్చును. దీనికి మీయభిప్రాయ మేమి ? ,, యనెను.

ఖాదరు— “ నీయభిప్రాయమెట్టిదో ! అట్టిదే మాయభిప్రాయము. దీనికిమనరాజు గూడ సమ్మతించును. ఇఁకనా చాందబీబిపని తెలియగలదు అనిచెప్పి తన తావునుండి లేచి ఇకమీఁద తాఁజేయఁబోవు పనులఁగుఱించి వారికి విశదముగఁ జెప్పి మఱికొన్ని పనులను జేయ వారికి నియమించి తానావేషముతో నాగృహము వదలివెళ్లిపోయెను.

## ఎనిమిదవ ప్రకరణము,

సముద్రపులోతునైన గనిపెట్టవచ్చును. మానవునిహృదయవారధి లోతుగనుటకు సాధ్యమేగాదు. పైకి మంచిగనుండి లోలోపల నెన్నియో కుట్రలను పన్నువారనేకులీ ప్రపంచమునఁ గలరు. తేనెపూసిన కటారిచందమున నుండునట్టివారిమాటల నునమ్మి జెడిపోకూడదుసుమా! ప్రత్యక్షమందిచ్చకములాడి పరోక్షమందు గార్యహానిజేయు సంగాతకాఁడు పయోముఖ విషకుంభము వంటివాఁడు. పాఠకులారా! ఇంచుకైననిట్టివారికిఁ జోటివ్వకుఁడు. వారుకొంతకాలము వఱకు మంచిగనుండి తుదకు మీకాపురములకే యెసరుపెట్ట ప్రయత్నింతురు. అట్టివారివలలోఁజిక్కి యనేకమంది తమధనమును గోలుపోయి, తమయాలుబిడ్డల సహితము త్యజించిసన్యాసులై యూరూరబిచ్చమెత్తుకొనుచున్నారు. పైకిమంచిగనుండి లోలోపల నెప్పుడెప్పు డొకనిధన మపహరింతునా, యెప్పుడెప్పుడు వానిందెగటార్చి వానికుటుంబమునకు గళంకము తెత్తునాయని వానిహృదయ మించుకైన మీఱుకనుగొనగలరా? అయిననెట్టిమహాధీరులైనను తమపూర్వజన్మ పరిపాకముకొలదిని దమకు భావికాలమున గలుగఁబోవు విపత్స్వరూపముల నెఱుగక నిట్టివారికి చోటిచ్చెదరు.

మనచరిత్రకు సంబంధించిన ఖాదరు పైఁజెప్పఁబడిన పయోముఖ విషకుంభము వంటివారిలో నొకఁడు. అతఁడిట్లాలోచనా మందిరమువదలి బయటనొక స్నేహితుని గలసుకొని యాయర్ధరాత్రమున నహమ్మదునగరములోని రాజవీధింబడిపోవుచుండెను. ఖాదనితోఁగూడ జనుచున్న పురుషుఁడొక సొగసుకాఁడు. అతఁడురూపురేఖావిలాసముల మన్మథుని దులఁదూఁగకున్నను వికారమేమియు లేక సాధారణులఁ బోలినవాఁడు. చామనిచాయశరీరంబున ధరియించిన తెల్లనివలువలు, జిగిబిగువుల దగిన చొక్కాయలు, బంగారు సరిగ తలవాటును నతనికి సొగసుందనము నతిశయింపఁ జేయుచుండెను. వీరిద్దఱి కీక్రిందిసంభాషణజరిగెను.

ఖాదరు—నాగసింగూ! నీవుమీయన్నతోఁ గలహించి మమ్ములగలసినందుకు నాకెంతయు సంతసము గలుగుచున్నది. నీవుమాతోఁగలసినట్లు హైదరిప్పుడే మాకు జెప్పెను. నేనింకఁ జేయఁబోవు కార్యములలో నీవత్యంత విధేయుఁడవై సహాయముజేయవలయును. నీకుప్రియస్నేహితులగ నున్నవారిలో నిద్దఱిని నాకు సహాయముంపవలయును. నీవుమాతోగలసిన సంగతి రాణికిఁ దెలియఁగూడదుసుమా!

నాగ—ఖానూ! నీయాజ్ఞను నేనుమీరుదునా! నీ కేదినమున నా స్నేహితులనుబంపవలయును.

ఖాదరు—నామిత్రుల కడనుండి యేదినమున నాకుజాబువచ్చునో యాదినమున సాయంత్రమారు గంటలకు వారిని నావద్దకు వచ్చునట్లుజేయుము.

వీరిట్లు సంభాషించుచు మెల్లగఁజాందబీబి నగరువాకిటఁజేరిరి. అంత నాగసింగు ఖానుని యొద్ద సెలవుఁబుచ్చుకొని తన యథాస్థానమును జేరఁబోయెను. పిమ్మట ఖాదరునగరి హజారమువద్ద కేగి నిలుచుండెను. హజారము కడనొక సిపాయి తుపాకి నొకదాని నెత్తుకొనియిటునటు దిరుగుచుండెను. అంతసిపాయి యావచ్చినమనుజునిజూచి ‘‘ఎవరు నీవు? ఈఅర్ధరాత్రిమున నీవిటవచ్చుటకుఁ గారణమేమి? యనియడిగెను. అందులకు ఖాదరు ‘‘అయ్యా మాదిశివనేరి దుర్గము. మాగ్రామము నుండి యిచ్చటకి చాలదూరమగుటచే నిటవచ్చుటకుఁ జాలకాలమైనది. పరుండుటకుఁ దావెచ్చటను దొరకదయ్యె. కాఁబట్టి యీరాత్రికి హజారమువద్దఁ బరుండి, తెల్లవారగనే రాణీని దర్శించి మాగ్రామమునకు వెళ్ళవలయును.„ అనిచెప్పెను. అందుకు సిపాయి దానికి సమ్మతించెను. ఖాదరచ్చటనే బరుండి యెప్పుడెప్పుడు తెల్లవారునాయని వేచియుండెను. ఇంతలోఁ గుట్రలు పన్నువారు, తమకుఁగల యుక్తులచేఁ దాముదలంచిన కార్యముల నపరిమత్తులై యుండవలెనోయని నాలవజాము కోడి ‘కొక్కొ—రోకో’యని కూసెను. అంత తెల్లవారెను. ప్రతిదిన ముదయమెనిమిది ఘంటలకు రాణిగారొక సభ చేయును. ఆసభలో నాదినమునఁ జేయవలసిన గార్యములను గురించి రాణిగారు తన పరిచారకులతో ముచ్చటించును అట్లే నేఁడును దెల్లవారి యెనిమిదిఘంటలకు ఖాదరు రాణిగారి సభకు వెళ్ళెను.

ఆతఁడు రాణిగారిని దర్శించిన వెంటనే యామెకనేకసలాములొనర్చెను. రాణిగారును యాతనికుచితాసన మొసంగెను. మంత్రులు దండనాయకులు మున్నగువారు ఖాదరునుజూచి యాతఁడెవఁడో సామంత రాజని దలచిరి. అబ్దుల్ రహిమానుడు మాత్రము ఖాదరును జూచినతోడనే యాతఁడెవడో జిత్తులమారియని సందేహించెను. అయిన నాతఁడు దానిని వెలబుచ్చక నూరకెద్దియో నాలోచించుచుండెను. అంత చాందబీబి యావచ్చిన నూతనపురుషుని జూచి ‘‘అయ్యా! మీరెవరు? మీదేశమెద్ది? ఇటవచ్చుటకుఁ గతంబెయ్యది? మిమ్ములను జూడ మీహృదయము దుఃఖసముద్రమున మునిగినట్లున్నది„ అనెను. అంత ఖాదరు మరింతదుఃఖము నభినయించుచు ‘‘అమ్మా! నాపేరు అహమ్మదుఖానుఁడు. మీరాజ్యమునకయిదామడల దూరమం

దున్న శివనేరి దుర్గమునకుఁ బ్రస్తుతము మియర్ మంజూ గదాయేలిక. అతనివద్ద నేను ప్రధానమంత్రిగనుండి రాజకీయవ్యవహారములఁ గొప్పపేరు వడసితిని. కొన్నిరోజులైనపిమ్మట నాకు విరోధులుగనున్నవారి మాటలనువిని నన్నుద్యోగమునుండి తొలగించి నన్ను జంపుటకనేక ప్రయత్నములుఁ జేయుచున్నాఁడు. మఱియు నేనొక దినమున గ్రామమున లేనితఱి నాయాలు బిడ్డలను వధించి, మాయింటగలధనమును దొంగిలింప నాదుర్మార్గుఁడు కొంతమందిని నాయింటిపైకిఁ బంపెను.

రాణి— రహిమానూ! చూచితివా యామూర్ఖుఁడు జేయు దుండగములు.

ఖాను—అమ్మా! నేను మాయింటికి వచ్చునప్పటికి ధనమంతయుఁ గొల్లగొట్టఁబడియుండెను. నాభార్యకును, బిడ్డకును గొన్నిగాయములు తగిలియుండినవి. అందుమీఁదట నాపట్టణమున నిక నివసించుటనుచితమని యెంచి, ఎచటనైన పొట్టపోసికొనుటకు యత్నించి యిటవచ్చితినని జెప్పుచు చాందబీబి వెంటనున్న బాలుని తట్టి యారకఁ జూచి దుఃఖించి నట్లభినయించెను.

చాందబీబి— అహమ్మదుఖానూ! ఏలనీవు బహదరు వంకఁ జూచి విలపించుచున్నావు?

ఖానుడు—అమ్మా! ఆదుర్మార్గుఁడేగదా యరణ్యప్రదేశముల వారితో స్నేహముజేసి యీపసిబిడ్డను జంపఁబ్రయత్నించినది. అయిననే మహానుభావుఁడో రక్షించెను. అమ్మా! నీదయ నాపైఁ బూర్తిగ నుండవలయునుగాని నేనామూర్ఖుని నాకుఁ గలయుక్తులచేతను, మీప్రధానమంత్రుల సహాయముచేతను యెట్లయిన దెగటార్పక పోదునా! అయిననాబాహుబలమునుగుఱించి మీకు దెలియదు.

చాంద—అహమ్మదుఖానూ! ఇకమీఁద నీ శౌర్యమునుగుఱించి వేఱుజెప్ప నక్కఱలేదు. నీవుమాపక్షమును, జేరినవాఁడవైతివి. నీవు మాముఖ్య మంత్రులలో నొకఁడుగానుండుటకు సమ్మతించి మాకుసహాయ మొనర్పవలయును.

చాందబీబి యీమాటను జెప్పగనే ఆమెవద్ద గూర్చునియుండిన హుసేను మీర్జాయును, అబ్దుల్ రహిమానుఁడును తల్లడపడసాగిరి. రాణిగారు దుష్టునికిచోటిచ్చుచున్నదని వారుకనుగొనిరి. వారామెతోఁ జెప్పఁబూనుకొన్న విషయములను యహమ్మదుఖానునియెదుట వెలిబుచ్చగూడదని తలచిరి. అందుచేవారు మాఱుమాటలాడ లేదు. కాని వారిహృదయము లాందోళన పడసాగినవి. అదేమిచిత్రమోగాని చాందబీబి, వేషధారియై మాఱుపేరు పెట్టుకొనియున్న ఖానునిముఖముఁ జూడగనే వానియందత్యంతనురాగము గలదయ్యెను. ఈయనురాగమామెకు ఖానునియదృష్టమువలన కలిగిన

దో, చాందబీబి దురదృష్టము వలనసంభవించినదో చదువరులెఱుఁగగలరు. అంత ఖానుఁడు "అమ్మా నాకు సెలవిచ్చిన నాబసకేగెద. మరల మధ్యాహ్నము మూడుఘంటలకు మిమ్ము దర్శింపవచ్చెద.

చాంద—"ఖానూ నీవేలుఁగ దలతువేమో. నీకు నేనుమంత్రిపదవి నొసంగితిని" అనిచెప్పుచు నాతనికి సెలవిచ్చెను.

పిమ్మట ఖానుఁడు సభనుండి లేచిపోయెను. అతని ముఖపద్మము వికసించెను తాను దలంచిన కార్యము లన్నియు నిక నిమిషమాత్రంబున నెరవేఱునుగదా యని యువ్విళ్లూరుచుండెను. ప్రపంచమున జనులు తాము దలచిన కార్యములు సమకూరునని యేతలంతురు. దైవసంకల్పమెన్నటికి వారికిఁ దెలియునుగదా!

అట్లు ఖానుఁడు తన తావునుండి లేచిపోవగనే హుసేనుమిర్జా చాందబీబీని జూచి "అమ్మా! నీవీ సింహాసన మధిష్టించినది మొదలు భవదీయ దర్శనార్థము వచ్చినవారికెల్ల నేనో యొకపసదన మొసగిపంపుచునే యున్నాను. నేడరుదెంచిన మనుజునిచర్యలు బాగుగఁ బరిశీలింప నీతఁడొక యసాధారణ మనుజుఁడని తోచుచున్నది. నాకుఁ జూడ నీతఁడు మీయుక్క మంజూరాజ్ఞగైకొని మనము జేయు పన్నుగడలఁ గనుగొనవచ్చినట్లున్నది. క్రొత్తగా రాగానే వచ్చినవారిస్వభావ మేలాగున దెలిసికొనవచ్చును. అట్టివారి యుక్తాయుక్త వివేకములను దెలిసికొనకముందుగఁ జోటివ్వవచ్చునా? సజ్జనసాంగత్యమువలన సర్వశ్రేయములవలె దుర్జన సాంగత్యమువలన సర్వానర్థములును ప్రాప్తించును. దానికిసంశయములేదు. ఆజిత్తులమారి తేనెమాటలనునమ్మి మోసపోకూడదు. మనుజులువారివారి కార్యముల సమకూర్పనెంచుకొని యెన్నియో లెక్కకుమీరిన బొంకులు బొంకుచుందురు అవన్నియు నిక్కములనియేతలచి వానికిలోఁబడవచ్చునా? మీరెంతమాత్రము వానిని నమ్మకుడు" అనెను.

చాంద—"ఏమీ! నమ్మకూడదా! తొలుదొల్త వానిని నమ్మి మంత్రిపదవొసంగెదనని మాటయిచ్చి యిప్పుడువానిం దృణీకరించుట న్యాయమా? వానిమాటల యందణుమాత్రమయిన నీవుపలంచునట్టి ద్రోహబుద్ధిలేదు. ఇఁక మీదట నీవూరక యతనివిషయఁమెత్తకుము" అనెను.

హుసేను—అమ్మా! మనకేల నీవాగ్వాదము. నిజము నిలకడమీద తెలియగలదు. మీకు నేను మారువలుకవాడనా" యని చెప్పుచుఁ దనస్థలమునుండి లేచిపోయెను.

చాందబీబియు నావచ్చిన నూతనమనుజుని గుణములను బొగడుచు సభనుండి లేచిపోయెను.

——(§)——

## తొమ్మిదవ ప్రకరణము.

భామినీ రాజ్యములోనుండి యయిదు చిన్నరాజ్యము లేర్పడినవనియు, నందులో బీజపూరుగూడ నొకటనియుఁ జదువరుల కిదివఱకే తెలిసియున్నది. గతప్రకరణమున వివరించిన విషయములు జరుగుచున్న కాలమునందే బీజపూరునందు రెండవ యిబ్రహిం ఆదిల్ శాహా రాజ్యమేలుచుండెను. ఈతనిపినతండ్రి పుత్రుఁడగు అహమ్మదు ముస్తుఫా యీతనికి సహాయపడుచు బీజపూరునందే కాలముఁగడుపుచుండెను. ముస్తుఫా యిరువది సంవత్సరముల ప్రాయముఁగలవాఁడు. పండుతమలపాకువంటి దేహచ్ఛాయఁగలవాఁడు. నూనూగుమీసములు గలవాఁడు. మఱియు నీతఁడున్నత విగ్రహుండును, ఆజానుబాహుండును, పీనవక్షుండును, సర్వకళాకుశలుండునునై తనసాటి రాచపట్టియులకు నీతిబోధ సేయుచున్నదో యనునట్లు నిష్కపట హృదయమును, సుస్వభావమును వెల్లడిసేయు ముఖారవిందమును గలిగియుండెను. ముస్తుఫా పసితనమున నుండగనే తనతండ్రి గతించినందున తనకుఁగల గుఱ్ఱములను, యేనుగులను, కాల్బలమును యిబ్రహిం యాధిపత్యము క్రిందనే యుంచెను.

ఇట్లుండ నొకనాటి సాయంకాలమున ముస్తుఫా తనయుద్యాన వనమునఁదన సహచరుఁడైన హుసేనుతో విహరించుచు నిట్లనియె “హుసేను! ప్రస్తుతము నాకన్నియు సంకటములే గలుగుచున్నవి. ఆయువతి నాయందనురాగము గలిగియున్నను, యామెను నాకిచ్చి వివాహము చేయుటకు చాందబీబీకిష్టము లేదేమో! ఆమెకీసంగతి తెలిసి యుండునా? ఒకవేళ చాందబీబి సమ్మతించునని దలతుముపో; ఆదుర్మార్గుఁడు, ఆక్రూరుఁడు, ఆదుర్మదాంధుఁడైన మియర్ మంజూ నేఁ జేయఁబోవు ప్రయత్నముల కన్నిటికి నడ్డుపడ షాజీబీబీని తానే వివాహమాడ నెంచియున్నాడట. తుట్టతుదకు నాప్రియురాలి మోముఁ జూడనైన నాకుఁబ్రాప్తియున్నదో లేదో,, అనెను.

హుసేను—“మీరుదానికై చింతింపకుఁడు. షాజీబీబి మిమ్ములనే వివాహమాడఁదలఁచి యున్నదని చాందబీబీకిఁ దెలిసియే యున్నది. ప్రథమమునుండియు షాజీ యెవరినివరించునో యాతనికామెనిచ్చి పెండ్లిఁజేయ చాందబీబిపట్టుపట్టియున్నది. వారిద్దఱును సమ్మతింపనిక నాదుర్మార్గుఁడగు మియర్ మంజూ యేమిచేయఁగలఁడు. కాఁబట్టి మీరు దానికై వగవకుఁడు.

ముస్తుఫా—“హుసేనూ! నిన్నేమని పొగడగలను. నీవచనామృతముచే దుఃఖానల సంతప్తమగు నాహృదయము గొంత శాంతివడినది. ఆహా! ఈమందమల

యానిలంబు నామనస్సునుఁ బరిపూర్తిగశాంతింపఁ జేయుచున్నది. ఇకఁ జీకటి పడును. అంతఃపురమునకుఁ బోవుదము రమ్ము ,, అని హుసేనును వెంటఁబెట్టుకొని తననగరికి వెళ్లెను.

అంతఁగొంత వడికి రాత్రితొమ్మిది ఘంటలాయెను. ముస్తుపా భోజనమైనవెటనే తన శయ్యాగృహమున కరుదెంచెను. ఆపడకగది కొంచెము విశాలమైనదనియే చెప్పవచ్చును. గాలి ధారాళముగా వచ్చుటకాగది కనేక కిటికీలుండెను. గదిలోపల నొక పట్టెమంచముపైఁబట్టుపరుపొకటి వేయఁబడియుండెను. దానికి సరియైన రెండుదిండ్లాపరుపుపై నమర్పఁబడియుండెను. మఱియునా గదియందనేక చిత్రపటములు గోడలను దగిలింపఁబడియుండెను. గదికి నాలుగు ప్రక్కలను నిలువుటద్దములు స్థాపింపఁబడియుండెను. అద్దాల బీరువులలో నింపఁబడిన సుగంధద్రవ్య సమూహము గంధవాతూలమునఁగలసి తమ యఖండప్రభావమును వెదజల్లుచు నాగది నంతయు నావరించుకొనుచుండెను.

అట్టి సమయమున ముస్తుపా పట్టుపాన్పుపైఁబరుండి యిటునటు బొర్లుచు నెద్దియో యాలోచించుచుండెను. నిద్రించుటకు సాహసించినను యాతనికిఁగంటికిఁగూర్కు రాలేదు. అతనిమనస్సు చోరభయాగ్రస్తమగుటచే నేమైన నాతనికిఁగంటికి నిద్దుర పట్టలేదా? అఖండ బలపరాక్రములకును. హజారమున కృపాణపాణులై సదాఁగంటిమీద రెప్పవేయక ధనాగారమును గాపాడు నూర్లకొలది సేవకులు గలవారికి చోరభయమెక్కడిది. కాదుకాను అతఁడేదియో స్త్రీరత్నమును గుఱించి యాలోచించుచున్నట్లున్నది. మదన పీడితుఁడగు వానిహృదయ మెప్పుడాందోళన పడుచుండునుగదా?

అంతఁగొంత వడికి ముస్తుపా లేచి కూర్చుండెను. పిమ్మటఁదానెద్దియోచిత్రపటమును చేతికిఁదీసుకొనెను. ఆచిత్రపట మెవరిదైయుండును? షాజిబీబి చిత్రపటమని చదువరులకు వేఱుజెప్పవలయునా? అంతముస్తుపా చిత్రపటమును చేతఁబట్టి యీక్రింది విధమున వర్ణింపసాగెను.

“ ఏదీ! షాజిబీబి నెన్నడో చిన్నతనమునఁ జూచి యుంటిని గాని తిరుగ నీ జవ్వనమునఁ జూచియెఱుఁగ. ఆహా! ఎట్టివారినైన మత్తునిగఁజేయునీపుత్తడిబొమ్మ నొకసారి యీచిత్తరువునందైనఁజూచి యానందింతును. ఏమి దీనియంగశృంగారంబు ఈమెకు కృత్రిమాలంకారములతోఁ బనియేమి? ఈమె మెఱుఁగు నెమ్మనికాంతి

యెబంగారము. కెంపుటదవుల ఛాయలు కెంపులు పలువరసతమే ముత్యాలసరులు. శిన్నెరులింపరి నీలములు. తలుకుబెళుకవిమెఱయు సోగకన్నులే సానదీర్చిన వజ్రములు. ఇట్టినాతిని చెట్టఁబట్టిన పురుషునికి యిట్టిట్టనరాని సుఖంబు గలుగును. నేనీమె నీచర్మ చక్షువులతో జూడగలుగునంతటి భాగ్యశాలి నగుదునా! మేలిముసుగు యుండు వంతిపురములయందు అతిసుకుమారులై జాళువా పసిండిబొమ్మలఁ బోలు నీలాలక లెందఱెందఱినో చిత్రపటములందుఁ జూచి యుంటిని గాని. యీత్రిలోకసమ్మోహిని కైనయగుత్రొయ్యాలి నెయ్యేడను జూచియెఱుఁగ. భూమికవతరించిన దేవతవలెనున్నది. చంద్రునికి వంకలుదిద్దు సోయగముగలది షోడశకళాపరిపూర్ణమగు చంద్రమండల కాంతి తెలిసికొనుటకసాధ్యము ఆహా! ఈపతతిని కడుపారఁగన్న తల్లిదండ్రు లేమిపుణ్యముచేసిరో,, యనితర్కించునంతలో నాగదితలుపు మెల్లగఁ దెఱవఁబడెను. ముస్తఫా హాజి వచ్చెనను భ్రమతోఁ దలుపుకడ్డకేగెను. ద్వారముకడఁ దనకొక ఫకీరు గాన్పించెను వెంటనే ముస్తఫా ఫకీరునకు సాష్టాంగనమస్కారమొనర్చెను. అంతనాతఁడు ఫకీరును లోనికిం గొంపోయి పాన్పుపైనాసీనుం జేసి భయవినయములతో నిట్లనియె? “స్వామీ! భవదీయ దర్శనంబున నామనస్సు సంతుష్టిఁ గాంచినది. మీరాకకై రెండుమాసములనుండియు వేచియున్నాను. దూరదేశముల కేమయిన వెళ్ళియుంటిరని తలంచితిని. నేడేల మీరింత పొద్దుబోయిన వెనుక వచ్చితిరి. అహమ్మద్గు నగరమునుండి యీపట్టణమునకు మార్గమతి దుర్ఘటమయినదే! ఇంతరాత్రిలో నాఘోరారణ్యమున మీరెట్లు రాగలిగితిరి. అందులకుఁ బకీరు “నాయనా! పొద్దుబోకముందే నిటవచ్చిన నాదుర్మార్గు లూరకొందురా? వారెట్లయిన నేఁ జేయుఁబన్నుగడలగనుగొని నన్నుబరిమార్పనెంచియున్నారు. అయినను నేను వారిచేయి జిక్కువాఁడనుకాను. మఱియు మీరునాతో నిదివఱలో నుడివిన సంగతుల ప్రకారమే యాయువతి డెందము నేఁగనుగొంటి. త్రికాలములయందును నామెమనస్సు మీయందే దగిలియున్నది. మఱియు నామెనున్నటి దినము నాచేతికొక లేఖనిచ్చినది. దానియందేమున్నదో జదువుము,, నుచు నాతని చేతికొక జాబునిచ్చెను.

ప్రాణప్రియుఁడగు ముస్తఫాగారికి,

లేడిని వ్యాఘ్రములు జుట్టుకొనఁ బోవుచున్నవి. వానిలోనొక బెబ్బులి యీలేత కురంగమును వీపునఁ ధరించుకొని పోయి తానిచ్చవచ్చినట్లు చేయనెంచియున్నది. వింత

పైఁ బ్రేమగలశూరుఁడా వ్యాఘ్రముల జంపాడి లేడిప్రాణమ్ముల దక్కింప వలయును. ఆతనికొరకై యా లేడి త్రికాలములయందును వేచియున్నది.

ఇట్లు,
మీ ప్రియురాలు,
చాంద్బీబి.

ఇట్లు ముస్తఫా చదివి ముగింపగనే పకీరు "ముస్తఫా, దానిలోని సంగతులు నీకు విశదముగా దెలిసెనుగదా. మఱియు నీకొఱకై యామె యనుదినము నిరీక్షించుచున్నది. కాఁబట్టి నీవు త్వరలో బయలుదేరి అహమ్మదునగరమునకు రావలయును. తడవు సేయుక నేను వెళ్ళవలయుననుచు నారాత్రి తానట నుండక తనదారినే మరలఁ బ్రయాణమై పోవుట కారంభించెను.

---!o:---

## పదియవప్రకరణము.

హా! ఇమ్మహాప్రపంచమున జన్మించియుండు ప్రాణి కోటులను బరిపరివిధముల హింసలకుఁదార్చి యలమటవెట్టునది యాశ. ఆశ పాశమువంటిది. యమపాశమునైనఁ దెంపవచ్చును గాని యీయాశాపాశమును దెంపుటకు సాధ్యమేగాదు. గొప్పగొప్ప యోధులుసహిత మీయాశాపాశముచేఁ గట్టఁబడి హింసకులోనై మృతిబొందినవెనుక యమపాశముచే బంధింపఁబడుచున్నా రనుసంగతి అందఱికిని దెలిసిన విషయమే.

మన చరిత్రకు సంబంధించిన మియర్‌మంజూ యింతవఱకును ఆశపాశముచేత గట్టఁబడియుండెను. పాశమచే తనవస్తువు. ఇప్పుడది చేతనవస్తువుగా మాఱినది. పాశము పిశాచమైనది. ఇప్పుడీ యాశాపిశాచము మియర్‌మంజూ మనస్సును బలువంకలకుఁ బోనిచ్చి ఇంద్రజాలకునివలె బెక్కు సంభవములను క్షణకాలముననే కాన్పించి యవియన్నియు సత్యములుగాఁ దోచునట్లు చేసి యాతనిని సర్వదాహింసించుచున్నది.

ఈకాలమున దక్కనీ తురుష్కులనియుఁ బరదేశీయ తురుష్కులనియు రెండు తెగ లేర్పడెను. దక్కనీ తురుష్కులనగా బహుకాలమునుండియు దక్షిణదేశమునందే కాపురముండిన తురుష్కులు. అట్లుగాక క్రొత్తగా అరబ్బీ, పారసీకాది దేశముల

నుండి వచ్చి ... ము తురుష్కులు. ఆకాలమున గొప్పగొప్ప సర్దారులుగా నున్నవారందఱు పరదేశీయులైన తురుష్కులగుటచే వీరియుత్కర్షమునుజూచి దక్కనీ తురక లోర్వలేకపోయిరి. అందుచేనీరెండు తెగలవారికి ననేక యుద్ధములు జరుగుచుండెను.

మియార్ మంజూ దక్కనీతురకలలో ముఖ్యుఁడు. ఈతఁడ హమ్మదునగర రాజులపై మితిలేని యాగ్రహమునువహించి యారాజ్యమును దిగమ్రింగ సమయమునకై నిరీక్షించు చుండెను. ఇప్పుడహమ్మదునగరమునకుఁ బరాక్రమ శాలియగురాజు లేఁడనియు, బహదురు చాలపసివాఁడనియు నెంచి యహమ్మదునగరమును మ్రింగఁబ్రయత్నించెను. తానొంటరిగ నీపని జేయుట కసాధ్యమనియెంచి, భామినీరాజులతోఁ గక్షువహించియున్న దక్కనీ తురకల నందఱిని తనవశముఁ జేసుకొని, అహమ్మదుషాహాచే జయింపఁడిన శివనేరిదుర్గము నాక్రమించుకొని, మురాదు సేనకై యనుదినము నిరీక్షించుచుండెను. పైప్రకరణములలోఁ జెప్పఁబడిన ఖాదరు, హైదరు, దస్తగిరి యను నీమువ్వురును మియార్ మంజూ యొక్కముఖ్య మంత్రులు. ఆదుష్టత్రయమే, తమయేలికకుసదా సహాయ పడుచు నాతఁడు చెప్పినచొప్పున నడచుకొనుచుందురు.

శివనేరిదుర్గము లోకములోని యభేద్య దుర్గములలో నొకటియని చెప్పవచ్చును. అహమ్మదుషా నైజాంశాహీకిందు మితిలేనిధనము దొఱకినట్లు గూడ వెలియవచ్చుచున్నది. ఈదుర్గములోని దర్బాగుమహాలు నందున్న గద్దియను, ఒకనాటిమధ్యాహ్నమున మియార్ మంజూ యధిష్టించి యుండెను. అతని దాపునమంత్రులలో నిద్దఱును, సేనాధిపతులును వెలయుచుండిరి. తక్కిన యాసనములపై హమీరులును, రాజకార్యనిర్వాహణ నిపుణులగు సరదారులును దనరుచుండిరి. ఆహా! అదృష్ట మెట్టినీచునైన మహోన్నతదశకుఁ దెచ్చునుగదా! మియార్ మంజూ యింతవఱకును అహమ్మదునగరములో నొకసర్దారుఁడుగనే గదాయుండెను. ఇప్పుడెట్టి యున్నతదశయందున్నాఁడో చూడుడు !

మియార్ మంజూ ముప్పది యేండ్లకుపయిఁ బడ్డవాఁడని చెప్పవచ్చును. మంచి పొడుగైనవాఁడు. బాహువులు దృఢములై, మోకాళులవరకు వ్రేలాడు చుండెను. ముఖముకఠినమై హృదయాకాఠిన్యమును వెల్లడి చేయుచుండెను. అందుచేనతని మాటలు గంభీరములై వినువారలకు భయాస్పదములుగా నుండెను. ఇట్లున్నను రాజకార్యముల యందెన్ని చిక్కులున్నను, క్షణకాలముననే సరిదిద్దుబుద్ధికౌశల్య మాతనికిఁ గలదు.

అట్టి తరుణమునందొక వీరుఁడొక పిల్లవానిని వెంటబెట్టుకొని యాసభా ప్రదేశమును బ్రవేశించెను. అతనిని జూడగనే మియర్ మంజూ లేచి తనయాసనమునుండి దిగి యెదురేగి యావీరపురుషుని గౌరవపూర్వకంబుగఁ దోడ్తెచ్చి దాపుననున్న యొక గద్దియపైఁ గూర్చుండఁబెట్టి తదనంతరము తనగద్దియ నధిష్ఠించెను.

మియర్ —"హాసన్‌మియ్యాగారూ! నేనీపిల్లవానికై పడుపాట్లిన్నియని చెప్పటకువీలు లేదు. మొన్నటిరోజున ఢిల్లీచక్రవర్తియైన అక్బరు పాదుషాను మనకుసహాయ మొనర్చునట్లు వేడితిని నావేడికోలున కాతఁడియ్యకొనెను తనపుత్రుఁడైన మురాదు నుసైన్యముతోటి అహమ్మదు నగరముపైకిబంప నెంచియున్నాఁడు. మనసైన్యములనతి జాగరూకతతోఁ జేర్పవలయును. అహమ్మదే యహమ్మదు నగరమునకు రాజని యూరంతఁ జాటించుటకు సేవకుల నిప్పుడే బంపియున్నాను.,, అనెను.

హాసను—(పిల్లవాని వంకజూచి) "అహమ్మదూ! నీయదృష్టమిప్పుడు తెలియవలయును. నాయన్నయగు నీతండ్రి చనిపోవునప్పుడు నేనాతనికిఁజేసి యుంచువాగ్దానము ప్రఖ్యాతికి రావలయును. (మియర్ మంజూవంకజూచి) మిత్రమా! సిద్దీసర్దారులందఱు నేకమై చాందబీబీకి సహాయపడనెంచి బహదరు నతిజాగరూకతతోఁగాపాడుచున్నారు. చాందబీబియు బహదరు పేరిట రాజ్యమేలుచు మనము చేయు దుండగములనెల్లఁ గనుగొనుచు మనప్రయత్నములకుఁజాల విఘ్నములను గలుగజేయుచున్నది.,, అనెను.

మియర్ —"అందువల్లనే నాసేవకు లనేకమందిని బహదరును చంపఁబంపితి వారాబాలుని చంపుటయందుఁబోఅపడినట్లును. ఈతరుణమున వారిని మన్నించినట్లును ఖాదరు నాకొకజాబును పంపినాఁడు. మఱియు ఖాదరు అహమ్మదు ఖానుడను పేరుతోఁ చాందబీబినగరు చేరినాఁడు. వానికిఁగల యుక్తులచేనిక నెట్లయినచాందబీబీని గడతేర్చగలఁడు. చాందబీబీని, బహదరును చంపునట్లు నాశిష్యవర్గములో గొంతమందినిప్పుడే ఖాదరుకుఁదోడుగనహమ్మదునగరమునకుఁ బంపినాను. మనవారు వారిద్దఱినిఁగడతేర్చిన వేఁతిసులభముగ పాజీబీబీని పెండ్లాడఁగలను. పిమ్మట నహమ్మదునకుఁ బట్టముఁగట్టుట మనకతిసులభము ,, అనెను.

హాసను—"నీవు మిక్కిలి జాగరూకతను వహింపవలయును. చాందబీబీనికడతేర్చిన వెనుక బహదరును జంపవలయును. అట్లులేక చాందబీబి బ్రతికి యుండఁగనే బహదరును తుదముట్టించితిమేని రాణిమన పింఛ మార్పఁగలదు. కాఁబట్టి ప్రథమ

మనరాణినే చంపవయును. అట్లు లేనియెడల బహదరుని కారాగృహము నందైనఁ బెట్ట వలయును.,, అనెను.

మియర్—"ఎట్లు చేయుటకును మనఖావరహమ్మదు నగరమున నున్నాఁడు. మనము భయపడవలసిన యక్కఱ లేదు. కాని యాతనికి డొక్కలోని బల్లెమువలె మాలికాంబరు మెలగుచున్నాఁడు. అతఁడు మరాటిసర్దారులకు నాయకుఁడైనందున వారినందఱిని చాందబీబి సేనతోఁ గలిపి తాను ప్రధాన సేనా నాయకత్వమును వహించి సైన్యమునకు బాగుగ యుద్ధ శిక్షగఱపుచున్నాఁడట. మఱియు నిప్పుడు మాలికాంబరుగ్రామమున లేఁడనియు, వేఱుపనిమీఁద నెచ్చటికో బోయి యున్నట్లును నాలుగు రోజుల క్రిందట సమాచారము తెలియవచ్చినది.,, అనెను.

హసను—"మాలికాంబరు సాజిబీబీని బీజపూరులోనుండు మహమ్మదు ముస్తఫాకిచ్చి వివాహము చేయుటలో మిక్కిలి శ్రద్ధవహించి యుండునట్లుగూడ సంగతి దెలియవచ్చినది. అతఁడు తానుజేయఁదలచుకొనిన మంచిని గాని శభ్రిను గానిముందుగా నెవరికిని వెలిబుచ్చఁడు. మన ఖావరు చాందబీబి నగరుఁజేరిన వెనుక రాణీకిఖాదరుపై మితిలేని ప్రేమ గలిగి మాలికాంబరును సహితము దృణీకరించుచున్నదట. ఇందెంత నిజమున్నదో నాకుఁ దెలియదు,, నెను.

ఈమాటను విన్నతోడనే మియర్ మంజూకు బట్టరానిసంతోషము గలిగెను. ఆతఁడహమ్మదు ఖానుని మిక్కిలికొనియాడుచు "స్వామి కార్యాధురంధరుఁడనిన మన ఖానువంటివాఁడే యుండవలయును. ఇఁక మనకార్యములు నిమిష మాత్రములోనే కాఁగలవు రేపటి రోజుననే కొంతసైన్యమును సిద్ధిసర్దారులపైఁ బంపి వారినెట్లయిన గడతేర్చవలయును. లేనిచో మనము జయము పొందుట కష్టము.,, అనెను.

ఇట్లు వారుకొంత కాలమువఱకు మితిలేని యూహలను బన్నిరి. పిదప హసను మియ్యా బహదరును వెంటఁబెట్టుకొని తన స్థానమునకు వెడలి పోయెను.

—0—

## పదునొకండవ ప్రకరణము.

ఆహా! ప్రేమ యంతమనోహరమైనది! అదియీశ్వరదత్తమైన శాశ్వత వస్తువు. అదియెట్టివారికైనను యెచ్చట యిష్టమో యచ్చటనే యుత్పన్నమగుచుండును. ఎవరి యందుగాని తమప్రేమను లగ్నము చేయక మానవులుండఁజాలరు. అదితారతమ్యలేకయే బంధించును. ఈబంధనములఁ ద్రెంప నెవరికిని సాధ్యముగాదు. పూర్వజన్మకర్మననుసరించియే యీప్రేమ యుత్పన్నమగుచుండును.

కాలము జరుగుకొలది చాందబీబీకి ఖానునిపైఁ బ్రేమ మిక్కుటమాయెను. రాచ కార్యములందు ఖానుని మాటకడ్డులేదు. చాందబీబి యేపనిజేయఁబూనుకొన్నను యాతనితో నాలోచించుచు దనయభిప్రాయము నెఱిగించుచుండెను. మాలికాంబరుయొక్కయు, హుసేను మీర్జాయొక్కయు మాటలు దనకేమియు రుచింపవయ్యె. అట్లున్నను వారు రాణిగారికత్యంత విధేయులై తమతమ కార్యములను కృతజ్ఞతతోఁ జేయుచుండిరి. ఏదెట్లున్నను అహమ్మదు ఖానుఁడు మాత్రము చాందబీబి నగరులోనివారి నందఱిని తనవలలోఁబడవేసికొనెను. అతఁడు బహుదరుపై మిక్కుటముగు ప్రేమగలిగి యున్నట్లభినయించుచు లోలోపలఁ గుట్రలఁబన్నుచు కాలముగడుపుచుండెను. బహుదరుగూడ యాతనిపయిఁ గలప్రేమాతిశయముచే నతనిని విడనాడక ఖానూ! ఖానూ! యనిపిలచుచు నాతనిపయి మిక్కుటమగు ప్రేమను వహించియుండెను. పాజీబీబి మాత్రము ఖానునిదర్యాను గనినవెంటనే యాతనిమోము జూడనైననిచ్చలేనిదై యాతనిని గుఱించి రాణిగారితో నప్పుడప్పుడేదియో జెప్పుచుండెను. చాందబీబీ వాటినన్నిటిని పాటింపదయ్యె. ఖానుఁడెద్దియో నామెకుమందుబెట్టినట్టుల నామెహృదయమున నిప్పుడొకవింత వికారముదయించినది. స్త్రీల హృదయములు నిగూఢములైనవి. పరేంగితజ్ఞాన దురీణులగు మహాపురుషులకుగూడ దురవగాహములై నవిగదా !

ఇట్లుండొకనాఁడు చాందబీబి దన సభామండపమున నెవ్వరు లేనితరి నొకరత్నకంబళముపయి నాసీనురాలై యెవరికొఱకో నిరీక్షించుచుండెను. ఇంతలో నచటికొక యౌవనవంతుఁడరుదెంచెను. ఈతఁడొక తెల్లనిమల్లును ధరించి దానిం దులదూగునొక సరిగ యుంగవస్త్రమును పైనధరించియుండెను. వారిద్దఱికి నీక్రిందిసంభాషణ జరిగెను.

చాంద — మాలోజీ ఖాన్‌సరే! నీవు నానగరునకు వచ్చి చాలరోజులైనది. ఏమయిన క్రొత్త విషయములున్నవా ?

మాలోజి — అమ్మా! క్రొత్త విషయములున్నవని వేఱుగఁ జెప్పవలయునా ఆదుర్మార్గులొనరించు దుండగముల నన్నిటిని మొన్నటిరోజుననే గనుగొంటిని. వారుతమ కుట్రలను సందులేక జరిగింపవచ్చునని యరణ్యమున వింతగుహనొకదానిని నిర్మించినారు విధివశమున నే దానిం జొచ్చితిని. వారుచేయు కృత్యములన్నియు నాకిప్పుడు తెలసినవి వారు చిట్టచివర మీప్రాణములకే యెసరుపెట్ట నెంచుచున్నారు. మఱియు వారు మీపైని ప్పుడు కక్షువహించి యున్న మియర్ మంజూ ముఖ్యసేవకులు. అమ్మా! వారినాయకుఁడు గాఁబోలువాని నేజూడగనే కోపము మిక్కుటము కాగా వానిం జంప నాకత్తి నెత్తితిని కాని అప్పుడది తరుణము గాకయుండెను. అంత నాశూరుఁడు బయట రాఁగాంచి నందున నేను బయలు వెడలితిని.

చాంద — మాలోజీ! చూచితివా మియర్ మంజూ యొనరించిన దుర్మార్గము? వాఁడు కుట్రలచే నాకాపురమును ధ్వంసము చేయ నెంచియున్నాఁడు. కాని యెట్టెదుటఁ గత్తిగట్టి నాతోఁ బోరినగదా వనిపని దెలియఁగలదు. మఱియుఁ గాలమెట్లుండునో యని నాసైన్యమునంతను జేర్చిపెట్టి సిద్ధముగ నుంచినాను. సమయమునకై నిరీక్షించుచున్నాను.

మాలోజి — అమ్మా! మీరు మిక్కిలి జాగ్రత్తనొందవలయును. ఏలననగా మొన్నటిదినమున నేనొక పకీరును గలసికొంటిని. అతని కాయము చాలబలిష్ఠమయినది. నలువదియేండ్లకు మించని వయస్సునకు దగినట్లే యాతని శరీర దార్ఢ్యము వెలయుచుండెను. నల్లనిగడ్డమును, ఒత్తగు మీసములును, బంగారు ఛాయల దులకించుచున్న యాతని ముఖ మండలమునకు విశేషాలంకారములై యొప్పుచుండెను. అమ్మా! ఆతనివర్ణన మనకేల, ఆతఁడు ప్రశ్నశాస్త్రమునగట్టివాఁడు

పకీరులకడ మంత్రములు, తంత్రములునుండును, మఱి గుం నోషధులం దద్భుతశక్తులున్నవి. నిరంతర మారణ్యములందే నివసించుయోగులకడ నీరెండుమహిమలుండును. వారగుపడినట్టేయుండి క్షణమాత్రమున మాయమగుదురు. మఱల నాకస్మికముగ సాక్షాత్కరింతురు. నేనాతని నాసంసార గృహకృత్యములలోఁ గొన్ని సంగతులనడిగి తెలుసుకొంటిని వాటికిసమమగు జవాబుల నాతఁడు సెప్పెను. అంత మఱికొన్ని వాక్యములు వాఁడు నాతోఁ బలికెను. అవేవన " మీ అహమ్మదునగరము నేలు రాణీగారికిగొన్ని దినములలోఁ గొప్పసంకటములు గలుగఁబోవును. మీకువాళ్లు ప్రాణమునకే

హాని గలుగును. అయిననామె యదృష్టవశమున నొకవేళ దప్పునేమో! యనెను. అంతనెవరు దానికి కారకుఁడని నేనడిగితిని. అందుకాతఁడు “రాణీగారియందు — పురుషుఁడు — దూరదేశస్థుఁడు — ప్రాణములందును, ప్రజలందును, ప్రధానులయందును జేరి మగలరాణి యాపురుషుఁడెవ్వరైనది గనుగొని వానిప్రాణములను దీయవలయును. అట్లులేనియెడల రాణిగారికి గొప్పసంకటము వాటిల్లునని చెప్పెను. కాఁబట్టిఅమ్మా! అతఁడెవఁడో మీరుకనుగొనవలయును.

చాంద — అయ్యో! ఎవరిబలపరాక్రమము జగద్వితమైయున్నదో! ఎవరికనేకమందిసామంతరాజులు పాదాక్రాంతులైకప్పముల, జెల్లించుచుందురో యట్టిచాందబీబీకించుకైన భయముగలదా? అందుకై నీవేమియు దలంపవద్దు. మఱియు నానగరియందునాపైఁగత్తిగట్టియుండుపురుషుఁడెచ్చటను యగపడఁడు. ఆపకీరులకు బిచ్చియెత్తినటులున్నది.

మాలోజీ — అమ్మా! మననగరియందు అహమ్మదు ఖానుఁడు దూరదేశస్థుఁడు గదా?

చాంద — ఛీ ఛీ! ఆతనిపేరైననెత్తకుము. పాపముసంభవించును. అతనిపై నాకున్న నమ్మకము యింకెవ్వరిపై నుండదు. అతఁడీ సంగతినివిన్న నేమనుకొనును. ఊరకట్టి మాటలాడకుము.

వీరిట్లుమాట్లాడుచుండగ నచటికి అబ్దుల్ రహిమానుఁడరుదెంచి “అమ్మా! మియర్ మంజూచేఁ బంపఁబడిన సేన సిద్దీసర్దారులతోఁ బోరుటకై వచ్చుచున్నది. ఆజ్ఞయిచ్చిన మనసేనలో గొంతభాగమును వారికి సహాయమొనర్చుటకుఁ బంపెదను” అనెను. అందులకు చాందబీబి “రహిమానూ జాపరుమహమ్మదువెంట గొంతసేననంపి వారికి తోడుగ గులామునుగూడఁ బంపుము. వారినతిజాగ్రతగఁ బోరాడనియమింపుము. అపజయమనువార్త మనచెవినిబడగూడదని వారికాజ్ఞాపింపుము, మఱియునీతోఁ గొన్నివిషయములను మాట్లాడవలయును. నీవునావెంటరమ్ము” ని రహిమానుని వెంటఁబెట్టుకొని చాందబీబీతన యంతఃపురమునకు వెళ్ళెను. మాలోజియును రాణీవద్దశెలవుఁబుచ్చుకొని తనవీటికిం జనియెను.

——(§)——

చాంద — మాలోజీ ఖాన్‌సరే ! నీవు నానగరునకు వచ్చి చాలరోజులైనది. ఏమయిన క్రొత్తవిషయములున్నవా ?

మాలోజి — అమ్మా! క్రొత్తవిషయములున్నవని వేఱుగఁజెప్పవలయునా ఆదుర్మార్గులొనరించు దుండగముల నన్నిటిని మొన్నటిరోజుననే గనుగొంటిని. వారుతమ కుట్రలను సంచులేకజరిగింపవచ్చునని యరణ్యమున వింతగుహనొకదానిని నిర్మించినారు విధివశమున నేదానింజొచ్చితిని. వారుచేయుకృత్యములన్నియు నాకిప్పుడు తెలసినవి వారుచిట్టచివర మీప్రాణములకే యెసరుపెట్టనెంచుచున్నారు. మఱియువారుమీపైనిప్పుడు కక్షవహించి యున్నమియర్ మంజూ ముఖ్యసేవకులు. అమ్మా!వారినాయకుఁడు గాఁబోలువాని నేజూడగనే కోపము మిక్కుటము కాగావానింజంప నాకత్తి నెత్తితిని కానిఅప్పుడది తరుణముగాకయుండెను. అంతనాశూరుఁడుబయటరానెంచి నందున నేనుబయలువెడలితిని.

చాంద — మాలోజీ! చూచితివామియర్ మంజూ యొనరించినదుర్మార్గము? వాఁడుకుట్రలచే నాకాపురమును ధ్వంసము చేయనెంచియున్నాఁడు. కాని యెట్టెదుటఁగత్తిగట్టి నాతోఁబోరినగదా వానిపని దెలియఁగలదు. మఱియుఁగాలమెట్లుండునో యని నాసైన్యమునంతను జేర్చిపెట్టి సిద్ధముగ నుంచినాను. సమయమునకై నిరీక్షించుచున్నాను.

మాలోజి — అమ్మా ! మీరు మిక్కిలి జాగ్రత్తనొందవలయును. ఏలననగా మొన్నటిదినమున నేనొక పకీరును గలసికొంటిని. అతని కాయము చాలబలిష్ఠమయినది. నలువదియేండ్లకు మించని వయస్సునకు దగినట్లే యాతని శరీర దార్ఢ్యము వెలయుచుండెను. నల్లనిగడ్డమును, ఒత్తగు మీసములును, బంగారు చాయల దులకించుచున్న యాతనిముఖ మండలమునకు విశేషాలంకారములై యొప్పుచుండెను. అమ్మా ! ఆతనివర్ణన మనకేల, ఆతఁడు ప్రశ్నశాస్త్రమునఁగట్టివాఁడు

పకీరులకడ మంత్రములు, తంత్రములునుండును, మఱిగుం నోషములం దద్భుతశక్తులున్నవి. నిరంతర మారణ్యములందే నివసించుయోగులకడ నీరెండుమహిమలుండును. వారగుపడినట్లేయుండి క్షణమాత్రమున మాయమగుదురు. మఱల నాకస్మికముగ సాక్షాత్కరింతురు. నేనాతని నాసంసార గృహకృత్యములలోఁ గొన్నిసంగతులనడిగి తెలుసుకొంటిని వాటికిసమమగు జవాబుల నాతఁడుచెప్పెను. అంత మఱికొన్ని వాక్యములు వాఁడునాతోఁబలికెను. అవేవన '' మీఅహమ్మదునగరము నేలురాణీగారికిగొన్నిదినములలోఁ గొప్పసంకటములు గలుగఁబోవును. మూఁడుపాళ్లు ప్రాణమునకే

హాని గలుగును. అయిననామె యదృష్టవశమున నొకవేళ దప్పునేమో! యనెను. అంత నెవరు దానికి కారకుఁడని నేనడిగితిని. అందు కాతఁడు "రాణీగారియందు — పురుషుఁడు — దూరదేశస్థుఁడు — ప్రాణములందును, ప్రజలందును, ప్రధానులయందును ప్రేమగలరాణి యాపురుషుఁడెవరైనది గనుగొని వానిప్రాణములను దీయవలయును. అట్లు లేనియెడల రాణిగారికి గొప్పసంకటము వాటిల్లునని చెప్పెను. కాఁబట్టి అమ్మా! అతఁడెవఁడో మీరు కనుగొనవలయును.

చాంద — అయ్యో! ఎవరిబలపరాక్రమము జగద్వితమైయున్నదో! ఎవరికనేక మందిసామంతరాజులు పాదాక్రాంతులై కప్పముల, జెల్లించుచుందురో యట్టిచాందబీబీ కించుకైన భయము గలదా? అందుకై నీవేమియు దలంపవద్దు. మఱియు నానగరియందు నాపైఁగత్తి గట్టియుండు పురుషుఁడెచ్చటను యగపడఁడు. అపకీరులకు బిచ్చియెత్తినటులున్నది.

మాలోజీ — అమ్మా! మననగరియందు అహమ్మదు ఖానుఁడు దూరదేశస్థుఁడు గదా?

చాంద — ఛీ ఛీ! ఆతనిపైనైన నెత్తకుము. పాపము సంభవించును. అతనిపై నాకున్న నమ్మకము యింకెవ్వరిపై నుండదు. అతఁడీ సంగతినివిన్న నేమనుకొనును. ఊరకట్టి మాటలాడకుము.

వీరిట్లు మాట్లాడుచుండఁగ నచటికి అబ్దుల్ రహిమానుఁ డరుదెంచి "అమ్మా! మియుర్ మంజూచేఁ బంపఁబడిన సేన సిద్దీసర్దారులతోఁ బోరుటకై వచ్చుచున్నది. ఆజ్ఞయిచ్చిన మనసేనలో గొంతభాగమును వారికి సహాయమొనర్చుటకుఁ బంపెదను ,, అనెను. అందులకు చాందబీబి "రహిమానూ జాపకుమహమ్మదువెంట గొంతసేననంపి వారికి తోడుగ గులామునుగూడఁ బంపుము. వారినతిజాగ్రతగఁ బోరాడనియమింపుము. అపజయమనువార్త మనచెవినిబడగూడదని వారికాజ్ఞాపింపుము, మఱియు నీతోఁ గొన్నివిషయములను మాట్లాడవలయును. నీవునావెంటరమ్ము,, ని రహిమానుని వెంటఁబెట్టుకొని చాందబీబీ తన యంతఃపురమునకు వెళ్ళెను. మాలోజియును రాణివద్ద శెలవుఁబుచ్చుకొని తనవీటికిం జనియెను.

——(§)——

## పండ్రెండవ ప్రకరణము.

సూర్యుఁడొకబార పైకివచ్చునప్పటికి రహిమానుచేఁ బంపఁబడిన సేన అహమ్మదు నగరమునకైదుమైళ్ళ దూరమునవున్న యొకయరణ్యమునఁ బోవఁజొచ్చెను. కొద్దికాలములోనే యాసైన్యమంతయు నాయరణ్యమును దాటగలిగి యొకచదునైన బయలునఁ బోవుటకారంభించెను. ఇట్లు శీఘ్రగమనంబున నరుగు రాణీగారిదండునకొకచారుండు మియర్‌మంజూచేఁ బంపఁబడినసేన హసన్‌మియ్యా సేనతోఁగలసి వచ్చుచున్నదని ఎఱింగించెను గాని వారు మూఁడువేల సైనికులేయని నుడువుటచేత నంత స్వల్పసంఖ్యాకులు వేలకువేలున్న తమతోఁ గలియుట కసాధ్యమను నమ్మకంబునను, మఱియు మియర్‌మంజూసేన యచటికి బదునేనుక్రోసుల దూరంబుననుండుటచే నింతలో మించినది లేదనియు వారొక యనుకూలప్రదేశంబున విడిసిరి. కొందరు వంటవండనారంభించిరి. మఱికొందఱు గుఱ్ఱపుజీనులం బరచుకొని స్వేచ్ఛగఁ బరుండ దక్కినవారు పరిసరముల విహారము సలుపుచుండిరి. వీరిలోనొకఁడు తనహృదయము బొంగిపొరలు వీరరసౌత్సుక్యమును బ్రకటనము సేయఁగోరికాఁబోలు మాటిమాటికిదన చేతనున్న ఖడ్గమును గిరగిరఁద్రిప్పుచు బయికెగరవేయుచు మరలదానిం బట్టుకొనుచుండెను. మఱియొకఁడు నిజభుజోత్సేకమును బ్రకటనము సేయ దనవిశాలోన్నత వక్షస్థలమును, దీర్ఘబాహుదండములును సగర్వముగ జూచుకొనుచుండెను. మఱికొందఱు గుఱ్ఱములమీఁద నొయ్యారముగ గూర్చుని వానిని జిత్రవిచిత్రగతులఁ బోనిచ్చుచుండిరి. ఇంతలో సిద్దీసర్దారుల సైన్యము వీరినిగలుసుకొనిరి. వీరందఱేకమయి సేనలకై నిరీక్షించుచుండిరి.

ఇట్లుండ గొంతవడికి రెండుమూఁడు తుపాకివ్రేటులు వారికివినఁబడెను. అంత నచట నున్నవారందఱా వ్రేటులు యేదిక్కునుండి వినవచ్చుచున్నవో యని పరిశీలించుచుండిరి. మరల రెండువ్రేటులు వారికుత్తరపుదిక్కునుండి వినవచ్చెను. అంతవారిలో నొకఁడు సమీపముననున్న మహోన్నతవృక్షము నొకదానిని బిరబిరనెక్కి యుత్తరపు దిక్కునఁ జూడ్కినిగిడించెను. అంత నాలుగునిముసములు వాఁడట్లేజూచి మఱలజెట్టు దిగి ''వచ్చెవచ్చె మియర్‌మంజూ సైన్యము వచ్చె,, ననుచు కేకలువేసెను. రాణిగారి యొక్కయు, సిద్దీసర్దారుల యొక్కయు సైన్యముల సంభ్రమము వర్ణనాతీతము. జను లీయెడకాయెడకుం బరువెత్తసాగిరి. అందఱును శౌర్యచిహ్నములు వెదజల్లునట్లు తమవరిగుఱ్ఱములను వారెక్కి కత్తులఝుళిపించుచుఁ బోరాడ సిద్ధపడియుండిరి. అట్టి

యొడ సర్వసైన్యాధిపత్యమును వహించియున్న జాపరుమహమ్మదు సేనామధ్యమున నొకయున్నతస్థానమున నిల్చి సేనానాయకుల నుద్దేశించి యెలుగెత్తి మేఘగంభీరభాషణముల నిట్లనియె. "యోధులారా! మనమహారాణిగారి ప్రకటనము మీకందఱకును దెలుసునా? అపజయమనువార్త యామె చెవిని సోకగూడదట. విరోధి మనకంటబడకమున్నె మీరిట్లు సిద్ధపడియుండుటకు నాకెంతయు సంతస మగుచున్నది. మఱియు మీరందఱును మీమీబలపరాక్రమములను జూపి కీర్తిపాత్రులగుటకు సమయము దటస్థించినది. మఱియును మనరాణిగారివంటి ధైర్యశాలులెచ్చటను లేరుగదా! వారి నిమాగ్రాన మనకు శక్యమగుననిగదా యితర యోధవరులను గూడఁబంప కొద్దిపాటి సైన్యముతో మనలనంపెను. మనమిప్పుడు వారిని జెండాడి గెలుపొందిన మనకీర్తి లోకమునవ్యాపింపఁ గలదు. కానమీశక్తికొలఁది బోరాడుడు," అనెను. యోధులీవాక్యరత్నములను శిరసావహించిరి. అందఱు ధైర్యసూచకముగ దమశంఖములనుబూరించిరి.

ఇంతలో మియర్‌మంజూసేన రాణిగారిసేనను సమీపించెను. యుద్ధము ప్రారంభింపఁబడెను. గులాం వెంటనున్న కాల్బలము మియర్‌కాల్బలమునుదాకెను. తుపాకులుపయోగింపఁబడినవి. హసన్‌మియర్యాసైన్యమున కధిపతియైన దస్తగిరితనగుఱ్ఱపుదళమును జాపరుమీఁదకుఁబంపెను. జాపరు తనతురగాయుధులను బురికొల్పి హోరాహోరిగబోరెను. రెండు పక్షములలోను నేకులుమడిసిరి. గులాం క్రోధారుణితలోచనుండై మియర్‌మంజూ సేనానాయకులలో నొకనిని దనకరవాలునఁ బుడమికిబలిపెట్టి మింటరాలు మంటలంబోలు మెఱుఁగులతో నుండఁగ నలుదెసల చెలరేగుచుండెను. అంత దస్తగిరి తనశిరమునఁబడు కత్తివేట్లనెల్ల డాలునం దప్పించుకొనుచుఁ దొలఁగిపోయి గులామును హయమునుండి క్రిందికిలాగ గమకించెను. జాపరదిచూచి సింహకిశోరముకైవడి చంగున దస్తగిరిపయిఁబడి గులామును దప్పించెను. వీరిట్లు బోరాడుచున్న సమయమున మియర్‌మంజూ కాల్బలములోను నేకులుమడసిరి. కొందఱుపలాయనమగుచుండిరి. మఱికొందఱు మేనబ్రాణము లున్నంతవఱకుఁ బోరాడ నుంకించుచుండిరి. వీరెంత బ్రయత్నించినను బూర్తిగనిహతులైరి. అశ్వారోహణమున బ్రవీణుండగు జాపరుగులామును దప్పించినక్షణముననే దస్తగిరికిని జాపరునకును ఘోరముగఁ బోరాటముసంప్రాప్తమయ్యెను. ఇట్లున్నను వారొక ఘడియసేపు గాయంబైన లేక బోరాడుచుండిరి. ఆసమయమున నొకానొక పురుషుఁడు ముఖముసహిత మగుపడకుండునటుల దేహమునిండ కవచమునుధరించి యొక జవనాశ్వముపయి నెక్కి పీనుగులపయి నుండి దాటుకొని వచ్చుచుండెను. అతఁడతిశీఘ్రమున రణరంగమును బ్రవేశించి ద

స్తగిరినిజంప నుద్యుక్తుఁడైయున్న జాపరు ఖడ్గంబును దుత్తునియలుగ గొట్టి దస్తగిరిని గాపాడెను.

ఈనూతన పురుషుండు చాందబీబీవద్ద గుట్రింబపన్ను ఖానుఁడని మియర్ మంజా సేనానాయకునికి దెలియును. ఖానుఁడు దనగ్రామమునకు బోవలయునను మిషచే రాణివద్ద శెలవుపుచ్చుకొని దస్తగిరిసేనను జేరెను. చదువరులారా! ఇట్టినీచాభిమానులను నమ్మినవారికి వేరుపుట్టగతులుగలవా? మనపూర్వీకు లట్టివానినినమ్మి చెలుపోయినందుననే మనస్వాతంత్ర్యము నట్టేట గలసినది. ఖానునికిని, జాపరునకుఁ బోరు ఘోరమాయెను. వీరిట్లుపోరాడగడగిన క్షణముననే హసన్మియ్యా సైన్యమున కధిపతియైన ఖాజీతనగుఱ్ఱమును గులామునుదాకఁ బోనిచ్చెను. అంత గులాముయొక్క కరవాలంబు బిరాననెదిరి ఖంఠంబును దాకఁబోవ దానిందప్పించుటకు ఖాజీయనేక ప్రయత్నంబులఁ జేసెనుగాని యవియన్నియు నిష్ఫలంబులుగాగా దానాస్థలమునుండి పాఱిపోయెను. నాయకుఁడు పాఱిపోవుటదిచూచి సైన్యము ఛిన్నాభిన్నమయిపోయెను. దస్తగిరియదిగని చేయునదిలేక పాఱిపోబ్రయత్నించుచున్న గుఱ్ఱపుభటులతో గలసికొలి పరువెత్తిపోయి ఖాజీని గలసుకొనెను. ఖానుఁడు తనయుద్ధస్థలమును జేరగాంచి తన గుఱ్ఱమును బిఱబిఱ నురికింపసాగెను. సిద్దీసర్దారులందఱును తమకుగెలుపు దొఱికినందుకు మిగులసంతోషించుచు రాణిగారిసైన్యములను వేనోళ్ళగొనియాడిరి. ఈసంగరము ముగియునప్పటికి బ్రొద్దును ముగియుటంజేసి రాణిగారిసైన్య మత్యుత్సాహంబున నొకపల్లెంజేరబోయి యటబసదిగిరి. వారిసంతోషము జెప్పనలవికాదు. కొందఱు జయసూచకముగ నాటలాడమొదలు వెట్టిరి. ఇట్లుండ గుడారములు నాటింపఁబడెను. వెంటనే వంటజేయువారు తమవద్దనున్న పదార్థములతో వంటనొండి సిద్ధముజేసిరి కొంతమంది జలకమాడ జేరువనున్న యొకనదికడకేగి స్నానమాడి మరలజనుదెంచిరి. అంత నందఱుభుజించి యత్యుత్సాహంబున నుండిరి గాన నొక్కనిద్రతో మేలుకాంచి తమజయవార్తను రాణీగారికి దెల్ప నహమ్మదునగరమునకు మరల బయనంబు సాగించిరి.

## పదమూడవ ప్రకరణము,

చాందబీబి తనయంతఃపురమున సింహాసనాసీనురాలై యున్నది. పాజీబీబి చెంత లేదు. బహదురుమూతీము రాణిగారిప్రక్కనే కూర్చునియుండెను. హుసేను మీర్జాయును, హమీదుఖానుఁడును రాణికెడమప్రక్కన కూర్చునియుండిరి. చాంద బీబీకిఁ గుడిప్రక్కన వేత్రాకయాసనము వేయఁబడియుండెను. సదా దానినలంకరించు పురుషుఁ డచ్చట లేఁడు. వానికొఱకై రాణి నిరీక్షించుచుండెను. ఇంతలో వేషధారియైన అహమ్మదుఖానుఁ డచ్చటికి వచ్చెను. కాళీవడియున్న యాసనము భర్తీచేయఁబడెను. అహమ్మదుఖానుని జూడగనే చాందబీబీకిఁ బట్టరాని సంతోషమాయెను. హమీదుఖానుఁడు రాణిగారి మన్ననవడయఁగోరువాఁడు గాన అహమ్మదు ఖానునితోఁ జేరి యాతనిగుణములను సదా రాణిగారివద్దఁ బొగడుచుండును. అందుచేఁ బూర్వముకంటె నిప్పుడు హమీదుఖాను మీఁదగూడ రాణిగారి కపూర్వమగు ప్రేమజనించెను. అంత రాణి ''అహమ్మదుఖానూ! నీవేమి రెండురోజులనుండి నగరునకు వచ్చుటలేదు.,, అనెను.

ఖానుఁడు—''అమ్మా! నేనుమాగ్రామమునకుఁ బోవలయునని మీవద్ద నేగదా రెండురోజులు శెలవడిగి తీసుకొంటిని. ఇంతలోనే మఱచితిరా?,, యనెను.

రాణి—''అవును మఱచితిని. మనవారే యుద్ధమున గెలిచితిరట వింటివా?,, యనెను.

ఖానుఁడు—''అమ్మా! మనసేనానాయకులసమాన ప్రజ్ఞావంతులగుటచేతను, జాపరుమహమ్మదుయొక్క బుద్ధిచాతుర్యముచేతను మనసేనకు జయముతప్ప నపజయముగుండ గల్గునా?,, యనెను.

రాణి—''నాయనా! ఇప్పుడు నామనస్సు గొంత శాంతివడినది. ఈయోటమిచే మియర్ మంజూ తానుజేయు దుండగములను గొంతతగ్గింపగలఁడు. నీవేమందు,, వనెను.

ఖానుఁడు—(మనస్సు క్రోధఘూర్ణిత మగుచున్నను) ''నేనేమనగలను? మియర్ మంజూ ప్రస్తుతముగలిగిన దురవస్థకు మిక్కిలి దుఃఖించుచున్నాఁడట. అతఁడక్బరు చక్రవర్తిగారి సేనలకై యనుదినము నిరీక్షించుచున్నాఁడట. మరలనెవ్వరినో మొగలాయిసేనలను బిల్చుకొనివచ్చుటకై యాతఁడెవరినో పంపినాఁడట.,, యని చెప్పెను.

రాణి — "అక్బరు చక్రవర్తి సేనలను నే లక్ష్యపెట్టువానినిగాను. అయిన నట్టి గొప్పచక్రవర్తి యిట్టినీచాభిమానికా సహాయమొనర్చుట! అతఁడు సహాయమొనర్పఁడనియే నేనుతలంచెదను.,, అనెను.

అంతఁ జేరువనున్న హుసేనుమీర్జా "అమ్మా! ఇకవారము రోజులలోపలనే అక్బరు సేనంతయు దనపుత్రుఁడైన మురాదువెంటఁ బంపియున్నట్లు తెలియవచ్చినది మనమతి జాగరూకతతో నుండవలయును,, ని చెప్పెను. అంతఖానుఁడు (నిజము వెలిబుచ్చక) "అమ్మా! యిదినిజమో యబద్ధమో నాకుఁ దెలియదు యెవరువచ్చినను మనలనేమి చేయగలరు. అమ్మా! ఒకటిమీతో జెప్ప మఱచితిని నిన్నటిరోజున మీకొక జాబువచ్చినది అదినావద్ద నేయున్నద,, ని చెప్పుచు దనవద్దనున్న యొక కాగితమునుదీసి యీక్రింది విధమున జదివెను.

జున్నరు.

చాందబీబిగారికి,

నేనహమ్మదునగరమును వదలినదిమొదలు మియార్ మంజూ జేయు చుండగను లన్నెల్ల గనుగొనుచున్నాను. నాటికిఁ బ్రతికూలముగ నేననేకకార్యముల నొనరించుచు, ప్రస్తుతము కొద్దిపాటిసేవకులతో మనపూర్వపురాజధానియైన జున్నరు గ్రామమువద్ద నున్నాను. మీరిదివఱలో నాకుఁ జెప్పినటుల మీరీగ్రామమున కిప్పుడు విచ్చేయవలయును. మనరహస్యముల పరులచెవి సోకఁగూడదు గనుక మీకాంతర్యమిత్రులలో నొకరిని మాత్రమే దీసికొనిరావలయును. మీరువచ్చునప్పటికి నేనన్నికార్యములను సమకూర్పఁగలను. మీరాకకై ప్రతినిమేషము యెదురుచూచుచున్నాను.

ఇట్లు,
మీప్రధానమంత్రి,
మాలికాంబరు,

ఈవిషయమునంతయుఁ వినుచుండిన హుసేనుమీర్జాకు దిక్కుదోపలేదు. మాలికాంబరు వేఱుపనిమీదఁ బోయియున్నాఁడు గాన నాజాబు యాతనిచే వ్రాయఁబడినది గాదని యాతఁడు దృఢముగనమ్మెను. మాలికాంబరు రాణిగారికీవిధమున వ్రాయుటకు హుసేనుమీర్జా పలువిధముల నాలోచింపఁగడఁగెను. రాణిగారికేదో మోసము చేయఁదలచి అహమ్మదుఖానే స్వంతముగా నాజాబును వ్రాసియుండునని యాతఁడూహించెను. అదికల్పితలేఖయని రాణిగారికాతఁ డెఱిఁగింప సాహసించెనుగాని తనకామె కేమి కోపమువచ్చునో యని యూరక తనతావున గూర్చునియుండెను

అంతఁ గొంతవడికి చాందబీబి "ఖానా! యిదివఱలో నేను జున్నరుకుఁ బోవలయునని మాలిక్‌తో ముచ్చటించి యుంటినిగాని ఇంతత్వరలో నన్నాతఁడచ్చటికి రమ్మనినకారణ మిందువ్రాయలేదు. నేనేల యచటికిఁ బోవలయునని,, చెప్పెను. అందులకు ఖానుఁడు "అమ్మా! ఏదోవిపరీతమయిన కార్యమందు దటస్థించి యుండవచ్చును. మీరు శూరవనితయు, గార్యనిర్వాహణ చాతుర్యమును నద్భుతశక్తి గలదానవనియు నెంచి యాతఁడట్లు వ్రాసియుండును. మఱియు మిమ్ముల నొంటరిగ రమ్మనివ్రాసి యుండుటచేఁ గొన్నిరహస్యములగు కార్యములుమీచే నెఱవేర్పఁబడ వలసియున్నవి. కాఁబట్టి మీరుబయలుదేరియే తీరవలయును. అంత చాందబీబీ హుసేను మీర్జావంకఁ జూచి "హుసేనూ! నీయభిప్రాయమేమి,, ని యడిగెను. అందులకాతఁడు "అమ్మా! మాలికాంబరు యిప్పటివఱకును తానేదితమతోఁ జెప్పఁదలచుకొన్నను మీ యంతఃపురమున కరుదెంచి మీతో మనవి జేసుకొనుచుండెడివాఁడు. అట్టివాఁడు మీకేల నేడిట్టియుత్తరములు వ్రాయును. మఱియు నాతఁడిప్పుడు జున్నరుగ్రామము వద్ద లేఁడనుసంగతి దృఢముగ నాకుఁ దెలుసును. దీనినిజూడ నిదియొక కల్పితలేఖవలె గన్పట్టుచున్నద,, ని చెప్పెను. అంత నహమ్మదుఖానుఁడు మిక్కిలి కోపముతో "ఓరీ! రాజ్యద్రోహీ! ఇదియొక కల్పిత లేఖయని చెప్పెదవా? నీకేమికండ్లు లేవా? ఇవి యెవరియక్షరములో నించుక వచింపుము,, ని చెప్పుచు నాజాబును హుసేనుమీర్జా కొసంగబోయెను. దానిని జేరువనున్న హమీదుఖానుఁ డందుకొనెను. అతఁడహమ్మదుఖానుని మాటయే సత్యమనిచెప్పి రాణీగారి మన్ననబడయఁగోరి "అమ్మా! ఇదిమాలికాంబరు యొక్కదస్తూరి. మనఖానుఁడు జెప్పినట్లు మీరురేపే బయలుదేరి పోవుటమంచిదని నాయభిప్రాయము. మీరిందుకుఁ దప్పవద్దు,, నెను. పిమ్మట చాందబీబి "హుసేనూ! మీలో మీరేల యిట్లుజగడమాడెదరు. ఈజాబు మాలికాంబరు చేతనే వ్రాయఁబడినది. అట్లులేనియెడల మఱియొకని కిట్లువ్రాయుటకు గుండియలున్నవా? యనెను పిమ్మట హుసేను "అమ్మా! సత్యాసత్యములు పరియవసానమున దెలియగలవు.,, అనిచెప్పుచు మాఱుమాటాడకఁ దనతావునుండి లేచిపోయెను. అంతనహమ్మదుఖానుఁడును రాణీవద్ద శెలవుపుచ్చుకొని తాఁజేయదలచుకొనిన కార్యముల నెరవేర్చుటకై తననివాసంబున కఱిగెను.

—— (§) ——

## పదునాల్గవ ప్రకరణము.

శుక్లపక్షాష్టమీ చంద్రికల రమణీయకాంతు లహమ్మదునగర ప్రాంతమునను న్నఁ బచ్చికబయళ్ళకు వింతయగు లావణ్యము నిచ్చుచుండెను. పూర్ణేందుచంద్రికలఁ గనుపార మెక్కి సంతుష్టినొందు చకోరదంపతు లానాడగ్గరకరాపునకు సహితము మేత దొరకనందున విన్నఁదనులై యాపచ్చికబయళ్ళలో నిటునటు నెగురుచుండెను అది వసంతకాలమగుటచే బల్లవాంకురములతోఁ బ్రసూనముకుళములతోఁ జేరుచున్న వనములు ప్రొంకనులై యుండెను. అందుండి మందమలయానిలుండు చల్లగ నాబయళ్ళ లోనికిదిగుచుండెను. వనములలోఁ గోయిలలు కంఠమెత్తి పంచమస్వరమున రాగమాలాపన సేయుచుండెను.

అట్టిసమయమున నిద్దఱుబాటసారులా పచ్చికబయళ్ళలోఁ బోవఁజొచ్చిరి. వారువీకిదివఱలో బరిచయులే మీరు వారినిప్పుడు గనుగొనగలరా? వారిలోనొకఁడు మాలిమియు ముందున్న వేషమున నిప్పుడు లేఁడు. నాకెద్దియో నాలోచించుచుం బోవుచున్నట్లా వెన్నెలకాంతివలనఁ దెలియవచ్చుచుండెను. వారిలో నొకనిచేతియందొక చిన్నమూటమాత్రము గాన్పించుచుండెను. అది చెమ్మగిలి యుండుటచే దానసెద్దియో కొంత పెరుగన్నము కట్టఁబడియున్నదని చెప్పవచ్చును.

ఈమూటను చేతఁబట్టుకొనియున్న పురుషుఁడీ క్రిందివిధమున దనసహచరునితో మాట్లాడెను. "మాలికాంబరూ! నీవు పకీరువేషమును ధరించిన వెనుక నేను నిన్నుగలసికొనుట కిది రెండవతూరి. ప్రథమమున నీవు నాతో మాట్లాడవచ్చినప్పుడు రాణిగారిచర్య నంతయు నీకుఁ దెల్పితిని. మనమంత్రిపదవి సహితము నట్టేట గలసిపోవనున్నది.

మాలికాంబరు—"హుసేనూ! నాకది తెలియును. ఆదుర్మార్గుఁడగు ఖానుఁడు మనరాణిగారి నగరుజేరి యామెను తనవలలో వేసుకొన్నసంగతి నాకుఁ దెలుసును. ఆచండాలుఁడు తనగ్రామమునకుఁ బోవలయునను మిషచే మియర్ మంజూ సేనకుసహాయ మొనర్చినసంగతియు నాకుఁ దెలుసును. వానినెటులైన నాకృపాణమున కెరగావింప నెంచియున్నాను గాని సమయము దొరకకున్నద,, నెను.

హుసేను—తొలుదొల్త నేరాణీగారికీసంగతి దెలియఁజేసితిని. ఆమెకాతనిపై గలప్రేమచే నన్నామె తృణీకరించి నాముఖముసహితముఁ జూడ నొల్లకున్నదనెను.

మాలి—"అందువల్లనే నేనాసంగతి నామెయెదుట ప్రస్తావింపక మాలోజీకిఁ బ్రశ్నమూలముగ సెజెంగించితిని. అతఁడామెకుఁ దెలియఁజేసెనో లేదో" యనెను.

హుసేను—"మనమెన్నుకొనిన యేమిలాభము. ధర్మమెప్పటికిని జయించి తీరును. రాణీకిమనయందభిమానము లేకున్నను మనమామెకుఁ గలుగఁబోవు కష్టములన్నిటిని దప్పింపవలయును. కష్టములువచ్చినపుడే మనుజుని గుణములు బయల్పడును. నాకాకలి మిక్కుటముగ నున్నది. కావున మనము బిలబిలఁబోయి చేరువనున్న కోనేటి వద్ద నీపెరుగన్నము దినెదము. మరల వెన్నెలపోయి చీకటి దట్టింపగలదు." అనెను.

వీరిట్లు సంభాషించుకొనుచు నచటికి దగ్గర నేయున్న యొక కోనేటి వద్దకేగిరి. ఈకోలను చాలవిశాలమయినదియు, మిక్కిలి లోతైనదియు గానుండెను. దీనియందు దిగి నీరు త్రాగుటకై యనేకమెట్లు దానిచుట్టూ నిర్మింపఁబడియుండెను. ఆకోలను చుట్టూ చిన్నచిన్నగుట్టలు పెరిగియుండెను. వాటివెనుకఁ బొడవైనట్టియు, నెత్తైనట్టియు నొక పర్వతపంక్తికలదు. పర్వతములమీద నేకాక క్రిందను జెట్లు దట్టముగఁ బెరిగియుండుటచే నదియొక యరణ్యప్రదేశమని దెలియవచ్చుచుండెను. ఆప్రదేశమునందెన్ని ఘోరకృత్యములు జరిగినను కనుగొనుట కతిదుర్లభము.

మన బాటసారులు కోలను చేరిన తక్షణమే తమ చెంతనున్న పెరుగన్నపు మూటను విప్పిరి. రెండుమూడు కబళములు వారు నోటఁ బెట్టిరో లేదో వెంటనే వారికిఁ గొన్ని మనుష్యవాక్యములు వినవచ్చెను. అట్టి నిర్మానుష్య ప్రదేశమున మనుష్యవాక్యము లెటనుండివచ్చును? అని వానిం బరిశీలింప నా బాటసారులు తమ చెంతనున్న యొకగుట్టవద్దకు మెల్లగఁ జేరఁబోయి వీనుల నిక్కపొడుచుకొని వినుచుండిరి. క్రూరమృగధ్వానములు సహితము లేనందున నావాక్యములు వారికి బాగుగ వినవచ్చెను. వేర్వేరు కంఠస్వరములుగా నుండుటంబట్టి యచ్చోట నైదారుగురు పురుషులున్నట్లు వారికిఁ దెలియవచ్చెను. ఆమాట్లాడు వారిలో నొక్కఁడు—మీకత్తులను బాగుగఁ బదను బెట్టినారా?

మఱియొకఁడు—కత్తులను పదనుబెట్టి గంటయినది. వారేమింకను రాలేదు?

వేఱొకఁడు—అవును. చాలయాలస్యమయినది. త్వరలోనే వత్తురు. మీరు బహుజాగ్రత్తగ నుండవలయును. ఒక్కవేటువకే వారితలలు తెగి క్రిందఁబడవలయును. ఏకారణముననైన మీరు పొరబడవలదు. లేనిచో మనరాజుగారికి కోపము వచ్చును

ఇంకొకఁడు—ఏమచ్చా! బండి ధ్వని గూడ వినఁబడలేదు. నేటిరాత్రి వారు వత్తురో లేదో! అయిన నేదైన బండి వచ్చుచున్నదేమో! మనము పోయి చూతము.

వారట్లుసంభాషించుకొనుచు లేచి వారికిసమీపముననే యున్న బండి బాటవద్దకుమెల్లగఁజేరఁబోయిరి. గుట్ట చాటున నుండిన బాటసారులామాటలను వినినతోడనే భయభ్రాంతులయిరి. ఇంకను వెన్నెల యుండుటచే వారు తడవుకొనక బిలబిలగొలనుజేరి వారు దెచ్చిన యన్నమును నీటఁగల్పి మరల గుట్టనెక్కి చేరువనున్న యొక మహీరుహము నధిరోహించి యందుండు గుబురు కొమ్మలలో డాగియుండిరి. చంద్రికాంతి వలన తామాక్రూరులకంటఁ బడుదుమేమో యని వారు తలచిరి కాని, కాలక్రమమున నాబాల తేరాజు యపరసముద్రమునఁ బ్రవేసించుచుండెను. వెంటనే గాఢాంధకారము నిరాఘాటముగ జగమంతయు నాక్రమించుకొనెను. సమయమునకై నిరీక్షించుచున్న తారకావళి యస్వామ్యాకస రాజ్యమునఁ దమకు దొరికిన ప్రదేశములనెల్ల నాక్రమించుకొని బింకముఁజూపుచు మిణుకుమిణుకు మని ప్రకాశించుచుండెను. రాజులేని రాజ్యమున పల్కులు సహిత మిట్టే యధికారులగుచుఁ దమకుఁ గలప్రజ్ఞలను బ్రకటించుచుందురుగదా!

అట్లు వృక్షము పైనెక్కిన బాటసారులలో నొకఁడు "అయ్యో! నేడెవరి ప్రాణములు పోవనున్నవో? వారు 'బండి,యని నుడివిరి. బండి యేవూరి నుండివచ్చును? బండిలో వచ్చువారిని వీరేమైన గుట్రచే వధింప నెంచియున్నారు గాఁబోలు,, అనెను.

అందులకు మఱియొకఁడు "ఎవరయిన మనకేమి. ఈదుర్మార్గులను వెగటొప్ప జేయుసమయము దటస్థించినది మనమతిజాగరూకతతో నుండవలయు,, నని చెప్పెను.

గుట్టచాటున నుండి బండిబాట వద్దకుఁ బోయిన మనుజులను గురించి కొంచెమాలోచింతము. వారట్లాబాట వద్దకేగి నిలువఁబడి యూరక నామార్గముతట్టు చూడ్కి నిగిడించిరి. కొంత సేపటివఱకు వారికేదియుఁ గాన్పించలేదు. అంత నొకఘుర ఘంట కాలమునకు వారికొక దీపపుకాంతి చాలదూరమునుండి కానవచ్చెను. అంత గొంతవడి కాకాంతి సమీపించుటంబట్టి యావెల్తురు బండికివ్రేలించిన దీపపు వెలుతురని వారు కనుఁగొనిరి. వెంటనే వారటుండక తామిదివఱలో నిర్ణయించుకొన్న స్థలమున కేగిరి. దైవవశాత్తుగ బాటసారులను గూడ మనబాటసారులెక్కిన చెట్టువద్దకే

తగుటచే బాటసారులకుఁగూడ గొప్పివిరిగి నేతిలోఁబడి, నట్లాయెను. అంతనామనుష్యులు బండి వచ్చులోపల మించినది లేదని యాచెట్టుక్రిందఁగూర్చుండిరి.

చదువరులారా! బండిలోనివారెవరయినది గనుఁగొనుటకు మీకత్యాశగనుండును గదా! కొన్ని నిమిషములలోనే మీకది తెలియఁగలదు. రస్తామీఁది బండివడివడిగ వచ్చుటకారంభించెను. 'మనము చేరవలసిన స్థలమెంత దూరమున్నద,ని బండిలోనివారడిగినప్పుడెల్ల 'ఇదిగో సమీపించితిమి, ఇఁక పదినిమిషముల కాలములోఁ జేరఁగలమ,ని సారథిబనులు జెప్పుచుండెను. ఆబండిలోనెవరున్నారు? ఒకస్త్రీరత్నము, ఒక బాలుఁడు, మఱియొక కాయపుష్టిగల మనుజుఁడా బండిలోనున్నారు. ఆబండిలోనివారందఱు సంతోష క్రాంతి స్వాంతులై యుండిరి కాని యాస్త్రీరత్నము మాత్రమెద్దిగో ఆలోచించుచుండెను. బండి వడివడిగఁ బోవుకొలఁది యామెయాలోచనయు వడివడిగఁ బోవుచుండెను. ఇట్లుండ బండిలోనివారు రస్తావదలి యొక యరణ్యములోఁ బోవుచున్నట్లు బండిలోని దీపపుకాంతివలనఁ గనుఁగొనిరి. అంత బండిలోని యువతి సారథివంకఁ జూచి "ఎవఁడురా! నీవు? బండినియరణ్యమునఁ బోనిచ్చుచున్నావు. తప్పు దారిని వచ్చినావా యేమి? (మఱియొకనివంకఁ జూచి) ఖానూ! ఇది యరణ్యమని నీకుఁ దెలియదా? దారితప్పి యేల చెడుదారినిఁ బోనివ్వవలయును. మీరెద్దరో కుట్రపన్నినట్లున్నది. లేనిచో మీరు చక్కని బాటనువదలి యీయరణ్యమున బండిని పోనిచ్చుటకు గారణమేమి,, యనిఘణిల్లునఁబలికెను. "లేదమ్మా! మనము చేరవలసినస్థలము త్వరలోనే చేరుటకిట్లు చేసితిమ,,ని ఖానుఁడు చెప్పెను.

ఇట్లుండఁగొంతసేపటికాబండి యాయరణ్యములలో నిరువదిలేక ముప్పదిచదరపుగజములుగల నొకచదునుప్రదేశమున నిల్చిపోయెను. అంత బండిలోనుండి ఖానుఁడు దిగి క్రూరవీక్షణముల బాలుని, చాందబీబీని బండినుండిదిగునట్లు బలవంతపెట్టెను. చాందబీబి క్రిందికిదిగెను. వెంటనే నల్లనియాకారముగల పురుషులిద్దఱు పుట్టగోచులం బెట్టుకొనియాయుధపాణులై చాందబీబి ముద్దుబిడ్డలఁ జుట్టుకొనిరి. ఇదివరకే యాందోళనపడుచుండిన చాందబీబి వారి రూక్షవీక్షణములను జూడగనే మాఱుమాటాడలేక పోయెను. శోకభయాంతరంగము లొక్కసారిగయామెను ముంచివైచెను. ఆ తరంగాఘాతులచే నామెసర్వాంగములును కొయ్యవడిపోయెను. స్మృతితప్పిపోయెను. ప్రాణము కలతఁజెందెను. ఆమెస్మృతి తప్పిపోగా నాబాలుఁడు మిగులవెఱగొందిగట్టిగ నఱవనారంభించెను. అంత వానినోట గుడ్డలు దుమఁబడెను. కొంతవడికి చాందబీబి మూర్ఛదేరి "ఓరీ! దుర్మార్గులారా! నాముద్దుబిడ్డను, నన్ను మీరా చంపువా

తలు? ఇదిగో నాశక్తి నించుక చూడుడ,,నుచు నాదుసింగంబురీతి వారిపైనుఱికెను. ఇంతలో ఖానుఁడు వారితలలఁ దెగవేయ దనశిష్యుల కాజ్ఞయిచ్చెను. ఇట్లాజ్ఞాపింపఁబడిన శిష్యులలో నిద్దఱు చాందబీబీని పట్టుకొని తలనఱుక సిద్ధపడిరి. వెంటనే చెట్టుపైనున్న మాలికాంబరును, హుసేనుమీర్జాయును గుభాలున క్రిందికి దుమికి రాణిని జంప నుద్యుక్తులై యున్న యిద్దఱిమనుజులను భూమికిబలి పెట్టిరి. వారు నేలగూలిన క్షణముననే మిగతవారలో నిద్దఱుపలాయన మయిరి. ఇంతలో ఖానుఁడును, సారథియు, మిగిలిన యిద్దఱు మనుజులును గలసి ఖడ్గములఁద్రిప్పుచు చాందబీబి, మాలికాంబరు, హుసేనులపైఁబడిరి. ఈరసాభాసమునందే యొకయవనుఁడు ధవళాశ్వము నెక్కి-కొని మెఱుపుమెఱసినరీతి తటాలున నాబాలునిదగ్గఱకు దనహయమును బఱుగెత్తించి వానిని దనగుఱ్ఱపు వీపుపైఁబడవేసుకొని మరల నొక మెఱుపు మెఱసినట్లు పలాయనమాయెను. ఇదంతయు రెండుమూఁడు నిమిసములలో జరిగిపోయెను. కాఁబట్టి యితరులతోఁ బోరుచున్న చాందబీబిగాని, మాలిక్,హుసేనులుగాని యేమి చేయలేకపోయిరి. ఇప్పుడు చాందబీబీని కోపానలంబు దహించుచున్నది. అంత నామెతోకద్రొక్కిన నాగుపాము కైవడి ఖానునిపై చెంగున దుమికి వానిహస్తమున నుండు కుటారమును దీసుకొని తలఁ దెగవేయఁ బ్రయత్నించెను. అతఁడా వ్రేటును దప్పించుకొని పోగా వానికి సహాయులుగ నున్న వారిలో నొకనిని రాణి జంపెను. అంత సారథియు, ఖానుఁడును చెరియొక కృపాణము నెత్తికొని, హుసేను మాలికు పయిఁబడిరి. 'గడ్డివాములను మ్రింగెడి స్వాములకుఁ బచ్చికసవు బరాబరి, యనుచందమున మహాయోధవరులతోఁ బోరి గెలుపొంది బిరుదులను వహించినమనమాలికాంబరునకు సారథియొక లెక్క-యా! మాలికాంబరుపయి సారథి కత్తి వ్రేటువేయఁ బ్రయత్నించిన క్షణముననే సారథి శిరమే తెగి ఖానుని పాదముల పయిఁబడెను. ఖానుఁడది చూచి భయభ్రాంతుఁడై మాఱు మాటాడక పాఱిపోఁ బ్రయత్నించెను గాని మాలికాంబరువానినిఁ బట్టుకొని తలనఱుక సిద్ధపడి “ అమ్మా! నేనీ నీచాత్ముని మాయిష్టదైవమగు భవానికి బలి యొసఁగుచున్నాను. చూడుమ,,ని తన కత్తి నెత్తెను. వెంటనే ఖానుఁడు “ అయ్యా! నాదొక మనవి. నేనిదివఱలోఁ దెలియక చేసిన మోస కృత్యములను పాటింపక నాకుఁ బ్రాణదానము జేయుఁడు. నేనేదేని యొక దేశమునకుఁ బోయి కాలము గడపెదను,, అని చెప్పెను. అందుకు చాందబీబి “ ఈనీచాత్ముఁడు తన ప్రాణములపయి మిక్కిలియాశగొని యున్నాఁడు గాన వీని ప్రాణములను దీయవద్దు. అయినను మనము వీనిని విడిచిపెట్టితిమేని మరల మియర్ మంజూతోఁజేఱి తనకార్య

ములను సందులేక జరిగించుకొనును. కాఁబట్టి వీనిని మన నగరులోను తీరపు మూలనుండు చెఱసాలలోఁ బెట్టుఁడు,,ని చెప్పెను. అంత హుసేను ఖానుని బండికిఁగట్టియున్న త్రాళ్ళతో బంధించెను. మాలిక్,హుసేనులు ఖానుని ఖైదిగఁబట్టుకొనిరి. చాందబీబియు బాలుని పోకకు మిగులదుఃఖించుచు మాలికాంబరుతోను, హుసేనుమిర్జాతోను అహమ్మదునగరమునకుఁబోయెను.

---

## పదునైదవప్రకరణము

గతప్రకరణమునఁ జెప్పఁబడిన దొంగలు చెల్లాచెదరై పాఱిపోవునప్పటికి రాత్రి మూఁడు ఘంటలాయెను. పిదపనొక ఘంటకాలమునకే వీరందఱు అహమ్మదునగరమునకు దక్షిణమునను న్న యొకరస్తాలో గలసుకొనిరి. ఈరస్తా నేరుగా బీజపురమునకుఁ బోవును. బీజపురమునకుఁ బోవుమార్గ మతిదుర్ఘటమయిన దనియే చెప్పవచ్చును. ఏలనగా నీబాటకిరుపార్శ్వములయందును దట్టమైనయరణ్యము చాలదూరమువఱకువ్యాపించియుండుటచే నెదటఁజూచినను భీకరారణ్యమృగసందోహములే కానవచ్చుచుండెను. సకలవిహంగకుల కలకలారావ విరాజితంబైన యాఘోరారణ్యంబున సూర్యరశ్మి పడకుండఁ జేయఁజాలు మహావృక్షంబులచ్చటఁ బెరుఁగును.

ఇట్టిప్రదేశంబున నాదుష్టగ్రహకూటమొక మహోన్నత వృక్షముక్రిందఁ గూర్చుండియుండిరి. కొంతసేపటివఱకు వారేదియో మాటాడుకొనుచుండ వారిలోనొకఁడు "మనమేరీతిగ మనరాజుగారిని దర్శింపఁగలము. ఏకార్యముఁ జేయఁదలచుకొన్నను విఘ్నములే గలుగుచున్నవిగాని చక్కఁగ సమకూడు కార్యమొక్కటిగూడ లేదు. ఇదివఱకేమనలఁ బొలియింప సమకట్టిన మియర్‌మంజుగారు నేఁడు మనల నూరకవిడిచిపెట్టునా?,, యని చెప్పెను.

మఱియొకఁడు—"బహదరు చెఱ గొనిపోఁబడినందున నాతనిమనస్సు గొంత శాంతింపఁగలదు. దానికైమీరు వగవఁ బనిలేద,, ని చెప్పెను.

ఇప్పుడు ప్రాతఃకాలము కావచ్చుచుండెను. మందమారుతము మెల్లగవీచుచుండెను. శకుంతసంతానంబులు తమతమ కులాయనంబుల వదలి కలకలంబులొనరించుచు నెల్లెడల వ్యాపించుచుండెను. ఆకసమంతయు పలుచన్నెలతో నిండి జనులకు గను

పంటువఁజేయుచుండెను. తిమిరలతాలవిత్రంబగు కమలమిత్రుఁడు రాక యాతని సారథియైన యరుణునివలనఁ దెలిసికొని చీకటులు దిగంతములకుఁ బారిపోయెను.

ఇప్పుడు దుష్టులకుఁ గన్నులు బాగుగ గాన్పించుచుండెను. అందువలన వారాపొదలక్రిందనుండి లేచి రస్తామీఁదికి వచ్చిరి. వారట్లు బాటమీఁదికివచ్చిన క్షణమునకే వారికేకొంత చప్పుడు వినవచ్చెను. కొన్ని నిమిషములకు వారికది గుఱ్ఱపుడెక్కల చప్పుడని తెలియవచ్చెను. దానిం బరీక్షింప వారందఱుం దేరిచూచుచు బాటకుఁ దూర్పుదిక్కునఁ జూడ్కి నిగిడించిరి. ఇంతలో నొక యౌవనుఁ డశ్వారూఢుఁడై వచ్చుటను వారు చూచిరి. అతఁడు గుఱ్ఱము నంతవడిగాను, కేవల మంత మందగామిగను లేక యొక్కతీరున బోనిచ్చుచుండెను. ఆగుఱ్ఱము నధిరోహించియుండు మనుజుఁ డిరువది సంవత్సరముల ప్రాయముగలవాఁడై నిండుజవ్వనమున విరాజిల్లుచుండెను. అతనిముఖారవిందమాతని నిష్కపటహృదయమును సుస్వభావమును వెల్లడిసేయుచుండెను. వాని రూపురేఖలు రాజయోగ్యములై యతిలావణ్యము నొప్పుచుండెను. అతని మనోహరాంగకము లతిబలిష్ఠములై యుండెను. అతఁడు ధరించియుండు యుడుపు లతివిలువగలవియైనను ప్రయాణయోగ్యములై యుండెను. విలువగల రత్నములు దాపిన బంగారుపిడిగల ఖడ్గమొకటి జందెమువలె ధరించిన బంగారుపట్టునుండి వ్రేలాడుచుండెను. అతని మేను బంగారుకాదుగాని దానికిని బంగారునకును నిజముగా భేదము లేదు. ఆకర్ణాంతముగా వ్యాపించిన నేత్రములు సిరులకు గొప్పలై కోమరారుచుండెను. ఇట్టి లావణ్యమూర్తి యధిరోహించియుండు గుఱ్ఱము మిక్కిలి యందముగలదై పంచకల్యాణి యను నామము సార్థకపఱచుచుండెను.

ఆయశ్వము పైఁజెప్పఁబడిన దుష్టులను సమీపించినది. వారందఱొక పెట్టున చివాలున లేచి గుఱ్ఱమును సమీపించి దానిని నిలుపఁ బ్రయత్నించిరి కాని యా యశ్వము మిక్కిలి తెలివిగలదగుటచే వారిని నిరాకరించి వేగముగా బరుగిడ మొదలు పెట్టినది. యౌవనుఁడును రాత్రి రెండుయామముల కడనే లేచినయది మొదలు విరామము లేక దీర్ఘసంచారము చేయుచుండినవాఁడు గావున, దనశరీరమలసి యున్నను కొంత తెంపును వహించి తనగుఱ్ఱమును మఱింత వడిగాఁ బోనిచ్చుట కారంభించెను. అట్లున్నను యాదుష్టులు గుఱ్ఱమును వెంబడించియే వచ్చుచుండిరి. ఈతరుణమున మఱికొందఱు దురాత్ములు గుఱ్ఱములెక్కినవారలై పయిఁజెప్పఁబడిన క్రూరులను గలసికొనిరి. వీరిప్పుడు లెక్కకుఁ దొమ్మిదిమందియైరి. అందువలన వారికుత్సాహ మధికమగుటచేఁ బదినిమిషముల కాలములోనే వారాగుఱ్ఱమును గలసికొని, చుట్టుముట్టి, దానినడకను దగ్గించిరి.

పూర్వముకంటె జనులయూతపాటు జాస్తియగుటవల్లను, రాత్రియంతయుఁ బ్రయాణము చేయుటచేఁ గలిగిన బడలిక చేతను యాగుఱ్ఱము మొక్కయెత్తుగానను ముందు బెట్టక నిల్చి పోయెను.

ఇవ్విధముగా వాదుష్టనవగ్రహకూటము దన్నుఁజుట్టుకొనగానే యూసఫుఁడు క్రోధఘూర్ణితుఁడగుచు తనచెంతనున్న కరవాలమును దీసుకొని యుద్ధతిని జంపెను. మిగతవారిలో నిద్దఱు తమఖడ్గంబులచే హయంబును మిగుల నొవ్వఁజేయగానది క్రిందఁబడియె. అంత యూసఫుఁడు గుఱ్ఱముదిగి దుష్టులకత్తివేట్లనెల్ల దప్పించుకొనుచుండెనుగాని వారిలోనొకఁడాతని చేతనుండు ఖడ్గమును లాగికొనెను. అంతట యూసఫుఁడు చేయునది లేక నిశ్చేష్టితుఁడై నిలువఁబడియుండెను. ఎవ్వరు గాని బీజపూరునకుఁ బోవుబాట యందు బ్రయాణము చేయుచుండిన నట్టివానిని తక్షణమే బట్టుకొని రావలసినదని యాదుష్టులాజ్ఞాపింపఁబడి యున్నారు గాన నిప్పుడీయూసఫుని వారు పట్టిబంధించిరి. ఇద్దఱుగుఱ్ఱపుకళ్ళెమును బట్టుకొనిరి. మిగతవారందఱు యూసఫుని చుట్టుముట్టి కారాగృహవాసి వలె నడిపించుచుండిరి. ఆహా! భగవంతుని మాయయెట్టిదని చెప్పవచ్చును? అహమ్మదునగరమునకుఁ బోయి తన ప్రియురాలిని దర్శించి వివాహమాడవలయునని యువ్విళ్ళూరుచు బీజపూరునుండివచ్చుచున్న మహమ్మదుముస్తఫా గతి యేమగుచున్నదో జూతుము!

ఇప్పటికి దాదాపుగా పగలు పండ్రెండుఘంటల కాలము కావచ్చుచుండెను. ఎండ కన్నెఱుఁగని మహమ్మదు ముస్తఫా దుష్టులచేతఁబడి కాలి నడక నడచుటచేతను, యెండతాపము వలన గలిగిన బడలిక చేనప్పుడు స్మృతి దప్పుచుండెను. స్మృతిదప్పినపుడెల్ల నాతనిని చేతులలో మోసుకొని పోవుచుండిరి. ఇట్లుండ వారు కొంతసేపటికి శివనేరి దుర్గమును సమీపించిరి. మహమ్మదు ముస్తఫా మియర్ మంజూ రొద్దకుఁ గొంపోబడెను.

మియర్ మంజూ సింహాసనాసీనుఁడైయుండెను. ప్రక్కననే హసన్ మియ్యా నిలువఁబడియుండెను. ఆతని చెంతనే యొక బాలుఁడు దెబ్బలచేఁ జుట్టఁబడిన లేడి చందమున నిశ్చేష్టితుఁడును, దీనవదనుఁడునై యుండెను అంత మియర్ క్రొత్తగా వచ్చిన సేవకుల వంకఁ జూచి "భటులారా! మీరాత్రిని జంపితిరా? ఖానుఁ డెక్కడ? ,, యనెను. అందులకు భటులలో నొకఁడు "స్వామీ! మేమందఱమును మాకొక్కతోలఁది బోరాడుచుండఁగనే యొకరోయిద్దఱో సూరులు చాందబీబీకి సహాయము నొనర్చుటకరుదెంచి మాలోనిద్దఱిని జంపి ఖానునితోఁ బోరాడుచుండెను.

చాందబీబి మాపైఁబడెను. మేమామెతోఁ బోరాడుచుండగా ఖానుఁకురాణికి లోఁబడెను. అంతట మేముభయపడి పరుగెత్తి తోవలో నీతనిని బట్టుకొని మీవద్దకువచ్చితిమి,,ని చెప్పెను.

అంత హసన్ మియ్యా "మిత్రమా! ఖానునివద్ద శత్రువులకుఁ దగిన ధైర్యము లేదు. యజమానుఁడే లోఁబడినప్పుడు సేవకులేమి చేయఁగలరు. చాందబీబీమంత్రులు ఖానునితోఁబోరువప్పుడు ఖానుడు చాలభయపడి యుండినట్లు నేనుకనుగొంటిని. అప్పుడేగదా సాహాయమును తీవ్రునఁబోనిచ్చి బహుదరును చెఱగొనివచ్చితిని. అయినను నీవిప్పుడుముస్తఫాను బట్టుకొని వచ్చినందుకు నేను చాల సంతోషించుచున్నాను,, అనెను. అంతమియర్ మంజా ముస్తఫావంకఁజూచి "ఓరీ! నీచుడా! ఎంతకాలమునకు నీవుమాచేతులలోఁబడితివి. షాజిబీబికిని, నీకునుయిప్పుడే వివాహముకాఁగలదు. కొంచెమోర్చుకొనియుండుము,,నిపరిహాసముగను, కోపముగనుబలికెను. పాపము ఎంతశూరుఁడైనను ముస్తఫా యేమిచేయఁగలఁడు! తానేమాటయుఁ జెప్పకనిలుచుండెను. అంతమియర్ మంజా "ఓరీ! నిన్నిప్పుడేశిరశ్ఛేదన గావింతును. నీవునిక్కముగ షాజిబీబీని వివాహమాడదలఁచియే యుండిన నీనాశమునుమ్మాటికిని మానుకొనవలయును. లేనిచో నిన్నిప్పుడే నాఖడ్గారమున కెరగావింతును.,, అనిచెప్పెను. ఈమాటలనువిన్నతోడనే ముస్తఫాకు ప్రాణములు కలఁకఁజెందెను. ఏమి చెప్పుటకును తోఁపలేదు. మరలస్మృతితప్పిపోవుటకారంభించెను. స్మృతితప్పిపోయెను. కొంతశీతోదకము వానికుమదముకంటె వదనముపైఁజల్లఁబడెను.

మరలఁ గొంతస్మృతి యాతనికిఁగలిగెను. పిమ్మటమియర్ మంజా యాతనిఁజూచి "ఓరీ! యేమిచెప్పెదవు? షాజిబీబీనివివాహమాడనని ఖురానుని నెత్తిపై బెట్టుకొనఁ ప్రమాణముజేసెదవా లేక ప్రాణములనువదలెదవా?,, యని యడిగెను. అందులకుముస్తఫామర్మ్మతి నాప్రాణములనైనఁ గోలుపోవుటకు నేనుసిద్ధముగనున్నాను గాని, అతిలోకసమ్మోహినియగు షాజీనివివాహమాడక మాననెను. పిమ్మటమియర్ తనసేవకులను బిలిచి ముస్తఫాయొక్క తల నఱుకునట్లాజ్ఞాపించెను అంతఁ తనిసేవకులు ముస్తఫానుదీసుకొని పోవుచుండిరి. వెంటనే హసన్ మియ్యా వారినాటంకపరచి మియర్ మంజాతో "మిత్రమా! ఇప్పుడు గాకపోయినను యిక గొంతకాలమునకైన షాజిబీబీని వివాహమాడవలయునను తలంపు ముస్తఫా విడిచిపెట్టఁగలడు. కాఁబట్టిపదునైదురోజులీతనికి గడువొసంగెదము. ఈలోపల నామర్మ్యగ్గుఁడా తలంపును మానఁడేని యంతట వానిని బొలియింతమని,, చెప్పెను. మియర్ మంజా దానికియ్యకొనెను. వెంట

నే ముస్తుసా చెఱసాలకుం గొంపోఁబడెను. ముస్తుపాయందఁబడిన చెఱసాలకుఁ బ్రక్కననే వేఱొకగదిలో బహదరునుగూడ జెఱఁబెట్టవలసినట్లు మియర్ మంజూ యాజ్ఞాపించెను. పిమ్మట వాఁడొక కాగితమును దీసి తన చెంతనున్న సేవకులలోనొకని చేతికొసగి వానితో మఱికొన్ని మాటలను జెప్పి తనయంతఃపురమునకు వెడలిపోయెను.

---

## పదునాఱవ ప్రకరణము.

చాందబీబి బహదరుపోకకు విలపించుచున్నది. ఆమెకేమియుఁ దోచుటలేదు. హాజిబీబిమాత్ర మనేకమారు లామెనూరార్చుచుండెను గాని యామెదుఃఖము తగ్గినదికాదు. అయినను బుద్ధిప్రసన్నత నుపయోగింపవలసిన తరుణమిదియని యామె చక్కఁగఁ దెలిసికొనెను. జాగుచేయక జాగరూకతగలిగి చేయవలసినకార్యము ముందున కెంతోగలదని యామెకనుగొనెను. చెడిపోయిన కార్యమును సరిదిద్దుకొని బుద్ధికుశలతను జక్కఁగ నుపయోగించి కార్యానుకూలమొనరించుట మానవునికుండవలసిన ప్రథమలక్షణము. అందుచే చాందబీబి బహదరును కారాగృహమునుండి విడిపించుకొనివచ్చుటయు, నహమ్మదునగరమును గాపాడి బహదరునకుఁ బట్టముగట్టుటయు నను నీ రెండు కార్యములను నెరవేర్చుటకు కంకణముఁగట్టినది. అందుచేనామె భోజనకాలమునందుదప్పఁ దక్కిన సమయములలో నెల్లప్పుడును యాలోచనా మందిరమును వదలినదికాదు. ఆమెమంత్రులును, యామెనువదలక సదా యామె యాజ్ఞచొప్పున శిరసావహించి నడుచుకొనుచుండిరి హమీముఖాఁడు మాత్రము అహమ్మదుఖానుని దురవస్థకుఁ జింతిలుచు నాతని చెఱనుండి విడిపించుటకుఁ బన్నుగడలఁ బన్నుచు దనయభిప్రాయమును మాత్రము యితరులకు వెలిబుచ్చక యుండెను.

ఇట్లుండఁగా నొకనాఁడు చాందబీబి తనప్రధానమంత్రులతో నెద్దియో మాట్లాడుచుండగా హుసేనుమీర్జా "అమ్మా! నేనెన్నివిధములఁ జెప్పినను మీరు నామాటలను పాటింపక యాదుష్టులకుఁ జోటిచ్చి యింతయాపదను మీయంతట మీరే తలపైఁ దెచ్చిపెట్టుకొంటిరి. లేనిచో నాదురాత్ముఁడగు మియర్ మంజూపని నేటికి వెలిసియే యుండును.,, అనెను. అందులకు చాందబీబి "హుసేనూ! యేకాలమున కేదిరాఁగలదో దానిం దప్పింప బ్రహ్మకైన వశముగాదు. మఱియు నాదురాత్ముఁడు లేడిచర్మ

ముసు గప్పుకొన్న వ్యాఘ్రమని నాకుఁ దెలియును. మీరిద్దఱాసమయమున నన్ను రక్షిం పనిచో నాగతి యేమికావలసియుండును మాలోజీ మాటనుసహితము ధృణీకరించితి ని. ఆపకీరెట్టి మహానుభావుఁడో గాని యాతనిమాటలనుగూడ కల్లయనిదలఁచితి,,నని ను. అంతహూసేను "అమ్మా! చెడ్డకాలముసమీపించినప్పుడుఅమృతమువిషమగును స్నే హితులు విరోధులగుదురు మంచి మాటలు చెడ్డవై హృదయమున ములుకులై పొడు చుచుండును. 'గతజలసేతు బంధనమని,,నట్లు మీరిప్పుడు చింతిల ప్రయోజనమేమి,, అని పలికెను.

వీరిట్లు మాట్లాడుకొనుచుండఁగనే యిద్దఱు శూరులు సలాము లొనరించుచు చాందబీబీయెదుట నిల్చిరి. చాందబీబి వారిని చూడఁగనే మిగుల సంతోషించి వారి కుచిశాఖువంబుల నొసంగెను. ప్రధానశూరుఁడగు షహాఅల్లీసిద్దీ రాణిగారినిజూచి యా మెతో "అమ్మా! మీరుమాకొనరించిన సహాయమువల్ల మాపైకంపఁబడిన మియార్ మంజూ సైన్యములను వెనుకకుమఱలఁగొట్టి జయమును బొందితిమి. మఱియు నక్బరు చక్రవర్తిగారి కొడుకగు మురాదు నహమ్మదునగరముపైఁ బడనెంచియున్నాఁడను సంగతిమాకుఁ దెలియవచ్చినందున మాసైన్యములను యుద్ధమునకు సిద్ధముచేసియుంచి తిమి. మాసేనలను మీరెప్పుడు దీసికొనిరమ్మని యుత్తరవుఁజేసెదరో యప్పుడు దెచ్చు టకు సిద్ధముగానున్నాము. మఱియు మురాదు యిక రెండురోజులలోపల తనసైన్య ములను దీసుకొని ఢిల్లీనివదలి రానున్నాఁడని నిన్ననే వాకువర్తమానము వచ్చినద,,ని చెప్పెను. ఇంతలో నొకానొకపురుషుఁడు జాబునొకదానిని దీసుకొనివచ్చి చాందబీబి కొసంగెను. రాణియాజాబులను హుసేను మీర్జాచేతికొసగి దానింజదువునటు లాజ్ఞాపిం చెను. హుసేను దానినీక్రింది విధమునజదువుట కారంభించెను.

శివనేరి.

చాందబీబీకి,

నీవు బీజపూరు రాజ్యమును వదలి, యహమ్మదు నగర రాజ్యమును భ్రష్టప ఱుపఁదలచి యటవచ్చి చేరినది మొదలు నీవు జేయుచుండు దండగములన్నియు మాకుఁ దెలి యవచ్చినవి. నీచాభిమానురాలా! నీవు స్త్రీవనిగూడ నెంచక, పురుషునకంటె యధికముగ ప్రజ్ఞలను బ్రకటించుచున్నావు. ఇంత మాత్రమునకే జంకి నీకు భయప డువారెవ్వరును లేరు. ఎవరికొఱకై నీవు యిన్ని దినములనుండి యుపయోగము లేని పాట్లుబడుచుంటివో; యట్టిబహదురు మాచేతజిక్కెను. ఇంక నాతఁడు మీకు దక్క టదుర్లభము. బహదురును దక్కించుకొను కోఱిక నీకున్నయెడల నహమ్మదు నగర

మును వదలి, నామకార్థమునకై కలిగియున్న హక్కును వదలి, యీగండముజున్నరకుఁ బొమ్ము. లేనిచో నీవు నాతోఁ బోరి, జయించి, బహదరును చెఱనుండి విడిపించుకొని నీహక్కును స్థిరపరచుకొనుము. ప్రత్యుత్తరమునకై నిరీక్షించుచున్నాను.

ఇట్లు
[illegible].

ఇట్లుహుసేను జాబును జదివి ముగింపఁగనే చాందుబీబీకి మిక్కిలి కోపము వచ్చెను. ప్రధాన మంత్రుల నందఱిని యామె యొకపరి దిలకించెను. అంతనామె "మంత్రులారా! ఆదుర్మార్గుఁడు వ్రాసిన యుత్తరమునందుగల సంగతులు మీరు బాగుగఁ దెలిసినవి గదా! ఆతులువకు నేనీరాజ్యము నంతటిని ధారవోసి జున్నరుకుఁ బోవలయునట. సిద్ధిసర్దారులారా! మీమీ సేనలను రేపే యహమ్మదు నగరమునకుఁ జేర్పుఁడు. అహమ్మదు నగరము నందుగల సేనానాయకుల కందఱికిని సైన్యమును సిద్ధము జేయునట్లాజ్ఞాపించెద. బీజపూరు నవాబునకును, గోలుకొండనవాబునకును వారిసైన్యములనుదీసికొని వచ్చునట్లు, జాబులనువ్రాసి పంపెద. నేహంగఖానునకును, యితరయోధవరులకునుయిప్పుడే వర్తమానములనంపెద" యని చెప్పి బీబీ కొన్ని కాగితములనుదీసి యప్పుడే జాబులనన్నిటిని స్వంతముగ వ్రాసితనసేవకులలో ముఖ్యులుగనుండువారిలో నలుగురి చేతికి నాలుగుప్రత్యేక లేఖలనిచ్చి వారివారి పట్టణములకుఁ బోవునట్లాజ్ఞాపించెను. శివనేరిదుర్గమునకు వ్రాయబడిన మఱియొక జాబును, రాణిగారికిదివరకుఁ వర్తమానమును గొనివచ్చిన మనుజునిచేతికే యియ్యఁబడెను. ఇట్టిసాటి ప్రయత్నములతో నాటిదినము సభ ముగిసెను.

———(§) ———

## పదునేడవ ప్రకరణము.

మహమ్మదుముస్తఫా బంధింపఁబడిన కారాగార మంధకార బంధురమై నేలపాఱుగనున్నది. గాలిగాని వెల్తురుగాని ధారాళముగ వచ్చుటలేదు అతనిదుఃఖము నుపశమింపఁజేయు నందమయిన వస్తుసముదాయ మందేమియు లేవు. నీటికై యుంచఁబడిన యొక మృత్పాత్రయును, పరుండుటకై నొక చిన్న కంబళియునుదప్ప వేఱువస్తువు లేమియు నాతనివద్ద లేవు నిశాసమయంబున నాతనికి నిద్దుర లేదు. అతఁడు తనవ

ద్దనున్న యాహారము లేమియు దినక యుండెను. మృత్పాత్రములోని నీరుమాత్రము
ద్రావుచుండెను. మియర్ మంజూ నియమించిన గడువుసమీపించినది. పదునాలుగురో
జులు గడచిపోయినవి.

తెల్లవాఱినది. పదునేనవదినము ప్రారంభింపఁబడియెను. ముస్తఫాకాందోళన
యధికమయినది. ప్రాణముపై నాశ లేదు. అతనివిపత్సమయమును వర్ణించుటకు మా
కలము కదలకున్నది. అయిన నాతని విపత్తును గుఱించి చదువరులకు దెలుపుటకు నా
సేనాను గొంత బ్రోత్సాహ పెట్టెదను.

గడువు సమీపించు కొలఁదిని ముస్తఫా ప్రాణములపై నాశవదలుచుండెను.
రెండు యామములైనది. ఇఁక రెండు జాములుమాత్రము యాతనికిఁ బ్రాణములపై
యాశగలదు. ఈలోపల తానుహాజీని పెండ్లియాడు ప్రయత్నముసైన మానవలయును
లేదాతన ప్రాణములనైనఁ గోలుపోవలయును. ముస్తఫా పడకనుండి లేచెను. ఆతని
కేమియుఁ దోచ లేదు. మరలఁబరుండెను. కొంతసేపు ఇరుప్రక్కలకును యూరకా
లేఁడు పొర్లుచుండెను. మరలలేచికూర్చుండెను. దేహమతని యధీనమున లేదు. అం
దుచేఁదానేదియో మాట్లాడుచుండెను. దుఃఖపరంపరలచేఁ గలిగిన కన్నీరుమున్నీరై
కాలువలుగట్టిపాఱ దొడగెను. దుఃఖావేశముచే మనస్సుచెదఱి పరిపరి విధముల నా
తఁడు మాట్లాడ దొడగెను. "నాగ్రహచారం బతిక్రూరంబుగనున్నది ఆహా! విప
త్పరంపర లోకభీతూరి యీకారాగృహమందలి యంధకారమువలెనే నన్ను చుట్టుకొ
నుచున్నవి. అయ్యో! యిఁక రెండుజాములు మాత్రమేగదా నాకుగడువున్నది.
ఈకష్టములనుండి దప్పించుకొను నుపాయంబు గానరాదు. సర్వసాక్షియై, సర్వాంత
ర్యామియై, పిపీలికాది బ్రహ్మపర్యంతమునిండి నిబిడీకృతుండై, యాదిమధ్యాంతరహి
తుండై నెగడు పరమేశ్వరుండు నాకష్టమునుండి నన్నుఁదప్పింపఁ గలుగునా? కట్టా!
అదియేటిమాట. నాప్రాణములను బోగొట్టుకొనియే తీరవలయును.—హాజీని వివా
హమాడు ప్రయత్నము నామానుదునా?—ఛీ! యేమినాతలంపు? హా! జగన్మోహి
నీ! నన్నేల నీవుచూడవు? నామాటనీకింకను జ్ఞప్తికిరా లేదా? నేనీలోకముపైనాశ
వదలుచున్నాను. నాదుము నాయెడలెట్లు కృశించినదో! నన్నేలచూడవు? నీకింత
మాత్రము కరుణలేదా?—అయ్యో! దైవమా! ఆసుగుణరత్నమును,ఆసౌందర్యనిధిని,
ఆబాలామణిని నేనీజన్మమునఁ జూడగలనా?— ఏమినాపిచ్చి! ప్రాణముపోవసిద్ధ
ముగనుండ మరలనాకేల యీయాశ? లోకమునందుఁ గేవలము సుఖము నేజన్మాంత
ముంటకు ననుభవించు మానవుకుండఁడు. దుఃఖముకూడనట్లే—ఎంతటివాఁడైన నా

పదలు దర్శింపక పోవు. వెల్తురుయొక్క యాధిక్యతను వెల్లడిచేయుటకై చీకటి భగవంతునిచే సృష్టింపఁబడినట్లు సుఖముయొక్క యతిశయమును స్పష్టపఱచుటకే దుఃఖము సంభవించును — అయితే నాకు భవిష్యత్సుఖమేమయిన గలదా? అదికల్ల — క్రూరదైవమా నాకేల యీయాపత్తును నెత్తిపైఁ బెట్టితివి. అయ్యో! దైవము నేల నిందింపవలయును. ఈప్రపంచమంతయు నాపత్సముద్రమున మునిఁగియున్నది. దృష్టిపథమునందుఁ బడుచున్న చరాచరములోని ప్రతిదియును నాపదకు గుఱియైయేయున్నది. ప్రతిజీవుఁడును తానుశరీరమును ధరించి కష్టముల ననుభవించుచునే యుండును. కష్టములకొక సమయము లేదు. ఏచోటునందైనను హఠాత్తుగఁ బిడుగుపడినట్లు మానవులపైఁబడి హింసించుచుండును. ఆపరామాత్ముఁడొకఁడు దక్క దక్కినవారందఱు కష్టములకు లోఁబడవలసినదే. అయ్యో! షాజీబీబీ నీకొఱకై ప్రాణములను వదలుచున్నాను. నీవు నాకొఱకై చింతింప నవసరము లేదు. చిన్నతనమునుండియుఁ నిన్నుతప్ప వేఱొకరిని బెండ్లాడనని ప్రతినపట్టిన యీశూరుఁడు ప్రాణములనైనఁ గోలుపోవునుగాని నిన్ను వివాహమాడఁడని ప్రమాణము చేయఁగలఁడా? అయ్యో! గడువు సమీపించుచున్నది. ఇఁక రెండు ఘంటలకాలములో నాప్రాణములు పోవును. దుఃఖమా! మరల నన్నావిర్భవింపుము. గాఢమయిన మోహమా! వజ్రపంజర నిభంబులగు ధైర్యవంతుల హృదయములు గూడ నీరుగఁగరగించు సర్వశక్తిగల మోహమా! నాకడ రాకుము. షాజీబీబీ! పరలోకమున కేగుటకు నాకు శలవిమ్ము. నీవు వేఱొకని బెండ్లాడి సంసారసుఖము ననుభవింపుము నీవు నామరణవార్తనువిని ప్రాణములను విడువవద్దు చాందబీబీ! నీవు నాసహాయమునకై కనిపెట్టియుండవలదు. అహమ్మదు నగరమును జాగ్రత్తగ గాపాడుము. అయ్యో! నాలుగుగంటలు కావచ్చినది. ఇఁక నాగుర్మార్గులు నన్నుఁగడతేర్ప నిటవత్తురు — తప్పించుకొని పోవుటకువీలున్నదా? అయ్యో! తలుపువద్దగూడ నిందుకంత సందు లేదు. బీగము లతిగాఢముగ వేయఁబడియున్నవి — ఛీ! దొంగవలె పాఱిపోవుటయా! అసంగతము — నాజన్మమునుఁ గడపటితూరి భగవన్నామము జేసుకొనెద,, ననుచు నుస్తుపా కండ్లు మూసుకొని 'దయానిధీ! పరమేశ్వరా! దీనబంధో! కరుణాపయోనిధీ,! యని పరిపరివిధములుగ భగవత్ప్రార్థన జేసెను. మరలనాతనికి స్మృతి తప్పిపోయెను. ముస్తుపా నేలపైఁబడెను. కొంతసేపటికి యాతనికిమరల గొంత తెలివికలిగినది. ఇప్పుడు మృత్యుదేవత యాతనిపై నావేశమయినట్లు యాతఁడు గనుగొనెను. కన్నులు చీకట్లుగ్రమ్మినవి. ఇంతలోఁ జెరసాలకవాటము గుభాలుమని తెఱువఁబడెను

ఆశబ్దమువలన ముస్తఫాకుఁ గొంతస్పృహవచ్చి కన్నులుకొంచె మగుపడుచుండెను. తలుపు తెఱువఁబడిన క్షణముననే యిద్దఱు పురుషులాగదిఁ బ్రవేశించిరి. ఒకని చేతియందొక పెద్దఖడ్గమును, మఱియొకని చేతియందు మహమ్మదీయ మతగ్రంథమగు ఖురానును యుండినవి. వీరిద్దఱును ముస్తఫాచెంత కేగిరి వీరేయమభటులని ముస్తఫా భ్రమించెను. ఆవచ్చిన యిద్దఱిమనుజులలోనొకఁడు "ఏమోయీ, షాజీనివివాహమాడు ప్రయత్నమును మానితివా? లేనిచో నిన్నిప్పుడే శిరశ్ఛేదన మొనర్తుము,, ని చెప్పెను వారు మియర్ మంజూ సేవకులని ముస్తఫా కిప్పుడు తెలియవచ్చెను. అతనికినోట మాటరాలేదు కొంచెముసేపూరక నిలిచియుండెను. మరలనా యిద్దఱిలో నొకఁడు ముస్తఫాను ముందడిగినట్లే యడిగెను. అందులకు ముస్తఫా "ఓరీ! నీచులారా! మనోవాక్కాయకర్మలచే నేనా షాజీబీబీని దప్ప మఱొకరిని వివాహమాడను. మీరునన్నుచంపుడు. ఒక స్త్రీరత్నముకై యిట్టిశూరుఁడు తనప్రాణములను విడిచెనని లోకములోనైన నాపేరుశాశ్వతముగ నుండగలద,, ని తన శిరమును వారికరతలమున కందిచ్చెను. అంతట వారిలోనొకఁడు తనచేతనున్న కత్తినెత్తి ముస్తఫా కంఠముపై బెట్టి వాటముఁజూచెను, మరల తానాకత్తినెత్తెనో లేదో వెంటనే యతనివద్దనున్న మఱియొకఁడు మిక్కిలి తత్తరపాటొందుచు "ఆగు, ఆగు మోసమువచ్చు,, ననుచు చెఱసాలనుండి పరువడిపోయెను. వెంటనే మఱియొకఁడుగూడ వానిననుసరించి వెడలిపోయెను. ముస్తఫా ప్రాణము కొంతకుదుటఁబడ్డది. ఇంతమాత్రపుసంతోషమున కాతఁడానందింపలేదు. మరలఁబ్రాణముఁగలతఁ జెందెను. వెంటనే చెఱసాల తలుపులు మఱలఁ దెఱువఁబడినవి. ఫకీరొకఁడు చెఱసాలనుఁ బ్రవేశించెను. ఆతఁడు ముస్తఫాకుఁ గొన్ని స్త్రీలుధరించెడు యుడుపులనిచ్చి చెఱసాలనుండి పాఱిపొమ్మని యాజ్ఞయిచ్చి మఱికొన్నిరహస్యములను వానిచెవినూదెను. ఇప్పుడు ముస్తఫా సంతోషము వర్ణనాతీతము. ముస్తఫా స్త్రీయుడుపులను గ్రహించి మెఱుపుమెఱసినరీతి చెఱసాలనుండి పాఱిపోయెను. ఆహా! సంతోషమెట్టి బలహీనులను గూడ శౌర్యనిధులఁ జేయుచుండునుగదా! ఫకీరును యదృశ్యుఁడయ్యెను. ఇదంతయును గూడ నైదునిముసముల కాలములో జరిగిపోయెను. చదువరులారా! కర్మవిముక్తియగు కాలము దటస్థించినపుడు భగవంతుఁడే ఫకీరురూపముననో, మఱియేరూపముననైన దిగుబడి ప్రజల రక్షించుచుండును గదా!

———:౦:———

## పదునెనిమిదవ ప్రకరణము

సతీమణికి రూపవంతుఁడును, సర్వశుభలక్షణ సమన్వితుఁడును, మంచికళల కాకరమయినవాఁడును నగు సద్భర్త సమకూడినచో గలుగు సంతసము సమస్త సౌభాగ్యములవలన గలుగు సమస్త సుఖములును సరిగావు. గుణవతికి భర్తయే లోకము, భర్తయే సుఖము, భర్తయే ప్రాణము. అట్టిపతియందు సర్వకాల సర్వావస్థలయందు ననురాగముగలిగి వారే దైవమని భావించు స్త్రీకి నిహలోకపరలోక సుఖములు గలుగు ననుటకు సందియము లేదు. అన్నదమ్ములు, అక్కసెల్లెండ్రు యెంతగౌరవవంతులైనను, యెంతధనవంతులైనను, తన్నెంతగారాబుగాఁ బెంచినను, స్త్రీకి నిజమగు గౌరవము, నిజమగుసంతోషము తనభర్తవలనఁ గలుగును. తనప్రాణముకంటెఁ బతివ్రతకు తన భర్తపై మితిలేని యనురాగముండును. పైఁజెప్పినవారందఱికంటె భర్తహితుఁడగుచున్నాఁడు.

షాజిబీబి యట్టిసుఖమునకై నిరీక్షించుచున్నది. ఆమెవానినింకను బొందఁజాలకున్నది. ఇప్పుడామె తన శయన మందిరమున నొంటరిగఁబరుండి యున్నది. షాజిబీబి శయన మందిరము చాల విశాలమయినది. గాలి ధారాళముగా వచ్చుటకీగదికనేక కిటికీలుండెను. గదిలోపలఁగ్రింద స్థాపింపఁబడిన జలువరాలపై నొకవిలువలేని రత్నకంబళము పఱువఁబడెను. దానిపైనొక హంసతూలికాతల్పము సర్పఁబడియుండెను. దీనికిఁ బైభాగమున నెఱ్ఱపట్టుతానులతో నొకచాందినీ గట్టఁబడియుండెను. స్నిగ్ధములై,యతిధావళ్యములైన యాగదియొక్క గోడలకనేక చిత్రపటములు వ్రేలాడఁగట్టఁబడియుండెను. ఈచిత్రపటములన్నియు ఘనతవహించిన చిత్రకారులచేఁ జిత్రింపఁబడి బహుసుందరముగా నొప్పుచు ఆనాటి చిత్రకళానైపుణ్యమును వెల్లడిచేయుచుండెను. హంసతూలికాతల్పమునకుఁ బ్రక్కనే యొకగుండ్రని మేజాగలదు. దానిపైనొక మొక్మల్ గుడ్డవేఁబడియుండెను. అనేక లేహ్యములతోడను, ద్రావకములచేతను నిండిన గ్లాసుపాత్రములా మేజాపైఁబెట్టఁబడియుండెను. ఈమేజాకుఁ బ్రక్కగ నెత్తైన రెండు గొప్పబీరువలుండెను. ఒకబీరువనందు పాతివ్రత్యమహాత్మ్యములఁ దెల్పు కొన్నిపుస్తకములును, మఱియొక బీరువనందుసుగంధద్రవ్యరాజములతో నిండియున్న కొన్నిశీసాలును నిండియుండెను. వర్ణనాతీతమైనయా మందిరమును వర్ణించుటకారంభించిన బ్రస్తుతపు కథాసందర్భమునకు జదువరులు వేచియుందురు గాన గథను సుబలెపను.

షాజీబీబీ హంసతూలికా తల్పమున బరుండి యేమేమో యాలోచించుచుండెను. నిద్రించుటకెంతఁ బ్రయత్నించినను నామెకు నిద్దుర రాలేదు. పలుమారు యామె ముస్తఫా యొక్క పవిత్రనామము [illegible] యుచుండెను. అతని విషయమైన సంగతుల నెఱుంగవలయునని యామె [illegible] ప్రయత్నించెను గాని యందువలన నేమియుఁ గార్యము గానరాలేదు. పకీరు నంతయు నామెకుఁ బొడకట్టలేదు. ముస్తఫా తన్నుఁ జూచుటకై వచ్చునపుడు శత్రువుల చేత నేమైనఁ జిక్కియుండునా యనిగూడ షాజీబీబి యూహించినది. ఎన్ని యూహలు తనకుఁ గలిగినను యవియన్నియు దుఃఖ భావములుగనే బరిణమిల్లెను. ఎచ్చటనైన నించుక శబ్దముగలిగిన ముస్తఫా వచ్చుచున్నాఁడను భ్రమయే షాజీకి గలిగియుండెను.

ప్రాతఃకాలము కావచ్చుచుండెను. పక్షులన్నియు నుల్లాసము పెల్లుబేగ కర్ణరసాయనముగ గానసుధ నించుచుండెను. ఈగీతలన్నియు షాజీబీబీకి ములుకులవలెనున్నవి. ఆమె పడకనుండి లేచినది. ప్రాతఃకాల కృత్యముల నన్నిటిని నెరవేర్చినది. పిమ్మట నామె చాందబీబి గారి భవనమునకేగి యామెతో గొన్ని విషయములనుగుఱించి ముచ్చటించుచుండెను. ఇంతలోఁ బరిచారికలు షాజీబీబిని, ఫలహారమొనర్చుటకు భోజనశాలకుఁ బిల్చుకొని పోయిరి. ఆమెకు ఫలహారములపై నాశవోవకయుండెను. అందుచే నామె యించుక ఫలహారమొనర్చి తిరుగఁ దన శయన మందిరమునకరుదెంచెను. ఇప్పుడామె తనమనస్సునుగొంత శాంతిపఱచుకొనుటకై పుస్తకములుంపఁబడినబీరువ వద్దకేగెను. అంత నామె కొన్ని పుస్తకములను బయటదీసివాటిలో నొకదానిని మాత్రము దీసుకొని మిగతవాటి నందేయుంచి, తనపడకపైఁబండుకొని యాగ్రంథమును జదువ నారంభించెను. ఆపుస్తకమునం దనేక యుద్ధవీరుల చరిత్రములు ప్రశస్తముగ వర్ణింపఁబడి యుండెను. తాను పుస్తకము కంటితో మాత్రము చూచుచుండెను గాని మనస్సు ముస్తఫా యందే లీనమైయుండెను. పాపము, ముస్తఫాచరిత్రమా పుస్తకమున వర్ణింపఁబడియున్న షాజీబీబి త్రికరణ సుద్ధిగ దానిని జదువుచుండును గదా.

ఇట్లా పుస్తకమును షాజీబీబి యొకపురట చదివినదో లేదో యింతలో నాగది యొక్క తలుపు కొంచెము తెరవఁబడెను. ఆమె తటాలున పుస్తకమును మూసి ముస్తఫా వచ్చెనను భ్రమతోఁ దలుపు వద్దకేగినది. షాజీతలఁచినట్లు ముస్తఫా యచ్చట లేడు. ఆమె యొవరినో యొక స్త్రీరత్నము నందు దర్శించినది. ఈయువతీమణి దీనవదనయై మిక్కిలి బడలికతోనుండెను. ఆమెను జూడగనే షాజీబీబీకొక విధమైన

ప్రేమయుత్పన్నమైనది. పిమ్మట నామె యావచ్చినస్త్రీరత్నమును గదిలోనికి బిల్చు కొనిపోయినది. వారికిక్రింది విధమున సంభాషణజరిగెను.

హాజి—అమ్మా, మీరెక్కడనుండి వచ్చుచున్నారు. మీస్వంతగ్రామమె ద్ది? మీరును, నావలెనే యింతదుఃఖముతో నుండుటకుఁ గారణమేమి?

నూతనస్త్రీ—అమ్మా, నాపేరు మిరన్ బీ యందురు. నేనును, నాభర్త యును క్రొత్తగ జున్నరు గ్రామమునకుఁ గాపురముండుటకై వచ్చితిమి. అంతనా కూరుఁడగు మిజుర్ మంజూ మీరాజ్యమునకు సంబంధించిన గ్రామములను గొల్లగొ ట్టుచు, జున్నరు పయిఁబడెను. అప్పుడాతఁడు నాభర్తనుజంపి, నన్ను చెరగొనిపోవ లయునని బ్రియత్నించెను. అప్పుడు నేను వారిచేతులలోఁ బడక పరువడి యిటవచ్చి తి. వారునన్నింకను తరుముకొనియే వచ్చుచున్నారు. ఆదుర్మార్గుని దుండగములడం ప మీరాణీగారు సమకట్టియున్నది. గానయామె యండనుండ నేనిటవచ్చినాను. నా కభయమిచ్చి రక్షింపవలయును.

హాజి—(స్వగతము)ఆహా, ఈమెముఖమున ముస్తుపా మొక్కట్లుకొన్నియు న్నట్లున్నవి. (పయికి)మిరన్ బీ, నీవింక భయపడవలదు. మారాణీగారునీకుసహాయ మొనర్చును. నీవునాకడ్డనే సదాయుండఁగలవు. నేటిదినము మొదలు మనకిద్దఱికిని స్నేహము సమకూడినది. అమ్మా, బీజపురమునయున్న యిబ్రహింఆదిల్ శాహా సోద రుఁడగు మహమ్మదు ముస్తుపాకును, నీకును యేమయిన బంధుత్వము కలదా?

మిరన్ బి—(స్వగతము) ఆహా, నాయుదంతమును గొంతయీమె గ్రహించిన ట్లున్నదే, పకీరు యాజ్ఞవలనను నేను [illegible] బయలుచ్చకూడదుగదా? (పైకి) అమ్మా, బీజపురమెక్కడ నేనెక్కడ [illegible] కును గొంచెమయిన బంధు త్వములేదు. మీరుపరిత్యేకము [illegible] గు?

హాజి—అమ్మా, ముస్తు[illegible]ట్లు నీయందు ప్రతిబింబితమయి యుండుటచే నేనట్లడిగితినిగాని వేఱుగాదు.

ఇట్లువారు కొంతసేపటివఱకు మిరన్ బీ పరిత్రాణమును గుఱించియుఁ, జాంద బీబీ, హాజిబీబీల పరిస్థితావస్థలను గుఱించియు మాట్లాడుకొనిరి. మిరన్ బీ మాటలా డునపుడెల్ల హాజిబీబికొక విధమయిన ప్రేమయును, సిగ్గును జనించుచుండెను. దీని కారణము నీమె వరించిన పురుషుని లక్షణంబులు నీమిరన్ బీ యందుంగానుపించుట

రెను. వారిద్దఱును సిగ్గుచేఁ గొంతసేపటివఱకు మాటలాడలేదు. వారిమోహంపుచూపు లొకటితో నొకటి కలిసికొనినవి.

అంత షాజీ "అమ్మా, నీవెప్పుడు భుజించితివో, చాలబడలి యున్నావుగాన భోజనశాలకుఁ బోదుమురమ్మా" ని మిరన్‌బీని తనవెంటఁబెట్టుకొని పోయెను.

---

## పందొమ్మిదవ ప్రకరణము.

మియర్‌మంజూ సింహాసనమునఁ గూర్చునియుండెను. ప్రధానమంత్రులందఱు తనచెంతఁ గూర్చునియుండిరి. అహమ్మదునూ, హాసన్‌మియ్యాయును యాతనికిఁ గుడివైపునఁ గూర్చునియుండిరి. మియర్‌మంజూకేమి చేయుటకును దోచలేదు. ఇప్పటికిఁదనకుగలిగిన కార్యభంగములన్నియుఁ గ్రోధరూపమునఁ దనముఖమునఁ దాండవమాడుచుండెను. కోపానలముచేఁ గలిగిన తాపమువలనఁ గండ్లెఱ్ఱనై చింతనిప్పులవలె దేజరిల్లుచుండెను. తానెవరికొఱకో యెదురుచూచుచున్నట్లు మాటిమాటికిని దిక్కులఁబరికించుచుండెను.

ఇట్లుండ నిద్దఱు భటుల మియర్‌మంజూవద్దకుఁ దీసికొనిరాఁబడిరి. వారిం జూడగనే వారియజమానుఁడు రాజ్యమువోసిన యగ్నిహోత్రునివలె మండిపడి తనచెంతనున్న బాకునుదిసుకొని వారిపయి గుమికెను. పిమ్మట హాసన్‌మియ్యా యాతని గొంత శాంతిపఱచి సింహాసనమునఁ గూర్చుండునట్లుజేసెను. అంతమియర్ "ఓరీ దుర్మార్గులారా, మాటిమాటికిని మీరుసర్వకార్యములను విఘాతమొనర్చుచుఁ బొరబడితిమని చెప్పుచున్నారు. నేను మాత్రము మిమ్ములను ప్రాణములతో విడువను. మీరు చెఱసాలకు బీగములు వేసుకొనక నావద్దకు వచ్చి; ఆదుర్మార్గుని నిష్కారణముగ విడిచిపుచ్చినందుకు మిమ్ములనిప్పుడే యురిదీయ నాజ్ఞయొసంగెదను." అనెను. అంతటభటులలో నొకఁడు "స్వామీ, ఆతనిని శిరశ్ఛేదన మొనర్చుటకు ముందుగ మీతో నొకమాట మాటాడవలసినట్లును, మీవుత్తరవును దీసుకొనవలసినట్లును మేమాజ్ఞాపింపఁబడినందుచే మీవద్దకు మేము వచ్చితిమి. ఆతొందరలో మేము బీగమును వేసుకొనక తాళముమాత్రము గొళ్ళెమునకుఁ దగిలించి మఱలత్వరలోఁ జెఱసాలఁ జేరఁగలమను యభిప్రాయముచేతను యింతలో మించినది లేదనియు మీవద్దకువచ్చితిమి. ఒకపావుఘం

టలోపల నేమీవద్ద ననుజ్ఞఁదీసుకొని మేమచటికి పోవునప్పటికి ముస్తఫా యచ్చట లేఁడు. బీగము మాత్రము వేసినది వేసినట్లుండెను ,, అని చెప్పెను. అందులకు మియర్ ‘‘ఓరీ ! మీమాటలను నేను నమ్మను. మీరేయాతనిని విడిచిపుచ్చి యుండఁగూడదా? యెట్లైనను మీరిక వారము లోపల ముస్తఫాను గాని, లేక చాందబీబీని గాని పట్టుకొని నావద్దకుఁ దేవలయును. మీకిద్దఱికిఁ దోడుగ నిక నలుగురు సేవకుల నిచ్చెదను. అట్లు తీసుకొని రారేని మిమ్ముల నాక్షణముననే యురిదీయ నాజ్ఞయొసఁగెద. మీరిప్పుడే బయలు దేఱి పోవలయున,,ని కఠినముగ నుత్తరువు జేసెను. అంత నాసేవకులు తమయజమానుని యొద్ద శెలవుబుచ్చుకొని యెచ్చటికో వెళ్ళిపోయిరి.

వారట్లు పోయిన క్షణముననే యొకపురుషుఁడొక జాబును దీసికొని వచ్చి మియర్ మంజూ చేతికొసఁగెను. మియర్ మంజూ దానిని జక్కఁగఁ జదివి, చేరువనున్న హాసన్ తో ‘‘మిత్రమా ! మా చిత్రా చాందబీబి యేమి వ్రాసియున్నదో, తాను ఢిల్లీచక్రవర్తికైనఁ గూడ భయపడదనియు, నాతో యుద్ధమాడి, జయించిన పిమ్మట బహదు[illegible]గృహమునుండి విడిపించుకొని పోవుననియు, మఱియు మన మేమోదుండగనుండఁ జేయుచున్నామనియు, వాటెనన్నిటిని మానవలయుననియు వ్రాసినది. హాసన్, నేనీనీచ జాతి స్త్రీకి లోఁబడి శివనేరిదుర్గమును వదలి, తనకు భృత్యుఁడనగుదునని యూహింపఁజేసినది గాఁబోలు, ఈదుర్మార్గురాలికిం దుక్కైన నేను జంకువాఁడను గాను. నిన్నటి రోజున నా సేననంతయు సిద్ధము జేయవలసి నట్లాజ్ఞాపించి యున్నాను. మఱియు మురాదు కూడ తనసైన్యముతో వచ్చి మనల నేడో రేపో కలసికొనఁగలఁడు. యుద్ధమాడియే మనము చాందబీబీని జున్నరకు దరుమ గొట్టి అహమ్మదునకహమ్మదునగర రాజ్యమిప్పింపఁ గలము. ,, అనెను అందులకు హాసన్ మియ్యా, ‘‘మిత్రమా, మనము పన్నినపన్నుగడలన్నియు నెఱవేఱియుండిన యిదివఱకే యహమ్మదునగరమునకు దక్కియుండును. ఇప్పుడు మనసేవకులు ముస్తఫానుబట్టుకొనివచ్చినసరే లేనిచో చాందబీబినైన వారుపట్టుకొని వచ్చినచో యామెను మనము దుడముట్టించి సులభముగ రాజ్యమును లోఁబరచుకొనవచ్చును. మీరుపాజిబీబీని వివాహమాడవచ్చును. ముస్తఫా బీజపురమునకు వెళ్ళియుండునా?,, యనెను. మియర్ మంజూ ‘‘ముస్తఫా పాజిబీబీని జూడవచ్చినవాఁడు గాన నాతఁడహమ్మదునగరమునకే పోయియుండవచ్చును. ఆతఁడచ్చటనేయున్న మనసేవకు లాతనినిఁ బట్టఁగలరు. ఆలోచనామందిరములోనున్న హైదరును, దస్తగిరియును వారికిసహాయమొనర్పఁగలరు. ఈతూరిమనకేదో యొకలాభముగలుగగలదనెను. అంత హాసను ‘‘మొన్న నాచేదీసుకొనిరాఁబడినసైన్యమం

తటిని నీసేనలోఁ జేర్చితిని. ఈసేనయంతటికిని యుద్ధశిక్షగరపుటకై దస్తగిరిని యిటకు బిల్చుకొని రావలయును. ఆతఁడిప్పు డహమ్మదునగరమున యున్నాఁడని గదాయం టివి. నాకిప్పుడేమీరు యుత్తరము వ్రాయవలయును. దస్తగిరివంటిసేనాని మనకుదొ రకుట. యరుదు. నేనిప్పుడేపోయి యుద్ధమునకుగావలసిన పరికరములనన్నిటిని సిద్ధ ము జేసుకొనెదను. డిల్లీనుండివచ్చిన సేనకుఁ గావలసిన సామానులగూడ సిద్ధముజే యవలయు,, ననుచు నాతఁడు మియర్‌మంజూవద్ద శెలవు గైకొని తనతావునుండి లే చిపోయెను.

ఈమాటల నన్నిటిని విన్న మియర్‌మంజూ మిగులసంతసించెను. ఏయుద్ధము లేక చాందబీబీ యహమ్మదునగరమును తనకుసమర్పించిన బాగుండునని తానుదలచె ను. ఆశాపిశాచ మీతనిని సదా రాత్రింబవళ్ళు యావేసించియుండెను.

—————:o:—————

## ఇరువదియవ ప్రకరణము.

షాజిబీబీశయన మందిరమునకు ముందరిభాగమున నొకవిశాలమయిన కూటముగ లదు. ఈకూటమునుండి దక్షిణముగఁ బోతి మేని ప్రత్యేకమైన మతిరొక పెద్దభవన మునకుఁ బోవుదము. ఈభవనమునకు దూర్పుభాగమున నొకవిశాలమైనబయలుగలదు. ఈబయలునందనేకమంది సర్దారులప్పుడప్పుడు కుస్తీపట్లు, కత్తిత్రిప్పుట మొదలగుపను లనుజేయుచుందురు. ఈబయలులోనుండి తూర్పుభాగమునకొక రస్తావేయఁ బడియు న్నది. ఈరస్తారాణిగారి భవనమునకు రెండుఫర్లాంగుల దూరములోనున్న యుద్యా నవనములోనికి వేయఁబడియున్నది. ఈవనమునందు సకలవిధములైన సుందరమగు ఫ లవృక్షములును, బూలచెట్లును విస్తారముగ వేసియుండుటచే మృగములుగాని, మను ష్యులుగాని, దానింజొచ్చుటకు వీలులేకుండ నెత్తైనప్రహరీగోడ యొకటికట్టబడి యుండెను.

ఇప్పుడు వసంతకాలము వనమునంటి నాక్రమించుకొనెను. వృక్షములన్నియు నిగనిగలాడు పచ్చనియాకులతో నిండియుండెను. ఇప్పటివఱకు మూగలైయున్న కోకి లలు కంఠములెత్తి మరలబాడుట కారంభించెను. తుమ్మెదలిందు పద్మము లందలి మకరందమును జూఱగొనుచుండెను. యెల్లెడల జల్లనిగాలి వీతెంచుచుండెను. కొమ్మ

లుపక్వఫల భరితులైయుండెను. వనమునందున్న కొలంకులు, జలవిహంగములతోడను, కివకివలాడు రాయంచగుంపులతోడను నలంకరింపఁ బడియుండెను. మయూర నికరంబులు మహోల్లాస జనకంబులుగ గీంకరించుచు నర్తించుచు దమయానందమును వెల్లడిపరచుచుండెను.

సాయంత్రము నాలుగుఘంటలు కావచ్చుచుండెను. ఇప్పుడీవనమున మిరన్ బీ పాజిబీబీలు విహరించుచున్నారు. వారుపట్టరాని సంతోషముతో నున్నట్లు వారివద నారవిందములనుండి తెలియవచ్చుచుండెను. వారుపత్రిపూలచెట్టువద్దకును బోయిపూ ఫులఁగోసుకొనుచుండిరి. పాజిబీబి కొన్నిమల్లెపువ్వులను మిరన్ బీ సిగయందుదురిమి నది. మిరన్ బీయును గొన్ని రోజాపుష్పములను దండగట్టి పాజిబీబీ మెడయందు వై చెను. పాజీయాదండనుదీసివేసి, 'చెలీ! నీవుపురుషులవలె పూవుదండలను మెడలోవే యుచున్నావు.

మిరన్ బీ—(తనలో) నాగుట్టు యిప్పటివఱకును బయల్పడలేదు. గవా అయిన దీనినించుక బరీక్షించెద, (పైకి) పాజీనీకు వివాహము నందిచ్ఛకలదా?

పాజి—ఏలనన్ని ప్రశ్నడిగితివి?

మిరన్—నేనుని—నేనుగూడ వివాహము చేసుకొనవలయునని యున్నాను గాననట్లంటిని వేఱుగాదు.

పాజి—ఏమేమి? నేనునిన్ను వివాహము చేసుకొనవలయునని యనబోవుచుం టివే! నీవునన్నెట్లు వివాహము చేసుకొనఁగలవు?

మిరన్ బీ—కాదు, కాదు నీవలెనే యనఁబోయి యట్లంటిని, వేఱేమియుగా దు. నేనడిగిన ప్రశ్నకుత్తరమిమ్ము?

పాజి—నీకా కోఱిక యుండిన నాకుగూడ నట్లేయున్నదనుకొనుము.

మిరన్—ఎవరినివివాహము చేసుకొనెదవు?

పాజి—(సిగ్గుతో)యెవరినైన నీకేమి ? నేనాతనిపేరు చెప్పుటలేదు.

మిరన్—దయచేసి యాతని నామమును నీనోటినిండ యుచ్ఛరింపుము. నేను శ్రవణానందముగ వినెదను. చెప్పుము—దయచేసి చెప్పుము.

పాజి—ము—(సిగ్గుచేనూరకున్నది.)

మిరన్ బీ—అయ్యో ! నామాటను తృణీకరించెదవా ?

పాజి—(సిగ్గుతో) లేదు: ముస్తుపాను వివాహమాడెదను.

మిరన్—అతఁడించుక దుర్మార్గుఁడని వింటిని?

షాజి—ఛీ ! ఛీ ! నీకేమి పిచ్చియా ! నీవునానిక్రింపు సఖివని మన్నించితిని గాని వేఱొకని నోట నిట్టిమాట వచ్చియుండిన నప్పుడే వానిని యమసదనమునకంపి యుందును. ఆసుకుమార కోమలగాత్రుఁడైన ముస్తఫా దుర్మార్గుఁడని నుడివి నీవించుక పాపమునొడిఁగట్టికొంటివి. అమ్మా ! యిప్పుడాతని ప్రశంస మనకెందుకు సాయంకాలమైనది మన నగరునకు పోవుదముగదమ్మా.

ఇట్లు మాట్లాడుకొనుచు వారు రాణిగారి భవనమును జేరఁ బోవుచుండిరి ముస్తఫా షాజి తన్నే పెండ్లాడవలయునని తీవ్రకగణుస్థిగనున్నట్లు కనుఁగొనెను. షాజిబీబియు మిరన్‌బీ తన్నిట్లడుగుటకు హేతువెద్దియైయుండునా యని యాలోచించుచు నడుచుచుండెను. కొంత సేపటికి వారిద్దఱు నగరుఁజేరిరి.

వారునగరుఁ జేరిన క్షణముననే పరిచారికలరుదెంచి వారిని జలకమాడించి భోజనశాలకుఁ బిల్చుకొని పోయిరి. మిరన్‌బీ, షాజిబీబీలు భోజనశాలయందుఁ జాలసేపుండలేదు. ఒకయరఘంట కాలములోనే వారికి భోజనమాయెను. భోజనమయిన వెంటనే వారు శయన మందిరమునకు వెళ్లిరి. ఇప్పటికి దాదాపుగా నెనిమిది ఘంటలు గావచ్చుచుండెను. వారు పడకఁ జేరుటకింకను రెండుఘంటల యాలస్యముండెను. అందుచే షాజిబీబి గ్రంథరాజములచే నిండియున్న బీరువకడకేగి యొక పుస్తకమును దీసుకొని వచ్చిచదువుట కారంభించెను. మిరన్‌బీ షాజీప్రక్కననే కూర్చుని యామెచదువుదానినంతయును వినుచుండెను. అంతమిరన్‌బీ "షాజిబీబీ ! నీవిప్పుడు చదివిన భాగమంతయు నర్థమయినదా? యని యడిగెను. అందులకు షాజిబీబి ఏదోకొంతబోధపడినది. నాకంటె నీవుయెక్కుడు తెలివిఁగలదానవు గనుకను, పెద్దదానవు గనుకను నీకుబాగుగ నర్థమైయుండవలయునని" యనెను.

పిమ్మట మిరన్‌బీ "చెలీ ! చూచితివా ! భగవంతునిమాయ తాను ప్రతిజీవ జంతువునందును నివసించుచు, నెల్లజీవ జంతువులను తనహృదయమున నిడుకొనియున్నాఁడు. మఱియు దానొకప్రకాశమనియు, నాప్రకాశమునే యెల్లజంతువులకుఁ దానొసగి యున్నాడనియు, నందుచే తానుప్రతి జీవజంతువునందును నిండియున్నాడనియుఁ జెప్పినాఁడు. అందుచేఁ బ్రతిప్రాణియు భగవత్స్వరూపమై యుండుటచే మనము సర్వప్రాణులయందును దయఁగలిగి యుండవలయును దీననే భూతదయ యనియందురు. చెలీ ! నీకిప్పుడు విశదముగఁ దెలిసెనా ? యనెను. అంత షాజిబీబి "మిరన్‌బీ ! నీరూపమునకుఁ దగినట్లే భగవంతుడు నీకుఁ దెలివిని గూడ నొసగియున్నాఁడు." అనెను. అందులకు మిరన్‌బీ "నా తెలివి కేమి లే—ఒకటి-రెండు-మూ

డు...అబ్బా పదిఘంటలరాత్రియైనది. మనమిక పరుండవలయును,, ని చెప్పెను.

షాజీబీబి పుస్తకమును మూసినది. గదిలోనికేగి గ్రంథమును బీరువులోఁ బెట్టినది. ఆమె తనపడకమీఁదఁగూర్చుని కొంతసేపు భగవధ్ధ్యానమొనర్చి పడకపైఁబరుండెను.

మిరన్‌బీ పడకగూడ షాజీబీబీయొక్క మంచము ప్రక్కననే వేసియుండెను. మిరన్‌బీ గూడ శయ్యపైఁజేరి కొంతసేపు దైవప్రార్థనమొనర్చి పిమ్మటఁ బరుండెను. కొంతసేపటి వఱకు నామెకు నిద్దురపట్టలేదు. కారణమెద్దియో నామెకుఁదెలియకుండెను. కొంతసేపు తనమనస్సును షాజీబీబిపై లీనముఁజేయుచుండెను. మఱికొంతసేపు తనకిదివఱలోఁ గలిగిన దురవస్థను గుఱించి దలంచుకొనుచుండెను. ఆమె పరుండినయొకఘంటకాలమునకామెకుఁ గొంత నిద్ర పట్టుటకారంభించెను. చాలసేపువఱకు మేల్కొంచి యుండినందున మిరన్‌బీ గాఢనిద్రఁజెందినది. షాజీబీబియు బాగుగ నిద్రించుచుండెను. పడకటింటిలో దీపము వెలుగుచునేయుండెను. అయితే ప్రకాశమానముగా వెలుగుటలేదు.

ఈసమయమున నల్లని యాకారముఁ గలనలుగురుమనుష్యులు పడకగదికి ముందుభాగమున నున్న విశాలమయిన కూటములోఁ దిరుగుచుండిరి వీరి భీకరాకారమయిన దృఢగాత్రములను జూచిన నెట్టివారికైన గుండెలు నీరైపోవుచుండెను. వారిలోఁబ్రతియొకఁడును చేతిలోనొక గుద్దుకఱ్ఱను బట్టికొనియుండెను. కరుణారస మన్న నెట్టిదోవారికిఁదెలియదు. స్వప్నావస్థలయందైన నించుకఁగూడ వారుదానిని రుచిచూచియుండరు.

వీరిలోనిద్దఱు పడకగదిని ప్రవేశించిరి. పిమ్మట వారిలోనొకఁడు బయటికివచ్చి యచ్చట నున్నవారితో ''ఓరీ ! షాజీబీబి మాత్రము నూకుచక్కఁగఁ దెలియవచ్చినది. మఱియొక మంచముమీద చాందబీబియో, ముస్గపాయో బవ్వళించి యున్నార,, నెను. పిమ్మట గదికి వెలుపల నున్నవారిలోనొకఁడు ''అరే ! స్త్రీయో ! పురుషుఁడో బాగుగఁజూడుఁడనెను.

పిమ్మటవారందఱు గదిలోనికేగిరి. ఆపాదమస్తకముగ గప్పుకొని పరుండియున్న మిరన్‌బీయొక్క ముసుగును మెల్లగ దీయుటకుఁ బ్రయత్నించిరి ఆమెయించుకకదలినది. అందుచేవారుగొంత సేపూరకుండిరి. ముఖమునకుఁ గప్పఁబడియున్న ముసుగునుదీసిన నామె లేచునను భయముచేఁ గాళ్ళవద్దనున్న ముసుగును దీసిచూచిరి. అప్పుడు వారాపరుండియున్న విగ్రహము చాందబీబి యనియే నిర్ధారణ చేసిరి. అంతనా

లుగురుమనుజులు యామెపరుండియున్న మంచమునకు నాలుగు ప్రక్కలకునువచ్చి మెల్లగ నామంచమునెత్తికొని కూటమునుదాటి బయటనున్న బయలులో వచ్చిచేరిరి. వారికి సహాయముగా బయటనిద్దఱు పురుషులుండిరి. గావున వీరును వారితోఁగలసుకొనిరి. అంతవారందఱు బయలునుదాటి రస్తాలోఁగలసుకొని శివనేరిదుర్గమునుగూర్చి పోవు దారిలోఁ బోవుచుండిరి.

గాఢాంధకారము నలుదిక్కులను దట్టముగా వ్యాపించియుండెను. పైఁజెప్పఁబడిన ద్రోహులిప్పుడొక యరణ్యమునఁ బోవుచుండిరి. వీరహమ్మదు నగరమునుండి యెంతదూరము వచ్చిరో మనకుఁ దెలియదుకాని యప్పటికి నాలుగంటలు కావచ్చుచుండెను. కొంతవెల్తురు వీరికిప్పుడు కానవచ్చుచుండెను. అందుచే వీరిప్పుడు వడివడిగ నడచుచుండిరి, మంచమును మోయువారుగాక మిగత నిద్దఱు మనుజులునుమంచమునకు ముందుభాగమునఁ బోవుచుండిరి. మంచములోని యువతి మేల్కొనలేదు. గాఢనిద్రలో నుండెను ఇంచుకయైనచలించలేదు.

కొంతసేపటికి వీరందఱు యరణ్యమును దాటిచదునుపాటి బయలునఁ బోవుట కారంభించిరి. వెంటనే, నిలునిలు, డను భీకరా రావములతో నిద్దఱు శూరులువారిని సమీపించిరి. వెంటనే మంచమును వహించియున్నవారిలో నిద్దఱిహస్తములు తెగి క్రిందఁబడినవి. అందుచేవారు నేలఁగూలిరి. వారు నేలఁగూలిన క్షణముననే మంచము క్రిందబడెను. దానిలోని యువతిదిగ్భ్రమఁజెంది మేల్కాంచియారసాభాసమునుజూచివెఱఁగొంది మూర్ఛిల్లెను. మంచమునకుముందుభాగమున నున్న యిద్దఱును మిగతనిద్దఱిస్నేహితులతోఁజేరి యెటులయిన యాస్త్రీని దక్కించుకొనుటకై యాయిద్దఱిశూరులతో బోరిరి. వారట్లుబోరాడఁగడిగిన క్షణముననే వారిలో నిద్దఱితలలు దెగిక్రిందఁబడినవి. మిగతయిద్దఱికిని మిక్కుటముగ గాయములు దగిలినవి. ప్రథమమున హస్తములు నఱుకఁబడిన వారదిచూచి పలాయనమైరి. గాయములు తగిలిన మిగతయిద్దఱును వారినియనుసరించి యదృశ్యులైరి. వారందఱు పలాయనమైన క్షణముననే పకీరును, యతనిసేవకుఁడును మిరన్‌బీవద్ద కేగిరి· మిరన్‌బీ యప్పుడే మూర్ఛనుండిలేచి పకీరునకు సాష్టాంగనమస్కారమొనర్చెను. పకీరును యామె దురవస్థకుమిగుల వెఱఁగొంది ‘‘ముస్తఫా! ప్రపంచమునఁ గల సంకటములన్నియు నీకే వచ్చుచున్నట్లున్నవి. ఈ తరుణమున నేను లేనిచో నీగతియేమి కాఁగలద,, నెను. అందులకుముస్తఫా ‘‘మహానుభావా! కారాగారమునుండి నన్నుదప్పించి నాప్రియురాలి దర్శనములు నాకొసఁగి ప్రస్తుతమున నన్నుగాపాడిన శూరనిధీ! నిన్నేమని పొగడగలను. నీవీతరుణమున లేని

మొదల నన్యాయముగా నాప్రాణములను బోగొట్టుకొనియుందునే! నేను నీకేమిప్రత్యుపకారమొనర్పగల,, ననెను. అంతఁ బకీరు మాలోజీఖాన్ సుతతోఁగూడ ముస్తఫాను వెంటబెట్టుకొని తనకుటీరమునకు వెళ్ళిపోయెను.

---

## ఇరువదియొకటవప్రకరణము.

తెల్లవారినది. షాజిబీబిపడకనుండి లేచెను. ఆమెపడకగదినంతటిని దిలకించి చూచెను. మిరన్‌బి పండుకొని యుండిన మంచమందులేదు. వెంటనే షాజిబీబి బయటికివచ్చిచూచినది. అందునుమిరన్‌బీగాని, యామెమంచముగానిషాజిబీబీకగుపడలేదు ఇప్పుడామె కేమియు తోఁచలేదు. హజారముల తలుపులన్నియు దెఱువఁబడియుండెను. కావలిగాచు వారందఱు మచ్చుజల్లఁబడిన వారివలెదేహము దెలియకనిద్రించుచుండిరి. దీనినంతయు షాజిబీబి గ్రహించుటచే నామెకుగోపమును, దుఃఖమునుయొక్కుమ్మడి గలిగెను. వెంటనే షాజిబీబికావలివాండ్ర చెంతకేగి“ ఓరీ! దుర్మార్గులారా! మీరుదేహము దెలియక నిద్రించుచు నగరులోనికే వచ్చుదొంగలను పట్టలేకపోతిరా? మిరన్‌బీనిచోరులెవరో రాత్రి తస్కరించుకొని వెళ్లినట్లున్నది మీకుఁ దెలియదా ? ,,యనిగద్దించి యడిగెను. షాజిబీబివారి నిట్లడిగి నందున వారుమిక్కిలి భయభ్రాంతులై “ అమ్మా! మాకుఁ దెలియదు. రాత్రిరెండు ఘంటలకాలమువఱకును మేమతిజాగ్రత్తతో హజారమును గాచియుంటిమి. పిమ్మటనిందుకకన్నుఁగొరికితిమి. ఆవలనేమిజరిగినదో మాకుఁ దెలియదని “ వారుచెప్పిరి. అంతషాజిబీబి యేమియుఁదోఁచక చాందబీబివసించు గృహమున కేగెను.

చాందబీబియు నప్పుడే నిద్రనుండి లేచుచుండెను. షాజిబీబి దురవస్థను చాందబీబి జూడగనే యామెతో “ అమ్మా! యేమిది? నీవేలయిట్లురోఁజుచున్నావు? నీతత్తరపాటునకుఁ గారణమేమని ,, యడిగెను. అంతషాజిబీబి ,, అయ్యో! యిన్నిదినములనుండి యల్లారు ముద్దుగానన్ను విడనాడక నాకుదోడునీడైయున్న మిరన్‌బీనెవ్వరో చోరులపహరించినారు ఆమెను మంచముతోఁ గూడమననగరునుండి దాటించినారు ,, అనెను. అంతచాందబీబి “ అయ్యోపాపము! మిరన్‌బీ ఆదోషులవారినుండితప్పించుకొని నేనేమో శూరవనితనని నాయండనుండ నామెకే యిట్టిదురవస్థవాటి

ల్లమునకెట్టి యిక్కట్టులు కలుగనున్నదో ,, యని చెప్పుచు మిక్కిలి చింతాక్రాంతయై షాజీబీబి నూరార్చుచుండెను.

చదువరులారా! చాందబీబీకంటె షాజీబీబి మిరన్‌బీపై నెక్కువమక్కువను గలిగియుండెను. ఏలననగా షాజీబీబి ప్రియుఁడయిన ముస్తఫా తన చెంతలేకపోయినను మిరన్‌బీని చూచుటవల్లను యామెతో మాట్లాడుటచేతను షాజీబీబి కొంతతృప్తి జెందుచుండెను. అందువల్ల మిరన్‌బీపోకకు షాజీబీబీ మిగులచింతించుచుండెను. చాందబీబి యామెనుగొంత శాంతిపరచుచు "అమ్మా! నీవిట్లు చింతింప నవసరము లేదు. ఈదినముననే కొంతమంది సేవకులను నామెను వెదకి తీసుకొనివచ్చునట్లాజ్ఞాపించెద. ఆమె యెచ్చట యున్నను మనవద్దకుఁ దీసికొనివచ్చినవారికి గొప్పబహుమాన మొసంగెద ననియుఁ జెప్పెద. నీవిదిమొదలు చింతనుబాసి యథాప్రకారముగ నుండుము,, మని చెప్పెను.

వీరిట్లు మాట్లాడుకొనుచున్న సమయముననే రాణిగారి మూడవమంత్రియైన అబ్దుల్ రహిమానుఁ డచ్చటికివచ్చి "అమ్మా! రాత్రి మననగరునందు దొంగలు జొరబడినట్లును మిరన్‌బీని గొనిపోయినట్లును ప్రజలెల్లరనుకొనుచున్నారు. ఇదియేమివిపరీతమని నేనిటవచ్చితిని. జరిగినసంగతి యే,, మని యడిగెను. చాందబీబీ జరిగినవిషయమునంతయు రహిమానుకుఁ దెలియపఱచెను. అంత రహిమాను "అమ్మా! మియర్ మంజూ తనసేవకుల నంపి యామెను బట్టుకొనివచ్చు నట్లాజ్ఞాపించియుండును హాజా అయునఁ గావలి గాచు ముసల పందలేమయిన వారికి సహాయమొనర్చి యుందురా?,, యని యడిగెను. అందులకు రాణి "వారెందుకు సహాయమొనర్తురు వారు దేహము తెలియక నిద్రించుచుండినందుననే యింతపని జరిగినద,,నెను. రహిమాను వారిని నేకరులనుండి తీసివేయవలయును. మఱియు—

చాంద—"రహిమానూ! ఇంతపని జేసిన యాదుర్మార్గులిక యెంతపనిజేయుదురో ,, అనెను

రహిమాను, "అదియే నేనును జెప్పబోవుచుంటిని. మనమిక నెంతమాత్రము జాగుచేయక యుద్ధమునకు సిద్ధపడవలయును. మఱియు మీయాజ్ఞయైనచో మిరన్‌బీని వెతికింప సేవకుల నిప్పుడే పంపెదను,, అనెను.

చాంద—" సేవకుల నిప్పుడే పంపవలయును. ఆమెయెచ్చట నున్నను పిల్చుకొనివచ్చినవారికి గొప్ప బహుమానమిప్పించెదను. శివనేరిదుర్గమునకు మిక్కిలిబలవంతులగువారిలో నిద్దఱిని పంపుము. ఆమె శివనేరి దుర్గముననే యుండిన నామె మనకు

ట్టుటదుర్లభము. కానియామె ప్రాణములతో నుండఁగలదు. మియర్ మంజూ యామెను బలవంతముగనైన వివాహమాడ నెంచి యుండెనని యామెనాతోఁ జెప్పినది. కాన యుద్ధమాడి యామెనుమనము కాపాడవచ్చును. ఆమె శివనేరిదుర్గములో లేక యింకనెచ్చటనుండినను యామె మనకుఁ జిక్కుననుటకు సందియము లేదు.,, అని చెప్పెను.

అంత రహీమానుఁడు పైఁజెప్పఁబడిన కార్యములను సమకూర్చుటకై తనతావు నుండి లేచిపోయెను. షాజిబీబియు దీనవదనయై చాందబీబివద్దనుండి లేచిపోయెను. మిరన్ బీని తనవద్దఁజేర్చు మహానుభావుఁ డెవఁడోయని తానూరక దలఁచుచుండెను. చాందబీబియు డోలాయమానమానసయై ప్రాతఃకాల కృత్యములను నెరవేర్పఁ బయటికరుదెంచెను.

—0—

## ఇరువదిరెండవ ప్రకరణము.

మియార్ మంజూ తన సేవకులకొసఁగిన వారమురోజులగడువు సమీపించెను. ఆతని సేవకులు, తమకు దారిలోఁ దటస్థించిన దురవస్థను రాజుగారి కప్పుడే దెలియపరచక మఱుసటిదినమంతయుఁ జేరవసున్న గ్రామమునఁ గాలముఁ గడుపుచుండిరి. ఈసంగతి మియార్ మంజూనకుఁ దెలియదు. అతఁడు తనమంత్రులతోఁ గూడ సింహాసనమునఁ గూర్చునియుండెను. అంత నాతఁడు హాసన్ మియ్యావంకఁ జూచి “మిత్రమా! వారమురోజులు పూర్తికావచ్చినను మనసేవకులు చాందబీబీనిగాని, ముస్తాఫానుగాని పట్టుకొనివచ్చు సమాచారమింకను తెలియరాలేదు. ఈతూరియైన మనవారు కార్యమును జక్కపెట్టిన నిరాక్షేపణగ నహమ్మదునగర సింహాసనమును అహమ్మదున కిప్పించి యాతనియండ మనముండి స్వస్వాతంత్ర్యము గలిగియుండఁగలము,, నెను. అంత హాసన్ మియ్యా “మిత్రమా! ముస్తాఫా చిక్కుట దుర్లభము. అతఁడు బీజపూరునకు వెళ్లియుండును. చాందబీబిని పట్టుకొనుటయుఁ గష్టమే కాని యామె నిద్రించియుండుతఱి యామె నపహరింప వారికి యనుజ్ఞ యిచ్చియుండుటచే నీకార్యము వారు నెరవేర్పఁగలరనియే నాయభిప్రాయము,, నెను.

ఇంతలో నహమ్మదునగరమునకుఁ బోయిన సేవకు లరుదెంచుచున్నా రన్నసంగతి మియర్ మంజూరుకుఁ దెలియవచ్చెను. పిమ్మటఁ బదినిముసములకాలములోనే హస్తములు నఱుకఁబడినట్టియు, గాయములచే బాధపడుచున్నట్టియు నలుగురు సేవకులు మియర్ మంజూ రెదుట నిల్చిరి. వీరిని జూడగనే వారినాయకునకుఁ గోపము మిక్కుటముకాఁగా నాతఁడు వారిమీదికి హుమ్మని దుమికి "ఓరీ! మిమ్ములను జూడగనే కార్యము భంగమైనదని తెలియవచ్చినది. తెల్లవార యుద్ధము బండారాలు తెచ్చుటను న్నారా? మిమ్ముల నందఱిని నాకుశారమున కిప్పుడే బలిదానము సంగెద," నని సింహము వలె గర్జించెను. అంత సేవకులలో నొకఁడు "అయ్యా! నేను చెప్పుమాటను కొంచెమాలకించి పిమ్మట మమ్ముల నందఱిని జంపుఁడు. మేమంతయు మీయాజ్ఞ చొప్పునఁ బోయి నగరునఁ బ్రవేశించి షాజీబీబి యంతఃపురమును జొచ్చి ముస్తాఫా కొఱకై పలుపరికరములను గలయఁజూచితిమి. ముస్తఫా యచ్చట లేఁడు. చాందబీబి యచ్చటనే పవ్వళించియుండగా నామెను మంచముతోఁగూడ నెత్తుకొని బయటికి వచ్చి యెటనుండక మా దారిఁబట్టితిమి. త్రోవలో నెవరో యొక పకీరును, మఱియొక యౌవనుఁడును యామెను రక్షింపనెంచి మంచమును మోసుకొనివచ్చుచున్న వారిలో వీరినిద్దఱి చేతులను నఱికెను. పిమ్మట మంచముక్రిందఁ బడగా మిగతయిద్దఱును, మేమును వారిపైకి వారితో బోరాడితిమి. అంతవారు మాలోనిద్దఱిని జంపిరి. అంతప్రాణములపై నాశఁగొని మేము పరువెత్తి వచ్చితిమి. ఇక మీయిష్టము వచ్చినట్లు జేయుఁ" డనెను.

ఈమాటలను వినిన తోడనే మియర్ మంజూరు కోపానలముచే దేహమంతయు కాలిపోవఁజొచ్చెను. ఆమంటచేఁ దనదేహము తెలియక "ఓరీ! మీరు నలుగురును యావచ్చిన యిద్దఱినీచులతోఁ బోరలేక చేతికి వచ్చిన చాందబీబీని నిష్కారణముగ వదలిపెట్టితిర," నుచు దనకత్తితో నాసేవకులలో నిద్దఱితలలను నఱికెను. ఇదివఱకే హస్తములు నఱుకఁబడి యుండుటచే వారిపోక కెవ్వరును దుఃఖింపలేదు గాని గాయపడిన మఱియిద్దఱినిగూడ నుఱితీయవలసినట్లాతఁ డాజ్ఞాపించెను. వీరికొఱకుఁ బ్రధానులందఱును జాలి పడిరి చేయునది లేదు.

మియర్ మంజూ ధరించియుండు యుడుపులును, సభామండపమును రక్తసిక్తమయి ముందుజరుగఁబోవు ఘోరసంగ్రామమును సూచించుచుండెను. మియర్ మంజూరుఁగొంత కోపము తగ్గినది. పిమ్మట నాతఁడు ప్రధానులవంకఁ గలయఁజూచి "ప్రధానులారా! మన మేకార్యము జేయఁబూనుకొన్నను యది చక్కఁగ నెరవేరుట లేదు.

ఇంక యుద్ధమే కర్తవ్యము. అక్బరుచేఁబంపఁబడిన సేన మురాదు యాధిపత్యముక్రింద వచ్చుచున్నదనియు, మనగ్రామమున కైదామడలదూరమున నున్నదనియు, నిన్న వేఁగడా మనకువర్తమానము వచ్చినది. కాఁబట్టి మీరు మీసేనలను సిద్ధపఱచుకొని అహమ్మదునగరమునకుఁబోవుటకు సిద్ధపడి యుండవలయును. మఱియు (హాసన్ మియ్యావంక(జూచి) మిత్రమా! మురాదును, యతని సేనానాయకులును విడియుటకుఁ గొన్ని డేరాలు నాటించితివా?" యనియడిగెను. అందులకు హాసన్ "మన గ్రామము వద్ద సేనంతయును విడిసించుటకుఁదగిన యనుకూల ప్రదేశంబు లేదు గాన మనగ్రామమునకుత్తరపుభాగమున నైదుక్రోసుల దూరములోనున్న బయలునందు డేరాలు నాటించితిని. వారికిఁగావలసిన భోజన పదార్థములనన్నిటిని యందుఁజేర్పించితిని." నేనును తదుయత్నములను చేయవలయును" అనుచు తన తావునుండి లేచిపోయెను. ప్రధానులును నియమితకార్యముల నొనర్చుటకు వారివారి ప్రదేశములకుంబోయిరి.

---

## ఇరువదిమూడవ ప్రకరణము.

పైప్రకరణమునఁ జెప్పఁబడిన విషయములు జరిగినమరుసటిదినమే అహమ్మదు నగరమునుండి శివనేరికిఁబోవు రస్తాలో నొకపకీరు ప్రయాణము చేయుచుండెను. ఈతఁడు మీకిదివఱలో పరిచయుఁడే. ఈతఁడు వడివడిగ నడచుచు నేమేమో యాలోచించుచుండెను. చేరువనున్న పొదలోనుండి యేదైనశబ్దమువచ్చిన వెనుకకుఁ దిరిగిచూచుచుండెను. అప్పుడేప్రాతఃకాలమగుటచే జల్లని మందమారుతము వీచుచు మనపకీరు బడలికను కొంతశాంతింపఁజేయుచుండెను. కాఁబట్టి యాతఁడు మఱికొంతవడిగ నడచుటకారంభించెను.

రెండు ఘడియలప్రొద్దెక్కినది. అట్లే నడుచుచుండిన పకీరు తటాలున నిల్చిపోయెను. తూర్పుదిక్కున తానెద్దియోఁ బరికించిచూచుచుండెను. దినకరుఁడుసహిత మగుపడకుండ నాదిక్కున నెఱ్ఱని కావుక్రమ్మినది. మొదట నాపకీరది మేఘమని భ్రమపడెను. కొద్దికాలములో నది సమీపిపోవుటచే నచ్చట వికృటముగ దుమ్మురేగినదని యాతఁడు కనుగొనెను. తానావింతఁబరిశీలింపఁ గొంతసేపటివఱకు యచ్చట నేనిల్చియుండెను. మరల కొంతకాలుగంటకు ధూళిరేగినది. దగ్గర నే యాదుమ్మురేగుటచేఁ

బకీరున కిదివరకుకంటె నిప్పుడది బాగుగఁ దెలియవచ్చెను. పిమ్మటఁ గొండలోయన నొప్పు కొన్ని యేనుగులాతని కంటఁబడెను. ఎద్దియో గొప్పసైన్యము వచ్చుచున్నదని తోఁచుటయుండక తనకు రెండుఫర్లాంగుల దూరములోనున్న యొకవృక్షము నధిరోహించి యందుండు గుబురుకొమ్మలలోఁ దాగియుండెను.

సైన్యము సమీపించినది. అక్బరుచక్రవర్తిగారిచేఁ బంపఁబడిన సైన్యమిదేయని చదువరు లెఱుఁగఁగలరు. వృక్షముపైనున్న పకీరునకీ సైన్యమంతయు నిప్పుడు దృష్టిపథమునఁబడినది. సైన్యమునుఁ జూడగనే యతఁ డాశ్చర్యపడుచుండెను. తానుజేయఁదలచుకొనిన కార్యములన్నియు నెప్పుడు నెరవేఱునాయని యాతఁ డాలోచించుచు సైన్యము నంతటిని బాగుగఁ బరిశీలించి చూచుచుండెను.

ఈసేనకు ముందుభాగమున నేబది యేనుఁగులు వరుసకు బదివంతున నయిదువరుసలుగాఁ బోవుచుండెను. వీటివెనుకభాగమున నయిదువందల యాశ్వికులుఁ బోవుచుండిరి. వీరివెనుక మురాదు సర్వాలంకృతంబైన నొకదిగ్గజము నధిరోహించి దండనాయకులు, మంత్రిసామంత ప్రముఖు లిరుపార్శ్వముల నడువ మహావైభవముతోఁ గదిలిపోవుచుండెను. వీరివెనుక నేనుగులచే నీడ్వఁబడుచున్న కొన్ని ఫిరంగులబండ్లును, తుపాకులచేతను, మందు, గుండ్లు మొదలగు యుద్ధపరికరములచే నిండిన మఱికొన్ని బండ్లునుఁ బోవుచుండెను. ఈబండ్లవెనుక పదివేలమంది కాల్బలము హుటాహుటిగ నడుచుచుండెను. వారివెనుక కొన్ని ఒంటెలు సైన్యమునకు భోజనపదార్థములును, మయినపుడేరాగుడ్డలును, డేరాలువాటునపుడు కావలసిన గూటములును, పగ్గములు మొదలగువానిని మోసుకొనివచ్చుచు మురాదుసేనాతరంగములకు నదియే యంత్యమని తెలియజేయుచుండినవి.

వృక్షముపైనున్న పకీరు సైన్యముయొక్క యాడంబరమును, యోధవరుల బాహుబలమును, వారిధైర్యమునుఁ జూచి విభ్రమనొందెను. ఈసైన్యమంతయు శివనేరిదుర్గమునుగూర్చి పోవుచుండెను. ఆదుర్గమున కైదుక్రోసుల దూరమున మియర్‌మంజా యిదివఱకే సంఘటించియుండిన డేరాలలో నీసైన్యమంతయుఁ జేరునని పకీరనుకొనెను. సేనంతయుఁ దానధిరోహించియున్న వృక్షమును దాఁటి రెండుఫర్లాంగుల దూరముపోయినది. వెంటనే పకీరు చెట్టునుండి దిగి తనస్థానమును జేరుటకు వడివడిగ నడుచుచుండెను.

ఒకఘంటకాలములోనే పకీరొక పర్వతముక్రిందఁ బోవుచుండెను. ఈతఁడిట్లు సాగిపోవగా నాదారి రెండు చిన్నగుట్టలకు మధ్యనుండు యొకలోయకు బోయెను. అతఁ డాదారిని కొంతదూరముపోయి యొకకుటీరమువద్ద నిల్చిపోయెను. ఆకుటీరము

యొక్క తలుపులు మూయఁబడి యుండుటచేఁ బకీరు వేరొకమార్గముగుండ దానిం బ్రవేశించెను. తానులోనికరిగిన క్షణమునకే యొకవృద్ధాంగనయు, మఱియొక జవ్వనియు నాతనికిఁ గొన్ని యుపచారములొనర్చిరి. వెంటనే కుటీరము యొక్క తలుపులు తెఱువఁబడెను. ఈకుటీర మైదాఱుగురు నివసించుటకు మాత్రమనుకూలముగ నుండెను. మఱియుదీనిచుట్టూ గోడలుపెట్టఁడి దట్టమైనరెల్లుతో గప్పఁబడియుండెను. దీనిచుట్టూదట్టమైన ముండ్లు చెట్లుండుటయే గాక చిన్నచిన్న గుట్టలమధ్య గట్టబడి యుండుటచేఁ నది యొకరహస్య ప్రదేశమని గూడఁ దెలియ వచ్చుచుండెను.

పిమ్మట పకీరొక దర్భాసనముపైఁ గూర్చొని చేరువనున్న వృద్ధాంగనతో మాటలాడదొడగెను.

పకీరు—రామంబగారూ! మాలోజీ నేడేమింకను రాలేదు? ఈదినముననే గదా తానువచ్చెనని మొన్న చెప్పి పోయినది?

రామా—అవును. అతఁడింకఁ గొంతసేపటికైన రాఁగలఁడు. మఱియుమిరజ్బీ అహమ్మదు నగరమునకుఁ బోవలయునని యున్నది. ఎప్పుడుపోయెదరు?

పకీరు—ఎప్పుడోయననేల? రేపుదయముననైన బయలుదేరి పోవలయును. లేనిచో తప్పక ముప్పువచ్చును

ఇంతలో మాలోజీయచ్చట కరుదెంచెను. పకీరాతనిని జూచి " నాయనా! నీవుపోయి నీకార్యమును సమకూర్చుకొని వచ్చితివా,, యనెను. అందులకుమాలోజి " కార్యమును చక్కపెట్టుకొనియే యిటవచ్చితిని. లుఖాజీ జోధవరావును గలుసుకొంటి అతనికిఁ గలసైన్యమునంతటిని వెంటఁ బెట్టుకొని రెండురోజులలో నహమ్మదునగరమును జేరునట్లు చెప్పినాఁడు ఇంతకుమునుపునీవేమో మనకుముప్పు వచ్చుననుచుంటివే యేమి నేనుదానిని సమముగ విననైతిన,, నెను. పకీరు "అయ్యా! నేనురాత్రి నాలుగుఘంటలప్పుడే లేచి జున్నరకుఁ బోవలయునని ప్రయాణమైతిని. పోవుచుండగా సూర్యోదయమగు సరికి దారిలోనక్బరుచేఁ బంపబడినసేన మురాదు యాధిపత్యము క్రింద వచ్చుచుండెను. వెంటనేమనమిక జాగుచేసినఁ బ్రయోజనము లేదని మరల నిటవచ్చితి. అహమ్మదునగరమునకు మనమీ రాత్రియే లేచిబయలుదేర వలయును" అనెను.

మాలోజి:—" ఇకమనమాలస్యము చేసిన మనకుదప్పక కీడుగలుగును. మిరజ్బీతో గూడ రామాంబను సహితము అహమ్మదు నగరమునకుఁ గొనిపోవుదము,, అనెను.

రామా:— మిరన్‌బీ నాకెంత జేరి యొకవారము రోజులుమాత్రమే యుండవలె యీమెకు నాపైనెక్కుడుగ ప్రేమజనించినది. నన్నామె యహమ్మదునగరమునకుఁగొం పోయి నాకు బహుమానమిప్పించవలయునని చెప్పినది.

నాయనా! ఫకీరా! ఈమె చాందబీబీగారి మనుమరాలని నాకు యిప్పుడే దెలియవచ్చినది. పాపమీమెకు తెలియక కష్టము వచ్చినదిరా! ,, అనెను.

ఈమాటలకుఁ బకీరు నవ్వెను. అతఁడుగాని మాలోజీగాని మిరన్‌బీయే తమపుత్త్రి యని రామాంబకుఁ దెలియపఱచలేదు. కొంతసేపటికి ఫకీరు తనస్థానమునుండి లేచి ప్రయాణసన్నాహమును సేయఁజొచ్చెను. రామాంబయును వారికందఱికి గావలసి న భోజనపదార్థములను సిద్ధము జేయుటకై వెళ్ళెను. మిరన్‌బీయును తానహమ్మదున గరమునకు త్వరలో పోవచ్చునని సంతోషపడుచుండెను.

## ఇరువదినాల్గవ ప్రకరణము.

మియరన్‌బీని వెదుకుటకై పోయిన సేవకులందఱును వచ్చి యామె యెచ్చట నగు పడలేదని చాందబీబీకిఁ జెప్పిరి. హాజీబీబి యీమాటలను విన్నతోడనే యామెకు గుం డె నీరైపోయినది. ఇప్పుడామెకు దుఃఖముతోఁబాటు వృద్ధియగుటచే శరీరము వన్నెపోవ ములుసహితము దీపికొనుట మానినది. చాలదినములనుండియుఁ జింతనే వహించియున్న చాందబీబి యిప్పుడు హాజీబీబి కొఱకు సహితము చింతించవలసి వచ్చినది. ఢిల్లీసైన్య ములిప్పుడిప్పుడు అహమ్మదునగరముపైఁ బడునో యని యామెకు భయము జనించు చుండెను. ప్రధానమంత్రియైన మాలోజీగారు యామెను గాపాడిన పిమ్మట నాతఁ డామెకు తోడుగ యుండెను.

ఇట్టియవస్థలోఁ జాందబీబి యొంటరిగ సింహాసనముపైఁ గూర్చుండియుండెను. హాజీబీబి మాత్రము దినదినక్రమమున ప్రక్కను గూర్చుండియుండెను. ప్రధానమంత్రి లెవ్వరును యామెవద్ద లేరు. హాజీబీబి "అమ్మా! మిరన్‌బీని వెదకుటకై మనల్ల గొంతమంది సేవకుల నంపుము,, అనెను. అంత చాందబీబి "హాజీ! వెదకవలసిన చోటులన్నిట వెదకించితిని. మిరన్‌బీ యెక్కడనున్నదో దైవమే చెప్పఁగలఁడు,, అనెను.

ఇంతలో హుసేను మీర్జాయును, అబ్దుల్ రహిమానుఁడును యచ్చటి కరుదెంచి వారికిఁగా నియమించియుండు ఆసనములపైఁ గూర్చుండిరి. వీరితోఁగూడవచ్చిన సేవకులొకపరిక్కగా నొదిగి నిలువఁబడియుండిరి. అంతరాణీగారు తనపరిధానులను జూచి "పరిధానులారా ! మిరన్‌బీపోకకు షాజీమిక్కిలి దుఃఖించుచున్నది. ఆమెదీనవదనమును జూచినకొలఁది నాదేహము మండుకొనిపోవుచున్నది. శివనేరిదుర్గమున గూడ నామె లేదట" యనెను. అంతహుసేనుమీర్జా యామెనుజూచి "అమ్మా ! అదుర్మార్గులు దప్ప మఱెవ్వరు యామెను దొంగిలించుకొని వెళ్ళుదురు ? మిరన్‌బీ శివనేరి దుర్గముననే తప్పక యుండును. మీచేఁబంపఁబడిన సేవకులకిఁడికిఁ బోయిరో లేదో ! విశ్వాసార్హులగువారును, ప్రాణములను దప్పించుకొని రాఁగలుగునట్టివారును నగు యిద్దరుశూరులను మరలశివనేరికిఁ బంపవలయును. మీరుదానికై యింతచింతతో నుండన వసరము లేద" నెను. అంతఁ జాందబీబి "నేనును యట్లేఁదలచుచున్నాను. (ఏదోశబ్దమునువిని) హజారమువద్ద జనసమ్మర్దముగనున్నది. వారిందుకట్టు లూరక నఱచుచున్నా" రనెను.

ఇంతలో నొకసేవకుఁ డచ్చటికి పరుగెత్తుకొనివచ్చి "వచ్చె వచ్చె మిరన్‌బీ వచ్చె" నని చెప్పెను. ఈమాట షాజీబీబి చెవిలోఁబడినదో లేదో వెంటనే యామెకు ప్రాణములు లేచివచ్చినవి. చాందబీబియు మిక్కిలిసంతోషించెను. సభవారందఱును మిరన్‌బీరాకకు నిరీక్షించుచుండిరి. వెంటనే వారికిఁ బకీరుసాక్షాత్కరించెను. ఈతనిని జూడగనే షాజీబీబి, చాందబీబిలాశ్చర్య మగ్నమానసలై పకీరునకు సాష్టాంగనమస్కారము లొనర్చిరి. పకీరునకు వెనుకనే మిరన్‌బీయును, ఆమె వెనుక రామాంబయును, ఈమెననుసరించి మాలోజీఖాన్సాహేబును వచ్చుచుండిరి.

పిమ్మట వీరందఱు చాందబీబి గూర్చుండియున్న సింహాసనమును సమీపించిరి. వెంటనే షాజీబీబియును, చాందబీబియును మిరన్‌బీని క్రమముగ కౌగలించుకొనిరి. షాజీబీబి యానందమును వర్ణించుటకు మాకుసాధ్యముగాదు. చదువరులే యూహింపగలరు.

మాలికాంబరే పకీరువేషమును ధరించియున్న సంగతి హుసేనుమీర్జాకుఁ దప్ప మిగతవారి కెవ్వరికిని దెలియదు. మాలికాంబరు యాజ్ఞయగువఱకును యీరహస్యమును వెలిబుచ్చకుండునట్లు యీతఁడు ప్రమాణము చేసియున్నాఁడు గాన నిప్పటివఱకును హుసేనుమీర్జా యాసంగతిని రాణికిఁ దెలియపఱచలేదు. అందుచేఁ జాందబీబి పకీరువంకఁ జూచి "మహానుభావా ! మీరెవరో నాకుఁ దెలియదు. మా షాజీబీబి పాలిట

భాగ్యదేవతే యీరూపమును ధరించి యిచ్చటికివచ్చినదని తలచెదను. లేనిచో షాజీబీబి యిక రెండురోజులలోఁ బ్రాణములను విడిచియుండును. ఈసహాయమును మీరు నాకొనర్చినందులకు మీరేమికోరుదురో నేను దానినొసగ సిద్ధముగ నున్నా,, ననెను. అందులకుఁ బకీరు ''అమ్మా! మీకటాక్షము నాపైఁ బూర్ణముగనున్న యంతేచాలును. నాచెంతనున్న యీమాలోజీయును, రామాంబయును మిరన్‌బీని గాపాడినవారు వారునాకుఁ గొద్దికాలముక్రిందటఁ బరిచయులైరి. నేనీ మిరన్‌బీ ప్రాణములను రక్షించి వీరిచెంత నిలిపి నాచోటికి నేను వెళ్లితిని. ఇంతవఱకును వీరుయామెను గాపాడుచుండిరి. రామాంబను మీరుముందుగ గౌరవింపవలయు,, ననెను. అంతసభలోని వారందఱు రామాంబతట్టుఁ జూడ్కి నిగిడించి పరమానంద భరితులైరి. చాందబీబి రామాంబను తన ప్రక్కనే కూర్చుండఁబెట్టుకొనెను. అంతఁ బకీరు చాందబీబివంకఁ జూచి ''అమ్మా! నిన్నటిదినము వీరినిబిల్చుకొని వచ్చుటకై వీరున్నతావునకు నేనుపోవుచుంటిని. అప్పుడు శివనేరిదుర్గము వైపుగాఁ గొంత సైన్యము నడుచుచుండినది. అది ఢిల్లీచక్రవర్తిచేఁ బంపఁబడిన సేనయని త్రోవలో నాకెదురుపడిన మాలికాంబరు చెప్పినాఁడు. మిమ్ముల నతిజాగరూకతతో నుండునట్లుగూడ నాతఁడు చెప్పినాఁడు,, అనెను.

అందులకుఁ జాందబీబి ''మహానుభావా! నిన్నేమని బొగడఁగలను! ముఖ్యమైన వార్తను నాచెవిలోఁ బడవేసితిరి. ఇన్నిదినములనుండియు గోచరముకాని మాలికాంబరు మీకుగోచరించెనా? అతఁడిక్కడి కెప్పుడువచ్చును? దానినివిన్న పకీరు ''అమ్మా! రేపుమధ్యాహ్నమున కిచ్చటికి రాగలఁడట. మఱియు నాతఁడు మీరాచకార్యములను జక్కఁబెట్టుటకు వేఱొక ప్రదేశమునకుఁ బోయియుండెననియుఁ జెప్పెను. విశేషములన్నియు రేపుమీకే తెలియఁగల,, వనెను.

చాంద—స్వామీ! నాకుడి భుజమగు మాలికాంబరు సహాయముచేనిక నాదు శాత్రవుఁడగు మియర్‌మంజూనోడించి బహదరకుఁ బట్టముఁగట్టఁగలన,,నెను.

పకీరు—(షాజీబీబివంకఁజూచి) ''అమ్మా! నేనుమొదలు నీదుఃఖముతీరినదని తలచెదన,,నెను.

షాజీ—స్వామీ! నాదుఃఖముకొంత యుపశమనము కాఁగలదు. నిశ్శేషము కాఁబోవునని నేనెట్లుచెప్పఁగలను,, అనెను.

పకీరు—''రేపుమధ్యాహ్నమునకది నిశ్శేషముగఁబోవునని నేనుదృఢముగఁ జెప్పఁగలను. నీమనస్సులోని కోరిక నెరవేఱు సమయమువచ్చును.,, అనెను.

షాజి — "కరుణాసముద్రా! రేపుమధ్యాహ్నమునకే నాకోరిక యెట్లు నెరవేఱఁగలదు? అట్లగునని నాకుఁదోచ లేదు. నాప్రియుండిచ్చటికరుదెంచినగదా నా సంకల్పము నెఱవేరుట" యనెను.

ఫకీరు — "అమ్మా! మీరు దానికై చింతింపనవసరము లేదు. కానున్నకార్యములు కాక మానవుగదా!" అనెను.

ఇట్లు చెప్పి యంత ఫకీరదృశ్యుఁడయ్యెను.

—:O:—

## ఇరువదియైదవ ప్రకరణము

ఫకీరు నుడివిన సంగతులను విన్నది మొదలు షాజీబీబీ యెప్పుడెప్పుడు తెల్లవాఱునా యని వేచియుండినది కాని యాతఁడు చెప్పిన మాటలయందింతయైనను నమ్మకమామెకు జనించ లేదు.

ముస్తఫా బీజపూరునుండి యొక దినములో నెట్లు రాఁగలఁడని యామె తలంచెను. ఇదివఱకే ముస్తఫా బయలుదేరి వేఱొక గ్రామమునకేమైన వచ్చియుండునా యని యామె తలంచెను కాని యదియామెకు సరిపడలేదు. ఎట్లో యాదినమంతయు గడచిపోయినది.

మఱునాఁడు తెల్లవాఱి షాజీబీబీ బడకనుండి లేచి "ముస్తఫా నేటికి వచ్చియుండునా?" యని చేరువనున్న మిరన్‌బీని యడిగినది. షాజీబీబీ యెంతయాతురతతోనున్నదో మిరన్‌బీయును నంత యాతురతతోనున్నది గాన "ముస్తఫా వచ్చియుండునని" చెప్పినది. అంత షాజి "చెలీ! నీవు తెలిసిన దానివలె వచ్చియుండునని చెప్పుచున్నావు. నీకెట్లు తెలియును" అనెను. అందులకు మిరన్‌బీ "నేనును నీవలెనే యూహచేసి చెప్పుచున్నాను గాని వేఱుగాద" యనెను.

కొంతసేపైన పిమ్మట వీరిద్దఱొకరి భుజముపైనొకరు చేతులు వైచుకొని ప్రాతఃకాల కృత్యములను నెరవేర్చుటకై బయటికరుదెంచిరి. పిమ్మట కొంతసేపటికి వారి పనులన్నియుఁ బూర్తికాగా వారుభోజనశాలకరుదెంచిరి. చాందబీబియును భోజనశాలకు వచ్చినది. వారికందఱికిని భోజనమగునప్పటికొక యరఘంటయైనది. పిమ్మట వారందఱును రాణిగారి యంతఃపురమునకు వెళ్ళిరి. చాందబీబి శయనింపనెనముప

యుంగూర్చుండెను. హాజిబీబియును, మిగన్ బీబియును యామెకుఁబ్రక్కగనే కూర్చుండిరి. అంత వారు మునుముందుగ జరిగినవిషయములను గూర్చి ముచ్చటించుకొనుచుండిరి.

ఇప్పటికి దాదాపుగాఁబండ్రెండు ఘంటలప్రొద్దయినది. చాందబీబి పకీరుకొఱకును, మాలికాంబరుకొఱకును నిరీక్షించుచుండెను. హాజిబీబి ముస్తఫాకొఱకును, పకీరు రాకను నిరీక్షించుచుండెను. మిగన్ బీబీ పకీరుకొఱకే వేచియుండెను. ఎవరికార్యములువారు సమకూర్చుకొన నెంచుచుందురుగదా !

ఇంతలో నచ్చటికిఁ బకీరువచ్చెను. వీరుమువ్వురును తమతమయాసనములనుండి లేచి పకీరునుఁ బిలుచుకొనివచ్చి యుచితాసనములఁ గూర్చుండఁ బెట్టిరి. వెంటనే చాందబీబి ‘‘స్వామీ ! మీరు చెప్పినట్లు మాలికాంబరింకను రాలేదు. కారణమేమయియుండునో,, యనెను. ‘‘అతఁడిప్పుడేవచ్చి మిమ్ములను దర్శింపఁగలఁడని,, పకీరు ప్రత్యుత్తరమొసఁగెను. హాజిబీబి ‘‘స్వామీ ! నాకోరిక సఫలముఁజేయ సమయము తటస్థించెనా,, యని యడిగెను. ‘‘మీరొక ఘంటకాలము వేచియుండ వలయునని,, పకీరు బదులుచెప్పెను. అంతఁజాందబీబి ‘‘అయ్యా ! ముస్తఫా యిప్పుడెక్కడనుండి రాగలఁడు ? మీచర్యలన్నియు కడు చోద్యములుగనున్న,, వనెను. అందులకుఁ బకీరు ‘‘అంతయు మీకే విశదము కాఁగలదని,, చెప్పెను.

ఇంతలోఁ బ్రధానులును, దండనాయకులును సభనలంకరింప వచ్చుచున్నారను సంగతి తెలియగనే హాజిబీబియును, మిగన్ బీబియును గాజీనవ్వశలవుఁ బుచ్చుకొనివారి యంతఃపురమునకు వెళ్ళిరి. వెంటనే ప్రధానమంత్రులందఱును సభకు విచ్చేసిరి. దండనాయకు లందఱును బారులుఁదీరి రాణియెదుట నిలువఁబడియుండిరి. అంతచాందబీబి ప్రధానులవంకఁ జూచి ‘‘ప్రధానులారా ! మీరందఱు మీమీసేనలను సిద్ధము జేసి యెప్పుడుకావలయునన్నను నావద్ద హాజరు పఱచవలయును. అక్బరు సేనంతయు శివనేరుదుర్గమునకు సమీపముననున్న బయలులో దిగియున్నదట. మాలికాంబరుఁగూడ నేడేవచ్చి మనలను గలుసుకొనును. చాలకాలముక్రిందటఁ బరదేశమున కఱిగియున్న ప్రధాన సేనానాయకుని దర్శించి నేఁడుమొదలు మీరందఱు నాతని యాధిపత్యముక్రింద నుండవలయును. ఈసమాచారమంతయు నిచ్చట విచ్చేసియున్న మహామహుఁడగు నీపకీరువలనఁ దెలియఁబడిన,, దని యాతనికొఱకై సభయంతయుఁ గలయఁజూచెను. పకీరు రాణికెందును యగపడలేదు. చాందబీబి విభ్రమజెందినది. ఆశ్చర్యమును భయమును యొక్కసారిగ నామెను యావరించుకొనెను. అంతరాణి ‘‘ర

హిమానూ ! ఇప్పుడిచ్చటనే యున్న పకీరును నీవు జూడలేదా ? అతఁ డిచ్చటికి లేచి పోయెను. అందులకు రహిమాను "అమ్మా ! నాకుఁ దెలియదు. మీరు మాతో మాట్లాడుచుండ నందఱమును మీవంకఁ జూచుచుంటిమి. అతఁ డిచ్చటనుండి లేచినసంగతిగూడ నాకుఁ దెలియదు,, అనెను. ఇతరయోధవరులుసహిత మామాటనే చెప్పిరి.

ఏమియుఁ దోచక వీరిట్లు మాట్లాడుకొనుచున్న సమయముననే మాలికాంబరును, ముస్తఫాయును యున్నట్టుండి యాసభలోని కరుదెంచిరి. చాందబీబియొక్కయుఁ, బరిధానులయొక్కయు విస్మయము వర్ణనాతీతము. చాందబీబి పులకాంకితశరీరయయ్యెను. ఆనందోద్రేకముచే నామె కొంతసేపు దేహము తెలియకయే మాటయుమాట్లాడకుండెను. వెంటనే యామెకు స్మృతిగలిగెను. పిమ్మటఁ జాందబీబి ముస్తఫా మాలికాంబరులను విశేషముగ గౌరవించి తనసింహాసనమునకుఁ బ్రక్కననే వారి నిద్దఱిని గూర్చుండఁబెట్టుకొనెను. ముస్తఫాయొక్కయు, వాతనిబంధువులయొక్కయు క్షేమములు విచారింపఁబడినవి. పిమ్మటరాణి మాలికాంబరుయొక్క కుశలముల నడుగుచు "నాయనా ! ఇప్పుడొక పకీరిచ్చటికి వచ్చియుండెను. అతని మీరేమయినఁ జూచితిరా ? సభలోనున్నవాఁ డెచ్చటను యగపడ లేదు. మిమ్ములనెదుర్కొన నేమయిన మీవద్దకు వచ్చెనా ?,, యని యడిగెను. యందులకు మాలికాంబరించుక సేపూరకనుండి చిఱునవ్వునవ్వి తనతావునుండి లేచి రాణివంకను, యితరపరిధానుల వంకను జూచి యిట్లనియె.

"మీయెదుట నిప్పుడు నిలిచియున్న మాలికాంబరే యిన్నిదినములనుండియుఁ బకీరువేషమును ధరించియుండినది. మొదట బహదరును గాపాడి, నాసహచరుఁడైన మాలోజీవశము చేసి యిచ్చటికంపితిని. పిమ్మట రాణిగారే మప్పగలుగఁబోవు నపుడచ్చటి కరుదెంచి యామెను రక్షించితిని. మరల ముస్తఫా హాజిబీబిని దర్శింప నిటవచ్చుచుండ మియాన్ మంజూ యాతనిని చెఱఁబెట్టగా నచటికరుదెంచి, ముస్తఫాను రక్షించి, యాతనిని కొన్నిరోజులు స్త్రీరూపమున నుండ నియమించి యహమ్మదునగరమునకంపితి. పిమ్మట నాదుర్మార్గులాతనిని మరల తస్కరించుకొని శివనేరికి వెళ్ళుచుండ వారిని బొలియించి ముస్తఫాను గాపాడితి. ఇప్పుడు మీయెదుటఁ గూర్చునియున్న యీశూరుఁడగు ముస్తఫాయే యిన్నిదినములనుండియు రాణిగారినగరిలో మిరన్ బీయను నామధేయమును వహించి మెలఁగుచుండెను. మఱియు నిప్పుడు మొగలాయిసైన్య మహమ్మదునగరమును సమీపించుచున్నది గనుక యుద్ధసన్నాహము నేర్పుటకై నేనావేషమును వదలి రాణిగారిని దర్శించితి,, నని చెప్పి ముగించి యుదివఱలో దా

నును, ముస్తుఫాయును ధరించియుండిన యుద్ధవీరులను వారికిఁ జూపెను. చాందబీబియును, ప్రధానులును, దండనాయకులును, కరమాశ్చర్యమును జెందిరి. మలికాంబరొనర్చిన యద్భుతకృత్యముల కాతని నందరును వేనోళ్ళఁ బొగడిరి. అంతఁ జాందబీబి ప్రధానులవంకఁ జూచి ప్రధానులారా! అక్బరుచేఁ బంపఁబడిన సైన్యమంతయు నతనిపుత్రుఁడైన మురాదు యాధిపత్యముక్రింద వచ్చి మియర్ మంజూ సేనతోఁ గలిసి శివనేరికి సమీపమునున్నదట. ఆసేనంతయు నొకవారము రోజులలోపల నహమ్మదునగరముపైఁ బడనున్నదని నేఁడు వార్త వచ్చినది. మీరందఱు మీమీ సేనానాయకులను దీసుకొని రేపుసభ కరుదెంచవలయును. మఱియు నీపట్టణములోని యశేషజనమును రేపటిదినమున సభ కరుదెంచునట్లు యాజ్ఞ చేయవలయు,, నని చెప్పెను. అందులకుఁ బ్రధానులు సమ్మతించి యామెవద్ద సెలవుఁ బుచ్చుకొని వారిప్రదేశంబుల కఱిగిరి. చాందబీబియును, మాలికాంబరును, ముస్తుఫాను హాజిబీబీకి దర్శింపఁజేయుటకై హాజిబీబి యంతఃపురమునకు వెళ్లిరి.

---

## ఇరువదియాఱవ ప్రకరణము.

మఱునాఁడు సూర్యోదయ మగునప్పటికి నహమ్మదు నగరమంతయు మిక్కిలి జనసమ్మర్దముగ నుండెను. ప్రధానులును, సైనికులును, సేనానాయకులును, పట్టణములోని ధనవంతులందఱును రాణిగారి నగరును గూర్చి నడుగుచుండిరి. పదిఘంటలప్రొద్దగునప్పటికి రాణీగారి సభామండపమంతయు వేనవేలు జనులతో నియమితకాలమునకుఁ బూర్వమే నిండియుండెను. మఱియు నితరపట్టణములలోని శూరవరులందఱును లెక్కకు మిక్కిలిగా వచ్చియుండిరి.

సభామండపమంతయుఁ జక్కఁగ నలంకరింపఁబడియుండెను. మండపముయొక్క స్తంభములన్నియు, ననల్పశిల్ప చాతుర్యమున మెంపెసలారుచు ననమానపట్టుశాలువల నాచ్ఛాదితమైయుండెను. క్రింద రత్నకంబళమొకటి పరువఁబడియుండెను. సభ్యులందఱును వారివారి యుచిత స్థలములలో వారు గూర్చొని యుండిరి. చాందబీబి రత్నఖచిత సింహాసనాసీనురాలైయుండెను. ఆమెకుఁ దూర్పుభాగమున నామె సమీపబంధువులును, వారికిఁ బ్రక్కఁగనే తన ప్రధానమంత్రులును వారికి ముందుభాగమున

మాలికాంబరును, మాలోజీఖాన్సాహేబును, వీరికిఁ బిరుంద నితరయోధవరులును, వీరి వెనుక వీరులును, సైనికులును, నిల్చియుండిరి. బహిఃప్రదేశము నాశ్వికులు తమబలగముతో సంక్షోభ మేమియును గలుగకుండఁ గావలిగా నుండిరి.

అంతఁ జాందబీబి తనయాసనమునుండి లేచి సభ్యుల నవలోకించి "సభ్యులారా! మిమ్ముల నందఱిని నేను నాసభకుఁ బిలిపించినందులకుఁ గారణము మీకుఁ దెలిసియేయుండును. అయినను నేను కొంత మీకుఁ దెలిపెదను. ఇప్పుడు మన యహమ్మదునగరములో ననేకమంది దుర్మార్గులు ప్రబలి యీరాజ్యమును నాశనమొనరింప సమకట్టియున్నారు. వారిలో ముఖ్యుఁడు మియార్ మంజూయని మీ కెల్లరకుఁ దెలిసియేయుండును. తరతరములనుండియు నీపట్టణము నేలుచుండిన నైజాంశాహీవారి వంశమును నాశనముఁ జేయఁ దలచి యీదుర్మార్గుఁ డెవరినో యొకయధముని నైజాంశాహీ వంశములోనివాఁడనియు, వానికే గొప్పహక్కు గలదనియు వాదించి, పరరాజగు యక్బరు చక్రవర్తిని సహాయమునకుఁ బిల్చినాఁడట. సభ్యులారా! జయచంద్రుఁడైకమత్యము లేక పృథ్వీరాజుపైఁ గక్షవహించి పరరాజగు మహమ్మదు గోరీని సహాయమునకుఁ బిలిచి యేమి లాభమును పొందెను? అట్లైయైకమత్యము లేక నాపయిఁ గక్షవహించియున్న మియాఁ మంజూనాశనముకాఁగలఁడు. మీరెంతమాత్రము భయపడవలదు. మనరాజ్యమెప్పటికిని నాశనము కానేరదు. నాకంతమున ప్రాణముండునంతవఱకును, నైజాంశాహవంశము యొక్క రక్తము నానరములఁ బ్రవహించుచున్నంత కాలమును నేనుఱకేను. మొగలాయి సైన్యమును చించి చండాడుటకు నాడుసింగంబువలె నేను సిద్ధముగనున్నాను. మీరు మీశక్తి కొలఁదిఁ బోరాడుఁడు. మీరు మీప్రాణములపయి నించుకైన నాశపడక రాజభక్తి నిచె దజల్లుఁడు. జీవకోటులకు జన్మము గలిగినప్పుడే మరణమునకొకప్పుడులోఁబడవలసినది విధాయకమైయున్నది. మనము నొకదినమున దేహవియోగమును బొందఁగలవారమే. అప్పుడు పుట్టిన పసిగూనలను భూమికర్పించి యముని యాజ్ఞకు లోఁగాడినవారెందఱున్నారు? ఇదంతయు భగవన్మాయ. మఱియు మీరందఱు మీశక్తి కొలఁదిఁ బోరాడి మీశౌర్యమును వెదజల్లుసమయము తటస్థించినది. యుద్ధముఁ జేయలేనివారందఱిచ్చట నే యాగిపొండు. వారిని నేను బలవంత పెట్టను.

పరిధానులారా! మీరందఱును యీదినము మొదలు యుద్ధసన్నాహమును జేయవలయును. కోటగోడలు, బురుజులు మొదలగునవి బాగుచేయవలయును. చందన్ వందన్ లోహగడము మొదలుగాఁగల దుర్గములలోనున్న ఫిరంగులను మనకోటకుఁ జేర్పవలయును. భోజనపదార్థములన్నియు నేఁడే కోటకుఁ జేర్పవలయును. యుద్ధములో గా

యాములు తగిలినవారికి చికిత్సఁజేయుటకై వైద్యులు సిద్ధముగనుండు నట్లాజ్ఞాపింపవలయును. యోధులారా! మీకుఁగడపటి నొకమాట జెప్పెదను మీరందఱును ఐకమత్యముఁగలిగి మీపట్టణమును పరరాజులచేతఁ బడనీయక ధీరులుగఁ బోట్లాడవలయును మఱి జయము గలుగవలయునని సర్వకాలసర్వావస్థలయందును భగవంతుని ప్రార్థించుచుండవలయును. సర్వశక్తిగల భగవంతుడా! దయామయా! నాకు ధైర్యమునిమ్ము. నారాజ్యమునకును, నావంశమునకును కళంకముఁ గలుగఁజేయ కుండునట్లు నన్నాశీర్వదింపుము,, అని తనవాక్యజాలమును ముగించెను

ఇంతదనుకను సభవారందఱును చాందబీబీ తదేకధ్యానముతోఁ జూచుచుండిరి. ఇంటి నడికొప్పుపై విరాజిల్లు పూర్ణశశివలె నాసింహాసనముపై నిరుపమానంబగు యాయింతి సమ్మోహనాకారము భాసిల్లుచుండెను. తేజోవిరాజితములు, నిరుపమాన ప్రతాపములు, వైరికళత్రదాహిణులై మెఱయు నీ ముఖరూపమును సభవారందఱు మొగములఁ బైకెత్తి తదేకవీక్షణములఁ బరికించుచుండిరి. సౌందర్యమయి, అత్యంతమనోహరములయి, ధైర్యసూచకములు, తేజోదీప్యమానములు, యలరారు నాయాకారము దివ్యమగు నానిశ్చలత్వము, అపరిశాంతము సభవారందఱి హృద్భావసాగరమున ముంచివేయుచుండెను. సభలోఁగొందఱు చాందబీబి సాక్షాద్భవానీస్వరూపమని భావించిరి. మఱికొందఱు "మనము పూర్వజన్మమున నెన్ని పుణ్యములఁ జేసినందువలననో యిట్టిశూరవనిత మనయార్యావర్తమున జన్మించి మనరాజ్యమునకే రాణియయ్యెను,, ని చెప్పుకొనిరి. అంతగొంతసేపటికి "రాణిగారికిజయముగుఁగాక, శాశ్వతకీర్తి యామెకు నీలోకమున ఘటిల్లుగాక,, యను ఘోషములు సభయంతయు నిండిపోయెను. పిమ్మట యోధవరులందఱును జయసూచకముగఁ దమశంఖములను బూరించిరి. వెంటనే చాందబీబి మాలికాంబరును వైటఁబెట్టుకొని తనయంతఃపురమునకుఁ బోయెను. సభవారందఱును లేచి రాణీని వేనోళ్ళఁ బొగడుచుఁ దమతమ నివాసంబులకరిగిరి.

## ఇరువదియేడవ ప్రకరణము.

ముస్తఫా షాజీబీబిని దర్శించినపిమ్మట నామెకుగలిగిన సంతోషము వర్ణనాతీతము. మాలికాంబరే ముస్తఫాను కష్టములనుండి దప్పించి తనకుదర్శింపఁజేసినందులకు షాజీబీబి మిక్కిలి సంతుష్టయాయెను. అతనికేమి సహాయమొనర్చుటకును నామె కొఱఁగోచలేదు. ఆమె తనవివాహకాలమున వానికేదోయొక గొప్పపదవ నొసఁగఁదలఁచియుండెను. ప్రస్తుతము రాణిగారికిఁ గలిగిన సంకటములవలన షాజీబీబి వివాహప్రయత్నము మానివేయఁబడినది. యుద్ధానంతరమున ముస్తఫా షాజీబీబీలకు వివాహము జరుగవలసినట్లు మాలికాంబరు యేర్పాటు జేసెను. అందుచే షాజీబీబి తనప్రియుని దర్శనమువలనఁ గలిగిన సుఖమునే కొంతకాలమువఱకు ననుభవింపవలసియుండెను. ఎప్పుడెప్పుడు యుద్ధము ప్రారంభింపఁబడి త్వరలో పరిసమాప్తినొందెదది రాణిగారికి జయము గలుగునాయని యామె వేచియుండెను. చాందబీబికే యుద్ధమునందు తప్పక జయము గలుగగలదని షాజీబీబికి దృఢమయిన నమ్మకముండెను. అందుచే దనవివాహముగూడ మిక్కిలి వైభవముతో జరుగగలదని యామె యువ్విళ్లూరుచుండెను. కష్టములనుండి బ్రతికివచ్చినందులకే సంతసించుచున్న ముస్తఫా షాజీబీబిఁ బెండ్లికై తొందరపడకయున్నను యుద్ధానంతరమున నామెను బెండ్లాడవచ్చునని సంతసించుచు యుద్ధసన్నాహమునకై కొంతపాటుపడుచుండెను.

చాందబీబి సింహాసనమునఁ గూర్చుండియుండెను. హమీదుఖానుఁడు దక్క తక్కిన ప్రధానులందఱును నామె చుట్టూ గూర్చుండియుండిరి.

చాంద — "మాలికాంబరూ! ఇఁక రెండురోజులలోనైన తప్పక యుద్ధము దలపెట్టఁగలము. మీరందఱు సిద్ధముగ నున్నారుగదా?" యనెను.

మాలి — "సిద్ధముగ లేకేమి? కావలసిన పనులన్నియుఁ జక్కగనే నెరవేఱుచున్నవి. బీజపూరు సుల్తానునుండి మరల వర్తమానము లేవియు వచ్చినట్లు లేవు." అనెను.

చాంద — "నేఁడే వర్తమానము వచ్చినది. ఇబ్రహీంఆదిల్ శాహా తనసైన్యముతో వచ్చి మనలను గలుసుకొనునట్లును, అతనికై మనము వేచియుండ నవసరము లేదనియు వర్తమానమును బంపినాఁడు. అతఁడు తప్పక మనలను గలుసుకొనఁ గలఁడ," నెను.

మాలి—"అమ్మా! నాఁటిదినమున నేనుచూచిన మొగలాయి సైన్యమును వర్ణించుటకుఁ దరముగాదు. సైనికభటులందఱు దృఢగాత్రులై శౌర్యచిహ్నములచేఁ దాండవ మాడుచుండిరి. ఏనుఁగులును, గుఱ్ఱములును మిక్కిలి బలిష్ఠములై యిప్పుడే యుద్ధమునకు బూనువానివలె హుంకరించుచుండెనవి. ఫిరంగులును, దుపాకులును, మందుగుండ్లు మొదలగునవి వానికడఁ జెక్కులు దీరెనవి. అయినను మనమిప్పుడు చేయుచున్న హానులు వాటికంటె నినుమడించి యగుచుండుటచే నాకించుకైన భయము లేదు. మనయోధవరులెల్లరు నిప్పటివఱకు నపజయమనువార్త మనచెవిఁబడనీయలేదు. అందుచే మనకేజయము సంప్రాప్తము కాఁగలదు,, అనెను.

చాంద—"ఇంతకంటె రెండురెట్లు మొగలాయి సైన్యము మనపైకి వచ్చినను నేను జంకను. మనసైన్యమంతయు నైకమత్యముగలిగి దేశాభిమానముచేఁ బోరాడిన మనకపజయము కలుగునా? మఱియు బీజపూరు సైన్యములకున్న ధైర్యసాహసములను వేఱుగఁ జెప్పవలయునా? గోలుకొండనుండి వర్తమాన మేమియు రాలేదు. అతఁడు మనకు సాయము చేయునో లేదో తెలియకున్న,, దనెను.

మాలి—"ప్రస్తుతము గోలుకొండ నవాబు మనకు సహాయమునకై వచ్చుటనాకును సందేహముగనే యున్నది. అమ్మా! ఒకటి చెప్పమఱచితి. దక్షిణీతురకలు కొందఱు గొప్పసైన్యములతో మియర్ మజ్‌జానుఁ గలసుకొనవచ్చుచున్నారట. వారినిరానీయక త్రోవలోనే యెదిరించుటకై మనఅబ్దుల్ రహిమానును కొంత గొప్పసైన్యమునుఁ బంపవలయును. లేనిచో మనము వారిని జయించుట దుర్లభము.,, అనెను.

చాంద—"రహిమానూ! నీవిప్పుడే కొంతసేనను దీసుకొని వారినెదురించుటకేగవలయును. మరలత్వరలోవచ్చి మమ్ములను గలసుకొనవలయున,, నిచెప్పెను.

రహిమా—"అమ్మా! నేనుసేనను దీసికొనిపోయెదను గాని నాప్రయత్నములకన్నిటికిని హమీదుఖానుఁడడ్డము వచ్చును. రాచకార్యములోనించుకయైన భాగముగొనక యశ్రద్ధతోనున్నాఁడు. మఱియు నాతఁడప్పుడప్పుడు శత్రుపక్షమువారిని గొనియాడుచు మిమ్ములను దృణీకరించునట్లువింటినని,, చెప్పెను.

చాంద—"నేనును అట్లేవింటిని. అహమ్మదుఖానుని కారాగృహమందుంచినది మొదలు హమీదుఖానుని చర్య యొకవిధముగనున్నది. చక్కఁగానిజమునుబరిశీలింపనిదే మనమేపనిని జేయఁగూడదు.,, అనెను.

మాలిక్—"అమ్మా! అహమ్మదుఖానుఁడు చెరసాలనుండి యెట్లయినతప్పించుకొనిపోవుటకై యనేకసదుపాయములను జూచుకొనుచున్నాఁడట. అపాపి చెఱసాల

నుండి తప్పించుకొని పోయెనేని మనకు దురవస్థ గలుగగలదు. కాఁబట్టి మనమతిజాగరూకతతో నుండవలయును. యుద్ధానంతరమున నాతని మనమెట్లు జేసినను జేయవచ్చును.,, అనెను.

వీరిట్లు మాట్లాడుకొనుచుండ రాణిగారి సేవకుఁడొకఁడరుదెంచి ''అమ్మా! సిద్దీసర్దారులందఱు వారివారి సైన్యములను దీసుకొని వచ్చి హజాఱమున గాచుకొనియున్నార,, ని చెప్పెను. వెంటనే చాందబీబి '' హుసేనూ! నీవీక్షణముననే పోయిసిద్దీసర్దారుల సైన్యములువిడియుటకను కూలప్రదేశంబుల నేర్పాటుచేయుము. (రహిమానువంకఁజూచి) రహిమానూ! నీవు నీపని యందప్రమత్తుఁడై యుండుము. రేపే సేననుదీసుకొని బయలుదేరవలయు,,నని చెప్పి సింహాసనముపైనుండి లేచెను. వెంటనే ప్రధానులందఱును లేచి వారికి నియమింపబడిన కార్యములను జేయుటకై రాణివద్ద శలవుఁ బుచ్చుకొని తమనెలవు కరిగిరి.

---

## ఇరువదియెనిమిదవ ప్రకరణము.

ప్రధానులును, దండనాయకులును యుద్ధసన్నాహములను జేయుచుండిరి సేనకు సౌకర్యములగు పనులన్నియు జేయబడినవి. చాలదినములవఱకు సరిపోయెడునాహారపదార్థములు బండ్లమీద తేఁబడి కోటలోఁ జేర్పబడినవి. సైన్యాధిపతు లందఱు సేనలకుయుద్ధశిక్షను బాగుగ నేర్పించుచుండిరి. ఖడ్గములు, భిండివాలములు, కుఠారములు మొదలగు నాయుధములన్నియు బాగుగబదను బెట్టఁబడుచుఁ గ్రొత్తవి గూడ సిద్ధము జేయబడుచుండెను. యుద్ధమునం దుపయోగపడు గజములు, హయములు, మొదలగువాటికి యజమానులు శిక్షచక్కఁగాఁ గఱపుచుండిరి. సహాయమునకై వచ్చిన క్రొత్తసైనికులకు గుడారములు నాటింపఁబడుచుండెను సేనానాయకులందఱును వారివారి సేనలనుజేర్చుకొని అందులో యుద్ధమునకు అర్హులెవ్వరో యనిపరీక్షించుచుండిరి ఫిరంగులకును, తుపాకులకును గావలసిననాళములు, మందుగుండ్లు మొదలగునవి కోటలోనికిఁజేర్పఁబడుచుండెను. చందన్‌వందన్, లోహగడము మొదలగు దుర్గములనుండి ఫిరంగులన్నియుఁ దేబడికోటలోఁ జేర్పఁబడినవి. సైనికులలోఁ గొందఱుకోట గోడలు, బురుజులుపరిశోధించి శిథిలమైన భాగములను బాగుచేయుచుండిరి.

చదువరులారా! ఈయహమ్మదునగరపుకోట మిక్కిలిప్రసిద్ధమైనది. ఈకోట చతురస్రముగానుండి యుత్తరపు దిక్కున సింహద్వారమును గలిగియుండెను. దీనిచుట్టుకొలత రమారమియెనిమిదిమైళ్ళుండెను. తూర్పుదక్షిణపడమర భాగములలోఁ గచ్చుచెట్లు, బలురక్కస బొమ్మజెముడు చెట్లునట్టనుగా బెరిగి యుండుటచే ముట్టడించుటకువీలు లేకుండెను. ఉత్తరపుతట్టుమాత్రమే యీకోటను ముట్టడించుటకు వీలున్నది. ఈకోటగోడలు నేలమట్టమున నాలుగున్నరగజములవెడల్పును నగ్రమున రెండుగజములవెడల్పును గలిగి నిలువున పదునాలుగడుగుల నెత్తుగలిగి యుండెను. ఈగోడలచుట్టును సదా నీటిచే నింపఁబడిన కందకమొకటిగలదు. ఈకందకము చాల లోతుగలదై యిరువది గజములవెడల్పుగలిగి యుండెను. ఈగోడలకు లోపలభాగమున జుట్టూ ఫిరంగులుంచుటకుగాను పదియడుగుల యెత్తుగల పిట్టగోడయొకటి కట్టబడియుండెను. ఈపిట్టగోడమీద ఫిరంగులనుంచి శత్రువులపై గాల్చుచుందురు. అదుపలనవీటికి సమముగా రెండడుగుల దూరమునకొక్క చిన్నరంధ్రమువంతున కోటగోడలకన్నివైపుల రంధ్రములమర్పఁబడి యుండెను. ఈరంధ్రములన్నియు ఫిరంగులమూతులయొక్క చుట్టుకొలతననుసరించి చేయఁబడియుండెను. ఫిరంగులను గాల్చువీరభటులందఱు పిట్టగోడమీద నిలుచుండి ఫిరంగులను గాల్తురు. మొదటగోడమీద నిలుచుండి తుపాకులతోఁ యుద్ధము చేయువారలలసిపోయినపు డీచిన్నగోడమీదికివచ్చి ఫిరంగీల గాల్చువారిని పైకిఁబంపి వారచట యుద్ధముఁ జేయుచుందురు.

కోటగోడలకు లోపలిభాగమున నొకఫర్లాంగు దూరమున కొక్కొక్కబురుజు గలదు. కొన్నిబురుజులు క్రొత్తగ మరమ్మతు చేయింపఁబడియుండెను. ఈబురుజులలో ముఖ్యముగా యుద్ధమునకుఁ గావలసిన పరికరములన్నియు సిద్ధముగఁ బెట్టఁబడి యుండుటచే సైనికులు సర్వకాల సర్వావస్థలయందీ బురుజులను గనిపెట్టుకొనియుందురు. మఱియుఁ గోటసింహద్వారమున కిరుప్రక్కలను రెండేసిదృఢమయిన బురుజులుగలవు. వీటియందుఁ బూర్వపు నైజాంశాహీవాడెను ఫిరంగులన్నియుఁ బెట్టఁబడియుండెను.

పైఁజెప్పిన సింహద్వారము యింతవిస్తీర్ణము గలదని జెప్పుటకు వీలులేదుగాని యీద్వారమునుండి యవుదాలు గట్టఁబడిన మూఁడుబలిష్ఠములైన యేనుఁగులు బరాబాటకముగ నొకటేకాలము దాటిపోఁగలవు. ద్వారముయొక్క కవాటములు మేలిమయిన యినుముతోఁ జేయఁబడి యతితీక్ష్ణమగు గుబ్బమేకులతోఁ దాపటము జేయఁబడియుండెను. వీటికి బీగములు లోపలిభాగముననే వేయఁబడియుండెను. విశ్వాస

కాతుర్లును, యుద్ధములయం దారితేరినవారును, సదా జాగ్రత్త సేవహించి యుండు వారును నగు ముసలిబంట్లపైఁ జెప్పిన బురుజులలో నెల్లప్పుడును గాచుకొనియుండి సింహద్వారమును గాపాడుచుందురు. ఈవృద్ధరక్షకభటుల కెప్పుడైన సహాయము గావలసియుండిన కోటలోనుండు నితరసైనికభటులు వారికి సహాయము చేయుచుందురు. యుద్ధసమయములలోఁదప్ప నితరకాలములయందుఁ బగటిపూటమాత్రము కోటసింహద్వారము తెరువఁబడియుండును.

—:0:—

## ఇరువదితొమ్మిదవ ప్రకరణము

సూర్యోదయమయినది. అహమ్మదునగర మంతయు నతిసమ్మర్దముగా నుండెను. ఏప్రక్కఁ జూచినను నిటునటు బరుగెత్తువారును, ఒకరితో నొకరు మాట్లాడుకొనువారును, ఏమితోపక వడిగనడచువారును వీథులలో నిండియుండిరి. కొంతమంది స్త్రీలు తమభర్తలు యుద్ధమున నిహతులగుదురేమోయని దుఃఖించుచుండిరి. మఱికొందఱు తమప్రియులకు యుద్ధమునజయము కలుగునట్లు భగవంతుని ప్రార్థించుచుండిరి. కోటముందుభాగమున నున్న రాజవీథియంతయు సేనలచేతనిండి పోయెను. సామంతరాజులచేఁ దీసికొనిరాఁబడిన సైన్యములును, రాణిగారిసైన్యములును సింహద్వారముకడ నిల్చియుండెను. ఒక్కొక్క సేనవద్ద నొక్కొక్క సేనాయకుఁడు ఠీవిగఁ దన హయముపైఁ గూర్చుని సేననంతటినిఁ బరికించుచుండెను.

ఇంతలో రణభేరి మ్రోయింపఁబడినది. దానిని విన్నసైనికులమితోత్సాహులైరి. ధైర్యసూచకముగ శంఖములను, తుతారాలను బూరించిరి. పిమ్మట సైన్యమంతయుఁ గోటఁజేరవలసినట్లుత్తరవాయెను. సేనానాయకులు దమసేనను బారులు దీర్చి కోటలోనికిఁ గొనిపోవుచుండిరి. ఈసేనానాయకు లందఱికిని ప్రధానసేనానాయకుఁడగు మాలికాంబరు ముందునడుచుచుండెను. వీరిట్లుకోట జొచ్చుచుండగనే ప్రళయకాలమునందువలె గగనమండలము బ్రద్దలగునట్లు భేరీనినాదములు రాణిగారిసేనకు వినవచ్చెను. "మురాదు సైన్యము సమీపించుచున్నది. కోటలోనికి త్వరగరండ," ని సేనానాయకులందఱు నేకగ్రీవముగఁ దమసేనల కుత్తరవిచ్చిరి సైన్యమంతయుఁ గోటలోనికేగినది. సింహద్వారపు కవాటములు బంధింపఁబడినవి కోటలోనున్న సై

న్యమంతయు వారివారికి నియమింపఁబడిన స్థలములలో వారునిలుచుండి యుద్ధమునకు సిద్ధపడియుండిరి,

ఇంతలో మురాదు సైన్యము కోటవద్దవచ్చిచేరినది. కోటముట్టడి ప్రారంభమయినది. మురాదుసైన్యములో సగముమంది కోటకుజుట్టునున్న యగడ్తనీఁది గోడలను సమీపించి వాటికి రంధ్రములనుజేయఁ బ్రయత్నించుచుండిరి. క్రిందనున్న సైన్యము గోడలమీఁద నున్నవారిపైఁ దుపాకులను, ఫిరంగులను గాల్చుచుండిరి. వీరిదెబ్బలకుఁ బైనున్నవారింతకైన చలింపలేదు. గోడలపైనున్న రాణిగారిసేన ప్రయోగించు శతఘ్నులయొక్కయుఁ దుపాకులయొక్కయు గుండ్లవలనఁ గ్రిందనున్న వారనేకులు నిహతులగుచుండిరి. ఇట్లుండ మురాదుసేనలోఁ గొంతమంది రాళ్ళను, గుండ్లను, చెట్లకొమ్మలను తీసికొనివచ్చి కందకములను బూడ్చుట కెత్నించుచుండిరి. పైనున్నవారు శత్రువులు జేయుపనుల కనేకవిధములగు విఘ్నములను గలుగఁజేయుచుండిరి మురాదుసేనలోఁ గొంతమంది బాణవర్షముల గురిపించుచు ధీరముగఁ బోట్లాడుచుండిరి. కోటలోని సైనికులలోగూడ చాలమంది నిహతులైరి. వెంటనే చాందబీబి పురుషవేషమునుధరించి కవచమునుదొడిగి, చేతఖడ్గమునుధరించి కోటగోడమీఁద బిఱబిఱ నడుచుచు సైనికులనుఁ బ్రోత్సాహపెట్టుచుండెను. రాణిగారి దర్శనమయిన వెంటనే సైనికులందఱు మిక్కిలి యుత్సాహముతోఁ బోరాడుచుండిరి. కోటగోడలను సమీపించియున్న మురాదు సైన్యము బురుజులను బయటనుండి త్రవ్వి గూడుచేసి యాగూటిలోఁ దుపాకిమందునుంచి దానికి నగ్నిరవలుకొల్ప యత్నించుచుండిరి. వెంటనేచాతుర్యవతియగు చాందబీబి యదిగని యావైపునకుఁ బరుగెత్తి లోపలినుండి బయటవఱకును రంధ్రములను బొడిపించి వారాగూటిలో నుంచుమందు నీవలికిదీయించుచుండెను. మియర్ మంజూ సేనలోననేకులు మురాదుసేనతోఁ గలసి సింహద్వారమును స్వాధీనము జేసుకొని లోపలఁబ్రవేశించుటకుఁ బ్రయత్నించుచుండిరి ఆవైపుననున్న రాణిగారిసైన్యము శత్రువులను లోపలరానీయక హోరాహోరిగఁ బోరాడుచుండిరి. ఇరుపక్షములవారిలో ననేకులుమడిసిరి. సైన్యములోననేకులు చచ్చుటను చాందబీబిచూచి సింహద్వారము కడకువచ్చి శత్రువులపై బాణవర్షము గురియించుచుండెను.

వీరిట్లు రొండొరులతో బోరాడుచున్నప్పుడు వేఱొకసేన రాణిగారికి సహాయమొనర్చుటకరుదెంచి మురాదుసైన్యములోఁ బోరాడమొదలుపెట్టెను. ఈసైన్యమే బీజపూరునుండి వచ్చినక్రొత్త సైన్యము. ఇబ్రహింఆదిల్ శాహా యీసైన్యమునకు నాయకుడు. ఈతనికిక్రింద నితరసేనానాయకులు గూడనుండిరి. బీజపూరుసైన్యమును జూ

డగనే రాణిగారిసేన విజృంభించి పోరాడ మొదలుపెట్టెను. నిముసములోపల రక్తము కాల్వలుగట్టెను. భటులతలలు, కాళ్ళు, చేతులు నెత్తురులో దేలుచుండెను. మత్తకరీంద్రముల కుంభస్థలములు సేనానాయకులయొక్క ఇనుపగద దెబ్బలచేతను ఫిరంగిగుండ్ల దెబ్బలవల్లను బగిలి నేలపైనం బడుచుండెను. కొందఱాశ్వికు లీటెలం గైకొని రౌతులం బొడుచుచుండిరి. మహావీరుల నేత్రములు రక్తసిక్తములై క్రూరాకారములం జేయుచుండెను. కొందఱాయుధములం బారవైచి బ్రిద్దుకొనుచుండిరి. కొందఱు పర్వెత్తుచుండిరి. మఱికొందఱు వాకినిందరుచుండిరి. గ్రీష్మోష్ణముచే సన్నాహము వృద్ధియైనందువల్ల స్మృతితప్పి యనేకులు నాగంతలవారె నేలం బడిపోవుచుండిరి. కోటగోడలపయి నున్నవారు మొగలాయిసైన్యముపై నిప్పులవర్షము గురిపించుచుండిరి. బయటనున్నవారిచేం బ్రయోగింపంబడు ఫిరంగుల నిప్పులు కోటగోడలను బ్రద్దలు చేయుచుండెను. గోడలపయినున్న సైన్యమలసిపోయె . వంగినేచిన్న గోడలపయిం బిరంగులను గాల్చువారు పెద్దగోడలమీదికి వచ్చి తుపాకులతో యుద్ధము జేయ మొదలుపెట్టిరి. వీరు ప్రయోగించు బందూకులగుండ్లన్నియు శత్రుసేనలపయిం బడుచు ననేకమందిని హతము జేయుచుండెను. రాణిదిగని మిక్కిలికోపముతో దనసేనను ధీరముగం బోట్లాడ నాజ్ఞాపించెను. అందఱు నొకటే పెట్టున సింహద్వారముపయిం బడి కవాటములను బ్రద్దలు చేయుచుండిరి. వెనుకనుండు బీజపూరుసైన్యము వీరిప్రయత్నముల నించుకైన కొనసాగింపలేదు. అంతము రాను చాందబీబిపయిం బాణవర్షము గురియం దొడంగెను. ఆమె దానినిలక్ష్యపెట్టక ఒకతూరి బాణములను మఱియొకతూరి తుపాకులగుండ్లను మురాదుపయి విడచుచుండెను. చాందబీబీ శౌర్యాగ్నికి తప్పుకొనలేక మొగలాయిసైన్యము తహతహపడుచుండెను. ఇరుపక్షములలోం బడిపోవుసైనికులను జూడలేకం గాంబోలు సూర్యుం డపరసముద్రమునం గుంకిపోవుచుండెను. చీకట్లు నలుదెసలం గ్రమ్ముకొనెను. ఇరుతెగలవారును నాటిదినమునకు యుద్ధమును నిలిపివేసిరి.

## ముప్పదియవ ప్రకరణము.

మఱునాఁడుదయముననే రణభేరి మ్రోగింపఁబడెను. సైన్యములు కోటను ముట్టడించిరి. ఉఱుములు మెఱుములు పిడుగులతోడి మేఘములవలె నప్పుడు దుపాకులు ప్రయోగింపఁబడినవి. వానివలనం బొడమిన ధూమమంతయు నిరువాగు సైన్యంబులం గప్పివైచెను. బీజపూరు సైన్యములోఁ గొంతభాగము ముందే కోటలోనికి రప్పింపఁబడియుండుటచే రాణిగారిసైన్యము పూర్వముకంటె నిప్పుడత్యుత్సాహంబునఁ బోరాడుచుండిరి. మియర్ మంజూసేన బయట శేషించియుండిన ఇబ్రహీంఆదిల్ శాహా సేనతోఁ బోరాడుచుండెను. మొగలాయి సైన్యము కోటవిధ్వంసముఁజేయ పట్టుపట్టెను. వెంటనే చాందబీబి వారిప్రయత్నమునుగని వారిపయి నగ్నివర్షమును గురియింప వారాప్రయత్నము మానిరి. పిమ్మట మురాదు కోపావేశుఁడై తనశక్తికొలఁదిని రాణిగారిసైన్యములపయిఁ ఫిరంగులను, దుపాకులను గాల్పించెను. చాలసేపిట్లు పోరుఘోరమాయెను. మురాదుసైనికులలో ననేకులు హతులైరి. ఒకక్రొత్తసైన్యము వచ్చి వీరినిప్పుడు గలసికొనెడి. వీరే మియర్ మంజూ సహాయమునకు వచ్చిన దక్షిణీతురకలు. అబ్దుల్ రహిమానుఁడు వీరినిత్రోవలోఁ గలసుకొని తరుమఁగొట్టుటకు వీలులేకపోయెను. ఈతఁడు వచ్చుచున్నాఁడను సంగతి తెలియఁగనే దక్షిణీతురకలు మఱియొకమార్గమున వచ్చి మియర్ మంజూను గలసుకొనిరి. అబ్దుల్ రహిమానుఁడును చేయునదిలేక రాణీగారి సైన్యమును వచ్చిచేరెను.

ఇప్పుడు మియర్ మంజూ యొక్కయు, మురాదుయొక్కయు సైన్యములు ధీరముగఁ బోట్లాడుట కారంభించినవి. యీసేనలలోననేకులు యగడ్తను బూడ్చుటకై వారిశక్తికొలఁదిఁ బ్రయత్నమును జేయుచుఁ గొంతవఱకాకార్యమును సఫలమును జేసిరి. ఇంతలో వారిపైచాందబీబి నిప్పులవర్షమునుగురిపించి తుట్టతుదకు వారినాస్థలమునుండి తఱుమఁగొట్టెను. వెంటనే వారందఱును కోటసింహద్వారమును భేదించుకొని, లోపలఁ బ్రవేశింపనెంచి ఒక్కటేతూరి కవాటములపైఁబడిరి, వారాతలుపులను భేదింపలేకయుండుటను మురాదుగని తనవద్దనున్న ఏనుగులనన్నిటిని వరుసగ నిలువఁబెట్టి కోటతలుపులను దాఁకనియమించెను. అవి యించుకైన చలింపలేదు. ఇనుపగుబ్బలు గజయూథముల మస్తకములలోఁ గ్రుచ్చుకొనుటచే రక్తము ప్రవాహములై పారుచుండెను. అంత మురాదుతనసైన్యమును బురుజులకు నిప్పంటింప నాజ్ఞయిచ్చెను. అంతవారందఱును బురుజులను గాల్పయత్నించుచుండిరి. మాలికాంబరు తనశక్తికొలఁదిని వారితోఁ

బోట్లాడుచుండెను. చాందబీబి కోటగోడలపైనే యుద్ధము జేయుచుండెను. మొగలాయీసైన్యము విజృంభించి పనిజేయుటచే గోటలోని యుత్తరపుతట్టు బురుజులకు నిప్పంటించబడెను. అభాగముననున్న మఱియొక బురుజుగూడ నిప్పంటుకొని రెండుబురుజులును పెనుపెళారావములచేఁ గ్రిందఁబడిపోవుచుండెను. అత్తరి మొగలులు కోటలోఁబ్రవేశింప మొదలుపెట్టుచుండిరి. రాణిగారి సైనికులలో ననేకులు నిరుత్సాహులై పాఱిపోవుచుండిరి. చాందబీబి యీవిపత్కరము జూచి రోషావేశముతో వెనుకకు మఱలు సైనికులను బిలచి “ పిఱికిపందలారా ! యిట్లుభీతులై పరుగిడవచ్చునా ? లెక్కకుమిక్కిలి యెక్కువ యని విఱ్ఱవీగుచున్న మొగలాయీవీరులకు గాఁడించి ఖ్యాతి నహింప బెదరి యీలాగున నిరుత్సాహులగుటకు గారణమేమి ? నాశరీరములోఁ బ్రాణము లుండఁగాఁ బట్టణమును బగవారి చేఁజిక్కనివ్వ,, నని చెప్పుచు చేత ఖడ్గమును ధరించి కూలిన బురుజులవైపునకుఁ బరుగెత్తెను. ఆమెమాటలను విన్నతోడనే వెనుకకుమఱలిన సైన్యము మరలరాణిగారి సేనజేరెను. చాందబీబి మిక్కిలిధీరముగఁ బోట్లాడుచుండెను. రాక్షససంహారకాలమున శక్తిస్వరూపమును గైకొన్న పార్వతీదేవివలె నామెయప్పుడు విజృంభించుచుండెను. చాందబీబియే దేవతయని సైనికులందఱు భావించి ప్రాణములపై నాశ విడిచి పోరాడసాగిరి. మొగలాయి సైన్యమును ధైర్యముగఁ బోట్లాడుచు బురుజులూడిపోయిన మార్గమును ముట్టించ బ్రయత్నసేయుచు దానిగుండ కోటలోనికిం జొరఁబడఁ జూచుచుండిరి. చాందబీబి వారికడ్డముగ నిల్చి కోటలోనికిఁబ్రవేశింప యత్నించు వారలను ఖండఖండములుగ నఱకిపారవేయుచుండెను. ఆమెను మార్కొనుటకు మురాదు చాందబీబియొద్దకు స్వయముగావచ్చెను. కాని యామెరౌద్రాకారమును జూచి మిక్కిలివెఱఁగొంది దూరముపోయియచ్చటనుండి బాణవర్షమును గురిపింపఁదొడగెను ఆమె యాబాణములనన్నిటిని ఖండించుచుండెను. కానియందొకబాణము శిరస్సునగ్రుచ్చుకొనగా నామె యత్యంతక్రోధావిష్టురాలయి యాబాణమును తానే పెఱికివైచి మఱింతరౌద్రముతో యుద్ధముచేయసాగెను. మాలికాంబరును, అదిల్ శాహాయును మియర్ మంజూ హసన్ మియ్యా సేనలతోఁ బోరాడుచుండిరి. ఇబ్రహింఅదిల్ శాహా తనకరవాలంబును గైకొని కదళీకాంతారమును ఛేదించునట్లు మియర్ మంజూ సేనానాయకులందఱను విలుంఠనములుగఁ జేయుచుండెను అంత మియర్ మంజూ రోషకాషాయిత చిత్తుఁడై యిబ్రహింపయిఁ బడి యాతనిఁ జంపుటకుఁ దనకత్తినెత్తెను. ఇంతలోఁ దరుణవయస్కుఁ డగు నొక రాకొమరుఁడు యెచ్చటనుండియో తనగుఱ్ఱమును వాయువేగమునఁ బరుగెత్తించుకొనుచు వచ్చియాపురుషసింహునికిఁ దోడుగమియర్

మంజూపయిఁబడెను. మియర్ మంజూ యిబ్రహింతోఁ బోరాడుటమాని యీవచ్చిన నూతనపురుషునితోఁ బోరాడుచుండెను. వీరిద్దఱికిని పోరుఘోరమాయెను. ఈవచ్చిననూతన పురుషుఁడు ముస్తుఫాయని మియర్ మంజూకుఁ దెలియగానె యాతనికిఁగ్రోధమూరకపొంగివచ్చుచుండెను. ముస్తుఫాయును ఆస్థితిలోనే యుండెను. మియర్ సేనలో ననేకులు మడిసిరి. ముస్తుఫా, మాలికాంబరు, ఆదిల్ శాహాలకుఁ జంకి హతశేషులగుమియర్ మంజూ సైనికులు పరుగెత్తి పోవుచుండిరి. అంత మియర్ మంజూ ముస్తుఫాతోఁ బోరాటను మాని మిగిలియున్న సైన్యమునుదీసుకొని మురాదుకుఁదోడ్పడవచ్చెను. ముస్తుఫా మాలికాంబరులు చాందబీబికిఁ దోడ్పడవచ్చిరి. ఇప్పటివఱకును చాందబీబిసహాయముచే నామె సైన్యము మహానదీప్రవాహమునకుం జంకుగొనని పర్వతములక్రియ సుస్థిరులైనిల్చి యుద్ధమాడుచుండిరి. చాందబీబియు శత్రుసైన్యంబుసొచ్చి తుంగమదువుజొచ్చిన మదేభేంద్రంబు చందమున సైనికులను చించి చెండాడుచుండెను. మురాదుసైనికులలో నొకఁడైనను నామెను సమీపించకయుండెను. మురాదుసైనికులలో ననేకులు మడిసినదేకాక కాళ్ళుచేతులు నఱుకఁబడినవారును కొనయూపిరితోనుండువారును లెక్కకు మిక్కుటమయి యుండిరి. వీరిలోనొకఁడు 'చాందబీబి శౌర్యమును గని "ఆహా! దక్షిణహిందూదేశమున నట్టివీరమాత యిచ్చటను జన్మించియుండలేదు. ఇంతవఱకెన్నఁడైన నీమెవంటి స్త్రీరత్నము లుద్భవించుట యరుదు ఆహా! ఏమి యీమె శౌర్యము! ఎంతపోరినను యీమెకించుకైన నలసటజనింపకయున్నది. కొద్దికాలములోనే శత్రుసైన్యమునంతటిని ధ్వంసము జేసినది. ఇట్టిదేశాభిమానముఁ గలయీ శూరవనిత పవిత్రచరిత్రము లోకమున శాశ్వతముగ నుండుగాక,, యని దనప్రాణములనువదలెను.

పోరాటము జరుగుకొలఁది రెండుపక్షములవారిలో ననేకులుమడిసిరి. కాని మురాదు మియర్ మంజూ సేనలలో మిక్కుటముగఁ జచ్చిరి. అందుచేమురాదు తనకు గెలుపు దొరకుటదుస్తరమని భావించుచుండెను. అయిననతఁడు దీనిని వెలిబుచ్చక మునుపటివలెనే బోరాడుచుండెను. మురాదువలెనే సూర్యుఁడును శౌర్యమునువీడి పశ్చిమశిఖరినారోహింపఁ బోవుచుండెను. కానిమొగలాయి సైన్యము కోటలోని కొక్కయడుగైనను బెట్టఁజాలకుండిరి. ప్రయోజనమేమియుఁ గానరానందున మురాదు యుద్ధము నిలుపుదలచేయునట్లు తనసైన్యాధిపతి కనుజ్ఞయిచ్చెను. రాణిగారి సైన్యములో

ఘోరతరక్రమమీరిన సైనికులు మడిసియున్నందున నాఁటిదినమునకు యుద్ధము నాపివే యవలసినదని చాందబీబి తనసైన్యాధిపతి కాజ్ఞయిచ్చెను. మురాదు మియర్ మంజూ లు శేషించినసైన్యములను దీసికొని తమగుడారముల కరిగిరి.

---

## ముప్పదియొకటవ ప్రకరణము.

గుడారములకేగిన మురాదుసైన్యములో ననేకులు గాయములచే మిక్కిలిబాధపడుచుండిరి. ప్రాణవైద్యులు వారికిఁజికిత్సజేయుచుండిరి. కొంతమంది సైనికులు వంటలువండుచుండిరి. కొంతమందిసేవకులు మురాదునకును, మియర్ మంజూకును ప్రత్యేకముగ భోజనపదార్థములను తయారుచేయుచుండిరి. సైనికులు నివసించియుండిన గుడారముబ్రక్కగనే వేఱొక డేరాయందు మురాదొక కుర్చీపయిఁగూర్చుని యుండెను. అతఁడూరక దేనినో యాలోచించుచుండెను. మియర్ మంజూ మిక్కిలి దీనవదనుఁడై యాతనిప్రక్కన వేఱొక కుర్చీపయిఁగూర్చునియుండెను. అంతమురాదు "మియర్ మంజూ! మనకిఁక జయము దొరకుట దుర్లభమనియే దలఁచెదను. ఇంతటితో సంధిగావించుకొనుట యుచితమని నాయభిప్రాయమనె"ను అందులకుమియర్ "ఇప్పుడు సంధిజేసుకొనుటవలన మనకేమిలాభము? మనయిష్టప్రకారము రాణీయొప్పుకొనునా? ఆమెయొక్క సైన్యములలోఁగూడ ననేకులుమడిసిరి. రాణిగారిసైన్యములకంటె మనసైన్యములే చాలగొప్పవి. అయినను మనసేనలలో ననేకులు మృతిబొందుటవలన నిప్పుడు చాందబీబి కెంతసైన్యముగలదో యంతసేనమనకున్నది. ఇంకొకతూరి కోటనుముట్టడించిచూతము. పిదపమనప్రాప్తి కొలఁదిజరుగఁగల"దనెను. అందులకుమురాదు "ఇంకొకతూరికోటను ముట్టడించిన మనకిప్పుడున్న సైన్యములనుగూడ మనముపోఁగొట్టుకొనగలము. అబ్బా! చాందబీబీశౌర్యమేమని చెప్పఁగలను. అట్టిరణశూరయగు స్త్రీని నేనెచ్చటను జూడలేదు. ఏమియామె శౌర్యము! యుద్ధముప్రారంభింపఁబడినదిమొదలుకొని తుదవఱకు నెవరికిని వెఱువక పోరాడినది! నాబోటివానికి సహితమామె యెదుట నిల్చియుద్ధమొనర్చుటకు గుండియలు లేవు! కాఁబట్టి యిప్పుడెట్లయినను నామెతో సమాధానమొనర్చుకొనవలయును." అనెను అందులకు మియర్ "మనకేదోలాభకరమగునట్లుగదా సమాధానమొనర్చుకొనవలయును. ఇప్పటికిని మనకపజయము కలుగలేదు

గదా! కాఁబట్టి సమాధానములో మన మొనర్చు యేర్పాటుల కామె యొప్పుకొనుననియే నాయభిప్రాయము,, నెను. మురాదు "అమె తప్పక మనయేర్పాటుల కొప్పుకొనును. బీరారుదేశమును మనకిచ్చిన నామెతో యుద్ధమొనర్చుట లేదని యామెకు వర్తమాన మంపెదము. దీనికామె సమ్మతించినచో మనమా దేశమునుఁ జేజిక్కి యచ్చటిజనులను లోఁబరుచుకొని సైన్యమును అభివృద్ధిజేసుకొని మరల మాతండ్రికిఁ గొంతసైన్యమును పంపమని జాబువ్రాసి యాసైన్యముతో మరల యహమ్మదు నగరముపైఁబడి యామెను రాజ్యభ్రష్టగావింతుము. ఇంతకంటె మంచియాలోచన నాకేదియుఁ దోచకున్నద,, నెను. అందులకు మియర్ "మురాదూ! నీ తెలివితేటలకు మిక్కిలి సంతసమాయెను. ఈసమాధానముచే మనము బహదరును కారాగృహమునుండి విడుదల చేయవలసివచ్చును. పిమ్మట చాందబీబి బహదరు పట్టాభిషేక ప్రయత్నములలోను షాజీబీబి ముస్తుఫా వివాహ సన్నాహములోను మునిఁగియుండును. యుద్ధముయొక్క విచారణలు మానివేయును. ఆతరుణమున మనము మఱికొన్ని సేనలతో నహమ్మదునగరముపయిఁ బడవలయును. ఇదియే మంచి యుపాయము,, నెను.

వీరిట్లు మాట్లాడుకొనుచున్న సమయమునందే హసన్‌మియ్యా అచ్చటికరుదెంచెను. మురాదు, మియర్‌మంజూలు సంతోషభావముతో నుండుటను హసన్‌మియ్యా గని తాను చెప్పఁదలచుకొన్న విషయమును వెంటనేవారితోఁ జెప్పఁదలచి "మిత్రులారా! రాణిగారు ప్రస్తుతము యుద్ధమును నిలుపుదలజేసిననే బాగుండునని తలచుచున్నదట. మనంతటమనము మరలకోటను ముట్టడింతుమేని యామెయుద్ధమునకు సిద్ధముగనున్నదని నాయాంతర్యమిత్రుఁడగు హమీదుఖానుఁడు చెప్పినాఁడు. మీయభిప్రాయమేమో నాకుదెలియకున్న ద,, నెను. అంతమురాదు "మిత్రమా! ఇంతవఱకును మేమావిషయమునే యాలోచించుచుంటిమి. ప్రస్తుతముసమాధాన మొనర్చుటయుక్తమని భావించితిమి. (మియర్ వంకఁజూచి) మనమనుకొనినట్లు చాందబీబి మనయేర్పాటునకు ఒప్పుకొనును. కాఁబట్టి యిప్పుడామెకొక జాబువ్రాసి పంపవలయున ని,, చెప్పుచు వెంటనే యొక కాగితమును దీసికొని వారియభిప్రాయముల నన్నఁటిని యందు విశదముగవ్రాసెను. వెంటనేమియర్‌మంజూ యొక సేవకుని బిలఁచి యతనిచేతికొక జాబునొసఁగి "అతిత్వరితముగఁబోయి నీవీలేఖను చాందబీబియొద్దనొసఁగిజవాబును గొనితేవలయున,,ని చెప్పెను. అంత సేవకుఁడు జాబుదీసుకొని మురాదు, మియర్‌మంజూలవద్ద శెలవుఁబుచ్చుకొని గుడారమును వదలి బయటికివచ్చెను. పిమ్మట మియర్ "హసనూ! ఇప్పుడు హమీదుఖానుఁడే మనకు కొంచెము సహాయమొనర్చు

చున్నాఁడు. మిగతవారందఱును నిష్ప్రయోజకులనియే నాయభిప్రాయము,, అనెను. అంత హసను ''కొంచెము సహాయమున కేల ? అతఁడిప్పుడు ఖానుని చెఱనుండి విడిపించుట కెంతో ప్రయత్నించుచున్నాఁడట. మఱియు నాపని పూర్తి కాగానే ప్రజలను, ప్రధానులకును, రాణికిని యాంతర్య కలహములను గలుగఁజేసి వారి యైకమత్యమును నశ్శేటఁ గలుపనెంచి యున్నాఁడట. ఇంతకంటె మనకు వేఱుసహాయము గావలయునా ? మఱియు సుఖాసుఁడు రాణిగారినగరుఁ జేరినది మొదలు యేకారణముననో వారిద్దఱికిని యెడతెగని ప్రేమవాటిల్లినది. అందువలన వారిద్దఱికమీదఁ గొంత సహాయము నొనర్పఁగల,, రనెను. ఈమాటలను విన్నతోడనే మురాదుమిక్కిలి సంతోషించెను. రెండవమారు జఱుగు యుద్ధమునఁ దనకు జయముకలుగఁగలదని యాతఁడు దృఢముగ నమ్మెను.

---

## ముప్పదిరెండవ ప్రకరణము.

సంగరమాపఁబడిన మఱుసటిదినము మరల యుద్ధము ప్రారంభింపఁబడినందువలనఁ బ్రధానులును, దండనాయకులును, రాణీని దర్శించుటకై యామె యంతఃపురమునకు వెళ్ళిరి. చాందబీబి తన సింహాసనముపయిఁ గూర్చుని యుండెను. ఆమెకుఁ బ్రక్కననే ఇబ్రహీం ఆదిల్ శాహాయును, మహమ్మదుసుస్తాయును వీరికిముందు భాగమున మాలికాంబయును, హుసేనుమీర్జాయును గూర్చుని యుండిరి. ప్రధానమంత్రులును, దండనాయకులును శాత్రవ భయంకరియని పేరువడసిన చాందబీబితట్టె చూచుచుండిరి. ఇబ్రహీం ఆదిల్ శాహా మురాదువంకఁ బలుమారు చూచుచు మిక్కిలి చింతాక్రాంతుఁడై యుండెను. పిమ్మటఁజాందబీబి '' ప్రధానులారా ! మీరందఱు మీసేనలను యుద్ధమునఁజక్కఁగ నడిపి శత్రువులతోఁ బోరి పట్టణమును పరరాజుల చేతఁబడనీయకఁ గాపాడినందులకు నేనెంతయు సంతసించుచున్నాను. మఱియు నిప్పుడు మనవద్దగూర్చునియున్న తేజోమూర్తియైన ఇబ్రహీంఆదిల్ శాహా మనకొఱకై మిక్కిలి పాటుపడి మియర్ మంజూసైన్యంబుల యుక్కడంచినందులకై యాతనికి మనమనేకవందనము లాచరించవలయును. మఱియు నాతని పినతండ్రికొమరుఁడైన సుస్తాయును తనశక్తిసామర్థ్యములనుఁ జూపినందులకు నేనుమిక్కిలి సంతోషపడుచున్నా,, ననెను. అంతఇబ్రహీం ''ఆమ్మా ! మనముసుస్తా పడిన కష్టములనుగుఱించి

నాకిదివఱకే మీరు తెలిపియుండిన యుద్ధమునందు మియర్ మంజూను ప్రాణములతో విడిచియుండను. ఆహా! ముస్తఫా యెట్టివిపత్తునకు లోనయ్యెను, మాలికాంబరూ! నేను నీకేమి సహాయమొనర్పఁగల,, ననెను. అంత మాలికాంబరు తనతావునుండి లేచి "మహాప్రభో! నాకు మీరేమియు సహాయమొనర్ప నవసరము లేదు. బీజపూరునుండి మీరిచ్చటికరుదెంచి మాపట్టణమును గాపాడుటకై మీరు మారాణిగారి కొనర్చిన సహాయమే చాలును,, అనెను. అంతఇబ్రహీం "నాయనా! నేనేమిసహాయమొనర్చితిని. ఈజగదేకవీరయైన చాందబీబి లేనిచో మనమిదివఱకహమ్మదునగర రాజ్యమునుండి వెళ్ళవలసినవారమే యైయుందు,, మనెను. మాలికాంబరు "చక్కఁగ వక్కాణించితిరి. మేము యెన్నియో పుణ్యము లొనర్చియుండుటచే నిట్టియప్రతిమ శౌర్యనిధి మాకు రాణియయ్యెను. మఱియు శత్రువులుసహిత మామె ప్రతాపమునకు భయపడి సమీపించి యుద్ధముఁ జేయలేకపోయిరి. పగవారికిభయపడి పరుగెత్తిపోవు సైనికులనందఱిని మరల నొకటిగఁ జేర్చి వారికుత్సాహమును గలుగఁజేసి, శత్రువులనుఁ బట్టణములోనికిఁ జొరనీయక శౌర్యమును వెదఁజల్లుచు లెక్కకుమీరిన మొగలాయిసైన్యములను దునుమాడి మమ్ములను మాపట్టణమునుగాపాడి నేటికిని నైజాంశాహీవారి వంశమే అహమ్మదునగర రాజ్యమును యేలుచున్నదను ఖ్యాతినినిల్పిన యీవీరమాతకు మేమెల్లరము మాకృతజ్ఞతను జూపుటకై "సుల్తానా,, యను బిరుదునొసగుచున్నా.,, మని యప్పుడే నూతనముగఁ దీసికొనిరాఁబడిన యొకవెలలేని ఖడ్గమును మఱియొక కవచమును భక్తితోనామెకు సమర్పించెను. వెంటనే సభాస్థానమంతయుఁ గరతాళములతో "చాందసుల్తానాగారికి జయము గలుగుగాక,, యను వాక్యములతో నిండిపోయెను.

ఈసమయముననేయొక పురుషుఁడు సభలోనికరుదెంచి రాణీగారికి వంగివంగి సలాము లొనర్చి యామెచేతికొక జాబునిచ్చెను. అంతచాందసుల్తానా దానిలోనివిషయములనరయఁగోరి దానిని మాలికాంబరుచేతి కొసఁగెను. మాలికాంబరు జాబునుదీసికొని యీవిధమునఁ జదువసాగెను.

చాందబీబిగారికి,

మేము నీతో యుద్ధముజేయుట మానుకొంటిమి. లేనిపోనికారణములవల్ల కలహమును పెంపఁజేసుకొని సంగరమొనర్చుటచే లెక్కలేనిజనులు నష్టమగుచున్నారుగాని వేఱులాభమేదియుఁ గానరాదు. దేశములనుజయించి మొగలాయి రాజ్యమును వృద్ధిచేయవలెనని మాయభిప్రాయముగాని మీకు వెఱచిపాఱిపోవుటకాదు. మీతోఁడు

జోరలేక యిట్లువ్రాసితిమని తలంచవద్దు. మీక్షేమమునకై మేమిట్లువ్రాసితిమి. మీకు సంబంధించియుండు బీరారు రాజ్యమును మాకిచ్చిన మాదేశమునకు మేము పోయెదము. లేనిచోఁ గయ్యమునకుఁ గాలుఁద్రువ్వియున్నాము. ఏవిషయమును దక్షణమే తెలియపఱచ వలయును.

ఇట్లు,

మురాదు.

ఇట్లు మాలికాంబరు చదివి ముగించి "అమ్మా! మీయభిప్రాయమేమి", యని యడిగెను. అంతచాందబీబి "ప్రస్తుతము మనము సంధియొనర్చుటయే యుక్తము. ఏలనన మనసైన్యములలో మేలైనయోధవరులందఱును నిహతులైరి. శేషించియున్న సైన్యములలో వీరులెవ్వరును గానరారు. జాబువ్రాసిపంపియున్నను గోలుకొండ సైన్యము మన సహాయమునకు రాలేదు. ఇతర క్రొత్తసైన్యములేవియు మనసహాయమునకు వచ్చుటకు సిద్ధపడియుండలేదు. మఱియుఁ బిరంగులకును, తుపాకులకును గావలసిన మందు గుండు సామానులుగూడ కొద్దిగనేయున్నవి. కాఁబట్టి బీరారురాజ్యమును మురాదుకిచ్చి సంధిఁజేసుకొనుటయే మంచి", దని చెప్పెను. మాలికాంబరును, యితరప్రధానులును యందుకుసమ్మతించిరి. పిమ్మట బీరారురాజ్యమును మురాదునకిచ్చునట్లును మియర్ మంజూ బహదరును చెఱనుండి విడిపించవలసినట్లును యేర్పాట్లు గావింపఁబడి యావచ్చిన మనుజుని వశమే పైఁజెప్పఁబడిన విషయములను దెల్పుచు రాణిగారొక జాబును మురాదునకు వ్రాసిపంపిరి.

చాందసుల్తానాచేఁ బంపఁబడిన వర్తమానమునువిన్న మురాదు, మియర్ మంజూల సంతోషము వర్ణనాతీతము. వెంటనేబీరారునకుఁ బోవుటకుఁ బ్రయాణసన్నాహములు గావింపఁబడెను. బహదరును చెఱనుండి విడిపించుటకై మియర్ మంజూ తక్షణమే సేవకులను శివనేరికంపెను. మురాదుతనసైన్యమును దీసుకొని బీరారునకుఁ బ్రయాణమైపోయెను. మురాదు గొప్పసహాయ మొనర్పఁగలఁడని కొండంతయాశతో నున్న మియర్ మంజూ మురాదుననుసరించి బీరారునకుఁ బోయెను. హసన్ మియ్యా శేషించియున్న సైన్యములతో శివనేరి దుర్గమును జేరెను.

*

## ముప్పది మూడవ ప్రకరణము.

బహదరు కారాగృహమునుండి విడిపింపఁబడెను. అతఁడహమ్మదునగరమును జేరినవెంటనే చాందసుల్తానా యాతనికిఁ బట్టాభిషేకముఁ గావింపనెంచి తగుప్రయత్నములను జేయుచుండెను. పట్టాభిషేకముఁ జరుగు దినముననే పాజిబీబి ముస్తుపాలకు వివాహముగూడ జరుగవలసినట్లు యేర్పాటు గావింపఁబడెను. హుసేనుమీర్జా రాణిగారి బంధువులకందఱికిని శుభలేఖలనంపి వచ్చినచుట్టములు విడియుటకై వసతిగనుండు గృహములను ఖాళీచేయుచుండెను. మాలికాంబరును, మాలోజీఖాన్ సులేయును పాజిబీబి వివాహమహోత్సవమునకు వలసినవన్నియు సిద్ధముఁజేయుచుండిరి. ఇతరప్రధానులందఱును పట్టాభిషేక సంభారములఁ గూర్చుచు వారివారికి నియమించిన పనులయందప్రమత్తులై యుండిరి.

తన్మహోత్సవమునకై అహమ్మదునగరము బాగుగనలంకరింపఁబడెను. ఉత్త్యున్నతములై వరుసలుదీరియున్న సౌధపంక్తులకు సున్నము వేయఁబడియుండుటచే వెండికొండలబారును దలఁపుకుఁ దెచ్చుచుండెను. యెచ్చటఁజూచినను పచ్చనియాకుతోరణములు వ్రేలాడగట్టఁబడి యుండెను. మఱియుఁ బ్రతిగృహమువద్దను దీపము లుంచుటకు గాను పెద్దపెద్దగులోబులు వ్రేలాడఁగట్టఁబడి యుండెను. పట్టణములోని జనులెల్లరును యీశోభాయమానమునుజూచి సాక్షాత్ లక్ష్మీదేవి యిచ్చటనివసించుచున్నదోయని భ్రమపడుచుండిరి

ఇఁక రెండు రోజులనాటికిఁ బట్టాభిషేకమును వివాహమును జరుగవలసి యుండెను. ఒకదినమంతయు సన్నాహములచేతనే గడచిపోయెను. తెల్లవాఱినది. ప్రొద్దెక్కుకొలఁదిని పట్టణమంతయు జనసమ్మర్దముగనుండెను. ఎచ్చటఁజూచినను రాణీగారి బంధువుల గుఱ్ఱపుబండ్లే నిండియుండెను. కొంతమందిజనులు నూతనముగ విచ్చేసిన మిత్రులయొక్కయు, బంధువులయొక్కయు క్షేమములను విచారించుచుండిరి. నూతనవస్త్రములను ఆభరణములను ధరించి దాసీజనంబు లీయెడకాయెడకుం బరువెత్తుచుండిరి. హుసేనుమీర్జా రాణిగారిబంధువులను మంగళవాద్యములతో నెదుర్కొని వారినందఱిని బిల్చుకొనిపోయి వారివారికిగా నియమింపఁబడియున్న గృహములలో విడిచిపెట్టుచుండెను. సార్వభౌముఁడగు ముస్తుపాకొసంగు కానుకలగు గజాశ్వరత్నహేమంబులును, కళింగరాష్ట్రమున మాత్రమే దొరకు మేలిమైన దంతపుసామగ్రులను, కలపపుకోళ్ళమంచములును, రత్నఖచితసువర్ణాసనములను, సువర్ణపాత్రలును,

షాజీబీబికి చాందసుల్తానాగారిచ్చు వివిధరత్నాభరణములు, ఫలములు, వస్త్రములు మొదలగు కానుకలను భృత్యులు సిద్ధము చేయుచుండిరి. ఈవిధంబుగఁ బగలంతయు గడచిపోయెను. ఆనాఁటిరాత్రి పట్టణములోని యశేషజనమును, రాణిగారిబంధువులును యెప్పుడెప్పుడు తెల్లవాఱునా యెప్పుడెప్పుడు షాజీబీబివివాహమును, బహదురుపట్టాభిషేకమును కన్నులారఁ జూచెదమాయని వేచియుండిరి.

తెల్లవాఱినది. రాణిగారి నగరంతయు మంగళవాద్యములచే నిండిపోయెను. సభామండపమంతయుఁ జక్కఁగ నలంకరింపఁబడియుండెను. రాణిగారి బంధుమిత్రులును, సకల సామంతరాజులును సభ నలంకరించి యుండిరి. అనుపమోజ్వలరత్న సింహాసనమొకటి వీరి సమీపముననే వేయఁబడియుండెను. సభామండపమునకు ముందుభాగమునఁ జక్కఁగనలంకరింపఁబడిన గుఱ్ఱములును, వీటికి వెనుక బాగుగ శృంగారింపఁబడినయేనుఁగులును బారులుదీరి నిలిచియుండెను. ప్రతియేనుఁగపైనను మావటివాఁడొకఁడు అంకుశమును చేతధరించి ఠీవిగఁ గూర్చునియుండెను. ఈవరుసల కిరుపార్శ్వములను సేవకబృందము నిలిచియుండెను వీరికిఁ బ్రక్కఁగనే మంగళవాద్యము లొనర్చువారు నిలిచియుండిరి.

పిమ్మట చాందసుల్తానా బహదరును జక్కఁగనలంకరించి తనప్రధానమంత్రులతోఁ గూడఁ బిల్చుకొని సభాస్థానమునకరుదెంచెను. వెంటనే యామె ప్రధానులయొక్కయు, సభాసదులయొక్కయు ననుజ్ఞదీసుకొని బహదరును సింహాసనముపైఁ గూర్చుండఁ బెట్టెను. మంగళవాద్యములు మ్రోగుచుండినవి. పిమ్మటచాందసుల్తానా నైజాంశాహీవంశమువారు తరతరములనుండియు ధరించుచున్న కిరీటములనుదీసుకొనిబహదరుశిరస్సుపైనుంచెను. వెంటనేమాలికాంబరు పచ్చలతోఁ దాపఁబడిన పిడిగలయొక్క ఖడ్గమును బహదరుచేతికొసగెను. ఈఖడ్గమును పూర్వపు నైజాంశాహీవారుఁ బట్టాభిషేకకాలమున వాడుచుండిరి. పిమ్మటనబ్దుల్ రహిమానుఁడును, హుసేనుమీర్జాయును శ్వేతాతపత్రంబులంబట్టుకొని బహదరుకు నిరుగడలనిల్చిరి. చాందసుల్తానా తన కోరిక నేటికి ఫలించినందులకు సంతోషించుచుండెను. పిమ్మట మాలికాంబరు రాణిగారి యనుజ్ఞమీఁద సభలోనివారికందఱికిని వారివారికిఁదగినట్లు బహుమతులిచ్చుచుండెను. పట్టాభిషేకము నిర్విఘ్నముగను, మిక్కిలివైభవముగను జరిగినందులకు సభవారందఱు మిక్కిలి సంతోషించిరి.

వెంటనే బహదరు సింహాసనమునుండి లేచెను. సభవారందఱును లేచిరి. పిమ్మట చాందసుల్తానా “ఇప్పుడే షాజీబీబి మస్తుఖానులకు వివాహము జరుగఁబోవుచు

న్నది కాన మీరందఱచ్చటికి విచ్చేయవలయునని సభవారితోఁ జెప్పి ప్రధానమంత్రులతోడను, బహుదరుతోడను వివాహమంటపమున కరుదెంచెను.

ఈ పెండ్లి మండపమునకు మధ్యప్రదేశమున రత్నకంబళ మొకటి పఱచి దానిపై రమణీయములైన దంతపుఁ బనితనము గల యాసనములు వేసియుండిరి. ఈయాసనములపై సామంతరాజులును, ఇతరబంధువులును గూర్చుని సరసముగ సల్లాపించుకొనుచుండిరి. సౌందర్యమున మహాప్రఖ్యాతిని గాంచియున్న లేఁబ్రాయపుఁ జివురుఁబోడులు గుంపులుగుంపులుగా నచటఁ జేరిరి. ఆయువతీ వతంసములలోఁ గొందఱు సంతోషముగ సల్లాపించుచును, కొందఱు గానరసాధిదైవతములవలెఁ బాడుచును, నేత్రపర్వముగ నర్తనములు సలుపుచును, కొందఱు పుష్పములను దీసికొనియొండొరుల కొప్పులలో ముచ్చటగ దురుముచును, కొందఱచ్చట నమర్చియుండిన నిలువుటద్దముల మ్రోల పెయ్యలు దళుకొత్త నిలిచి తదీయానుపమాన సౌందర్యశోభకుఁ దామేయచ్చెరువొందుచుఁ బలువగల వినోదించుచుండిరి. ఇంతలో ముస్తుఫా సర్వాభరణభూషితుఁడై యచ్చటికరుదెంచి ప్రత్యేకముగా నమర్పఁబడియున్న దేదీప్యమానమైన పీఠముపైఁ గూర్చుండెను. ఇంతలో నామండపమునకు మధ్యప్రదేశమున నొక తెరఁ గట్టఁబడెను. మంగళ వాద్యములనినాదములు మిన్నుముట్టుచుండెను. కొందఱు దాసీలరగి షాజిబీబీని జక్కగనలంకరించి వివాహ మండపమునకుఁ బిలుచుకొని వచ్చిరి. తెరకావలిప్రక్కన షాజిబీబియును, యీవలప్రక్కన ముస్తుఫాయును గూర్చుండిరి. పిమ్మట వారి మతగురువగు ఖాజీ కొన్ని మంత్రముల నుచ్చరించుచు వారి మతానుసారముగ వారిరువురికిని బెండ్లిజేయించెను. పిమ్మటషాజిబీబి ముస్తుఫా లొండొరులను వారి మోములను జూచుకొనిరి. వారి యానందమింతయని చెప్పుటకు వీలు లేదు. వివాహము పూర్తియైనది. వెంటనే ముస్తుఫా యొక బంగారు పళ్లెరమునిండా కొన్ని వెండి, బంగారు నాణెములు గలయఁబోసి మాలికాంబరు కడకరుదెంచి "మహానుభావా! మీరు మితిలేని కృపారసమును నాపైఁజిలికి, నాకురానున్న మహాపత్తులన్నిటినిందొలగించి, మేలును గలుగఁజేసి, నాక్షేమములనారసిన మీకిదే నేనొసంగు బహుమాన,, మని చెప్పుచుఁ బళ్లెరమాతనికొసగెను. మాలికాంబరు మహానందముతో దానింగైకొనెను. ముస్తుఫా రానూంబను మరచినవాఁడుకాఁడు. కుటీరమునందు తన్నుమిక్కిలి ప్రేమతోఁగాపాడినందు కాతఁ డామెకు వెలలేని పట్టుపీతాంబరములనొసగెను. చాందసుల్తానాయును తనకును, షాజిబీబీకినియొనర్చిన మితిలేనిసహాయమునకుగాను మాలికాంబరునకు గొప్పవిలువఁగలిగిన వస్త్రములను, యాభరణములను, బహుమతిగనొసఁగెను.

ఇట్లు వివాహము పూర్తియగునప్పటికి మధ్యాహ్నము రెండు ఘంటలాయెను. ప్రధాన మంత్రులును. దండనాయకులును బహదరు ముస్తఫాలకుఁ బట్టణ మంతయు మహోత్సవము జరుపుటకై తగుసన్నాహములను జేయుచుండిరి. చాంద్ సుల్తానా వచ్చిన బంధువుల కందఱికిని భోజనాది సదుపాయములను గావించుచుండెను. బహదరు, ముస్తఫాలయుత్సవములను జూచుటకై పట్టణములోని జనులందఱును వారికిఁ గలపనులను పెందలకడనే పూర్తి చేసుకొనుచుండిరి.

సాయంకాలమాఱుఘంటలుకావచ్చినది. పురమంతెక్కడఁ జూచినను లెక్కలేని గులోబులును, లస్తరు దీపములును వెలుగుచుండెను. ఎచ్చటఁ జూచినను జీవులు గింగురు మనునట్లు మంగళ వాద్యములే మ్రోగుచుండెను. ఇంతలో రాణిగారి దివాణము కడ జనులు గుంపులు గుంపులుగఁ గూడిరి. లెక్కలేనిదివ్విటీలును, మతాబులును వెలిగింపఁ బడినవి. దండనాయకులు చేతులలో బెత్తంబులంబట్టుకొని జనులనీయడ కాయడకుం నెట్టుచుండిరి. పిమ్మటబహదరు పట్టపేనుగపైఁ గట్టఁబడియున్న బంగారు అంబారీలోఁగూర్చుండెను. ఈతనివెనుక పార్శ్వముగ మాలికాంబరు గూర్చుండెను వేఱొక దిగ్గజముపైఁ గట్టఁబడియున్న అంబారీలో ముస్తఫాయును, అతనివెనుక హుసేను మీర్జాయునుగూర్చుండిరి. అబ్దుల్ రహిమానుఁడు వేఱొక యుత్తమ కుంజరమధిరోహించివీరికిఁ బ్రక్కగవచ్చుచుండెను. ఇతరమంత్రులును, దండనాయకులును యుత్తమాశ్వములనెక్కికొని పట్టపేనుగకు ముందు నడచుచుండిరి.

వీరికిముందు భాగమున ప్రఖ్యాతి వహించినమేళగాండ్రు తమవిద్యయందుఁ దమకుఁ గలచాతుర్యము నంతటిని జూపుచుండిరి. వీరికిదగ్గరగనే నాట్యగాన చాతుర్యమునఁ బేరుపొందిన వేశ్యవనితలు నాట్యమునఁ దమకుఁ గలనిపుణత నంతటినిజూపుచుండిరి. వీరిచుట్టును జనులుగుంపులు గుంపులుగఁ గూడి యత్యుల్లాసమునఁ జూచుచుండిరి.

ఇట్లీ యుత్సవము నాలుగువీధులును జరుగునప్పటికి రాత్రిపదునొకండు ఘంటలాయెను. బహదరు ముస్తఫాలు వారియంతఃపురములు బ్రవేశించిరి. పిమ్మట జనులందఱును వారుపొందిన యానందంబునకు సంతసించుచు తమనివాసంబుల కరిగిరి.

—:0:—

ను. దక్షిణీరాజులందఱును యప్పటికి వారికిఁగలిగిన జయమునకు మిక్కిలిసంతోషించిరి. మురాదుబీరారు రాజ్యమునువదలి ఢిల్లీకిఁబోవలయునని వారుయేర్పాటుజేసిరి. పిమ్మట వారందఱు నత్యుత్సాహంబునఁ దమతమరాజ్యంబులం జేఱఁబోయిరి.

---

## ముప్పదియైదవ ప్రకరణము.

కాలమురెక్కలుగల యొకవింతపక్షి అదియొకరికై నిలచియుండదు. దానికి బడలిక లేదు. అదినిద్రాహారములఁగొనక నిరంతరముఁ బ్రయాణముసేయుచునే యుండును. అదితనరెక్కలను విదల్చి పసుగిడుకొలఁది లోకమెన్నో మార్పులనొందుచుండును. ఇట్టిమార్పులలో సంతోషము విచారముగాను విచారముసంతోషముగాను పరిణమించును. కాలముయొక్క వేగము నడ్డగింప నరునకు శక్తి లేదు. మానవునియొక్క అదృష్టా దురదృష్టములవలనఁ గాలముజరుగుకొలఁదిని సుఖదుఃఖములు గలుగుచుండును. శారాజుగ నుండువాఁడుసహిత మొకప్పుడు బిక్షమెత్తుకొనును. బిక్షమెత్తుకొను వాఁడుసహిత మొకప్పుడు రాజై వెలయుచుండును. కాలము క్షణస్వరూపము గలది. క్షణములయొక్క సముదాయమే ఘంటలనియు, ఘంటలయొక్క సముదాయము దినములనియు, దినములయొక్కకూడిక నెలలనియు, నెలలమొత్తమే సంవత్సరములనియు అనేకసంవత్సరముల సంఖ్యయే యుగమనియు మనకుఁ దెలుసును కాఁబట్టి యుగములలోగాని, సంవత్సరములోగాని, మాసములోగాని దినములోగాని, యామములోగాని. గంటలోగాని జరుగుమార్పు క్షణములోజరుగు మార్పులకూడికయే! ఆక్షణములో జరుగు మేలునుగాని కీడునుగాని యెఱుంగుట కాపరమేశ్వరునకుఁ దప్పఁదక్కినవారి కెవ్వరికిని సాధ్యముగాదు. కాఁబట్టి చాందసుల్తానా తనకికగలుగఁబోవు దురవస్థనుగుఱించి తెలుసుకొనలేకయున్నదని వ్రాయుట యొకవింతగాదు.

బహదుదరు పట్టాభిషిక్తుఁడైనను యాతఁడు నామకార్థమునకు మాత్రము రాజుగానుండెనుగాని చాందసుల్తానా మాత్రమే రాజకార్యములనన్నిఁటిని విచారించుకొనుచు సర్వాధికారమును వహించియుండెను. ఆమెకుఁగాలము మాఱినది. ఆమెముఖములోని కాంతిక్రమక్రమముగ తగ్గిపోవుచుండెను. ధైర్యమును తగ్గుచుండెను. ఒక వింతవికారమామెకిప్పుడు జనించినది. ఏదోనొక గొప్పభయమామెకుఁ గలిగినది కా

రణమామెకుఁ దెలియలేదు. ఏమియుఁదోచక నామె సదా మౌనము నేధరించియుండెను. కారణమూహింపఁదలఁచిన ప్రధానులామె నెన్నెట్లో యడిగిరి. వారుసమమైన యుత్తరమునుఁ బొందఁజాలకుండిరి. అదేమి చిత్రమోగాని ప్రధానుల మాటలనుగూడ యామె తృణీకరించుచుండెను. ఈసమయముననే యామెపై గుట్రపన్నుచుండిన అహమ్మదుఖానుఁడు చెఱనుండిఁ దప్పించుకొనెను. ఈవార్తనువిన్న చాందసుల్తానా స్థితి యెట్లుండునో వేఱుగఁ జెప్పవలయునా! కోపభయతరంగములొక్కసారిగ నామెనుముంచివైచెను. ప్రధానులందఱు నేకమై యాతనిని కారాగారమునుండి విడిపించిరని యామెతలంచినది. చెడుకాలము సమీపించినపుడు న్యాయాన్యాయములను, మంచిచెడ్డలను విచారించుట యరుదుగదా!

అహమ్మదుఖానుఁడు చెఱనుండిఁ దప్పించుకొనగానే హమీదుఖానుఁడు వానితోఁ జేరి రాణిగారిని జంపుటకై పన్నుగడలఁ బన్నుచు నగరునకప్పుడప్పుడు మాత్రమే పోవుచుండెను. ఈతఁడు పట్టణములోని ప్రజలనందఱిని రహస్యముగ నొకటిగ జేర్చుకొని వారికందఱికిని దుర్బోధనయొనర్చి తనపక్షము గావించుకొనుచుండెను. అహమ్మదుఖానుఁడు చెఱనుండి తప్పించుకొనినవెనుక నాలోదనామందిరముఁ జేరి యెవ్వరికంటఁ బడకుండెను. హమీదుఖానుఁడు దినదినము జరుగుసంగతుల నాతనితోఁ జెప్పుచు రాణిగారి యభిప్రాయములనన్నిటిని యాతనికిఁ దెల్పుచుండెను.

దక్షిణీరాజుల సహాయమునకై వెళ్ళియుండిన మాలికాంబరు తనసేనతో నహమ్మదునగరమునకు వచ్చిచేరెను. వెంటనేయాతఁడు నగరునకువెళ్ళి రాణీనిదర్శించి "అమ్మా! దక్షిణీరాజులకే జయము చేకూరినదిగాని మనము మఱల మొగలాయిలతోఁ బోరాడవలసియున్నది. యుద్ధమున మురాదునకు గొప్పగాయముఁ దగులుటచే నాతఁడు బీరారులోనే మృతిజెందెను. బర్హాణపురములోనున్న అక్బరుచక్రవర్తికీసంగతి తెలియరాగానే యాతఁడు కోపోద్దీపితుఁడై ముందుగ నహమ్మదునగరముపయిఁ బడి పిమ్మట నితరరాజ్యములవారితోఁ బోరాడనున్నాఁడట. యుద్ధానంతరమున మేమందఱమును బీరారునకు వచ్చియుండగా నచ్చట మాకీసంగతి తెలియవచ్చినది. బీజపూరు, గోలుకొండ నవాబులు మనకుసహాయమొనర్చి అక్బరును తఱుమగొట్టి వారిరాజ్యములనుగాపాడుకొనఁదలఁచినారు. ఆదిల్ శాహా, కుతుబ్ శాహాలు తమసైన్యములనన్నిటిని నతిశీఘ్రముగఁ జేర్చుకొనివచ్చుటకై మొన్ననే వారు వారిపట్టణములఁ జేరినారు. నేఁడో రేపో వారు మనలను దప్పక కలసికొనఁగలరు. మనము జాగుసేయక యుద్ధసన్నాహములను జేయవలయు,, నని చెప్పెను. ఈమాటలనువిన్నతోడనే చాందసుల్తా

నా కేమి చేయుటకును దోచలేదు. వెంటనే యామె "మాలికాంబరూ! ప్రస్తుతమున యుద్ధమన్న నాగుండెయ లవియుచున్నవి. పట్టణములో మనకు సహాయమొనర్చువా రెవ్వ రగపడలేదు. కొన్ని మాసముల క్రిందటనే యుద్ధమాగియున్నందున సైన్యమంత నుఁగా సివడియున్నది. మఱియు ఖానుఁడు చెఱనుండి తప్పించుకొనిపోయి యెవరి సహాయముననో ప్రజలను తనపక్షమునకు లాంగదీసికొనుచున్నట్లున్నది. అదేమి నాగ్రహచారమోగాని మనమంత్రులు సహితము రాచకార్యములందు శ్రద్ధవహించక నామాటను తృణీకరించుచున్నారు" అనెను. మాలికాంబరు "ఏమీ! ఖానుఁడు చెఱనుండి తప్పించుకొనెనా? అదెట్లు తప్పించుకొనెను" అనియడిగెను. అంత రాణిగారు "ఎవరో విశ్వాసఘాతులగువారే వానికిఁ దోడుపడి యుండవలయును. లేనిచో అతఁడెట్లు పారిపోగలఁడు. మఱియుఁ బట్టాభిషేకానంతరము నుండియు నెవరినుపోద్బలనచేతనో నౌకర్లుసహితము నాయాజ్ఞను జక్కఁగ వినునట్లులేదు. ఇందుకుఁ దోడుగ మందుగుండుసామానులు చాలినంతవఱకుఁ గోటలో లేవు. అందుచేఁ బూర్వమువలె నిప్పుడు మనకు జయముదొరకుట దుస్తరముగా నున్నది" యనెను. పిమ్మట మాలికాంబరు "ఆహా! ఏమివిపరీతము రాజ్యముభ్రష్టమైనదని తలఁచిరా యేమి? లేనిచో చెఱనుండి తప్పించుకొని పాఱిపోవువారిని సహితము గనిపెట్టలేని జవానులును, సేనాయకులును, మంత్రులును నుండియేమి లేకయేమి. అమ్మా! యేదియెట్లున్నను మనమిప్పట్టున ధైర్యము వీడరాదు. యుద్ధమొనరించియే తీరవలయును. నేఁడే యుద్ధసన్నాహమున కనుజ్ఞయొసఁగెద" నని చెప్పుచు నామెవద్ద శెలవుఁబుచ్చుకొని తనతావునుండి లేచి పోయెను.

---

## ముప్పదియాఱవ ప్రకరణము.

ఆలోచనామందిరములో వేఱ్వేఱు కుర్చీలపై మియర్ మంజూయును, హసన్ మియాయును గూర్చుని యుండిరి. వారిచెంతనే వేఱొకకుర్చీపై ఖానుఁడు కూర్చుని వారితో నేమేమో మాట్లాడుచుండెను. ఇంతలో నచ్చటికి హమీదుఖానుఁడరుదెంచెను. మియర్ మంజూ యాతనికెదురేగి గౌరవంబుగఁ బిల్చుకొనివచ్చి తన చెంతనున్న కుర్చీపైఁ గూర్చుండఁజేసెను వారికిక్రింది సంభాషణ జరిగెను.

ఖానుఁడు— మియర్ మంజా ! నేనీ హమీదుఖానుని సహాయమువలన చెఱలో నుండి తప్పించుకొని వచ్చి మిమ్ముల నందఱిని జూడఁగలిగితిని. ఈమహానుభావుఁడు లేనిచో నాగతి యేమికావలసి యుండును.

మియర్— హమీదుఖానునికిని, నీకును స్నేహము చేకూరినందునకా భగవంతునికి వేయి నమస్కారములు చేయుచున్నాను. (హమీదుఖానుని వంకఁజూచి) రాణిగారికిని, నీకును యెట్లువిరోధము గలిగినది ?

హమీదు— మావిరోధము యింకను వెల్లడికాలేదు. వారి యభిప్రాయముల గనుగొనుటకింకను నగరునకుఁ బోవుచునేయున్నాను. ఆమెవద్ద నేను మంత్రిగనుండి ఆమె మన్ననను వడయఁగోరి యెన్ని ఘనకార్యములొనర్చినను నాపేరు ముందునకు రాకయుండెను. మఱియు మాలికాంబరు,హుసేను మీర్జా మొదలగువారునన్నామెయెదుట దృణీకరించుచుండిరి. అందువల్ల రాణిగారు నన్నుఁబ్రేమించుటను బొత్తిగ మానివేసినది. అందుచే నామె నెట్లయినఁగడ తేర్చుటకై ఖానుని సహవాసము జేయనారంభించితిని. ఇతఁడు చెఱలోఁబెట్టఁబడగా నే నేనెన్నో పన్నుగడలఁ బన్ని యాతనిం దప్పించితిని. పట్టాభిషేకానంతరము నుండియు, నబ్దుల్ రహిమాను గూడ రాణీని బ్రేమించుట మానివేసినాఁడు. ఆమెయాతనిపైననూయఁ గొనియున్నదట. అతఁడాస్థానమునకుఁగూడ వచ్చుట మానివేసినాఁడు.

మియర్— అట్లయిన నిప్పుడు జరుగఁబోవు యుద్ధమున చాందసుల్తానా సంపూర్ణముగ నోటమింబొందగలదు. అక్బరు తనకుఁగల సైన్యము నంతటిని దీసికొనివచ్చి మనసేనలోఁగలసుకొనెను. రేవుకోటముట్టడి ప్రారంభము కాఁగలదు. ఆహా ! యెన్ని దినములకు మనకోరిక నెఱవేరినది. హమీదూ ! ఇతరులెవరైన యామెకు సహాయమొనర్చుటకు వచ్చుచున్నారా !

హమీదు— బీజపూరు గోలుకొండ నవాబులు వచ్చెదరని మాలికాంబరు మొన్న రాణితోఁజెప్పుచుండెను. కాని పట్టణములోని జనులలోఁగొందఱిని నావలలోవేసుకొంటిని. పట్టాభిషేక కాలమునందును, వివాహ కాలమునందును, తనవీరులకు రాణి గొప్పగ బహుమానము చేయలేదని వారికామెపైఁగోపమును గలిగించి యుద్ధమున వారిని బోట్లాడకుండునట్లు యేర్పాటు జేసితిని. కొందఱువీరులు తమ యుద్యోగములకు రాజీనామా యిచ్చుచున్నారు. మఱికొందఱు అక్బరుపేరును విన్నతోడనే భయపడి 'మేము యుద్ధమునకు వచ్చుటలేద,ని రాణితోఁ దిరుగఁ బడుచుండిరి. మిత్రమా!

ఏది యెట్లున్నను రాజభక్తిగల వీరులామెకుఁ బెక్కుమంది గలరు. వారుమాత్రముకత్తిఁగట్టి యుద్ధమునకు సిద్ధపడియున్నారు.

మియర్—హమీదా! ఎంతమంది వీరులామెతోఁ జేరకున్నను మొగలాయివీరులను నుగ్గునుగ్గుచేయుశక్తి యామెకొక్కతెకు మాత్రము కలదు. ఆమెయెదుటికిఁ బోవలయునన్న నాబోటివానికి సహితము గుండియలు చాలవు.

హమీదు—మిత్రమా! అక్బరుచక్రవర్తి యామెకించుకైన భయపడువాఁడు కాఁడు. అతఁడు పెక్కుశూరవరులతోఁ బోరి గెలుపొంది బిరుదులుపొందిన మహాబలుఁడు అతఁ డేయుద్ధమునఁగాని యిప్పటికపజయ మొందినదిలేదు. అహమ్మదు నగరరాజ్యము తప్పక మనపాలఁబడఁగలదు.

మియర్—బీజపూరు, గోలుకొండ సహాయమువల్లను, మాలికాంబరు ధీరత్వముచేతను, రాణిగారి శౌర్య సాహసాదులచేతను, మనకుఁ బట్టణము వశముకాని చో మనమేమిచేయ వలయును? అహమ్మదునగర రాజ్యము నంతమొందింప నింక నవకాశముండదు. కాఁబట్టి త్రికాలములందును యామెను గాపాడు ప్రధానులు సహితమామెను తిరస్కరించియుండుటచే మనమామెనుసులభముగఁగడతేర్పఁగలము. పిమ్మట పట్టణమతిసులభముగ మనచేతఁబడఁగలదు.

హమీదు—ప్రస్తుతము యుద్ధము జరుగనిమ్ము. యుద్ధములోఁ గొంతమందివీరులుమృతిబొందఁగలరు ఆమెశక్తియుఁగొంత తగ్గగలదు. అప్పటికిని మనకపజయమే కలుగనున్న నామెనెట్లయినఁ గడతేర్చి పట్టణమును స్వాధీనము జేసుకొందము.

మియర్—నీయుక్తి యుక్తముగానేయున్నది. నేనిప్పుడేపోయి అక్బరునుగలుసుకొని రేపటిదినముననే కోటను ముట్టడింతుము. నీవుపోయి జనులకుఁగావలసిన దుర్బోధనలొనర్చి, రాణీకించుకైన సహాయమొనర్పకుండఁ జేయుము.

ఇట్లుపలికి మియర్ మంజూ తనతావునుండి లేచిపోయెను. హమీదుఖానుఁడు హసన్ మియ్యాతోను, ఖానునితోను కొన్నిరహస్యములనుజెప్పి తనతావునుండి లేచి పోయెను.

## ముప్పదియేడవ ప్రకరణము.

మఱునాఁ డుదయంబున భానుఁడుదయాద్రి నలంకరించునప్పటికి రాణీగారిసైన్యంబులు ప్రకాశమానంబులగు కత్తులంబులం దాల్చి తళతళలాడుచు బాలభాస్కర లేతకిరణ ప్రసారంబుచే మెఱుంగులీను వాలాద్యాయుధంబులతో బారుదీరి కోట యెదుట నిలిచియుండిరి. దుర్నివారంబులగు గజయూధముల కంచుగంటలు ఖంగుఖంగు మనుచుండెను. యుద్ధవీరుల హాహాకారావంబులును, యుద్ధమునందుత్సాహముగల గుఱ్ఱపుగిట్టలయొక్క చటచట శబ్దంబులును మిన్నుముట్టుచుండెను. కొంతమందివీరమాతలు తమకుమారులకు జయముగలుగునట్లాశీర్వదించుచుండిరి. ఆవీరులును విరోధిసైన్యములతోఁ బోరి గెల్పొంది చక్రవర్తినిఁ బ్రాణంబులతోఁ బట్టుకొని తెచ్చియిచ్చుటో, లేక యుద్ధరంగమునఁ బ్రాణంబులవిడిచి వీరస్వర్గమునుఁ బొందుటో కావింతుమని వారిమాతలకు నిశ్చయముగాను, త్రికరణశుద్ధిగాను వాగ్దత్తము గావించుచుండిరి. మఱికొందఱు "అబ్బా! పూర్వముకంటెనిప్పుడు సైన్యములు చాలతక్కువ. జయము దొరకుట దుస్తరమని నిరుత్సాహపడుచుండిరి. అధైర్యపడినవారిని మఱికొందఱు ప్రోత్సాహ పెట్టుచుండిరి. ఇట్లుండ నక్బరుసైన్యము కోటనుసమీపించుచున్నదని సేనానాయకులు దమసేనను గోటలోనికినడిపిరి. మాలికాంబరును, హుసేనుమీర్జాయును కోటలోనున్న ప్రత్యేకసైన్యముల కధిపతులైయుండిరి. అబ్దుల్ రహిమానుఁడు యుద్ధముచేయుట కిచ్చలేనివాఁడై దేహముచాలజబ్బుగనున్నదని మిషపెట్టి యుద్ధమునకురాక నిల్చిపోయెను.

ఇట్లుండ నక్బరు తనసైన్యమును దీసికొనివచ్చి కోటనుముట్టడివేసెను. లోపలనున్న రాణిగారి సైన్యములు చెలరేగి యెడతెరపిలేకుండ ఫిరంగులను, బాణములను శత్రువులపైఁ బ్రయోగించుచుండిరి. మొగలాయిసైన్యము మిక్కిలిధీరముగఁ బోట్లాడుచు కోటలోనిసైనికుల ననేకులను యమపురికంపుచుండిరి. కోటలోనున్నవారును మాలికాంబరు సహాయమువలన ఫిరంగులను, తుపాకులనుఁ బ్రయోగించుచు ననేకులను నాశనము చేయుచుండిరి. ఇట్లువిధివిరామములేకుండ వచ్చుచున్న బందూకుల గుండ్లవలన పెక్కుమందిచచ్చుట నవలోకించి అక్బరుతనసైన్యమును ముందునకు నడిపించి ఫిరంగులను బెట్టించి కోటద్వారములఁ బగులగొట్టించుచుండెను. ఒకొక్కక్క ఫిరంగి దెబ్బకును పిడుగుపడినభంగి గొంతసేపటి వఱకును హోరుమనుమోత మ్రోగుచుండెను గాని తలుపులుమాత్రము స్వాధీనముకాకుండెను. దక్షిణదిశయందున్న సేన కోటగోడలపై

కెక్కి సాహసముచేసి యగాధముగనున్న కందకమును మనుజాశ్వకళేబరములచేఁబూడ్చి గోడలపై కెగబ్రాకి సాగెను. లోపలనున్నవారు శత్రువు లట్లు చేయనీయక నిప్పులవర్షమును గురిపింపఁజొచ్చిరి. వీరిట్లుట నిట్లుపోరాడుచుండ మియర్ మంజూతన సైన్యమును దీసికొని దూర్పుభాగమునను౦ము గోడలనునాశనము జేయుచుండెను. కోటగోడలు బ్రద్దలగునట్లు పిరంగులను గాల్చుచుండెను. అందుచే నాభాగముకొంత ధ్వంసముకాఁజొచ్చెను. ఇట్లుండ నక్బరు సేనానాయకుఁడగు అబుల్ ఫజల్ పడమటిపైపునున్న కోటగోడలయడుగుభాగమున సొరంగమును జేయించి మందుగూరి కాల్పనాజ్ఞ యిచ్చెను. ఈసంగతి లోపలివారుకనుగొని యాప్రక్కకేగి అగ్నివర్షమును గురిపింపఁదొడఁగిరి. ఈతరుణమున నక్బరువద్దనున్న సేనవిజృంభించి ద్వారకపుతలుపులను ఫిరంగి గుండ్లచేఁ బగులగొట్టుచుండిరి మియర్ మంజూసేన బందూకల గుండ్లను దప్పించుకొనుచు ధీరముగఁబోట్లాడుచు గోడలనుబగులగొట్టు చుండిరి. ఇంతలో రాణిగారికి సహాయముగా వచ్చినబీజపూరుసైన్యము మియర్ మంజూసైన్యమును దాకెను. ఇప్పుడీ రెండుసైన్యములకును బోరుఘోరమాయెను. మియర్ మంజూసేన కోటముట్టడిని మాని ఆదిల్ శాహాసైన్యముపైఁ బడెను. ఆదిల్ శాహా తనసైన్యమును బ్రోత్సాహపెట్టుచు దాను ధీరముగఁ బోట్లాడుచుండెను. పిమ్మట మియర్ మంజూ దీర్ఘమగు కరవాలంబును గైకొని ఆదిల్ శాహాను సమీపించి యాతనికంఠమునను గుఱిజూచికొట్టెను ఇబ్రహీందానిం దప్పిచుకొని తోకదొక్కినత్రాచుబాముకైవడి మియర్ మంజూపైఁబడి కంఠమును దెగవేయ తనకత్తిని విసరెను. ఆదెబ్బ కంఠమునకుదప్పి భుజముకడఁదగిలి మెడవరకు దెగెను వెంటనే మియర్ మంజూ దన గుఱ్ఱముపైవ్రాలెను. నెత్తురువెల్లువలై పాఱుచుండెను హసన్ మియ్యా యదిచూచి యాతనిని శత్రువుల చేతులలోఁ జిక్కనీయక దూరమునకుం గొంపోయెను. అంతమియర్ మంజూ కంఠగతప్రాణుఁడై హసన్ మియ్యావంకఁజూచి "నాయనా! నేను పరలోకమునకుఁ బోవుచున్నాను. నీవానీచురాలిని మాత్రము ప్రాణములతోఁ బెట్టవలదు. ఆమెను కడతేర్చి అక్బరుశరణు జొచ్చుము. నీకోరిక సఫలముకాఁగల,, దని దీనస్వరముతోఁ బలికి తనప్రాణములను వదలెను.

ఇట్లుండఁ బడమటి దిశయందలి వారలెట్లో తమపనిని పూర్తి జేసి మందునకు నిప్పంటించగా సంవర్తకాలమందలి పిడుగులవలె భయంకరధ్వానంబులు మిన్నుముట్టలేచి గోడరాళ్ళుకొన్ని గూలెనేగాని పూర్తిగఁబడవయ్యె. అంత మరల గాతములదీసి మందు గూర నారంభించిరి, కోటగోడలీ పర్యాయంబున గూలుననుభయంబున రాం

దసుల్తానా యెచ్చటినుండో యచ్చటికరుదెంచి వారిపైలెక్కలేని శతఘ్నుల గుండ్లను కాల్చుచు శత్రువులను దగ్గరకు రానీయక యుండెను. ద్వారమును భేదించుచుండిన వారు మిక్కిలి విజృంభించి పనిచేయుటవలన ద్వారపుతలుపులలో నొకటి పెళపెళా రావములచేఁ గ్రిందఁబడెను. వెంటనే శత్రువులు కోటలోనికి రాసాగిరి. ఆవార్త విని చాందసుల్తానా తనపనిని హుసేనుమీర్జా కప్పగించి రెండుచేతుల రెండుకత్తులఁ బూని ద్వారముకడకుఁజేకి లెక్కలేని భటులజంపుచు శత్రువులను ద్వారము దాటి యీవలికి రానీయకుండెను. పశ్చిమదిశయందలి వారలు ప్రయత్నముమీఁద గాతములను మందుతో నింపి మరలనగ్నినిడ మొదటివలెనే భీకరధ్వనులుప్పతిలి నేలంతయుఁ గదలి గోడలోని రాళ్ళన్నియు నెక్కడివక్కడ బడిపోసాగెను. శత్రువులాత్రోవను రానుంకింపగనే మాలికాంబరదిగని హుసేనుమీర్జాకు సహాయము జేయుటకరుదెంచి శత్రువులాత్రోవనఁ బట్టణములోనికి రానీయక ధీరముగఁ బోట్లాడుచుండిరి. కోటద్వారములకడ చాందసుల్తానా ధీరముగఁ బోట్లాడుచున్నను అక్బరుచక్రవర్తిసేన లోపలఁ బ్రవేసింపసాగెను. అత్తరిపోరు మహాఘోరమాయెను. తుపాకియనక, కత్తియనక, బాణములనక యిష్టమువచ్చిన యాయుధములతో నందఱుఁ బోరాడసాగిరి. చాందసుల్తానా వీరావేశముతో దేహము తెలియక యొక్కవేటునకే నూర్లకొలఁది మొగలాయి వీరులను క్రిందఁబడవేయుచుండెను. ద్వారమునుండి మొగలాయిలు కోటలోఁ బ్రవేసించిరని మాలికాంబరునకుఁ దెలియుగానే యాతఁడు రాణిగారికి సహాయముజేయుటకై ద్వారముకడ కరుదెంచి ధీగముగఁ బోట్లాడుచుండెను. ఇట్లున్నను రాణిగారిసైన్యములో సగముకంటె నెక్కుడుమంది నిహతులైరి. అందుచే బీజపూరునుండి వచ్చినసైన్యారు లోపలికిఁ గొనిరాఁబడెను. గోలుకొండసైన్యము బయటనుండిన మొగలాయి సేనతోఁ బోట్లాడుచుండెను.

పడమటిదిక్కుననున్న మొగలాయివీరుల నుక్కడంచు హుసేనుమీర్జాకు సాధ్యముగాకపోయెను. వెంటనే యాప్రక్కనున్నవారందఱును చొరవఁజేసికొని లోపలఁ బ్రవేసింపసాగిరి. ద్వారముకడనుండియు ననేకమంది మొగలాయిలు లోపలఁబ్రవేసించుచుండిరి. అందుచేరాణీగారి సైన్యములు ధైర్యముచెడి పాఱిపోవుచుండిరి. చాందసుల్తానా పాఱిపోవువారిని మరలఁబిల్చుచు యుద్ధముజేయ పురికొల్పుచుండెను కాని వినువారెవ్వరును లేకపోయిరి. ధైర్యముగనుండువారు మాత్రము కొద్దిమంది బోరాడుచుండిరి. పిమ్మటచాందసుల్తానా తనవద్దనున్న పిరంగులనన్నిఁటి నొకతూరికాల్పనియోగించెను. మొగలాయీలపిరంగులన్నియుఁ గోటబయట నుండుటచే వారుచే

యున్నదిలేక కత్తులెత్తుకొని పిరంగీలగాల్చువారిపైకి దుమికిరి. వారుపిరంగులను సవరించునప్పటికే లెక్కలేని నిప్పుగుండ్లువారిపైఁబడి యనేకులను వీరస్వర్గమునకంపుచుండెను. ఇట్లుకోటలోనికిఁ జొచ్చినమొగలాయి సైన్యములో మూడుభాగములకన్న నెక్కుడుమంది హతులైరి. వెంటనే యక్బరు బయటనున్న పిరంగీలను కోటలోనికిఁ దెచ్చునట్లాజ్ఞయిచ్చెను. వీరిట్లుజేయుచుండగనే చాందసుల్తానా తనవద్దనున్న పిరంగీలన న్నిఁటిని కోటద్వారమునకు సమ్ముఖఁ బెట్టించి మొగలాయిసేనను కోటలోనికిరానీయక నిప్పుగోళములనువారిపై విసుచుచుండెను. కోటలో శేషించియున్న మొగలాయిసైన్యముతో మాలికాంబరును, ఇబ్రిహింఆదిల్‌శాహాయును బోరుచుండిరి. బయటనుండు మొగలాయిలుగాల్చు పిరంగిగుండ్లు కోటద్వారముయొక్క రెండవతలుపును బ్రద్దలుజేసెను. మరలఁగొంతసైన్యము లోనికిఁ జొచ్చుచుండెను. చాందసుల్తానాకేమియుఁ దోచలేదు. ఎడతెరిపిలేక పిరంగులనుగాల్చెదమని వాటికుపయోగించెడుమందు గుండు మొదలగు సామానంతయు ఖర్చయిపోయినది. మందుమాత్రము కొంచెము మిగిలియుండెను. ఇట్టిమరవస్థలో నామె నేమిచేయఁగలదు. ఆమెకేయుపాయమునుఁ దోచలేదు. ఆలోచనకది తరుణముగాదు శత్రువులు కోటలోనికిఁజొచ్చుచుండిరి. వెంటనే చాందసుల్తానా తనఖజానాలోనున్న రాగినాణెములను, వెండినాణెములను దీసికొనివచ్చునట్లు మాలికాంబరు కాజ్ఞయిచ్చెను. పిమ్మట లెక్కలేనిసంచులు రాగి, వెండినాణెములతో నింపఁబడి తీసికొనిరాఁబడెను. సైనికులు రాగినాణెములను పిరంగులలోఁ బోసి శత్రువులపైఁగాల్చిరి. నిప్పుగుండ్లనే లక్ష్యపెట్టని మొగలాయిలు వీటిఁ సరకుగొనక కోటలోనికివచ్చుచునే యుండిరి. కాల్పఁబడునాణెములన్నియు నిప్పుకణికలవలె శత్రువులపైఁబడుచు ననేకమందిని బాధపెట్టుచుండెను ఎడతెరిపిలేక యీవిధముగ పిరంగులను గాల్చుటవలన రాగినాణెములన్నియు అయిపోయెను. చాందసుల్తానాకిప్పుడు మఱింత వీరావేశము పెచ్చిగెను. వెండినాణెములను సహితము పిరంగులకు వాడవలసినట్లు యామెయుత్తరువుచేసెను. సైనికులందరు వెండినాణెములను శత్రువులపయి విసుచుచుండిరి. ఒక్కపిరంగిలోఁబోసి కాల్పఁబడు నాణెములు పెక్కుశత్రువుల శరీరములలోఁజొచ్చి వారిని బాధించుచుండెను. ఇట్లు పిరంగులన్నియు నీవిధమునగాల్పఁబడినందున శత్రువులించుక జంకుఁగొని కోటలోనికి యడుగుఁబెట్టకుండిరి. ఎవ్వరోతప్పించుకొని కోటలోనికివచ్చిన శత్రువులతోడ చాందసుల్తానా పోరుచు వారిని యమపురి కంపుచుండెను. మరలనక్బరు ప్రోత్సాహముచే శత్రుసైన్యంబులు తండోపతండంబులుగఁ గోటలోనికి రామొదలు పెట్టిరి. మిగిలియున్న రాణిగారి సైన్యములు

పాఱిపోవుటకుఁ బ్రయత్నపడుచుండిరి. చాందసుల్తానా యెంతధీరముగఁ బోట్లాడినను బ్రయోజన మగుపడలేదు. ఆమె యేదో నొకసదుపాయమున మొగలాయీలను సమాధానపెట్టి యుద్ధమాపవలయునని ప్రయత్నపడుచుండెను. ఇట్లుండ నొకసేవకుఁ డక్బరుచక్రవర్తి కడకరుదెంచి "స్వామీ! పడమటిదిక్కునఁ బోరాడుచున్న అబుల్ ఫజలునకు ఫిరంగిగుండు దెబ్బవలన గొప్పగాయము దగిలియున్నది ఆబాధకుఁ దాళఁజాలకున్నాఁడు. మీతో గొన్నిరహస్యములను మాటాడుటకై మిమ్ములనతిశీఘ్రముగ బిల్చుకొనిరమ్మని చెప్పిపంపె,, ననెను. వెంటనే యక్బరు అబుల్ ఫజల్ చెంతకేగి యాతనిఁజూచెను. అతఁడు స్మృతిదప్పిపడియుండెను సైన్యములన్నియు నాతని చుట్టూచేరినవి. ఇంతలో రాజవైద్యులచ్చటికరుదెంచి యాతనిని జక్కఁగఁ బరీక్షించిచూచి యదిప్రాణాపాయమగు దెబ్బకాదనియెంచి యాతనిని గుడారమునకుఁ దీసికొనిపోవ నట్లాజ్ఞాపించిరి. అక్బరు చక్రవర్తి కేమియుఁ దోచక నాటి దినమునకు యుద్ధముచాలించ వలసినదని యాజ్ఞాపించి అబుల్ ఫజలుతోఁ గూడ గుడారమునకు వెళ్ళెను.

---

## ముప్పదియెనిమిదవ ప్రకరణము.

అక్బరుచక్రవర్తి తనగుడారమునకేగినపిదప నారాత్రియంతయు నాతఁడు అబుల్ ఫజల్ వద్దనే గూర్చుండి యాతనికిఁ జేయవలసిన శైత్యోపచారములఁ జేయించుచుండెను. ఇంతలోఁ దెల్లవాఱినది. యుద్ధమునకై అక్బరుసిద్ధపడలేదు. అబుల్ ఫజలు మాత్రము చక్రవర్తిని మరలయుద్ధమాడ పురికొల్పుచుండెను. పిమ్మటనక్బరు "అబుల్ ఫజలూ! నీవోటిమిత్రుఁడును, విద్వాంసుఁడును, లౌకికవ్యవహారదక్షుఁడును నగువానిని మఱియెవరిని నేనుచూచియెఱుగను మీరునాకుజ్ఞానోదయమును గలుగఁజేసినగురువులు, మీయుపదేశమువలననే నాకుసకలమతములయందును సమానభావము గలిగినది. మీరు లేనిదే నాకు లోకమే వలదు. మీకుగాయము తగిలినదని విన్నది మొదలు నాకేపనిజేయుటకును దోచకున్నది. మీకుస్వస్థపడువఱకును నేనుయుద్ధమాడుటలేద,, ని చెప్పెను. అంతనబుల్ ఫజల్ నాయనా! మనమిప్పుడుయుద్ధమును నిలిపితిమేని చాందసుల్తానాకుభయపడి అక్బరుచక్రవర్తి పాఱిపోయెనని లోకులుదలతురు నీవుకలలోనైన యె

ఉగని అపకీర్తిని యిప్పుడు నివారణముగఁ బొందవలయును. మఱియుఁ జాందసుల్తా
నావంటి ధీరురాలు లోకమున నెచ్చటను యగుపడలేదు. అట్టియువతిని మనము లోఁగ
దీసుకొనకుండిన మనరాజ్యమునకే ముప్పువాటిల్లఁగలదు. మఱియుమన ముసుకొనిన
యట్లు మొగలాయి సామ్రాజ్యము దక్కనులో స్థాపింపవీలులేకయుండును. మీ
రు నాకై చింతింపనవసరము లేదు వాండ్రే వారు స్వస్థపడఁగలదు. నిన్నటికంటె నేని
ప్పుడెంతో యారోగ్యముగనున్నాను. నాసహాయమే నీకవసరము లేదు. రాణీకి మం
దుగుండు మొదలగు సామానంతయు ఖర్చయిపోయినది. సైనికులందఱును నిహతులై
రి. సహాయమొనర్చువారెవ్వరును లేరు. జయము మనకు దప్పకఁ గలుగఁగలదు. నిన్న
టిదినమే పట్టణము మనచేతఁ జిక్కియుండవలసినది కాని వృథాగా మీరే యుద్ధము
నాపివేసితిరి. అయినను మించినది లేదు. రేపుదయముననే మనము తప్పక కోటను ముట్ట
డించవలయునని ను. పిమ్మట నక్బరు "మిత్రమా! నీవు చెప్పినట్లే చేసెదను. ఆ స్త్రీ
యిక మనచేతులలోఁ బడినదనియే నీవుభావింపవలయును. అహమ్మదునగరము మ
నచేఁ జిక్కినవెంటనే నాప్రియపుత్రుఁడగు మురాదుమరణమునకు హేతుభూతులై
నబీజపూరు, గోలుకొండనవాబుల పింఛమార్చెదను. రేపుదయమునఁ గోటను ముట్ట
డించుటకుఁ దగుయత్నములను జేయించెద,, నని చెప్పి తనతావునుండి లేచివేఱొక గు
డారమునకుఁ బోయెను. పిమ్మట చక్రవర్తికి భోజనము కాఁబడెను. ఇతరయోధవరు
లందఱుగూడ భుజించిరి. వెంటనే వారు చక్రవర్తి యాజ్ఞను గైకొని యుద్ధసన్నా
హమును జేయుచుండిరి. విడివిడిగఁ బారవేయఁబడియున్న దుపాకులనొకటిగఁ జే
ర్చుచుండిరి. కత్తులకటారులను గడిగి బాగుగఁ బదనుపెట్టుచుండిరి. ఫిరంగులకు వాఁడ
వలసినమందు గుండ్లను సిద్ధము చేయుచుండిరి. గాయపడియున్న గుఱ్ఱములను మరలయు
ద్ధమునఁ బ్రవేశపెట్టుటకై వాటికిఁ దగుచికిత్సలను జేయుచుండిరి. వీరుజేయుసన్నా
హములను జూడలేకఁగాఁబోలు దినకరుఁడు పరసముద్రమునఁ గ్రుంకుచుండెను. కొం
తసేపటికి గాఢాంధకారము జగమంతయు నాక్రమించెను. ఆకసమున మినుకుమినుకు
మని వెలుంగుచున్న నక్షత్రముల కాంతివలన దారిమాత్రము కొంచెముఁ దెలియు
చుండెను.

రాత్రిపదిఘంటలైనది. ఆసమయమున నెవరో ముగ్గురు పట్టణవాసులహమ్మదు
నగరకోటకు దక్షిణమున రెండుమైళ్ళదూరమునుండి వచ్చుచుండిరి. వారికి క్రిందిసం
భాషణజరిగెను.

[illegible]టివా[illegible]—అయ్యలారా! బహదరుకు పట్టాభిషేకమేదినమున జరిగిన

దో కాని యిప్పటినుండియుఁ బట్టణమునకుఁ బూర్వముండిన కళయే మాఱిపోయినది. గుడ్లగూబలుసహితము రాత్రిలలోఁ బట్టణమంతయుఁ జేరియఱచుచున్నవి. ఏదోమట్టుకు గొప్పవిపత్తు జరుగఁగలదు.

రెండవవాఁడు—మిత్రమా! నిన్నటిరేయి మఱియొక గొప్పవింతజరిగినది. పండ్రెండుఘంటలరాత్రిలో నెవరోయొక యౌవనపురుషుఁడొక గుఱ్ఱము నెక్కికొనివచ్చి గొప్పధనవంతులగు వారియిండ్లకడ నిలిచి తానులోనికిఁబోయి అయ్యా! చాందసుల్తానా శౌర్యముగలదైనను అక్బరుచక్రవర్తితోఁ బోరాడలేక బహదరును వెంటఁబెట్టుకొని జున్నరుపట్టణమునకుఁ బాఱిపోవలయుననియున్నది. పట్టణము శత్రువులచేఁజిక్కినేని మీహింసఁజెప్పనక్కఱలేదు. మొగలాయు లతిక్రూరులు. ఇన్నిదినములనుండియు మీరాదుర్మార్గురాలిని నమ్మినందుల కెంతపనియైనదో జూడుడు. ఇప్పటికైన మీరందఱు మాపక్షమునఁజేరుడు. హసన్‌మియ్యాకైనను మీరుసహాయము జేయఁదోడ్పడుడు. రాజ్యము మొగలులచేతిలోఁ బడకుండ నేనుయుక్తి జేసెదనని చెప్పెను. ఆమనుష్యుఁడెవఁడైనది నాకు దెలియదు.

మూఁడవవాఁడు—(దుఃఖముతో)నాయనా! ఎవరో యననేల? ఆదుర్మార్గుఁడగు హమీదాఖానుఁడేగదా సైనికులకును, చాందసుల్తానాకును లేనిపోని మిషలు పెట్టి వారికుండిన ఐకమత్యమును చెరిపివేసినది. మఱియు నాసీదుఁడేఖానుని చెఱనుండిదొంగతనముగ వదలిపెట్టినది. షీహమీదుఖానుఁడును, అహమ్మదుఖానుఁడును కలసిరాణిని యెప్పుడెప్పుడు చంపుదుమాయని వేచియున్నారు. మఱియు నాదుర్మార్గుఁడే అబ్దుల్ రహిమానుని కుట్రకు ద్రవ్యము వేసికొని రాణికి విరోధినిగఁజేసెను. ఇట్టివారమ్మను నగరమునున్న రాజ్యము నశించునే!

మొదటివాఁడు——అన్నలారా! ఇప్పుడక్బరేమిచేయ నున్నాఁడు.

రెండవవాఁడు—అక్బరు యుద్ధమునకు సిద్ధముగనున్నాఁడు. రేపుదయమున నే కోటను ముట్టడింపగలఁడు. ఒకవేళ చాందసుల్తానా సంధిజేసుకొనుటకు ప్రయత్నించినను అక్బరందులకొప్పుకొనఁడు.

మొదటివాఁడు—చాందసుల్తానా యెన్నటికిని సంధిజేసుకొనదు. ఆమెప్రాణమున్నంతవఱకుఁ బోట్లాడియే తీరును. ఆమెవంటిధీరురాలీప్రపంచమున నెవరైనను న్నారా? ఏమిఆవీరరసము! ఆశౌర్యము! నిన్నటిరోజున నక్బరు సహితమామెపరాక్రమమును జూచిమిక్కిలి యాశ్చర్యపడెను. అట్టితేజోనిధి మొగలాయిలకు వెఱచిపాఱిపోవునా?

మూఁడవవాఁడు—పాఱిపోవక యేమిచేయఁగలదు. ఎంతశౌర్యనిధియైనను ఒక్కతె వేలకొలది సైనికులతోఁ బోరఁగలదా? ఇన్నిటికిని గారణభూతుఁడగు హమీదుఖానుఁడు ప్రజలను మంత్రులను తనవలలోఁ వేసుకొని రాజ్యమును చెఱచినాఁడు. మాలికాంబరొక్కఁడే యామెకిప్పుడు బాసటగనున్నాఁడు. ఇప్పుడు వారిద్దఱంతఃపురమున నేమిమాటలాడుకొన్నను హమీదుఖానుఁడెట్లో గనిపెట్టి యావార్తల నన్నిఁటిని ప్రజలకును, తనస్నేహితుఁడగు హసన్‌మియ్యాకును జెప్పుచున్నాఁడు.

మొదటివాఁడు—సాయనా! ఆదుర్మార్గుఁడగు మియర్‌మంజూ గతించినను హసన్‌మియ్యాకింకను అహమ్మదును రాజుగాఁజేయుపిచ్చివదలలేదా?

రెండవవాఁడు—వదలలేదనియా? అయ్యో! ఇప్పుడది మెండయినది. మియర్ మృతిబొందునప్పుడు హసన్‌మియ్యానుబిలిచి "మిత్రమా! ఆదుర్మార్గురాలిని మాత్రము ప్రాణములతోఁ బెట్టవద్దు. ఆమెనుచంపి నీవుఅక్బరుశరణు జొచ్చుము. అహమ్మదు రాజుకాఁగలఁడని,, చెప్పెను. అప్పటినుండియు హసన్‌మియ్యా మిక్కిలి వినయముతో నక్బరును గొల్చుచున్నాఁడు మఱియుఁ జాందసుల్తానాను క్రూరముగ వధించుటకై యెన్నో పన్నుగడలఁ బన్నుచున్నాడట.

మఱియు నిన్నటిరాత్రి తౌనుగ్రామములోఁ జాటించిన విషయములను వినినది మొదలు దక్షిణీ తురకలందఱును హమీదుఖానుని జేరినారు. చాందసుల్తానా ప్రాణములను తీయుటకై వారతిప్రయత్నమున నున్నారు.

మూఁడవవాఁడు—కటా! యెట్టిమాటను వినవలసివచ్చెను. ఏవీరవనిత తననిరుపమాన పరాక్రమంబున శాత్రవభయంకరియని పేరువడసెనో! ఏపరాక్రమురాలు ఆదిల్‌శాహీ వంశమును గాపాడి కీర్తి వహించెనో! ఏధీర అహమ్మదునగరభీరాపు దేశములందు సమస్త శాత్రవ వర్గప్రముఖుల గర్వంబును శృంగభంగంబొనరించెనో! ఏమహాపతివ్రత మురాదు, మియర్ మంజూ సైన్యంబుల ననన్య సామాన్యంబుల నుగ్గునుగ్గుగ జేసెనో! ఏయువతీలలామ తనకుఁగల పరాక్రమంబున సుల్తానాయను బిరుదును పొందెనో! అట్టిజగదేక వీరమాతయగు చాందసుల్తానా నేడన్యాయముగ నీక్రూరాత్ములగుదక్షిణీతురకలచేతఁ బడుచున్నదా? కట్టడి దైవమా! నీకట్టివనితపై నేలదయరాకున్నదో తెలియకున్నది. సన్మార్గప్రవర్తకులైన పరాక్రమవంతులను భూమిమీఁద నిలుపుటకు నీకుమనస్సు రాకున్నదిగాఁబోలు! అయ్యో! దైవము నేలదూరవలయును. ఎవరి కర్మను వారనుభవించియే తీరవలయును.

మొదటివాఁడు — మిత్రులారా! ఆవంకఁజూడుఁడు ఆచెట్లగుంపులలోనేవో రెం డుమూఁడు దీపములు వెలుగుచున్నట్లున్నవి. ఈయర్ధరాత్రియందు నచ్చట దీపములు వెలుగుటకుఁ గారణమేమి? మనమచ్చటికి వెళ్ళి దానిం బరీక్షింప వలయును.

రెండవవాఁడు — మిత్రమా! మనకు వాటితోఁ బనియేమి? అచ్చటికి మనముపోఁ గూడదు. మనదారిని మనము వెళ్లుదమురమ్ము.

మూఁడవవాఁడు — నీవు భయపడితివా? అట్లయిన మనము వాటిచెంతకేగక దూరమునుండియే జూచెదమురమ్ము. ఆవంకనడుతుము

వీరిట్లుమాట్లాడుకొనుచు దీపములు వెలుగుచున్న ప్రక్కకునడుచుచుండిరి. ఆదీ పములున్న స్థలమునకొక యరఫర్లాంగు దూరమున వీరునిల్చిపోయిరి. పదిమంది ధూలకా యులగు వారచ్చట గుంపుగగూడి యుండుటను వీరు చూచిరి. ఆగుంపులోని వాఁడొ కఁడైనను యీమువ్వురిని జూడలేదు. అందుచేనామువ్వురు మనుజులును చెంతనున్న చె ట్లలోదాఁగి వారుచేయుకృత్యములను జూచుచుండిరి. ఇంతలోనెవరో యిద్దఱుమనుజు లు సారాయితో నింపఁబడిన రెండుపెద్దజాడీలను మోసుకొనివచ్చి యాగుంపునద్ద జేర్చి రి. వెంటనే వారందఱక్కడనున్న చిన్నపాత్రలలోనికి సారాయమును వంచుకొని త్రాగుటకారంభించిరి. కొన్నినిమిషములలోనే జాడీలన్నియుఁ గాళీచేయఁబడెను. సా రాయమును త్రాగిన మత్తుచే నాలుగురైదుగురు క్రిందఁబడి దొర్లుచుండిరి. మఱికొం దఱు వారికత్తులనెత్తుకొని చంపుటకు వాటినిజూచుచు కత్తులను విసరుచుండిరి.

మఱికొందఱు "ఆస్త్రీని చంపుటకు మేమే చాలుదుము. మీరందఱక్కఱలే దు"ని చెప్పుచుండిరి. వీరిట్లొకరితోనొకరు మాట్లాడుకొనుచుండ మఱియొకదీర్ఘకా యుఁడచ్చటకరుదెంచి ఓయీ! ఇంకామీరిక్కడనే జాగుచేయుచున్నారా? నంకురం డు. హామదుఖానుఁడును సిద్ధముగనున్నాఁడు. ఇదే మంచితరుణమని మిమ్ముల నంద ఱిని బిలుచుకొనివచ్చుటకు నన్నంపినాఁడు. త్వరగా బయలుదేరుఁడని యచ్చటనున్న వా రిని తొందరపెట్టెను. చదువరులారా! ప్రథమమునుండియు రాణీని జెఱుపఁదలఁచిన అహమ్మదుఖానుఁడే యిప్పుడు వచ్చిననూతనపురుషుఁడు.

ఖానుని మాటలను విన్నయీ దుష్టగ్రామకూటము వెంటనేలేచి పట్టణమువైపు నడచుచుండిరి. వారుకొంతమార్గము నడచిపోగానే చెట్లచాటున దాఁగియుండిన ము వ్వురుబాటసారులును లేచిరి. అంతవారిలో నొకఁడు మిత్రమా? నాకుభయమగుచు న్నది. కడపటివచ్చిన మనుజుఁడు ఖానువలె నున్నాఁడు. వీరేదో ఘోరకృత్య ముఁ జేయబూనినట్లున్నది,, అనెను.

మఱియొకఁడు—ఖానుఁడే. అందుకు సందేహములేదు. వీరీరాత్రికే రాణీని గుదముట్టింతురేమో ! లేక మఱేపనికైన వీరుపోవుచున్నారా ?,, అనెను.

వేఱొకఁడు—“నాయనా ! అంతకంటె ముఖ్యమయిన కార్యము వారికి మఱియొకటికలదా ? ఆహా ! దైవము నేమనవలయును ? నేటితో నహమ్మదునగరరాజ్య మంతమొందుచున్నదిగదా ! ఇంకమనమెట్టి కష్టములకుఁ బాల్పడవలసియున్నదో భగవంతుని కెఱుక,, యని జెప్పుచు పిమ్మటవారు ముగ్గురును గలసి పట్టణమువైపు నడచిపోయిరి.

—:0:—

## ముప్పదితొమ్మిదవ ప్రకరణము.

ప్రపంచంబునఁ బుట్టినమనుజులకెల్లనుఁ గష్టానంతరమున సుఖంబులును, సుఖానంతరమునఁ గష్టంబులునుఁ గలుగుచుండును. అవ్విధంబుననే కలిమిలేములును, దుఃఖసంతసంబులును సమానముగ మానవునికిఁ గల్గుచుండును. లోకమున నుండువారు సదాసంతోషమునే కోరుచుందురుగాని దుఃఖము నెవ్వరుకోరరు. దుఃఖము లన్నిటిలోనికి మనుష్యునకి ప్రాణవియోగంబు దుఃఖతమమైనది. అట్టివిపద్దశ గలిగినపుడు మానవుఁడేమిచేయుటకును దోపక తానదివఱకుఁ జేసియుండిన పాపములను దలంచి దుఃఖించుచుండును.

చదువరులారా! మనకథానాయిక యగు చాందసుల్తానా కిట్టిదుఃఖకరమయిన మరణము సంభవింపఁ బోవుచున్నదని వ్రాయుటకు నాలేఖినియించుకైన జరుగకున్నది. కాని విధిలేదు. నాపేనాను బ్రోత్సాహపెట్టియే తీరవలయును. విధివంశంబును దప్పింప నెవరికిని సాధ్యముగాదు ప్రపంచమునఁ బుట్టిన మనుజులకెల్లను “జాతస్య మరణంధ్రువ,, మ్మను న్యాయరీతిగ మరణము సహజమయి యున్నది. ఇదివిధివ్రాతననుసరించియే నరుఁడెంతకాలము జీవింపవలయునో యంతవఱకేజీవించి పిమ్మటమరణమొందును. మరణముపలుతెఱంగుల గల్గుచుండును. “నిందలేనిదే బొందపోద,, ను సామెతచొప్పున మృత్యువనేకవిధముల తనపనిని జేయుచుండును. అదికొన్నిసమయములలో ఘోరమృగ సర్పవృశ్చికరోగ రూపంబులను గొన్నిసమయములలో ఘోరకృత్యములొనరించువారి హృదయంబులంజొచ్చి వారిచేఁ దాఁజేయఁబూనుకొనిన కార్య

ములంజేయించుచు మానవులను మింగుచుండును గాని మరణంబునకవి కారణంబులు గావు. ఆయువు గలవారినిం జంపువారును, బరిమితిలేనివారిం బ్రతికించువారును గలరా ? అందుచే నాయువుదీరినవారే దైవఘటనవలన నిందుఁబ్రవేశించి చావునొందుచుందురు.

పాఠకులారా, మృత్యుదేవత చాందసుల్తానాను సమీపించుచున్నది. ఆమెకది తెలియదు. ఆమెయంతఃపురమున నొంటరిగ మంచముపైఁ బరుండియుండెను. ఈమె పరుండి యుండుగదికిఁ బ్రక్కనే వేఱొకగదిలో మాలికాంబరు పరుండియుండెను. ఈతఁడొక ఘంటకాలమునకు ముందు రాణిగారితో యుద్ధవిషయములను గుఱించి మాటలాడుచునుండి, యిప్పుడే తనగదిలోనికిఁ బోయిపరుండి యుండెను ఎంతో ప్రయత్నముమీఁద నాతఁడించుక నిద్రించుటకారంభించెను. మాలికాంబరు తనగదికి వెళ్లినది మొదలు చాందసుల్తానాకేదియుఁ దోఁచలేదు. నిద్రించుటకెంతఁ బ్రయత్నించినను నిద్దురరాలేదు. అప్పటికిదాదాపుగా రాత్రి రెండుఘంటలు కావచ్చుచుండెను. స్వస్థతగఁ బడకమీఁదఁ బరుండుటకు రాణికిమనస్సుపోలేదు. అందుచే నామె లేచి కూర్చుండి యేమేమో యాలోచించుచుండెను. వెంటనే పదిమందిస్థూలకాయులామె పడకగదివద్దకువచ్చి నిల్చిరి వీరేపైఁ బ్రకరణమునఁ జెప్పఁబడిన ద్రోహులగు దక్షిణీతురకలు హసన్ మియ్యా వీరికినాయకుఁడై గదికిముందు భాగమున నిల్చియుండెను. వీరిచ్చట చేరిననిమిషమునకే గదితలుపు గుభాలుమని తెఱువఁబడెను. హసన్ మియ్యాయును మరిద్దఱు మనుజులును గదిఁజొచ్చిరి. వీరిఁజూడగనే చాందసుల్తానాకు దేహమాద్యంతము కంపమొందసాగెను. నోటమాటరాలేదు. ఏమిజేయుటకును దోఁచలేదు. చేతనొకకత్తియైనను లేదు. ఇట్టిదురవస్థలోఁ జిక్కుకొని యామెమిక్కిలి పరితపించుచుండెను. అయినను తనకుఁగలశక్తిచే నామె పదినిముసముల కాలమువఱకు నాకూ్రరులచేతఁ బడకుండ తప్పించుకొనుచుండెను. కాని వెంటనేహసన్ మియ్యా ఆమెపైఁబడెను. తనకుఁ దోడుగనుండిన మఱిద్దఱు మనుజులు నామెచేతులను గట్టిగఁ బట్టుకొనిరి. చాందసుల్తానా మిక్కిలి రోషముతో వారినివిదలిగొట్టి హసన్ మియ్యాచేతనున్న ఖడ్గముకు దీసికొనఁబ్రయత్నించెను. కాని బయటనున్న మఱిద్దఱు లోనికిఁబ్రవేశించిరి. వీరిలోనొకఁడగు హమీదుఖానుఁడు గదిలోనున్నవారితోఁజేరి చాందసుల్తానాపైఁబడి యామెను కదలుటకు వీలులేకుండఁబట్టుకొనెను. వెంటనే హసన్ మియ్యాతన ఖడ్గమునుదీసికొని యామెడొక్కలోఁ బొడిచెను వెంటనే యామె గట్టిగ నరచనారంభించెను. ఈయరుపుప్రక్క గదిలోబరుండియున్న మాలికాంబరునుఘంటకా

ట్టినట్టు వినఁబడెను. వెంటనే మాలికాంబరు తనఖడ్గమునుఁబట్టుకొని కేకలువైచుచు చాందసుల్తానా యంతఃపురమువైపుఁ బరువెత్తివచ్చెను. ఆకేకలనువిని హాజీబీబి, ముస్తఫాలుతమయంతఃపురములోనుండిఖడ్గములనుదీసికొని యచ్చటికి బరువెత్తివచ్చిరి.

వీరువచ్చులోపలనే చాందసుల్తానా శిరమును గోసివేయుట కాకూర్రులెంతో బ్రయత్నముజేసిరి కానియామె తనమెడపైని వారుపెట్టినకత్తినెట్లో దీసివేయుచు వారితోననేకవిధములుగఁ బెనగులాడుచుండెను. కొందరుబల్లెములతో నామెను డొక్కలోఁ బొడుచుచుండిరి. మఱికొందఱామె కాళ్ళుచేతులను జీల్చివైచుచుండిరి. గదిలో వీరిట్లు బీభత్సుజేయు సమయముననే హాజీబీబి, ముస్తఫా, మాలికాంబరులు గదిబయటనున్న అయిదుగురు మనుజులలో ముగ్గురిని భూమికిబలిపెట్టిరి. వెంటనే లోపలనున్నవారు చాందసుల్తానానువదలి బయటనున్నవారికి సహాయమునకైవచ్చి మాలికాంబరు, ముస్తఫాలతోఁ బోరాడఁగడఁగిరి. అందఱు తప్పతాగి వచ్చియుండుటచే దెబ్బలను, గాయములకును లక్ష్యపెట్టక మాలికాంబరు, ముస్తఫాల ప్రాణములను దీయవలయునని వారితో ధీరముగఁ బోట్లాడిరి. అయినను వారిలోమరల ముగ్గురు నిహతులైరి. పిమ్మట హాసన్మియ్యా తనఖడ్గమును దీసుకొని ముస్తఫాపయిఁబడి యాతనిశిరమును ఖండించివైచెను. భర్తశిరము తెగి క్రిందఁబడుటను హాజీబీబిచూచిన వెంటనేయాడుసింగంబురీతి హాసన్మియ్యాపైఁబడి యాతని దెగటార్చెను. ఇంతలో మాలికాంబరు తనతోఁ బోరుచున్నవారిలో నిద్దఱినిజంపెను. తక్షణమే మిగతయిద్దఱు మనుజులును బలాయనమైరి. హాజీబీబి తనభర్త కళేబరముపైఁబడి రొమ్ములమోదుకొనుచు విలపించుచుండెను. మాలికాంబరు చాందసుల్తానా దురవస్థనుఁజూచి మిక్కిలివెఱఁగొంది అమ్మా ! యని బిల్చెను. ఆమెపలుక లేదు. మఱియొకతూరి యామెను గట్టిగఁబిల్చెను. ఆమెకొంచెము కన్నులనెత్తి యాతనిపంకజూచి హీనస్వరముతో "నాయనా ! నేనుపరలోకమున కేగుచున్నాను. నేను రాజ్యముచేయు కాలమున నావలననీకేయపకారముగల్గియుండినను నన్ను క్షమింపవలయును. నీవునాకొనర్చిన సహాయమునకు దేవుఁడు నిన్ననేకవిధముల రక్షించుగాక. అహమ్మదునగర రాజ్యము మొగలులవశము గాకుండునట్లు నీయావచ్ఛక్తిని వినియోగపఱచి బహుదరును గాపాడుము. హాజీ—ము—స్తు,, ,, యేమో చెప్పఁటకుఁ బ్రయత్నించెనుగాని పాపమాశూరవనిత ప్రాణములనువదలెను. వెంటనే మాలికాంబరు "హా ! జగదేకవీరమాతా ! ఈలోకమునొంటి బుణము నేటికీ సేకుతిరెనా !,, యని గట్టిగనరచి క్రిందఁబడి మూర్ఛిల్లెను. హాజీబీబీయు దుఃఖపరవశయగుటచే స్మృతితప్పి నేలపైఁబడియుండెను. పిమ్మట మాలికాంబరు

మూర్ఛనుండి లేచి దుఃఖమునకది తరుణముగాదనియెంచి షాజిబీబీవద్దకు వెళ్ళి యామె ముఖమున గొంచెము నీళ్ళుజల్లి యామెను లేపి కూర్చుండఁ బెట్టెను. వెంటనే షాజిబీబి "నాయనా! రాణిగారి కెట్లున్న," దనెను అందులకు మాలికాంబరు "అమ్మా! రాణీగారు పరలోకమున కేగినారు. పూర్వజన్మమున నేనెంతో దుష్కర్మమొనర్చినందుచే మీకీవార్తను నేనే చెప్పవలసివచ్చిన," దనెను.

ఈమాటలను విన్నతోడనే షాజిబీబీ కిదివరకుండిన దుఃఖము మఱింత వృద్ధియయ్యెను. కన్నీరుకాలువలుగట్టి పాఱఁదొడఁగెను. మాలికాంబరెంత యూరార్చినను బ్రయోజనము గానరాదయ్యె. పిమ్మట షాజిబీబి "నాయనా! పసితనమునుండి కుఁగన్నబిడ్డవలె నన్నుఁ గాపాడుచుండిన చాందసుల్తానుఁ బ్రియసఖిని విడిచిపిమ్మట నాకుమాత్రమీజన్మమేల? మఱియు నెవరికొఱకు బ్రాణములనుండియు వేచి యుండి నామనోరథమును నెఱవేర్చుకొంటినో యట్టి పురుషసింహుని చేతులారఁ ధార వోసికొని యొకనిముసమైన నీభూమిమీఁద మనఁగలనా! ప్రాణప్రియుని వియోగము దుస్సహముగదా! బంధు, మిత్ర, రాజ్యవియోగము లెన్నియైన సహింపవచ్చును గాని యనవరతముఁ బ్రాణమునకుఁ బ్రాణమై, యాప్తుఁడై, సద్గుణకుఁడై యున్న ప్రాణప్రియుని యెడఁబాసి మేను బ్రాణములు నిలుపుకొని సహింపఁగలనా! శత్రువులు రేపుపట్టణంబును బట్టుకొని నన్ను సహితము చెఱఁబట్టి యాఁకడిబెట్టింప బ్రయత్నింతురు. ఆదురాత్ముల చేత నేను చిక్కను. మాలికాంబరూ! ఇన్నిదినములనుండియు మీరు నాకెంతో సహాయమొనర్చి నన్ను, నాప్రియుని యొక్కచోటఁ జేర్చితిరి. ఇప్పుడాతని నెడఁబాసి నేనొంటరిగ నుండఁజాల. నన్నీ ఖడ్గముతోఁ జంపి పరలోకమునకున్న నాప్రియునివద్దకంపి యా పుణ్యమును మీరు గట్టుకొనుఁ డని చెప్పి యాతని చేతి కొక కత్తి నందిచ్చెను. అంత మాలికాంబరు "అమ్మా! ఇట్టిమాటలచే మీరు నాదుఃఖమును మఱింత వృద్ధిజేయకుఁడు. ఏయువతీమణికై నేనిన్నిదినములనుండియుఁ బడరాని పాట్లుపడి యామెకుఁగల మనోదుఃఖము బాపితినో యట్టి తరుణీలలామను నాచేతులారఁ ఖండింపఁగలనా! మఱియు నాయువు తీఱనవారొక నిముసమైనను ప్రపంచమున నుండరుగదా! వారికై మనము చింతింప నవసరము లేదు. మీరు దుఃఖమును మాని యంతఃపురమునకు వెడలుఁడు. మీకేబాధయు గలుగకుండ నే జూచుకొనియెద," నని చెప్పెను. అంత షాజిబీబి "అయ్యా! ఈసహాయమును జేయుమీ కిష్టము లేనిచో నేనే నాప్రియుని గలసుకొనుటకు మార్గమును జూచుకొందు," నని చెప్పుచు దటాలున దనవద్దనున్న ఖడ్గముతో కంఠమునుఁ బొడుచుకొని నేలపైఁ బడి

ప్రాణములను విడిచెను. ఇంతఘోరకృత్యమునకు షాజిబీబిపాల్పడునని మాలికాంబరు తలంచలేదు అందుచే నాతఁడామెను యాఘోరకృత్యమునుండి వారించుటకు సహిత మవకాశము లేకపోయెను. ఈదురవస్థను జూడఁగనే మాలికాంబరునకు దేహముకంప మొందెను. అప్పుడతఁ డొంటరిగ నేమియుఁజేయలేక బయట హజారముకడకరుదెంచి, కావలివారిని, యితరసేవకులను నిద్రనుండి లేపి చాందసుల్తానా, షాజిబీబి, ముస్తుపాలకళేబరములను భద్రపఱచవలసినదని వారికిదిట్టపఱచి తాను బహదరు పరుండియుండిన యంతఃపురమున కరుదెంచెను. అప్పుడే తెల్లవారుటచేత బహదరుగూడ నిద్రనుండి లేచియుండెను అతఁడు మాలికాంబరు నోటనుండి యానాటిరాత్రిజరిగిన ఘోరకృత్యములను వినినతోడనే పెద్దపెట్టున యేడువసాగెను. అంతఃపురములోని యితరపరిచారికులందఱును ఘొల్లునయేడువ సాగిరి. ప్రధానులును, సేనానాయకులును, యితరయోధవరులందఱును యీవార్తనువిన్నతోడనే నగరున కరుదెంచి ఘోరుమని విలపింపఁదొడఁగిరి. ఇట్లొకటిరెండు ఘంటలకాలము రాణీగారినగరంతయు రోదనధ్వనులతో నిండిపోయెను. అంత మాలికాంబరు ప్రధానులనందఱఁజూచి "అయ్యా! గతించిన విషయములకు మీరిట్లువాపోవుటవలనఁ బ్రయోజనమేమియు గానరాదు. ప్రస్తుతముజరుగవలసిన కార్యములను నెఱవేర్చుఁడు. చాందసుల్తానాయొక్కయు, షాజిబీబి, ముస్తుపాలయొక్కయుఁ గళేబరములను త్వరలోఁగొనిపోయి పూడ్పింపవలయును. లేనిచో శత్రువులువెన్నంటివచ్చి గౌరవహీనములగు కార్యములను కొన్నిటినిగావింపఁగలరు. కట్టడపుపనియందు నిపుణులగువారిని కొందఱినివెంటనే గోరీలనుగట్టించుటకుఁ బిలిపింపుఁడు," ని చెప్పి తనవద్దనున్నవారిలో ముఖ్యులుగనుండువారిని కొందఱిని దీసికొని పయిఁజెప్పఁబడిన కార్యములను నెరవేర్చుటకై వెడలిపోయెను.

---

## నలువదియవ ప్రకరణము.

పదునాఱవ శతాబ్దమంత మొందినది. మనచరిత్రయు నంతమొందుచున్నది. చాందసుల్తానా మరణించెనని అక్బరు చక్రవర్తి వినగానే యూతఁడు తనప్రధానసేనానాయకులలోఁ గొందఱిని వెంటఁబెట్టుకొని కోటలోనికిఁ బ్రవేశించి బహదరును బట్టుకొనెను. ప్రస్తుతావస్థలో మాలికాంబరునకు సహాయమొనర్చి మొగలులనెదిరించు

హారిశ్వరుడు లేకపోయిరి. మాలికాంబరు సహితము తనకుఁగలిగిన దురవస్థవలనఁ దత్కాలమునకు శత్రువుల నెదిరించుటకు వీలులేక వారికిలోఁబడవలసి వచ్చెను.

అక్బరుచక్రవర్తి బహదరుషాహను బట్టుకొన్న వెనుక నాతనిని వెంటనే యాగ్రాపట్టణమునకుఁ దీసికొనిపోయి యచ్చటఁ జెఱలోఁబెట్టవలసినట్లాజ్ఞఁ జేసెను. వెంటనే యాతనిసేవకులు బహాదరును యాగ్రాపట్టణమునకుఁ దీసికొనిపోయిరి. పట్టణములోని ప్రజలందఱు పట్టణము శత్రువు చేతిలోఁ బడినందుకుఁజాలచింతించుచు నాతని పరిపాలనముక్రింద నెట్టికష్టములకుఁ బాల్పడవలసి యున్నదోయని యూరక వెతఁ బోసుకొనుచుండిరి.

బహదరుషాహా చెఱఁగొనిపోఁబడిన మఱుచటి దినమున మధ్యాహ్నముమూడుఘంటలకు అహమ్మదునగరములోని జనులలోఁగొందఱు వీధులలో గుంపులు గుంపులుగ నడచుచు రాణిగారి ప్రధాన సేనానాయకులు నివసించుచుండిన వీధిలోనిల్చిపోవుచుండిరి. ఇట్లు నడుచుజనులలోఁగొందఱు " అయ్యా ! మనమెట్లయినఁ బట్టణమును శత్రువుల వశముగాకుండఁ జేయవలయునని త్రికరణశుద్ధిగ నుంటిమే ! దైవఘటన యేవిధముగనున్నదో యిప్పుడు జూచినావుగదా ? ఆదుర్మార్గులామెను వధింపక యే యుండినఁబట్టణము శత్రువులకుఁజిక్కియుండునా ? అహమ్మదునగరరాజ్య మంతరించెననియే చెప్పవలసి యున్నది ,, నిచెప్పుకొనుచుండిరి. ఆమాటలను విన్న మఱికొందఱు " మీరేల యిట్లువిచారపడెదరు ? మాలికాంబరు మనలనందఱిని యొకటిగఁజేరునట్లు మనకుత్తరవు జేసినందువలన నేవోయింకను గొంతయాశగలదు అతనివంటి ధైర్యవంతులెవ్వరును లేరు. మరల నక్బరుచక్రవర్తితో యుద్ధమాడి పట్టణమును వశపఱచుకొనునేమో ! అన్నివిషయములును మనకిప్పుడు విశదముగఁ దెలియఁగలవు. రండు బిరఁబిరఁబోవుదము,, ని చెప్పుచు వారందఱిదివరలో నిర్ణయించుకొన్న స్థలమునుజేరిరి వీరందఱచ్చటఁ జేరుటకుమున్నే యాప్రదేశమున రాణీగారిప్రధానసేనానాయకులును, నితరయోధవరులును నిండియుండిరి. అంత మాలికాంబరును, మాలోజీఖాన్సలేయును నచ్చటికరుదెంచిరి. వీరిరాకకై నిరీక్షించుచుండిన జనులువీరిని జూడగనే నిశ్శబ్దముగ గూర్చుని మాలికాంబరువంక జూడ్కినిగిడించిరి. ఇంతలో మాలికాంబరు యచ్చటనున్న జనసమూహమునవలోకించి "మిత్రులారా ! మనలను మనరాజ్యములోని ప్రజలను గన్నబిడ్డలవలె బోషించుచుండిన చాందసుల్తానాగారికి దుఃఖప్రదమగు మరణము ప్రాప్తించినందులకు మనమందఱము చింతింపవలసియున్నది. కాని కాలముతీరినవారు యేదోనొక కారణమువలన మృతిబొందకమానరు. అందు

వలన మనము నిరుత్సాహులమయి మీరు జరుగవలసిన కార్యములను జేయక విడిచిపెట్ట రాదు. ఇప్పుడక్బరుచక్రవర్తి బహదరయను చెఱఁబట్టి పట్టణమును బట్టుకొనగానే అహమ్మదునగరరాజ్యము వానివశమయిపోయెనని మీరు తలంచవద్దు. ఇప్పటికైనను, రేపటికైనను మనము మొగలులతో యుద్ధమాడి వారిని తరుమఁగొట్టి తిరిగి పట్టణము స్వవశము కాఁగలదు. మఱియు నైజాంశాహీ వంశములోనివాఁడగు మూర్తజా రాజ్యము నకర్హుఁడు. వానినందుగ నుంచుకొని మొగలులను పారఁదోలి పట్టణమును మనము స్వాధీనము జేసుకొనవలయును. నాకు లెక్కలేని మరాటివీరులు సహాయము జేయుటకు సిద్ధముగ నున్నారు. మీరందఱును రాజభక్తి దేశాభిమానములను గలిగి నాకుసహాయమొనర్పుఁడు. మరల మనస్వాతంత్ర్యములను మనము పొందగలము మఱియు రాణిగారు మృతిఁబొందుచునప్పుడు సమీపమును నన్నుదగ్గఱకుబిల్చి "నాయనా! అహమ్మదునగరరాజ్యమును మొగలులవశముగానండనట్లు నీయావచ్ఛక్తిని వినియోగఁ బరపుము.,, అని నాతోనొక్కివక్కాణించెను. నేనును అట్లేయని యామెకు వాగ్దత్తముఁ గావించితిని. కావున మీరందఱును రాజభక్తి, దేశాభిమానమను రెండు మంచిమార్గములననుసరించి నాకు సహాయమొనర్పుఁడు. మీరందఱు నాకునిక్కముగ సహాయమొనర్తురను నమ్మకముతో నహమ్మదునగరరాజ్యమును రక్షింప నేఁడే మీయెదుట కంకణముగట్టుకొనుచున్నాను.,, అని వారియెదుట ధీరముగఁ బ్రతిజ్ఞ జేసెను.

ఈమాటలను వినుచుండి సజ్జనులందఱును సంతోషానందభరితులై "శౌర్యనిధియగు మాలికాంబరూ! మేమందఱము యుద్ధమునకు సిద్ధముగనున్నాము. మీరు భయపడవలసిన యక్కఱ లేదని యేకగ్రీవముగఁ బలికిరి. అంత మాలికాంబరు" మిత్రులారా! పరలోకమున సంపూర్ణసుఖముల ననుభవించుచున్న చాందసుల్తానాగారేమైన దేశాభిమానమను వింతవస్తువును మీకొసఁగినారా? లేనిచో ఆవీరమాత యేపరలోకమునుండి వచ్చియిచ్చట దాండవ మాడుచున్నదా? కానిచో మీరందఱిట్లు సంతోషమున మీకుఁగల రాజభక్తిదేశాభిమానములను వెల్లడి జేయుదురా? కాదు కాదు. చాందసుల్తానాగారి శరీరము మాత్రము నశించిపోయినదికాని, ఆమె తేజస్సు యింకను మన రాజ్యమునుండి వదలిపోలేదు. అప్రకాశమే మీకిట్టి యుత్సాహమును గలుగజేయుచున్నది ఆదివ్యతేజస్సే మీకుయావచ్ఛక్తిని గలుగఁజేయఁగలదు. అప్రకాశమింకను గొప్ప యోధవరుల హృదయములలోఁ జొచ్చి సంగరమొనర్పుటకుఁ బ్రోత్సాహపెట్టుచున్నది. అందువలనమనకు దప్పక జయమే కలుగగలదు. ఏయువతిమణి దేశాభిమానమునందే తనయావజ్జీవములను ధారవోయ వలెంచి తనమంది కొమారుఁడగు ఇబ్రి

హీం ఆదిల్‌శాహా చిన్నతనమున నతనికొఱకు బీజపూరును రక్షించెనో; ఏవీరమాత అహమ్మదునగరరాజ్యమునం దనతమ్ముని మనుమఁడగు బహదుగుకొఱకు నిజాంశాహి సంరక్షణమున మిగులకుశలతతోఁజేసి సార్వభౌముఁడగు అక్బరుయొక్క కొమారుఁడగు మురాదు సైన్యంబులందిరుగఁ గొట్టెనో; ఏపతివ్రతా శిరోమణి చిన్నతనముననే భర్తృవియోగదుఃఖము ప్రాప్తించినను, మరణమువఱకును పవిత్రాచరణమునందే దృష్టిగలిగి యుండెనో; అట్టిచాందసుల్తానాగారికి దేవుఁడు పరలోకసుఖముల నొసఁగుగాక. ఆమెచరిత్రము లోకమున్నంత కాలము స్థిరముగ నిల్చుగాక, ఆమెజీవితమును విన్నప్రతిమానవుఁడును ఆమెను సన్మాన పూర్వకముగ స్మరించుచుండుగాక. ఇఁక నాకార్యము నందప్రమత్తతను వహించి అహమ్మదు నగరరాజ్యమునుకొన్నిదినముల వఱకైన రక్షింప యత్నించెద,, నని చెప్పియాస్థలమునుండి లేచిపోయెను.

సమాప్తము.

# ఆంధ్ర పరిశోధక మహామండలి,

పిఠాపురము.

మహామండలికి దొరికిన ప్రాచీన ప్రబంధములు వేఱుగ ముద్రించుచున్నారము. చరిత్రకనువగు క్రొత్త విషయము లుండునట్లు పండితులు పరిశోధించుచున్నారు. గ్రంథశోధనము పీఠికలోఁ దెలియనగును. శ్రీరామవిలాసగ్రంథనిలయము చందాదారులందఱు నీగ్రంథముల ప్రయోజనము లందుదురుగాక! కొలఁదిప్రతులు మాత్రమే ముద్రింపఁబడుచున్నవి.

—:O:—

## —శ్రీ రామ విలాస గ్రంథ మాల—

కార్యస్థానము

చిత్రాడ, పిఠాపురము.

ఆలోచనా సంఘము.

మ.రా.రా.శ్రీ శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగారు.

,, కూచి నరసింహముపంతులుగారు.

,, తాడూరి లక్ష్మీనరసింహారావుపంతులుగారు.

సంస్థాపకులు అండ్ సంపాదకులు.

,, శ్రీ చెలికాని లచ్చారావుగారు,

జమీందారు, (ఎఱ్ఱగూడెం వగైరా.)

కార్యదర్శి.

# శ్రీ రామవిలాసగ్రంథమాలిక.

## — నవలలు. —

1. పరిభ్రాంతము. రు 0—12—0
2. వినోదిని (ప్రథమభాగ) 0—12—0
3. వినోదిని (రెండవభాగ) 0—12—0
4. ప్రేమలత. 0—8—0
5. పరుసవేది. 0—8—0
6. మయసభ. 0—10—0
7. అపూర్వప్రతిభ. 0—10—0
8. కాంచనమాల. 0—3—0
9. రోహిణి. 0—2—0
10. రత్నపురి. 0—2—0
11. మాయ. 0—8—0
12. సహృదయ. 0—4—0

### ఇతరగ్రంథములు.

13. బుద్ధినీతులు. 0—4—0
14. శ్రీనీతిపద్యరత్నావళి 0—4—0
15. రాయలరాజనీతి 0—4—0
16. పాణిగ్రహణము 0—1—[illegible]
17. ఐరోపామహాసంగ్రామము 0—2—[illegible]
18. కురంగము. 0—1—[illegible]
19. గోషా. 0—8—[illegible]
20. మల్లెమొగ్గ
21. వోటరులకర్తవ్యము. 0—2—[illegible]
22. చాందసుల్తాన. 0—10—0

వలయువారు, కార్యదర్శి;—

శ్రీరామవిలాస గ్రంథమాల,

చిత్రాడ; పిఠాపురంపోస్టు. గోదావరి జిల్లా.

## — అముద్రితాంధ్ర గ్రంథసర్వస్వము. —

1. జాహ్నవీమాహాత్మ్యము (పినుగు లక్ష్మణకవి) 0—10—0
2. సీమంతినీకల్యాణము (పెనుమళ్ళ సోమన్నకవి) 0—10—0
3. విజయానందనవిలాసము (మంగళగిరి ఆనందకవి) 0—10—0
4. వాల్మీకిచరిత్రము (రఘునాథభూపాలుడు) 0—8—0

చందాదారులు కానివారలకు ప్రతి 1కి 0—12—0

వలయువారు, కార్యదర్శి;—

అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము,

చిత్రాడ; పిఠాపురంపోస్టు గోదావరిజిల్లా.